20-02Pg1exHMNWJQE:Layout 1 2/20/23 12:24 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
20-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 20, పేజీలు : 10+6 వెల : 6.50

**శివసేన పేరు, గుర్తుకోసం రూ. 2000 కోట్ల డీల్!** 5లో

**విచారణ వాయిదా కోరిన సిసోడియా**



ఆదివారం మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు తదితరులు

## మాఫియా చేతుల్లో రాష్ట్ర ప్రభుత్వం

### కులంపేరిట విభజించి పాలన: పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు

**చిత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దేశంలో అధికారంలోవున్న బిజెపి ప్రభుత్వం కులం, మతం, భాష, ప్రాంతం పేరిట విభజించి పాలిస్తూ ప్రజలకు తీరని నష్టం కల్గిస్తోందని రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుఆరోపించారు. చిత్తూరులో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో లబ్దిపొందడం కోసం ప్రధాని మోడి తనకు అనుకూలమైన వారికి వేల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రపంచ కుబేరుల జాబితాలో రెండేళ్ల క్రితం వరకు 609వ స్థానంలో వున్న ఆదాని ప్రస్తుతం రెండవ స్థానంకు చేరుకోవడంతో ప్రధాని హస్తం వుందన్నారు. అదాని సంస్థకు దేశంలోని ఓడరేవులు, ఎయిర్‌పోర్టులు, బొగ్గు గనులను ఒకే సంస్థకు కట్టబెట్టి బిజెపి ప్రభుత్వంకు లబ్ది కలిగేలా చేసుకొంటున్నారని ఆరోపిం ≫2

# అర్హులకు సంక్షేమ పథకాలు

**● నాలుగు లక్షలు పైగా ఉద్యోగాల కల్పన ● ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వలంటీర్ ● ప్రభుత్వ ఆదాయ వనరుల పెంపుపై సిఎం జగన్ సమీక్ష**



**విజయవాడ.ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి సంక్షేమపథకం అర్హులందరికి అందాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులందరికి అందిచాలన్నారు. ఇదే సందర్భంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అనుసరించి నవరత్నాలను అమలు చేస్తున్న క్రమంలో ఆదాయవనరులను వృద్ధి చేసుకోవాలని సిఎం జగన్ అన్నారు. రాష్ట్రానికి ఆదాయంవచ్చే మైనింగ్‌కార్యకలపాలపై దృష్టి పెట్టాలన్నారు. నవరత్నాలు, సంక్షేమ పథకాలు అందరికి అందుబాటులో ఉండాలన్నారు. ఏ ఒక్కరు సంక్షేమ పథకం తనకు అర్హత ఉన్నా అందలేదన్న మాటరాకూడదన్నారు.పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళ్లామన్నారు. ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు. ప్రభుత్వ పథకాలు, అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్లామన్నారు.
అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు. అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు. దాదాపు మూడేళ్ల పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. అధికారంలో వచ్చిన తరువాత అతి స్వల్పకాలంలో నాలుగు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500లకుపైగా కీలకసేవలు అందుతున్నాయన్నారు. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు. ప్రతి చివరి లబ్ధిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు. ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు.
అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి ఆదాయాన్ని తీసుకుని వచ్చే విషయంలో జిల్లా కలెక్టర్లు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. పేదలకు గృహాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు వలన భారీగా పేదలకు లబ్ది చేకూరిందన్నారు.సంక్షేమ పథకాలు మరింతగా అందరికి అందించేందుకు ఆదాయ వనరులను సమీకరించాలన్నారు. ఇందుకు గాను ప్రభుత్వానికి ఆదాయాన్నిసమకూర్చే వనరులపై దృష్టి పెట్టాలన్నారు. ఈ విష ≫2

# వరికెపూడిసెల ఒక వరం

### రూ.1500 కోట్ల అంచనాతో రెండో విడత పనులు

### అధికారులతో సమీక్షలో మంత్రి ఆదిమూలపు సురేష్



ఆదివారం విజయవాడలో ప్రాజెక్టు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సురేష్

**గుంటూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లాతోపాటు పుల్లలచెరువు మండల ప్రజలకు వరికెపూడిసెల ప్రాజెక్టు ఒక వరమని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపుసురేష్ అన్నారు.. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రాజెక్టు అధికారులతో సమీక్షించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. పల్నాడుజిల్లాలో వరికపూడిసెల ద్వారా రెండు ఫేజ్‌ల్లో మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, గురజాల, బొల్లాపల్లి మండలాలకు సాగునీరు అందే విధంగా రూపకల్పన చేశారు. అయతే ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీరు పుల్లలచెరువు మండలంలోని కొన్ని గ్రామాలకు కూడ అందించవచ్చుని గ్రామస్తుల సూచన మేరకు మంత్రి సురేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటంతో శతకోడు, ముటుకుల, మర్రివేముల గ్రామాలను డిపిఆర్‌లో చేర్చుటం జరిగింది.. దీని ద్వారా మర్రివేములలో 2476. 74 ఎవకరాలు, ముటుకులలో 6641.96 ఎకరాలు, శతకోడులో 1228.06 ఎకరాలకు సాగునీరు అందుతుందని అధికారులు వివరించారు. అయితే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటడం ప్రతి ఏటా మంచినీటికి ఇబ్బందులు వస్తున్నాయని మంత్రి అధికారులకు వివరించారు.
ఈసమస్యను దృష్టిలో పెట్టుకుని ఈ మూడు గ్రామాల్లో ఉన్న చెరువులను కూడ ఈ ప్రాజెక్టు నీటితో నింపటం ద్వారా దాదాపు 14 గ్రామాలకు మంచినీరుకూడ అందేలా ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు.. త్వరితగతిన అంచనా వ్యయం తెలియజేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని కొద్ది నెలల్లోనే ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. ఫస్ట్‌ఫేజ్ కింద కేవలం 24,900 ఎకరాలు మాత్రమే సాగునీరు అందనుండగా, రెండో దశకింద 1లక్ష 5వేల ఎకరాలకు సాగునీరు అందించనుంది.. మొదటి ఫేజ్ పనులను మేఘా ఇంజనీరింగ్ సంస్థ చేపట్టనుండగా, రెండో దశ పనులు చేపట్టేందుకు అంచనాల కోసం డిటైల్డ్ రిపోర్టు అందజేసేందుకు పీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించారు.. వరికపూడిసెల వద్ద నుంచి రెండు చోట్ల ఎత్తిపోతల పథకం దనఆవరా ఈ సాగునీరు మండలాలకుఅందుతుంది.. ముందుగా పుల్లలచెరువు మండలంలోని గ్రామాలకు నీరు చేరిన తర్వాత బొల్లాపల్లి మండలానికి నీరు వెళ్తుందని అధికారులు తెలిపారు.. త్వరలో వరికపూడిసెవల వద్దకు వెళ్లి పరిశీలించేందుకు ఏర్పాటు చేయాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు.
రెండో విడత పనులు సర్వే ఇప్పటికే పూర్తయిందని, ఇందుకోసం 3కోట్లు కేటాయించటం ≫2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## మేదరమెట్ల వద్ద ఘోర ప్రమాదం

### డ్రైవర్ సహా ఐదుగురు మృతి

**అద్దంకి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఘోరరోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌తో సహా ఐదుగురు మృతిచెందిన ఘటన శనివారం అర్ధరాత్రి బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అద్దంకి పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమందర వలి భార్య వహీదావలి (38) కుమార్తె లయేషా హుమేర వలి(9), గుంటూరు పట్టణంలో ఎస్సై కుటుంబానికి ప్రక్కనఉండే గుర్రాల దివ్య తేజ(29) వారి కుమార్తె గుర్రాల జయశ్రీ (9) తో పాటుగా కారునడుపుతున్న అద్దంకి మండలం ఉప్పటలపాటు గ్రామానికి చెందిన కొండముది వీర బ్రహ్మాచారి(22) ప్రమాద ఘటనలో అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. అద్దంకి పట్టణ ఎస్ఐగా విధులులో నిర్వహిస్తున్న సమందర వలి ఇటీవల తమ కటుంబాన్ని తరలించడానికి ప్రయ త్నాలు జరుగుతున్న క్రమంలో ఈప్రమాదం సంభవిం చింది. మహాశివరాత్రి కావడంతో చిన్నగంజాం మండలం సొంపిరాలలో విధులు నిర్వహించడానికి ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడంతో ఇక్కడకు చేరుకున్నారు. మహాశివ రాత్రి ఘనంగా నిర్వహించడంతో స్వామివారి దర్శనం కోసం భార్యకుమార్తె, వారి ఇంటి పక్కన నివాసం ఉండే వారు కూడా ఎస్సై భార్యతో కలిసి స్వామివారి దర్శనం కోసం రావడం జరిగింది. దర్శనం అనంతరం కారులో అద్దంకి వస్తున్న సమయంలో శనివారం అర్ధరాత్రి మేదరమెట్ల సమీపంలో కారు అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టి మరో రోడ్డుపై పడడంతో అటుగా వస్తున్న కంటైనర్ కారును ఢీకొట్టడంతో దానిలో ప్రయాణిస్తున్నఎరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. మేదరమెట్ల కొరిశ పాడు ఎస్సైలుపోలీసు సిబ్బంది అక్కడకు చేరుకుని కారు లోని మృతదేహాలను బయటకు తీశారు. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రభుత్వ వైద్యశా లలో మృతదేహాలను పరిశీలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. నియోజకవర్గ వైఎస్సార్సీ ఇంచార్జి కృష్ణచైతన్య మృతదేహాలకు నివాళులర్పించారు.

## తెలుగు రాష్ట్రాల్లో భూ ప్రకంపనలు

### ఇళ్ల నుండి బయటకు పరుగులెత్తిన ప్రజలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో స్వల్పంగా భూమి కంపించింది. రెండు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం భూ ప్రకంపనాలు సంభవించాయి. తెలంగాణలో ఇటీవల కాలంలో భూ ప్రకంపనలు సంభివిస్తున్నాయి. తాజాగా రాష్ట్రంలోని స్యూర్యాపేట్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం భూమి కంపించింది. జిల్లాలోని కృష్ణానదీ తీర ప్రాంత గ్రామాల్లో ఈ ప్రకంపనలు సంభవించాయి. ప్రధానంగా చింతలపాలెం, మేళ్లచెర్వు తదితర మండలాల్లోని పలు గ్రామాల్లో ఉదయం 7.25 గంటల నుండి 10 సెకన్ల పాటు స్వల్పంగా భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 3.2గా నమోదైంది. పెద్ద పెద్ద శబ్దాలతో భూ ప్రకంపనలు రావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దాలు ఎక్కడి నుండి వచ్చాయే అర్థంకా కాక అయోమయం చెందారు. చివరకు భూ ప్రకంపనలు అని తెలిసి భయంతో వణికిపోయారు. ఈ మండలాల్లో గతంలోనూ పలుమార్లు భూమి కంపించింది. అలాగే ఎపిలో కూడా వివిధ జిల్లాల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. రాష్ట్రంలోని ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల్లో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, కంచిక చర్ల, చందర్లపాడు, వీరుపాడు మండలాలతో పాటు, పల్నాడు జిల్లాలోని అచ్చంపేట్ మండలం మాదిపాడు, చల్లగరిగ, గింజపల్లి గ్రామాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. పులిచింతల ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో కూడా భూమి కంపించింది.వాస్త వానికి ఇది స్వల్ప భూ కంపమైనా ఇటీవల సిరియా, టర్కీ దేశాల్లో జరిగిన భూకంప ధాటికి వేల సంఖ్యలో ప్రజలు మరణించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడిన భూకంపనం స్వల్పంగానే ఉన్నా ప్రజలు మాత్రం బెంబేలెత్తిపోయారు.



ఆదివారం హైదరాబాద్‌లో తారకరత్న భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న చంద్రబాబు తదితరులు

## తారకరత్నకు ఘననివాళులు

### కుటుంబ సభ్యులను పరామర్శించిన చిరంజీవి, బాలకృష్ణ, రాఘవేంద్రరావు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు

**హైదరాబాద్ (శంకర్‌పల్లి), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** గత 23రోజులుగా మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచిన ప్రముఖ సినీ నటుడు నందమూరి తారకరత్న (40) శనివారం రాత్రి బెంగుళూరులోని నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన పార్థివదేహాన్ని బెంగళూర్ నుండి నేరుగా అంబులెన్స్‌లో రోడ్డు మార్గంలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలోని గౌతమి కంట్రీసైడ్ విల్లాస్‌లో తన నివాసంకు ఆదివారం ఉదయం 8గంటలకు తీసుకువచ్చారు. పార్థివ దేహం వచ్చిన విషయాన్ని కుటుంబ సభ్యులు, రాజకీయ, సీని ప్రముఖులు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తారకతర్న నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. తన అల్లుడి పార్థివదేహాన్ని చూసేందుకు ఎపి మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరీ, కొడుకు నారా లోకేష్, కోడళ్లు బ్రహ్మణితో కలిసి వచ్చి నివాళులర్పించి తారకరత్న కుటుంబ సభ్యులను ఓదార్చి తాను అండగాఉంటానని ధైర్యంచెప్పారు. సీనినటుడు బాలకృష్ణ, ఆయన సతీమణి వసుందర తారకరత్న దేహానికి నివాళులు అర్పించారు. సోదరుడి పార్థివదేహాన్ని చూసి ప్రముఖ సీనినటులు జూ.ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు కన్నీటి పర్యంతమయ్యారు. ఎపిరాజ్యసభ సభ్యుదు విజయసాయిరెడ్డి ఉదయంనుంచి పార్థివ దేహం వద్దేఉండి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ ≫2

**రేపటినుంచి విశాఖిలో అంతర్జాతీయ తెలుగు భాషోత్సవాలు** 2లో





తారకరత్న భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న చిరంజీవి తదితరులు

# ఘననివాళులు

≫ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, తారకరత్న భౌతికకాయానికి నివాళులర్పించారు. వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల భౌతికకాయానికి నివాళుల ర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాజకీయ ప్రముఖులు మాజీమంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని, మాజీ ఎంపి మురళిమోహన్ దంపతులు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం తారకరత్న దేహానికి నివాళులర్పించారు. సీనిప్రముఖులు చిరంజీవి, రాఘవేందర్‌రావు, అశ్వినిదత్, జీవిత రాజశేఖర్, అలీ దంపతులు, రవిబాబు, ఆర్యన్ రాజేష్, రాజేంద్రప్రసాద్, తనీష్, అజయ్, శ్రీకాంత్ దంపతులు, శివబాలాజీ,అభిమానులు, కార్యకర్తలు, రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో తారకరత్న ఇంటికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. మోకిల గ్రామంలో విషాదచాయాలు అలుముకున్నాయి.



శివాజీ జయంతి సందర్భంగా ముంబయిలో ఆయన విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న అమిత్‌షా

# అర్హులకు సంక్షేమ పథకాలు

≫ యంలో సిఎం జగన్ సంబంధిత అధికారులతో తరచు ఇంట్రాక్ట్ అవుతున్నారు. రాష్ట్రానికి ఆర్థిక వనరులు అధికంగా వచ్చేందుకు వీలుగా అధికారులు అధ్యయనం చేయాలన్నారు.అదనపు ఆదాయాల కోసం వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు.రాష్ట్రాల సొంత ఆదాయాన్ని పెంచుకోవడాని(ఎస్ఓఆర్)కి ఎటువంటి విధానాలను అనుసరిస్తోన్నారనే అంశాలను కచ్చితంగా గమనించాలన్నారు.ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రవేశపెడతామన్నారు. బడుగు, బలహీన వర్గాల, సామాన్య కుటుంబాల విద్యార్థుల్లో నూతన విద్యాపటిష్ట న వృద్ధికి, పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలల్లో బోధన జరుగుతుందన్నారు. ఇంగ్లీషు ల్యాబులు ఇతరులకు ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందే విధంగా బోధన సాగుతుం దన్నారు. కచ్చితంగా తెలుగుపాఠ్యాంశంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఒక వాక్యూగా ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ఏర్పాటు ఉంటుందన్నారు. మండలానికి ఒక తెలుగుమీడియం పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఎవ్వరైనా అక్కడ చదువుకునే వీలు ఉంటుందన్నారు. వారికి పాఠశాలకు వెళ్ళేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందన్నారు.ప్రైవేటు పాఠశాలల్లో కచ్చితంగా తెలుగు పాఠ్యాంశం ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు..పాఠశాలల్లో ఉన్న పరిస్థితులను 'మనబడి,నాడు,నేడు'తో పూర్తిగా మార్చేస్తున్నామన్నారు. 16 వైద్య కళాశాలు, మూడు వైద్యవిశ్వవిద్య లయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్ళ అయినప్పటికీ చదువుకునే అవకాశం లేదన్నారు. విద్యావసరమైన అంటరానితనాన్ని రూపుమాపేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.18 దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి దిశ పోలీసు స్టేషన్ పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉద్యోగులనే ఏర్పాటు చేసామన్నారు.దిశ యాప్ ద్వారా ఎక్కడ మహిళలపై దాడులు, ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని,నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లును ఏర్పాటు చేసామన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్ లతో సహా నేర నిరూపణ సాంకేతికతలను అందుబాటులోకి ఉంచామన్నారు.81వేల మంది ,చేనేత కార్మికులకు రూ.24వేలచొప్పున ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు.లక్షలాది మందివిద్యార్థులకు చేయూతగా వారి తల్లులకు అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు.విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఎంబర్స్‌మెంటుగా జమచేసామన్నారు. వాహనమిత్ర,రైతుభరోసా,పింఛను కానుక,సున్నావడ్డీ,లా నేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి,ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన,చేయూత,చేయూత,కాపు నేస్తం, గోరుముద్ద, 32లక్షల ఇళ్ళ పట్టాలు,కంటివెలుగు,,పాఠశాలలు,అంగన్‌వాడీలు,ఆస్పత్రుల్లోను 'నాడు,నేడు', వైస్సార్ చేదోడు,జగనన్నతోడు,వైఎస్సార్ ఆసరా,బడుగు వికాసం.జగనన్న కాలనీల నిర్మాణం ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి

**హైదరాబాద్ (కంటోన్మెంట్),ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న (72) ఆదివారం మృతి చెందారు. ఆయన గత కొన్ని రోజుల నుంచి కిడ్నీ వంటి సమస్యలతో బాధపడుతున్నాడు. అయితే ఈ నెల 16వ తేదీన సికింద్రాబాద్‌లోని యశోధ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి రెండు రోజుల్లోనే క్షీణించడంతో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నాం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ ప్రజలు, అభిమానులు టిఆర్ఎస్ నేతలు, మాజీ బోర్డు సభ్యులు, వందలాది మంది నాయకులు,కార్యకర్తలు యశోధ ఆసుపత్రికి తరలివచ్చి కంటతడి పెట్టారు. సాయన్నకు భార్య గీత, ముగ్గురు కూతుర్లు నమ్రత, నివేదిత, లాస్య నందిత అనే ముగ్గురు కూతుర్లు ఉన్నారు. సాయన్న నిజామబాద్ జిల్లా వల్లాపూర్ ప్రాంతంలో సాంఘీక సంక్షేమం హాస్టళ్లలో చదివి విద్యాభ్యాసం చేశారు. బిఎస్‌సీ, ఎల్ఎల్.బి.చదివి ఓ బ్యాంక్‌లో ఉద్యోగం సంపాదించారు. 1986లో టిడిపి దోమలగూడ డివిజన్ నుంచి కార్పోరేటర్‌గా పోటీ చేశారు. అదే విధంగా కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994, 1999,2004, 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శంకర్ రావ్ చేతిలో ఓటమిపాలైయ్యాడు. 2014లో టిడిపి ఎమ్మెల్యేగా టిడిపి ఎమ్మెల్యేగా ఉండి. టీటీడి పాలక మండలి సభ్యుడిగాపనిచేశారు. ఆతరువాత టిఆర్ఎస్‌లో చేరారు. అదే విధంగా హుడా డైరెక్టర్‌గా 6 సార్లు బాధ్యతలు నిర్వహించారు. అదే విధంగా 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ తరుపున భారీ మెజార్టీతో కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

**సాయన్న చేసిన సేవలు చిరస్మరణీయం : సిఎం కేసిఆర్**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న మరణం పట్ల సిఎం కెసిఆర్ సంతాపం ప్రటించారు. నగరంలోని కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా 5 సార్లు ఎమ్మెల్యేగా సాయన్న అరుదైన ఘనత సాధించుకున్నారన్నారు. వివిధ పదవుల ద్వారా సాయన్న చేసిన ప్రజా సేవ చిరస్మరణీయమని కొనియాడారు. సాయన్నకుటుంబ సభ్యులకు సిఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**మంత్రి కేటిఆర్ సంతాపం ..**

ఎమ్మెల్యే సాయన్న మృతిపట్ల పురపాలక, ఐటీ శాఖల మంత్రి కేటిఆర్ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సాయన్న కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాధించాలన్నారు. అదే విధంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, ముఠా గోపాల్, బిఆర్ఎస్ మల్కాజిగిరి తదితరులు పార్లమెంట్ ఇన్‌ఛార్జి మర్రిరాజశేఖర్ రెడ్డి, సాయన్న బౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.





# రేపటినుంచి విశాఖలో అంతర్జాతీయ తెలుగు భాషోత్సవాలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఆంధ్రవిశ్వకళా పరిషత్ (ఆంధ్రవిశ్వవిద్యాలయం) సమైక్యభారతి ఆధ్వర్యంలో ఇంకా గురువుల విశ్వవిద్యాలయాల పర్యవేక్షణలో ఆంధ్రవిశ్వకళాపరిషత్ విశాఖపట్నం వేదకగా అంతర్జాతీయ తెలుగు భాషా ఉత్సవాలు-2023 ఈనెల 21, 22 తేదీల్లో ఏయూలో జరపాలని నిర్ణయించడం జరిగింది. తెలుగు విభాగం, సమైక్య భారతి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం తెలుగు ప్రాశస్త్యం అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహింస్తున్నట్లు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తెలిపారు. ఏయూ తెలుగు విభాగం సమావేశ మందిరంలో మీడియా సమావేశంలో ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు భాషా వైభవం నలుదిక్కుల విస్తరించి నేడు భారతదేశంలో భాషా ప్రయుక్తంగా 16 కోట్ల మంది వ్యవహార్తలతో ప్రథమ స్థానంలో నిలిచిందని, మాతృభాషా ప్రాశస్త్యాన్ని భావితరాలు వారసత్వ సంపదగా అందించాలనే లక్ష్యంతో ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులకు దేశ విదేశాల నుంచి ప్రముఖ వక్తలు హాజరవుతారని ముఖ్యంగా ప్యారిస్‌నుంచి ఆచార్య డేనియల్ నేజర్స్, శ్రీ కృష్ణదేవరాయులు విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు ఆచార్య శలాక రఘునాథశర్మ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య పి వరప్రసాదమూర్తి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య కప్పగంతల శ్రీనివాస్, వంటివారు. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిధిగా ఏయూ విసి ఆచార్య పివిజిడిప్రసాదరెడ్డి పాల్గొంటారని తెలిపారు. గౌరవ అతిధిగా ఏయూ ఆర్ట్స్ కామర్స్ కాలేజి ప్రిన్సిపల్ ఆచార్య ఎ నరసింహారావు ముగింపు సమావేశానికి ఏయూ రెక్టార్ ఆచార్య కె సమత,రిజిస్ట్రార్ ఇన్‌ఛార్జి ఆచార్య యన్ కిషోర్‌బాబు, ముఖ్య గౌరవ అతిధులుగా హాజరవుతారని తెలిపారు. రెండు సభా మందిరాలలో 12 సమావేశాలు నిర్వహిస్తున్నామని 68మంది ప్రతినిధులు వివిధ సమావేశాలలో వక్తలుగా హాజరవుతారని తెలుగుభాషా పరిశోధన తెలుగు భాష అంతర్జాల వినియోగం తెలుగు ప్రసార మాధ్యమాలు భాషా విశేషాలు ప్రాచీన సాహిత్య భాషా విశేషాలు పొడుపుకథలు, సామెతలు, పుస్తకప్రచురణ వంటి అంశాలపై విస్తృత చర్చ సమావేశాలు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మెరుగుమిల్లి వేంకటేశ్వర్లు, సినీనటులు తనికెళ్ల భరణి, డా.అద్దంకి శ్రీనివాస్ ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య జి యోహాన్‌బాబు, సదస్సు సమన్వయకర్తలు డా. బూసి వెంకటస్వామి, డా.బి. మూర్తిరేమెళ్ళ సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# తారకరత్న మృతికి సిఎం జగన్ సంతాపం

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** తారక రత్న మంచి భవిష్యత్తు ఉన్న నటుడు,యువనేత అని ఏపీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు.ఆయన ఆకస్మిక మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసారు.ఎన్టీఆర్ మనవడిగానే కాక,పలు చిత్రాల్లో ఆయన తనకుంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారన్నారు.ఆయన అనుహ్యంగా అస్వస్థతకు గురైమరణించడం తనను ఎంతగానో చలించిందన్నారు.ఆయన భార్య, కుమార్తెకు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు సీఎంజగన్ సానుభూతిని తెలియచేసారు. తారకరత్న మరణం ఆశనిపాతమని, కుటుంబ సభ్యులు ఈ కష్టకాలంలో తట్టుకుని నిలవాలన్నారు.వారికి తామంతా అండగా ఉంటామన్నారు. తారకరత్న మృతి పట్ల ఎపిలో పలువురు విచారం వ్యక్తం చేసారు.భారత రాష్ట్రీయ సమితి(బిఆర్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్,జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్, మంత్రులు అంబటి రాంబాబు,చెన్నుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ,జోగి రమేష్,కొట్టు సత్యనారాయణ,మాజీ మంత్రులు కురసాల కన్నబాబు,పేర్ని నాని,కొడాలి నాని తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# కేరళ స్ట్రయికర్స్‌పై తెలుగు వారియర్స్ గెలుపు

## 91 పరుగులు చెసిన అఖిల్ అక్కినేని

**హైదరాబాద్:** సెలబ్రిటి క్రికెట్ లీగ్‌లో టాలివుడ్ జట్టు దుమ్మురేపింది. కేరళస్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తెలుగు వారియర్స్ 64 పరుగులు తేడాతో విజయం సాధించింది. ప్రొఫెషనల్ క్రికెటర్ కూడా అయిన టాలివుడ్‌కెప్టెన్ అక్కినేని అఖిల్ 30 బంతుల్లోనే 91 పరుగులతో చెలరేగిపోయాడు. దీనితో రాయ్‌పూర్‌స్టేడియంలోజరిగిన మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో తెలుగువారియర్స్ 10 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 148 పరుగులుచేసింది. బదులుగా కేరళస్ట్రైకర్స్ ఐదు వికెట్లనష్టానికి 98 పరుగులు మాత్రమే చేయగలిగింది. రెండో ఇన్నింగ్స్‌లో అఖిల్ 19 బంతుల్లోనే 65 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. వారియర్స్ నాలుగు వికెట్ల నష్టానికి 119 పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకుని కేరళ ముందు 170పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా ఆజట్టు ఆరువికెట్లు నష్టపోయి 105 పరుగులు మాత్రమేచేసింది. జట్టును గెలిపించే ఇన్నింగ్స్ ఆడిన అఖిల్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ లభించింది. ఈ విజయం జట్టులో సభ్యుడిగా ఉన్న దివంగత తారకరత్నకు అంకితం ఇస్తున్నట్లు అఖిల్ ట్వీట్‌చేసాడు.

# వరికెపూడిసెల ఒక వరం

≫ జరిగిందన్నారు. పూర్తిస్థాయి అంచనా మార్చి నాటికి అందిస్తామని అధికారులు తెలపగా, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చారు. కాగా పుల్లలచెరువు మండలానికి తీగలేరు కాలువ ద్వారా కండలేరు, వరకు వెలిగొండ నీరు రావటం, తద్వారా 11 వేలకు పైగా ఎకరాల రైతులకు సాగునీరు అందుతుందన్నారు. ఇపుడు వరికపూడిసెల ద్వారా 10 వేలకు పైగా ఎకరాలకు సాగునీరు, మంచినీరు అందనుందని మంత్రి వివరించారు. ఈ రెండు పనులు పూర్తిచేసేందుకు వైకాపా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పుల్లలచెరువు ప్రజలకు వరప్రసాదిలాంటి ఈ పనుల పట్ల నిర్లక్ష్యం లేకుండా అన్ని పనులు వేగంగా పూర్తిచేయాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఎస్ఇ ఉమామహేశ్వరరావు, ఇఇ రమేష్, డిఇ శ్రీనివాసరావు, మేఘా జీఎం కృష్ణారావు, పిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి శేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాఫియా చేతుల్లో రాష్ట్ర ప్రభుత్వం

≫ చారు. అలాగే రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన సాగిస్తూ అన్ని వర్గాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. బ్రిటీషు ప్రభుత్వ కాలంలో సైతం లేని జిఓనెం.1ను తీసుకువచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి సిఎం వైఎస్ జగన్ ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజాక్షేత్రంలో ఆందోళనలు, ప్రదర్శనలు నిర్వహించకుండా పోలీసులతో ప్రభుత్వం అడ్డుకొంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియాల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని ప్రస్తుత సిఎం వైఎస్ జగన్ ఒక్కరే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఇప్పటికే 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి ప్రజలపై మోయలేని భారం వేశారని ఆరోపించారు. రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను సిఎం వైఎస్ జగన్ నిర్వీర్యం చేశారన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్క పనికి వాలంటీర్లు వెళ్తుంటే స్థానిక సంస్థలకు ప్రతినిధులుగా ఎన్నికైన వారు పనిలేని వారుగా మిగులుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా జరిగిన జోడో యాత్ర విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొందన్నారు. ఇదే ఊపుతో నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో హాత్‌సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి కొత్త రక్తం నింపడానికి పార్టీ అధిష్టానం శ్రీకారం చుట్టనుందన్నారు. రాష్ట్రంను కాంగ్రెస్ 2004 నుండి పదేళ్ల పాటు పాలించిందని ఆ సమయంలోనే ఆరోగ్యశ్రీ, ఎస్సీ, ఎస్టీలకు ఉపాధి, జాతీయ స్థాయిలో ఉపాధిహామీ తదితర పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందిందన్నారు. కాంగ్రెస్ అనంతరం సిఎంలుగా బాధ్యతలు స్వీకరించిన ఏ ఒక్కరు ప్రజలకు అవసరమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికలకు సిద్ధం చేయడానికి కసరత్తు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్లు జంగా గౌతమ్, రాకేష్‌రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి మొయప్పన్, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ సురేష్‌బాబు, చిత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ టిక్కీ రాయల్, పిసిసి సభ్యులు బుల్లెట్ రవి, ధనంజయనాయుడు, వెంకటరమణ, వెంకటేస్, ఇనాయతుల్లా, మధుకుమార్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**20-2-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
అమావాస్య మ.01-27; ధనిష్ఠ మ.12-44
వర్జ్యం రా.07-03 ల 08-35
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** విద్యార్థులకు శుభ యోగం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** ఊహించని వార్తలు వింటారు. వివాదాలకు దూరంగా వుండడం మంచిది.

**కర్కాటకం:** ఆర్థిక బాధలను అధిగమిస్తారు. విద్యార్థులకు అధిక శ్రమ.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. శత్రువులు మిత్రులవుతారు.

**కన్య:** వృథా ఖర్చులుంటాయి. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**తుల:** ప్రముఖులతో పరిచయం. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. గృహ యోగం.

**వృశ్చికం:** సహోద్యోగులతో సన్నిహితం ఏర్పడుతుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**ధనుస్సు:** కుటుంబ సౌఖ్యం. వ్యాపారులకు పోటీ ఉంటుంది. ఖర్చులధికం.

**మకరం:** భూ వివాదాలు తీరుతాయి. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. కళాకారులకు ప్రోత్సాహం.

**మీనం:** నూతన వ్యక్తులతో పరిచయం. ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:19/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 844193
2nd Prize Rs.7000/- 13120
3rd Prize Rs.3500/-
00866 02770 04434 18312 19461
37422 63836 72876 81975 90528
4th Prize Rs.200/-
0155 0313 0429 1227 2040 2369 3944
4541 7915 9250
5th Prize Rs.100/-
0288 0551 1616 3371 4158 6815 7183
8016 9430 9629
6th Prize Rs.50/-
0022 1569 3079 4404 5763 6808 8600
0091 1611 3192 4605 5970 7041 8931
0109 1700 3227 4650 6085 7223 9245
0145 1704 3284 4970 6122 7599 9332
0159 2305 3362 4974 6126 7702 9460
0226 2316 3368 5048 6255 7757 9480
0332 2389 3529 5111 6257 7932 9549
0521 2399 3607 5121 6361 7974 9616
0790 2466 3667 5127 6380 8069 9635
0849 2590 3680 5283 6428 8245 9763
0956 2819 3694 5380 6434 8399
1174 2827 3919 5489 6453 8404
1486 2896 3920 5590 6632 8429
1513 2967 4037 5649 6646 8510
1516 3035 4219 5759 6734 8560

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 233917
2nd Prize Rs.7000/- 35353
3rd Prize Rs.3500/-
00348 00353 08739 24332 28007
56845 70429 74221 97489 97530
4th Prize Rs.200/-
0065 0116 0230 0335 1279 2703 5132
8461 8646 8698
5th Prize Rs.100/-
0997 1227 1648 3818 3845 4845 6400
7757 8695 9233
6th Prize Rs.50/-
0058 1491 3270 4507 6198 7707 9109
0080 1499 3348 4554 6476 7832 9194
0097 1682 3747 4833 6525 8002 9235
0164 1694 3977 4911 6539 8107 9446
0273 1735 4055 4994 6669 8209 9467
0457 1874 4104 5241 6732 8365 9532
0694 1937 4139 5253 6830 8473 9568
0734 1985 4155 5278 6922 8508 9821
0819 2218 4159 5440 6978 8603 9827
0847 2378 4204 5515 7095 8644 9925
0904 2436 4228 5581 7490 8672
0947 2561 4306 5593 7504 8706
1059 2683 4343 5753 7582 8831
1158 2750 4419 6051 7634 8862
1315 3000 4474 6177 7671 8914

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:19/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 372285
2nd Prize Rs.7000/- 95149
3rd Prize Rs.3500/-
10882 16615 24380 24704 30834
39009 67523 87235 91444 99742
4th Prize Rs.200/-
0874 1690 2243 2385 2783 2847 3757
4520 5946 9485
5th Prize Rs.100/-
0019 1983 2938 3320 4483 4946 5592
6317 6436 9281
6th Prize Rs.50/-
0279 0949 2332 3769 5875 7126 8912
0443 1029 2379 3925 6063 7176 9163
0447 1053 2580 4015 6070 7296 9175
0470 1096 2654 4095 6120 7531 9340
0490 1201 2675 4142 6228 7551 9365
0503 1288 2738 4246 6432 7626 9536
0557 1323 2756 4275 6533 7692 9603
0562 1895 3014 4569 6578 7940 9612
0581 2035 3066 4907 6591 7957 9897
0597 2042 3069 5045 6617 8085 9952
0651 2132 3522 5307 6857 8231
0781 2185 3526 5383 6964 8406
0813 2196 3612 5562 7002 8587
0875 2276 3666 5686 7011 8656
0945 2277 3670 5819 7072 8900

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 667536
2nd Prize Rs.7000/- 43513
3rd Prize Rs.3500/-
09313 20995 28342 39233 42931
53848 63651 86431 94809 97513
4th Prize Rs.200/-
1978 2430 4317 5019 5427 6666 6928
7394 7599 8230
5th Prize Rs.100/-
0057 0271 0922 5351 5814 6312 8037
8769 9133 9342
6th Prize Rs.50/-
0022 0793 2101 3455 5368 6930 8723
0030 0809 2156 3613 5545 7072 8893
0260 0820 2160 3976 5575 7229 8930
0288 0849 2250 4049 5693 7287 8940
0289 0872 2460 4124 5944 7388 9144
0351 1003 2464 4227 6067 7649 9376
0354 1264 2529 4348 6250 7810 9409
0382 1351 2630 4387 6317 7841 9464
0421 1468 2702 4397 6320 7984 9633
0535 1695 2795 4473 6343 8254 9868
0559 1823 3053 4691 6364 8294
0647 1889 3092 4773 6580 8315
0654 1919 3228 5138 6719 8320
0679 1995 3364 5218 6790 8329
0773 2019 3388 5221 6891 8621

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:19/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 482299
2nd Prize Rs.7000/- 27622
3rd Prize Rs.3500/-
00483 06029 24085 47672 53181
56719 70257 71356 75846 98738
4th Prize Rs.200/-
0386 0812 2635 5583 6959 6975 7655
9090 9169 9507
5th Prize Rs.100/-
1179 2088 2788 3919 4317 6275 6747
7101 7946 9646
6th Prize Rs.50/-
0122 1472 3054 4745 6347 7595 8725
0166 1752 3308 4980 6349 7642 8865
0493 1769 3448 5108 6459 7740 8890
0517 1776 3451 5111 6636 7862 9215
0592 1923 3496 5132 6710 7877 9268
0607 2014 3817 5167 6822 7917 9309
0676 2240 3877 5265 6879 7987 9529
0696 2346 3949 5279 7053 8087 9769
0710 2347 3970 5402 7094 8092 9845
0726 2525 4089 5551 7359 8251 9893
1242 2575 4240 5557 7411 8309
1251 2694 4342 5981 7436 8444
1266 2931 4358 6116 7460 8456
1297 2943 4604 6129 7484 8565
1444 2969 4706 6238 7490 8631

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 528119
2nd Prize Rs.7000/- 30868
3rd Prize Rs.3500/-
15561 26211 34321 42499 47836
50034 64165 84038 84470 87308
4th Prize Rs.200/-
0215 1591 1912 4481 4942 5651 6007
6460 7053 9915
5th Prize Rs.100/-
2333 3585 3659 4114 4767 6448 7332
7336 7641 7911
6th Prize Rs.50/-
0066 2094 3805 5393 6666 7947 9044
0101 2306 3864 5519 6688 8060 9268
0151 2508 3878 5653 6695 8280 9435
0242 2644 3891 5683 6716 8311 9497
0654 2785 3995 5951 6739 8443 9623
0661 2792 4044 5981 6852 8473 9639
0704 2823 4061 6012 6969 8516 9688
0713 2884 4270 6131 7034 8552 9870
0823 2967 4308 6248 7119 8660 9954
0826 3087 4519 6317 7135 8699 9956
1128 3112 4687 6333 7229 8875
1417 3488 4703 6344 7525 8958
1490 3677 5000 6379 7652 9004
1642 3712 5075 6494 7717 9011
2080 3750 5287 6512 7720 9023

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:19/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 639226
2nd Prize Rs.7000/- 86440
3rd Prize Rs.3500/-
00650 01425 01859 05320 09477
09747 50266 70958 84663 95638
4th Prize Rs.200/-
0152 0371 0379 1349 3325 4477 6271
6767 7220 8983
5th Prize Rs.100/-
0659 1021 1412 1475 2159 3998 5594
7524 8754 9577
6th Prize Rs.50/-
0027 1824 3005 4386 5894 7886 8710
0213 1848 3198 4555 6017 7892 8826
0355 1977 3213 4649 6392 7930 9079
0368 2019 3364 4981 6410 8102 9489
0390 2139 3403 5203 6434 8138 9691
0435 2226 3500 5214 6445 8154 9736
0466 2248 3542 5274 6585 8163 9777
0473 2294 3641 5334 6619 8205 9808
0780 2570 3648 5343 6797 8228 9887
0879 2576 3763 5392 7135 8283 9925
0902 2756 3801 5673 7213 8377
0904 2901 3893 5674 7248 8384
1031 2908 4083 5684 7337 8410
1478 2933 4096 5751 7596 8635
1693 2997 4250 5841 7647 8693

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 548441
2nd Prize Rs.7000/- 07034
3rd Prize Rs.3500/-
07689 35705 38863 48105 51312
58691 67758 86132 96551 98354
4th Prize Rs.200/-
0405 2034 2273 3134 3455 5057 5690
6180 6896 8012
5th Prize Rs.100/-
0133 1695 3061 3667 4420 6300 6644
7581 7818 8332
6th Prize Rs.50/-
0012 1843 3033 4004 5181 6851 8855
0161 2023 3233 4009 5242 6868 8992
0327 2119 3368 4017 5336 7058 9143
0420 2192 3469 4078 5488 7092 9217
0436 2265 3481 4093 5750 7176 9486
0492 2280 3501 4171 5775 7348 9516
0505 2421 3617 4184 5856 7438 9610
0598 2422 3638 4311 5936 7650 9648
0790 2587 3659 4387 5985 7655 9655
0826 2728 3739 4570 6052 7777 9668
1324 2775 3792 4635 6198 8152
1360 2820 3851 4703 6443 8280
1467 2853 3878 4777 6725 8350
1476 2864 3889 4818 6805 8509
1799 2903 3899 4997 6841 8671

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:19/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 927280
2nd Prize Rs.7000/- 52659
3rd Prize Rs.3500/-
00707 41772 42379 45006 52531
63250 64096 74869 75703 93971
4th Prize Rs.200/-
0587 1180 2103 3317 3463 6809 7336
7675 8985 9434
5th Prize Rs.100/-
0484 0605 1768 2369 3101 3362 5304
5932 7024 9488
6th Prize Rs.50/-
0034 1773 3044 3907 6026 7504 9141
0093 1788 3063 3917 6085 7590 9147
0271 1839 3140 4111 6128 7624 9221
0540 2180 3141 4260 6192 7723 9466
0554 2191 3148 4495 6416 7820 9592
0619 2229 3164 4552 6443 7870 9679
0621 2263 3209 4668 6486 7929 9724
0921 2462 3329 4713 6488 8353 9768
1022 2559 3504 4779 6637 8422 9901
1094 2628 3516 4891 6652 8733 9990
1143 2665 3624 4907 6660 8823
1154 2696 3726 5162 6790 8861
1270 2714 3730 5338 7134 8896
1375 2922 3785 5534 7445 8945
1629 2939 3815 5705 7487 9048

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 745358
2nd Prize Rs.7000/- 62138
3rd Prize Rs.3500/-
03660 04758 09351 09762 25873
28879 45677 55250 81704 86307
4th Prize Rs.200/-
1305 1826 3832 4140 4693 5459 6032
9435 9831 9919
5th Prize Rs.100/-
0650 0715 1123 1639 1943 4339 4350
6101 6780 9177
6th Prize Rs.50/-
0027 1400 2869 4805 5786 6956 8605
0124 1476 2878 4815 5829 7003 8773
0141 1670 2922 4875 5872 7191 8861
0193 1879 3052 4984 5923 7276 8939
0243 1883 3127 5155 6102 7362 9125
0336 1958 3525 5196 6141 7414 9145
0366 1965 3647 5219 6217 7573 9297
0556 2000 3819 5223 6224 8180 9421
0557 2012 4004 5251 6250 8271 9465
0575 2192 4187 5398 6348 8325 9928
0725 2227 4300 5539 6472 8334
1000 2307 4359 5554 6572 8403
1094 2331 4405 5632 6646 8414
1178 2641 4408 5699 6729 8556
1372 2791 4675 5752 6786 8571

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:19/02/23

SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 948870
2nd Prize Rs.7000/- 61604
3rd Prize Rs.3500/-
15735 26725 37588 48428 59462
61272 72323 72622 83114 94304
4th Prize Rs.200/-
0049 1442 1689 2188 4289 6061 6661
7128 8494 9132
5th Prize Rs.100/-
1195 1684 2431 3630 3860 4036 4523
5552 6996 9844
6th Prize Rs.50/-
0028 1057 2852 4476 6045 7693 8973
0042 1187 2920 4534 6200 7731 9119
0280 1385 2931 4547 6431 7803 9404
0354 1474 2992 4592 6433 7989 9458
0378 1664 3132 4663 6444 8081 9567
0435 1667 3250 4696 6517 8178 9581
0481 1687 3302 4762 6594 8397 9804
0490 2045 3482 4772 6667 8490 9838
0500 2107 3694 4866 7002 8586 9946
0595 2434 3801 5084 7036 8794 9950
0670 2440 3962 5438 7047 8809
0693 2647 4039 5514 7369 8821
0820 2785 4379 5567 7547 8874
0847 2786 4396 5616 7559 8921
0900 2842 4454 5743 7658 8960

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 214236
2nd Prize Rs.7000/- 36945
3rd Prize Rs.3500/-
14511 25830 36334 36830 47589
58234 69488 71916 82623 93375
4th Prize Rs.200/-
0027 0652 1049 1925 4464 4903 5471
6367 7552 7712
5th Prize Rs.100/-
0266 2260 3525 4254 4402 7180 7192
7458 8548 9620
6th Prize Rs.50/-
0107 1547 3321 4809 5919 7973 9219
0247 1570 3578 4852 5962 8006 9224
0436 1779 3719 4901 6306 8084 9241
0437 1887 3732 4947 6772 8107 9288
0440 1889 3853 5090 6797 8144 9298
0679 1904 4048 5106 6875 8196 9307
0761 1920 4081 5178 7012 8202 9315
0810 2018 4482 5338 7052 8208 9373
0994 2306 4546 5464 7129 8218 9462
1137 2388 4557 5630 7149 8338 9888
1277 2446 4574 5652 7211 8539
1365 2567 4599 5727 7262 8674
1407 3021 4640 5763 7442 8706
1480 3104 4706 5789 7754 8941
1535 3266 4775 5858 7893 9078

# హర హర మహాదేవ శంభోశంకర



రథోత్సవానికి హాజరైన భక్త జనం

## కదిలిన గౌరీ శంకరుల రథాలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార:** 'కైలాస వాసీ భగవాన్ శ్రీకాళహస్తీశ్వరః కరోతు నిత్య కళ్యాణం కరుణా వరుణాలయః', హర హర మహా దేవ శంభోశంకర,'జై కాళి, జై జై భద్రకాళి' అంటూ గౌరీ శంకరుల రథాలు పురవీధుల్లో ఊరేగాయి. ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడ వీధుల్లో సుమారు మూడు లక్షల మంది వరకు కైలాసనాధుని రథోత్సవంలో పాల్గొన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదివారం రథోత్సవానికి వచ్చిన జనం రాత్రి తెప్పోత్సవం వరకు నిరీక్షించటం కనబడింది. మహాశివరాత్రి జనజాగరణ శనివారం, రథోత్సవం ఆదివారం రావటంతో జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉత్సవాల్లో యువత అధికంగా కనబడ్డారు. మహాశివరాత్రి జన జాగరణకు వచ్చిన పల్లెల్లోని జనం రథోత్సవం వరకు స్వామి అమ్మవార్ల సేవలో గడిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవానికి సంబంధించి హాలాహలాన్ని సేవించిన గరళకంఠుడు పునర్జన్మ ఎత్తినట్లు తమ ఆరాధ్యదైవాన్ని ఊరేగిస్తూ నిర్వహించే ఉత్సవాన్ని రథోత్సవం అని అంటారని చెబుతారు. ఈ ఉత్సవానికి ఏ ఏడాదికా ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతోంది, మహాశివ రాత్రి జన జాగరణలో కనురెప్పపాటు కునుకు తీసిన శ్మశానాధీశుడు మేల్కొన్న సందర్భంగా దేవదానవులు జరుపుకునే ఉత్సవాన్ని నంది సేవ అంటారు. ప్రజలుజరుపుకునే ఉత్సవాన్ని రథోత్సవం అంటారు. ఈ ఉత్సవాన్ని తిలకించుటకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వచ్చారు. ఉదయం స్వామి అమ్మవార్లను 11 గంటలకు ముందే ఆలయం నుంచి బయటికి తెచ్చారు. ఆలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు నాటి రాజులు బహూకరించిన ఏడువారాల నగలు ప్రత్యేకాకర్షణగా మారింది. అలంకార గురుకుల్ ముస్తాబు చేసారు.

**అలంకార మండపంలో ప్రత్యేకాలంకారం:**

శనివారం అర్థరాత్రి దాటిన తరువాత నందిసేవలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఉదయం లింగోద్భవ అభిషేకం అనంతరం ప్రకటించిన వేళ ప్రకారం ఉదయం పదిగంటలకే ముస్తాబు చేసారు. దేవాలయంలో ప్రదక్షిణలు జరిపిన తరువాత శాస్త్రోక్తంగా పాతాళవినాయక ఆలయం ఎదురుగా ఉన్న శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి నిప్పాళ, మురారి వారి మండపం వద్దకు తీసుకొచ్చారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ నాట్యాలు చేసే బృందాలు, భారీ ఎత్తున భక్తులకు కనువిందుచేసే అంశాలతో ముందుకు సాగారు. మండపాల వద్ద వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధార్చకులు డాక్టర్ ఎస్ఎంకె స్వామి నాధన్ గురుకుల్ హోమం పెట్టి పూజలు జరిపి సంకల్పం చేసారు.ఈ కార్యక్రమాల్లో ఉభయ దారులు కోనేటి జగదీశ్వర రావు కుటుంబసభ్యులు సంకల్పం చేయగా అలాగే అదిధులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధర్మకర్తల మండలి సభ్యులుతో సంకల్పం చేసి పూజలు జరిపారు.

**శాస్త్రోక్త పూజలు - సాగిన గౌరీశంకరుల రథాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించబడుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆరవ రోజు రథోత్సవం ఘనంగా విజయవంతంగా సాగింది.నిప్పాళ మండపం వద్ద శాస్త్రోకంగా పూజలు జరిపి పదకొండున్నర గంటలకు సోమాస్కందమూర్తిని రథంలో ప్రతిష్టించారు. అనంతరం రథాన్ని లాగే పర్యవేక్షణబాధ్యతను చేపట్టిన నిర్వాహకుడు నిమ్మకాయమీద కర్పూరం ఏర్పాటు చేసి దిష్టి తీసారు.అనంతరం నాయకులు అధికారులు అంగరంగ వైభవంగా స్వామి రథాన్ని కదలించారు. అలాగే అమ్మవారి రథాన్ని కూడా కదిలించారు.ఈ వైభవాన్ని చూడటానికి భక్తులు తండోపతండాలుగా పాల్గొన్నారు.



## టిటిడి ఆస్తుల రక్షణకు చర్యలు వేగవంతం!

### అన్యాక్రాంతమైన స్థలాలపై చట్టపరంగా ముందుకు

### టిటిడి నివేదికపై తిరుపతివాసుల్లో ఆందోళన

**తిరుపతి,ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగ ప్రత్యక్షదైవవ... వడ్డీకాసుల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు విరాళంగా ఇచ్చిన ఆస్తులతోబాటు టిటిడి పరిధిలో ఉన్న ఆస్తుల రక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం చర్యలు వేగవంతం చేస్తోంది. ఇందులో భాగంగా దేవునికి చెందిన ఆస్తులు అన్యాక్రాంతమైన స్థలాల్లో భవనాలు నిర్మించుకున్న వాటిని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటిపై ప్రత్యేక నివేదిక తయారు చేయడంతో ఈ స్థలాలను కలిగివున్న యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా దేశంలోనేగాక తిరుమలకొండ క్రింద తిరుపతి నగరం పరిసరాల్లోనూ టిటిడి ఆస్తులు ఉన్నాయి. ఈ ఆస్తుల్లో కరకంబాడి మార్గంలోని ఉపాధ్యాయనగర్, గ్రాండ్‌వరల్డ్ పరిసరాల్లో, రేణిగుంట మార్గంలో కొరమేనుగుంట, ఆటోనగర్ పరిసరాల్లో 322 ఎకరాల వరకు స్థలాలు, టిటిడి పేరు చెబితేనే గుర్తుకు వచ్చే తిరుపతిలోని కేశవాయనగుంట, బైరాగిపట్టెడ, రైల్వేకాలనీ, అలిపిరి మార్గం, ఎంఆర్‌పల్లి, ఉల్లిపట్టెడ వంటి చోట్ల ఇలా ఉన్న స్థలాలు టిటిడివన్నట్లు సర్వే నంబర్లతో సహా టిటిడి ఎస్టేట్ విభాగం జిల్లాలోని సబ్ రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయాల అధికారులకు నివేదికలు ఇచ్చారు. ఈ స్థలాలు అధికశాతం టిటిడివి కావడంతో వాటిని నిషేధిత జాబితాలో పొందుపర్చాలని రిజిస్ట్రేషన్ శాఖకు జాబితా అందించారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో చాలా వరకు పలువురు ఇళ్లు, అపార్టుమెంట్లు నిర్మించుకుని కాపురాలు ఉంటున్నారు. ఈ స్థలాలపై గత కొంతకాలంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. నిబంధనల మేరకు దేవాదాయశాఖకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పొందుపర్చాలి. ఈ నిబంధన అనుసరించి ఆయా సర్వేనంబర్లను జాబితాలో పొందుపరిచారు. తిరుపతిలో ఇప్పుడు ఈ స్థలాలు రిజిస్ట్రేషన్లు ఆగిపోవడంతో కొందరు కొనుగోలుచేసిన బాధితులు లబోదిబోమంటున్నారు. త్వరలోనే సబ్‌డివిజన్ల వారీగా సర్వేనంబర్లతో టిటిడి తుది జాబితా అందజేస్తే స్థలాలు కొనుగోలచేసిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారనుందనే చర్చ వినిపిస్తోంది. ఇదిలా ఉండగా దేశవ్యాప్తంగా 85వేలకోట్ల రూపాయలు విలువ చేసే 960 ఆస్తులు ఉన్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం గుర్తించి, ఈ ఆస్తులకు సంబంధించి పూర్తిగా పరిరక్షించే విషయంలో జియోఫెన్సింగ్ కూడా చేస్తున్నారు. 1974వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో పలు రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో టిటిడి దేశవ్యాప్తంగా 113 ఆస్తులను వదులు కున్నట్లు ఇప్పటికే గుర్తించారు.



### తిరుమల రెండోఘాట్‌లో

## పిట్టగోడను ఢీ కొన్న ఆర్టీసి బస్సు

### కాల్వలోకి ఒరగడంతో తప్పిన భారీప్రమాదం!

**తిరుమల, ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే రెండోఘాట్‌రోడ్డుపై ఆదివారం ఉదయం భారీ ప్రమాదం తప్పింది. ఘాట్‌లో కొండపైకి చేరుకునేందుకు కిలోమీటరు దూరం ఉండగానే ముందు వెళుతున్న ట్యాక్సీ, ద్విచక్ర వాహనాలు ఓవర్‌టేక్ చేయడాన్ని గమనించిన ఆర్టీసి తిరుపతి బస్సుడ్రైవర్ బస్సును కుడివైపుకు తిప్పడంతో అదుపుతప్పి భాష్యకార్లసన్నిధి మార్గం సమీపంలో పిట్టగోడను ఢీ కొని కాల్వలోకి ఆర్టీసి బస్సు దూసుకెళ్ళింది. ఈ సంఘటనలో అదృష్టవశాత్తు ఎవరికీ చిన్నపాటి గాయాలు కూడాకాలేదు. బస్సులో తిరుపతి నుంచి తిరుమలకు 30మంది వరకు యాత్రికులు, టిటిడి ఉద్యోగులు ఉన్నారు. ఈ మలుపువద్ద ఏ మాత్రం అజాగ్రత్తగా ఉండి బస్సును ఎడమవైపుకు మళ్లించి ఉన్నా 40 అడుగుల లోతులో లోయ ఉంది. అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి, మలుపువద్ద ఓవర్‌టేక్ చేయబోయిన జీపు, ద్విచక్రవాహన దారుడిని తప్పించబోయి పిట్టగోడను ఢీకొంది. ఈ సంఘటనతో ఘాట్‌లో కొంతసమయం ట్రాఫిక్ స్తంభించింది. బస్సులోని ప్రయాణీకులు కొంతదూరంలో నడిచి కొండపైకి చేరుకున్నారు. రెండోఘాట్‌లో ఈ మలుపు ప్రాంతంలో, లింకురోడ్డు మలుపు ప్రాంతంలో వాహనాలు ఓవర్‌టేక్ చేయడాన్ని నియంత్రించాల్సి నఅవసరం ఉంది.

## మద్యం 'మత్తు'లో కొండకొస్తున్నారు!

### జిఎన్‌సి టోల్‌గేట్‌లో పట్టుబడుతున్న మందుబాబులు

### నివ్వెరపోతున్న పోలీసులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుపతి నగరం శివార్లలో మద్యం సేవించి ఆపై ఘాట్‌రోడ్డులో వాహనాలు నడుపుకుంటూ మందుబాబులు ఎంచక్కా తిరుమల కొండకు వచ్చేస్తుండటం సంచలనం కలిగిస్తోంది. ఎవరికీ అనుమానంరాకుండా అలిపిరి టోల్‌గేట్ తనిఖీ కేంద్రంనుంచి తప్పించుకుని తిరుమలకు వస్తుండటంతో అనుమానంతో తిరుమల ట్రాఫిక్ పోలీసులు గత రెండు వారాలుగా చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో ట్యాక్సీడ్రైవర్లు, కొందరుస్థానికులు చివరకు టిటిడి ఉద్యోగులు ఇద్దరు ముగ్గురు పట్టుబడటం విస్మయం కలిగిస్తోంది. మద్యం సేవించి ద్విచక్ర వాహనాల్లో కొండపైకి వస్తున్న వారిలో కొంతమంది ఆలయ సిబ్బంది కూడా పట్టుబడటం,ఇటీవల న్యాయస్థానంలో 22మంది మందుబాబులు జరిమానాలు చెల్లించడం తిరుమల,తిరుపతిలో హాట్‌టాపిక్‌గా మారింది. తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడాల్సినవాళ్లే ఇలా విరుద్దంగా కార్యకలాపాలకు పాల్పడుతుండటం చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా తరచూ తిరుమలకొండపై మద్యం బాటిళ్లు, మాంసంతో కొందరు పట్టుబడుతున్నారు. తాజాగా శనివారం తిరుమలలో బార్బర్ క్వార్టర్స్ వద్ద 22మద్యం బాటిళ్లతో నలుగురు వ్యక్తులు ఎస్ఇబి అధికారులకు పట్టుబడ్డారు. అనంతపురం జిల్లా బత్తలపల్లికి చెందిన సుమలత, నాగేంద్రప్రసాద్, బిన్నీ, ప్రవీణ్‌కుమార్ ఈ మద్యం బాటిళ్లను తనిఖీలుదాటుకుని కొండకు తీసుకురావడం విశేషం. సాధారణంగా తిరుమలకు ప్రధాన రోడ్డు మార్గం అలిపిరి వద్ద తనిఖీకేంద్రం దాటుకుని ఘాట్‌లో వస్తుంటారు. అలిపిరిలో క్షుణ్ణంగా లగేజీ బ్యాగ్‌లు, ప్రతి భక్తుడిని,స్థానికుడిని భద్రత సిబ్బంది నిశితంగా తనిఖీ చేసి ఆ తరువాత అనుమతిస్తారు. మద్యం సేవించి ఉన్నా వెనక్కుపంపుతారు. నిషేధిత పదార్థాలు కలిగివున్నా పట్టుకుని పోలీసులకు అప్పగిస్తారు. ఇంత పటిష్ట తనిఖీల్లోనూ కొందరు ట్యాక్సీడ్రైవర్లు, ద్విచక్రవాహనదారులు మద్యం సేవించి తిరుమలకొండకు వచ్చేస్తుండటం కొసమెరుపు. ఇటీవల తిరుమల ట్రాఫిక్ పోలీసులు తరచూ జిఎన్‌సి టోల్‌గేట్‌లో చేపట్టిన ఆకస్మిక బ్రీత్ అనలైజర్ తనిఖీల్లో మందుబాబులు పట్టుబడటం ఆశ్చర్యకరం.

**పుణ్యక్షేత్ర పవిత్రతకు భంగం వాటిల్లేలా!:**

తిరుమల పుణ్యక్షేత్రాన్ని పవిత్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రదేవాదాయశాఖ 1987లోనే చట్టంచేసింది. తిరుమలలో మద్యం, మాంసం,ధూమపానం సేవించడం నిషేధం. అంతేగాక వీటిని తీసుకురావడం కూడా నిషేధించింది. చివరకు ఇళ్లలో పెంచుకునే పెంపుడు కుక్కలను కూడా నియంత్రించారు. ఈ నిబంధనను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అమలుచేస్తున్నారు. అయితే కొందరు తరచూ తిరుమలపైకి మద్యం,మాంసం, కోడిగ్రుడ్లు,సిగరెట్లు తరలించి పట్టుబడుతున్నారు. గత ఏడాదిలో ఇలాంటి కేసులు తగ్గుముఖం పట్టాయి. మళ్ళీ నూతన ఏడాదిలో ఏకంగా మద్యం సేవించి వాహనాలు నడుపుకుంటూ తిరుమలకు వచ్చేస్తున్నారు. ట్యాక్సీడ్రైవర్లు, కొందరుస్థానికులు, చివరకు టిటిడి ఉద్యోగులు కూడా వుండటం ఆందోళన కలిగించే అంశం. రెండు వారాల్లోనే తిరుమల పోలీసులు 22 డ్రంక్ అంక్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం ఇందుకు తార్కాణం. తిరుమల పవిత్రతను కాపాడటంలో యాత్రికులతో బాటు స్థానికులు కూడా సహకరించాలని అటు టిటిడి ఇటు పోలీసు వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## సంస్కరణలు సఫలం, లింగోద్భవ దర్శనం సక్సెస్



లింగోద్భవ దర్శనానికి హాజరైన ఎంఎల్ఎ

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ప్రతి ఏడాది విమర్శలు వివాదాలు, ఆరోపణలకు గుర్తై రసాభాసగా మారే మహాశివరాత్రిలో ఎంతో ప్రతిష్టాత్మకమైన లింగోద్భవ దర్శనం ఈ ఏడాది శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి,చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వి కె సాగర్‌బాబు,డివైయస్‌పి విశ్వనాథం, సిఐ అంజూయాదవ్ పర్యవేక్షణలో ప్రణాళికా బద్దంగా వ్యవహరించి విజయవంతం చేశారు. ప్రతి ఏడాది లింగోద్భవ దర్శనం అంటే అమ్మో అనుకునే విఐపిలు, సామాన్య భక్తులు ఈ సారి ఎంతో చక్కగా దర్శనం చేసుకోగల్గినారు. గతంలో లింగోద్భవ అభిషేకమంటే కేవలం స్వామి గర్భగుడి వద్ద మాత్రమే విఐపిలను అనుమతించే వారు. దాంతో అమ్మవారికి అభిషేకం జరిపినా అక్కడకు ఎవరూ వెళ్లే వారు కాదు. దాంతో గందరగోళంగా మారేది. అయితే ఈ ఏడాది పలుమార్లు అర్చకులతోచర్చించిన మీదట అమ్మవారి ఆలయంలో ప్రారంభించే అభిషేకాన్ని రెండు గంటల ముందు నిర్వహించుటకు అంగీకరించి ఆదివారం వేకువ జాము 2.45 గంటలకే ప్రారంభించారు. సమయపాలన విజయానికి తొలిమెట్టుగా మారింది. విఐపిలు, వివిఐపిలను మొదట అనుమతించటంతో దాంతో స్వామి గర్భగుడివద్ద కొంత రద్దీ తగ్గింది. అయితే ప్రకటించిన సమయం ప్రకారం స్వామి గర్భగుడిలో కూడా మూడున్నర గంటలకు అభిషేకం ప్రారంభించారు.దాంతో ప్రతి భక్తునికి దర్శనం భాగ్యం కల్గింది.

ఈ ఏడాది శివరాత్రి పర్వదినాన చోటు చేసుకున్న సంఘటనలతో లింగోద్భవ అభిషేకానికి అర్బన్ ఎస్‌పి పరమేశ్వరరెడ్డి,ఎఎస్‌పి సుప్రజ,డిఐయస్‌పి విశ్వనాథం, సిఐ అంజూయాదవ్‌లు ఎంతోసమయ స్ఫూర్తితోవ్యవహరించి సుఖాంతం చేశారు. తమిళనాడుకు చెందిన నాటుకోటు చెట్టియార్ల కుటుంబానికి చెందిన మాజీబోర్డు సభ్యుడు రామనాధం శెట్టియార్‌కు అవకాశం కల్పించారు. దాంతో ప్రతి ఒక్క భక్తుడు ఎంతో సంతృప్తిగా గత పాతికేళ్లుగా తాము ఇలా దర్శించుకోలేదంటూ సంతృప్తి వ్యక్తం చేశారు.

## జగన్ ప్రభుత్వం ప్రజాస్వామిక హక్కులు కాలరాస్తోంది: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామిక హక్కులను కాలరాచే స్థితిలో జగన్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీవో నెంబరు ఒకటిని రద్దు చేయాలని సిపిఐ రాష్ట్రసమితి కార్యదర్శి,మాజీ ఎంఎల్ఎ కె.రామకృష్ణ డిమాండ్ చేసారు.ఎన్ని నిరసనలు చేసినా ఏపీ ప్రభుత్వం ఈ విషయంలో కనీసం చలించడంలేదని ఆరోపించారు.ఆదివారం మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఐక్య పోరాట వేదిన సదస్సులో రామకృష్ణ మాట్లాడుతూ జగన్ ఓ మూర్ఖుడన్నారు.ఆయన నేతృత్వంలోని ప్రభుత్వం నిరంకుశ చర్యలను అమలు చేస్తోందన్నారు. ఉద్యమాలను తీవ్రంగా అణచివేసిందన్నారు. జీవో నెంబరు1 అమలు నిలుపు చేయలేదన్నారు.దీనిపై హైకోర్టు స్టే ఇచ్చినా ప్రభుత్వం స్పందించడంలేదన్నారు. యుటీఎఫ్ ఉపాధ్యాయులు గన్నవరంలో ప్రైవేటు స్థలంలో ధర్నా చేస్తే, ప్రభుతవం అరెస్టులతో అడ్డుకుందన్నారు.సీఎం జగన్ ఆదేశాలతో అధికారులు ఎవ్వరిని లెక్క చేయడం లేదన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో టీడీపీ అధినేత



చంద్రబాబు పర్యటన ప్రశాంతంగా జరిగిందన్నారు. మూడో రోజుమాత్రం అడ్డుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు.అనపర్తిలో చేతగాని దద్దమ్మల్లా అధికార పార్టీ వ్యవహరించిం దన్నారు.పోలీసులు ఖాకీ బట్టలు వేసుకున్న పక్కా జీతగాళ్లని ఆరోపించారు. ఐపీఎస్ అధికారుల తీరు అంతే ఉందన్నారు.తాము పట్టిన కుందేళ్ళకు మూడే కాళ్ళు అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరి స్తోందన్నారు.జీవో నెంబరు 1 రద్దును కోరుతూ త్వరలో చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## రాయలసీమ నికరజలాల దోపిడీని అడ్డుకుంటాం

### రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నవీన్‌కుమార్‌రెడ్డి

**తిరుపతి,ఫిబ్రవరి19ప్రభాతవార్తప్రతినిధి:** తుంగభద్రపై ఆధారపడి కొనసాగుతున్న హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి,ఆర్డిఎస్,కెసి కాలువల నికర జలాల పరిరక్షణకు రాజోలి బండనుండి రిక్రియేషన్ క్లబ్‌గ్రౌండ్ ఆదోని వరకు మహాపాదయాత్ర ,ప్రజాప్రదర్శన చేపడుతున్నట్లు రాయలసీమ పరిరక్షణ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈనెల25వతేదీ నుండి 28వరకు జరిగే సభ, ప్రదర్శన పోస్టర్లను ఆదివారం విడుదల చేశారు. రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో కలసి వచ్చే ప్రజాసంఘాల,ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖం రెడ్డి ఆధ్వర్యంలో ఈ మహాపాదయాత్ర సాగుతుందన్నారు. కర్నాటకలో అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రప్రభుత్వం జాతీయ హోదా కల్పిస్తూ 5,300కోట్ల రూపాయలు నిధులు బడ్జెట్‌లో మంజూరుచేసినా రాయలసీమలోని ప్రజాప్రతినిధులు రోమ్‌చక్రవర్తులులాగా మారార న్నారు. రాయలసీమజిల్లాలోని రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించే తుంగభద్ర మన జీవనాధారం అని చాటారు. కర్నాటకలో ఎన్నిక లను దృష్టిలో ఉంచుకుని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ స్వార్థప్రయోజనాలకు అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు అనుతివ్వడం అన్యాయమన్నారు. రాయలసీమనికరజలాల పాదయాత్ర, ప్రజాప్రదర్శనను విజయవంతంచేయాలని నవీన్ విజ్ఞప్తి చేశారు.



### భగవంతుని పాదాల చెంత

## జీవితం అంకితం

### భక్తాగ్రేసరుడు అనంతాళ్వారు అవతారోత్సవం

**తిరుమల, ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై వివిధ రకాల సుగంధభరిత పుష్పాల మొక్కలతో పూలతోటను ఏర్పరచి, భగవంతుని పాదాల వద్ద తన జీవితాన్ని పుష్పంగా సమర్పించుకున్న భక్తాగ్రేసరుడు అనంతాళ్వార్‌అని జీయంగార్లు, పండితులు తెలిపారు. వైష్ణవ భక్తాగ్రేసరుడు అనంతాళ్వారు 969వ అవతారోత్సవాలు ఆదివారం తిరుమలలోని అనంతాళ్వారుతోటలో జరిగాయి. తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి అనుగ్రహభాషణం చేశారు.

102ఏళ్ళ సుదీర్ఘ జీవనప్రస్థానంలో స్వామివారికి పుష్పకైంకర్యాన్ని ప్రారంభించింది అనంతాళ్వార్ అని కొనియాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన బసవరాజు విజయ లక్ష్మి రచించిన 'భక్తి ముక్తి'పుస్తకాన్ని, అనంతాళ్వార్‌పై మరో కన్నడ పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అనంతాళ్వార్ వంశీకులు తాతాచార్యులు, టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి విజయలక్ష్మి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో జన జాగరణ



జనజాగరణ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన శిబిరాలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన శివయ్య సన్నిధిలో నిద్ర చేస్తే మంచిదనే నమ్మకం నేటికి ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వి కె సాగర్‌బాబులు వారి సిబ్బంది కలసి ఎలాగైనా భక్తులకు సదుపాయాలు కల్పించుటకు వారి మనోభీష్టానికి అనుకూలంగా డార్మెంటరీలను ఏర్పాటు చేశారు.స్థపద మండపం సమీపంలోనూ, అలాగే సన్నిధివీధి, శివయ్య గోపురంపక్కన కొత్తగా షెడ్లులను నిర్మించి నిద్రించుటకు అవకాశం కల్పించారు. కాలకృత్యాలు తీర్చుకోవటానికి మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. అంతేకాక ఈ ఏడాది మాస్టర్‌ప్లాన్‌లో ఖాళీ చేయించిన స్థలాల్లో చక్కగా పార్కింగ్‌లు ఏర్పాటు చేశారు.దాంతో భక్తులు రాత్రి జాగరణకు నిద్రించటానికి ఎంతో అనుకూలంగా మారింది.

**ఇదేక్కడి భక్త జనం స్వామి:**

దక్షిణ కైలాసానికి భక్తజనులు కడలి తరంగాల్లా కదలివచ్చారు.శనివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలో భక్తుల సందడి అంతంత మాత్రంగా ఉండగా మధ్యాహ్నం నుంచి పల్లె జనం తరలి వచ్చారు.దాంతో ఆలయంలో దర్శనానికి నిరీక్షించాల్సి వచ్చింది. రాత్రి పదకొండు గంటల వరకు కూడా భక్తులు దర్శనానికి నిరీక్షిస్తూ కనబడ్డారు. అయితే నూతనంగా ఏర్పాటు చేసిన క్యూలైన్లతో ఎలాంటి ఇబ్బంది లేకుండా సుదర్శనం చేసుకున్నారు.

**జాగరణకు అవకాశం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూర్వం రద్దీ లేని రోజుల్లో శివరాత్రి పర్వదినాన బాలజ్ఞానాంబిక ఆలయం నుంచి దక్షిణ గోపురం వరకు నిద్రించే వారు. శివరాత్రి వేళ శివుని సన్నిధిలో జాగరణ చేసినా, అక్కడ నిద్రించినా మంచి జరుగుతుందనే నమ్మకం ఉంది. అయితే మారుతున్న కాలానుగుణంగా నేడు భక్తుల సంఖ్య పెరిగింది. ఉత్సవాల్లో కొత్తదనం ఆపాదించుకుంది. దాంతో భక్తుల జాగరణకు కొంత ఇబ్బందికరంగామారింది.అయితే కొత్తగా బాధ్యతలు తీసుకొని శివరాత్రి బ్రహ్మోత్సవాల్ని శహభాష్ అంటూ నిర్వహిస్తున్న శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబు, వారిసిబ్బంది ధర్మకర్తల మండలి సభ్యులు భక్తుల మనోభావాల్నిగుర్తించి వారిని 'స్థపదమండపంతో పాటు నూతనంగా నిర్మించిన త్రినేత్ర డార్మెంటరీలో నిద్రించుటకు అవకాశం కల్పించారు. దాంతో భక్తుల మనోరథం తీరిందని పలువురు వ్యాఖ్యానించారు.

ఉచిత దర్శనానికి ఏర్పాటు చేసిన క్యూలైన్లు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తాము గతంలో ఎన్నడూ ఇంత ప్రశాంతంగా దర్శనం చేసుకోలేదంటూ పలువురు భక్తులు తమ సంతృప్తిని వ్యక్తంచేశారు. అలాగే రాత్రంతా శివనామ స్మరణతో జాగరణ చేసిన భక్తులు ఆలయంలో నిద్రించిన వారు వేకువ జామున లేచి లింగోద్భవ అభిషేక దర్శనం కూడా చేసుకున్నారు. ఇలాంటి వాతావరణానే తాము కోరుకున్నదని పలువురుసంతృప్తి వ్యక్తంచేశారు.

## 2024లో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు

### రాష్ట్రంలో సంస్థాగతంగా పార్టీబలోపేతం చేస్తా :తిరుమలలో పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు

**తిరుమల, ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఏరాజకీయ నాయకుడు చేపట్టని విధంగా ,ఒక సంకల్పంతో కాంగ్రెస్ ఎంపి, యువనేత రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర చేశారని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు గిడుగురుద్రరాజు తెలిపారు. దేశంలో ప్రజలందరినీ కలుసుకుంటూ చేపట్టిన యాత్రతో అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. 2024ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ఉంటుందని, ప్రభుత్వం కూడా ఏర్పాటుచేసి,ప్రధానిగా రాహుల్‌గాంధీ పదవిని చేపడతారని జోస్యం చెప్పారు. ఇందుకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులు అందించాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. పిసిసి అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన తరువాత శ్రీకాకుళం నుంచి చేపట్టిన పార్టీ నాయకులతో సంస్థాగత ఎన్నికల సమావేశం విజయవంతంగా జరుగుతోందన్నారు.

సోమవారం తిరుపతిలో పార్టీ నాయకులతో, 21న నెల్లూరుజిల్లాలో పార్టీ నాయకులతో సంస్థాగత ఎన్నికలు, పార్టీ బలోపేతం అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరినీ కలుపుకుని పనిచేయడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ఆదివారం ఉదయం పిసిసి అధ్యక్షుడు హోదాలో రుద్రరాజు దంపతులు తొలి సారిగా తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. రుద్రరాజువెంట పిసిసి ప్రధాన కార్యదర్శి దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి ఉన్నారు.

## కపిలేశ్వర ఆలయంలో శాస్త్రోక్తంగా లింగోద్భవ అభిషేకం

**తిరుమల,ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం వేకువజామున మహాశివరాత్రి పర్వదినం వేడుకల్లో లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం నిర్వహించి భక్తులకుసర్వదర్శనం కల్పించారు. ఇక రోజువారీ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం కపిలేశ్వరస్వామి ఉత్సవమూర్తి కామాక్షిమేత సోమస్కంధమూర్తి పురుషామృగ వాహనంపై భక్తులను అనుగ్రహించారు.

వార్త

నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.

-సత్యసాయి బాబా

# తప్పుడు ప్రచారాలకూ ఓ వేదిక...

ఆధునికత సంతరించుకుంటున్న నేటి సమాజంలో రోజురోజుకూ ఇంటర్నెట్ ప్రాధాన్యం పెరిగిపోతున్న సంగతి మనం దరికీ తెలిసిందే. అదేరీతిలో సోషల్ మీడియా కూడా అత్యంత ప్రభావవంతమైన శక్తిగా అవతరిస్తోంది. ఈ రంగాన్ని అడ్డుపెట్టుకుని కొన్ని చోట్ల ప్రభుత్వాలను సైతం కూలదోసే విధంగా విషప్రచారానికి కూడా బీజాలు పడుతున్నాయి. అలాగే విద్వేషపూరిత ప్రసంగాలకు సైతం వేదికలవుతున్నాయి. సరైన రీతిలో, సవ్యమార్గంలో వినియోగిస్తే సోషల్‌మీడియా సమాజానికి ఎంతో మేలు చేస్తుందనడంలో సందేహంలేదు. అధికార దాహం, పదవీ కాంక్షలతో రగిలిపోతున్న రాజకీయ పార్టీలకు నేడు సోషల్ మీడియా ఒకవిధంగా చెప్పాలంటే ప్రధాన అస్త్రంగానే లభించింది. అదే క్రమంలో సామాన్య పౌరులకు సైతం ఈ రంగంతో నిలదీసి ప్రశ్నించే ధైర్యం లభిస్తోంది. అయితే బోగస్ వార్తల ప్రచారం కూడా భారీ ఎత్తున కొనసాగుతున్నదనడానికి ఇటీవలి కాలంలో నిర్వహించిన సర్వేలే కీలకం. ఇజ్రాయిల్‌కు చెందిన పెగాసస్ సాఫ్ట్‌వేర్ సాయంతో రాజకీయ నాయకులు, వాణిజ్య, పాత్రికేయరంగానికి చెందిన పలువురు ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్న వివాదం ముగియకముందే మరో వివాదం ఇపుడు ప్రపంచదేశాలను కుదిపేస్తోంది. అదే ఇజ్రాయిల్ నుంచి టీమ్‌జార్జ్ అనే సంస్థ 30కిపైగా దేశాల ఎన్నికల్లో జోక్యం చేసుకున్నట్లు వెలువడిన కథనాలు ఇపుడు సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నాయి. ఎన్నికలను ప్రభావితం చేసేలా ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా రూపొందించింది. భారత్‌లోను ఈ సంస్థ తప్పుడు ప్రచారానికి దిగిందని అంతర్జాతీయ మీడియా కథనాలతో ఈ కొత్త సంస్థ గురించి బయటి ప్రపంచానికి తెలిసింది. అడ్వాన్స్ ఇంపాక్ట్‌మీడియా సొల్యూషన్స్ పేరుతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ప్యాకేజిని రూపొందించి 30కిపైగా దేశాల్లోని క్లయింట్లకు అందించినట్లు సమాచారం. వాటిలో 27దేశాల్లో ఈ టీమ్‌జార్జ్ విజయవంతం అయినట్లు సాక్షాత్తూ ఆ సంస్థ ప్రకటించడాన్ని చూస్తే ఇపుడు సోషల్‌మీడియాపరంగా ఎంతమేర ప్రపంచ దేశాలను ప్రభావితం చేస్తున్నదో అవగతం అవుతోంది. కేవలం బోగస్‌వార్తల ప్రచారంతోనే దేశాల ఎన్నికలను సైతం ప్రభావితం చేసిందంటే ఈ సంస్థ పనితీరును చూసి ముక్కున వేలేసుకోవాల్సిందే. ఇజ్రాయిల్ మాజీ సైనికుడి నేతృత్వంలో ఈ టీమ్‌జార్జ్ నడుస్తోంది. హ్యాకింగ్, దౌర్జన్యం, ఆన్‌లైన్‌లో తప్పుడు ప్రచారాలే వీరి ప్రధాన అజెండా. వీటిని వెలికితీసేందుకు క్లయింట్ల పేరిట అంతర్జాతీయ కన్సార్టియం కృషిచేయడంతో ఈ అంశాలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని సోషల్‌మీడియా ఖాతాలను హ్యాక్‌చేసి మరీచూపించి సోషల్‌మీడియా ప్రచారాలు ఎలా నిర్వహించవచ్చో కూడా ప్రయోగాత్మకంగా చూపిస్తున్న ఈ సంస్థపై ఇపుడు ప్రపంచదేశాల్లో సర్వత్రా కలవరం వ్యక్తం అవుతోంది. ఇదంతా చట్టవ్యతిరేకం కాదా అని ప్రశ్నిస్తే చట్టప్రకారమే తాము నడుచుకుంటున్నట్లు కూడా టీమ్‌జార్జి యాజమాన్యం స్పందించింది. ఏదేని ఒక ప్రభుత్వాన్ని కూలదోసి ఎన్నికల్లో తమ క్లయింటు పార్టీకి మేలు చేయాలంటే చాలు ఈ సంస్థను సంప్రదిస్తే సరిపోతుంది. ఇక అన్నీ చూసుకుంటుంది. డాలర్లు విసిరేస్తే అన్నీ సమకూరుతాయన్న నమ్మకానికి అనుగుణంగానే ఈ సంస్థ పనిచేస్తుంది. క్లయింటుకు అనుగుణంగా వారి విజయాలను కాంక్షించేటట్లుగా ఈ సోషల్‌వీ ఁడియాలో బోగస్ వార్తలు ప్రసారం చేస్తుంది. ఇందుకు ప్రముఖ సోషల్‌మీడియా ఖాతాలన్నింటినీ వాడేస్తుంది. అవసరమైతే ఫేక్ ఖాతాలను కూడా తెరిచి వాటిపై ఉధృతమైన ప్రచారం నిర్వహిస్తుంది. అందుకు అనుగుణంగానే మూడొంతుల దేశాల్లో తాము విజయం సాధించినట్లు కూడా సంస్థ చెప్పుకుంటోంది. కేంబ్రిడ్జి అనలిటికా తరహాలోనే ప్రస్తుతం ఇజ్రాయిల్ టీమ్‌జార్జ్ పనిచేస్తున్నట్లు కూడా పాత్రికేయ బృందం పరిశోధనలో వెల్లడి అయింది. బ్రిటన్, అమెరికా, కెనడా, జర్మనీ, స్విట్జర్లాండ్, మెక్సికో, సెనెగల్, యుఎఇతో పాటు భారత్‌లో కూడా ఇదే తరహా ప్రచారానికి పాల్పడినట్లు అంతర్జాతీయ పాత్రికేయుల సమాఖ్య నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో బయటపడింది. భారత్‌లో హత్యకు గురయిన గౌరీ లంకేష్ స్ఫూర్తితోనే ఈ స్టింగ్ ఆపరేషన్ నిర్వహించి మొత్తం వాస్తవాలను వెలికితీసే లక్ష్యంతో పనిచేసినట్లు ఐజెసి ప్రకటించింది. ఇదేవిధానం కొనసాగితే ఇక ప్రజలను తప్పుదోవ పట్టించినట్లే. ఇదే తీరు కొనసాగితే సమాజం ఇక ఎటువైపు పోతున్నదన్న ప్రశ్నలు ఉదయిస్తాయి. ఎవ్వరైనాసరే తమకు నచ్చని వారుంటే చాలు విద్వేషపూరిత ప్రచారం పెరుగుతుందనడానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనం. స్టింగ్ ఆపరేషన్లతో వెలుగులోకి రాని పలు నిజాలను బహిరంగపరిచిన సంగతి తెలిసిందే. తెహల్కా నుంచి ఇటీవలి కాలంలో బిసిసిఐ చీఫ్‌సెలక్టర్ వరకూ స్టింగ్ ఆపరేషన్లతోనే సంచలనాలు వెలుగులోకి వచ్చాయి. అదేవిధంగా అంతర్జాతీయ పాత్రికేయుల ఫోరమ్ నిర్వహించిన ఆపరేషన్లు, కొనసాగించిన పరిశోధనలు కూడా కొన్ని ప్రభుత్వాలనే కూల్చేసాయి. పనామాపత్రాల కుంభకోణంలో దాయాది దేశంలో ప్రభుత్వమే కూలిపోయింది. అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్‌కు ఈ పత్రాలే కొంపముంచాయి. ప్రభుత్వంలోని అత్యున్నత పదవిలో కొనసాగుతూ బ్రిటన్‌లో అక్రమాస్తులు కూడబెట్టారన్న ఆరోపణలు ఆయన్ను ఉక్కిరిబిక్కిరి చేసాయి. చివరకు విచారణలో ఎన్నికల్లో పోటీకి అనర్హతను కూడా ఎదుర్కొన్న ఆయన అనారోగ్యంతో బ్రిటన్‌కు వలసపోయే దుస్థితి దాపురించింది. ఇపుడు కొత్తగా వస్తున్న ఇజ్రాయిల్ పెగాసస్, ఇపుడు టీమ్‌జార్జ్ వ్యవస్థలు ఇపుడు మరో పెద్ద ప్రమాదాన్నే తెచ్చిపెడుతున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

మంచి మాటయే గొప్ప అలంకారం, ఆభరణాలన్నీ నశిస్తాయి. కాని వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహరి

తోటి మానవులను అసహ్యించుకోవడం కన్నా, వారి యెడల నిరాదరణ చూపడమే ఘోరపాపం. అమానుషత్వానికి అర్థం అదే.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

శ్రీకాకుళం జిల్లాలో గ్రామీణప్రాంతాల్లో రోడ్లు,ఆయా గ్రామాలకు వెళ్లే కొన్ని ప్రధానమైన రోడ్లు కూడా సక్రమంగా ఉండడం లేదు. దారిడొంకలు లేని గ్రామాలెన్నో నేటికీ ఉన్నాయి. వాహనాల్లో కూడా వెళ్లడానికి వీలుకాక అనునిత్యం ప్రజలు పడే అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా ఈ దుస్థితిలో ఎలాంటి మార్పు ఉండకపోవడం పట్ల గ్రామీణ ప్రజల్లో అసంతృప్తి, ఆవేదన వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో కొన్ని మారుమూల గ్రామాలకైతే ఇప్పటికీరోడ్లన్న మాటేలేదు. కాలిబాటలు,అడవిదారుల గుండా, కొండగుట్టల మీదుగా ఎంతో అవస్తలు పడి వెళ్లాల్సి వస్తోంది. అక్కడ నుంచిఏదైనా అవసరంవచ్చి దూరంగాఉన్న పట్టణాల్లో ఏఆస్పత్రికో, కళాశాలలో వెళ్లాలంటే ఆ గ్రామాల మీదుగా పట్టణాలకు కూడా రోడ్లుసరిగాలేక, ప్రయాణం నరకయాతనగా ఉంటోంది. ఒక్కోచోట ప్రధాన రహదారులు కూడా గుంతలు పడిఉండడం,వాటిని బాగుచేసే నాథులు లేకపోవడంతో పట్టణ ప్రాంతాలకు వెళ్లేరోడ్లు కూడా అధ్వాన్నంగా ఉంటున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అంతా ప్రజల చేతుల్లో ఉంది

ఈ ఎనిమిదేళ్లలో తమ ప్రభుత్వం దేశాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని ప్రజల కోసం ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేసిందని తమ పార్టీ గురించి మోడీ గురించి కేంద్ర మంత్రులు,బిజెపి నాయకులు సభలు, సమావేశాల్లో గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇందుకోసం రేడియోను ఉపయోగించుకుంటున్నారు. సోషల్ మీడియాలోఅదే పనిగా ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టి తమపై పడేలా చూసుకుంటున్నారు. అయితే సంక్షేమ పథకాలే గెలిపించేటట్లయితే గతంలో పనిచేసిన సిఎంలు, ఎమ్మెల్యేలు ఓడిపోయి ఉండేవారు కాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### కేసులు పరిష్కారం అయ్యేనా?

ప్రజాప్రతినిధుల అవినీతి బాగోతాలు, వారిపై కేంద్ర దర్యాప్తు, నిఘా సంస్థలఅభియోగాల నమోదు నిత్యం మీడియాలో వస్తున్నాయి. అయినా, దశాబ్దాలు గడిచినా, కేసులు పరిష్కారం కావడం లేదు. పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందంటే ఇలా అవినీతికి పాల్పడి, అభియోగాలను ఎదుర్కొంటున్న వారు, బాహాటంగా సవాళ్లు విసురుతున్నారు. నిజానికి ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకర హెచ్చరిక అని చెప్పాలి. ఈ దురదృష్టకర పరిణామానికి మేధావులు పరిష్కారం చూపాలి.

-పి.నాగేష్, యాదాద్రిజిల్లా

### స్వార్థ రాజకీయాలు విడనాడాలి

మన భారతదేశంలో స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది భారతీయులు నిస్వార్థంగా స్వాతంత్ర్య పోరాటం చేసి అమరులయ్యారు. వారు బ్రిటీష్ కొలువులో ఉద్యోగాలు చేసి ఉండి ఉంటే లక్షలు సంపాదించేవారేమోకాని వారు అలా చేయలేదు. కాని నేడు మనదేశంలో రాజకీయ నాయకులు పదవులు అడ్డం పెట్టుకొని పందికొక్కుల్లా రాబందుల్లా ప్రజల సొమ్ము తింటున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఆయన పొందుపరిచిన రాజ్యాంగ సూత్రాలు తుంగలో తొక్కి స్వార్థపూరితంగా కోట్లు సంపాదిస్తున్నారు. ఇదే ఇలాగేపోతే ప్రజాస్వామ్యం అంతరించిపోయే అవకాశం ఉంది. కావునా రాజకీయ నాయకులు, పార్టీలు తమ పద్ధతులు మార్చుకోవాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట

### ప్రచార ఆర్భాటం

ఓట్ల కోసం, అధికారం కోసం ఏవేవో పథకాలు తేవడం వాటికి ఆకర్షణీయమైన పేర్లు పెట్టడం, ఆపైన రేడియో, దినపత్రికలు, సోషల్ మీడియాల్లో అదే పనిగా ప్రచారం చేసుకోవడం చేస్తున్నారు. దీనికోసం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారు. దేశాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారు. గతంలో పనిచేసిన ప్రధానమంత్రులు ప్రచారం కోసం ఇంతలా తాపత్రాయపడలేదు. డబ్బుల్ని ఖర్చు పెట్టలేదు. పని మాత్రం బాగా చేశారు.

-మిథునం, హైదరాబాద్

### అంకుర వ్యవస్థను అభివృద్ధిపరచాలి

దేశంలో అంకుర వ్యవస్థను అభివృద్ధిపరిచేందుకు 2016 జనవరిలో స్టార్టప్‌ఇండియా అనేపథకానికి కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే ఈ అంకురాలు అనుకున్న స్థాయిలో విజయవంతం కావడం లేదని ఇటీవలి కేంద్ర వాణిజ్యశాఖ వార్షిక నివేదిక స్పష్టం చేస్తోంది. ఔత్సాహికులు మంచి ఆవిష్కరణలను తీసుకువస్తున్నా క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ, వ్యాపారవేత్తలు కృషి చేయకపోవడం, మంచి ఆవిష్కరణలను విదేశీయ కంపెనీలు ఆకర్షణీయమైన ధరలుఅందించి ఎగరేసుకుపోవడం,సాంకేతికతకు సంబంధించి పరిజ్ఞానాలను అభివృద్ధిచేయకపోవడం ఇత్యాదికారణాలు అంకుర పరిశ్రమల విజయవంతంఅవకపోవడానికి ముఖ్య కారణాలు. అంకుర వ్యాపార నిర్వాహకులకు విస్తృతమైన వ్యాపార అవకాశాలు లభించడం లేదు. కేవలం ఆన్‌లైన్ పరిమిత మార్కెట్‌కు పరిమితమవుతున్నారు. అంకురసంస్థను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు ఔత్సాహికులకు తమవంతు సహకారం అందించాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు!

**నగరంలో మతపరమైన,జాతీయ, అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లూ, క్రీడాపోటీలు, ఆధ్యాత్మికపరమైన ఊరేగింపులు,సమావేశాలు జరుగుతున్నప్పుడు కానీ,అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ముందస్తు ప్రణాళికలతో ముందు కుసాగాలి. నగరంలో రద్దీకి పార్కింగ్ కూడా ప్రధానసమస్యగా మారుతున్న నేపథ్యంలో నగరంలో అన్ని రద్దీ ప్రాంతాల్లో పబ్లిక్ పార్కింగ్ వ్యవస్థను నెలకొల్పాలి. ముందస్తు ప్రణాళికలోపం ఫలి తంగా నిన్నటికినిన్న సాగరతీరాన జరిగిన ప్రతిష్టాత్మక ప్రపంచ స్థాయి ఫార్ములా ఎలక్ట్రిక్ కార్ల రేసింగ్ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ దిగ్బంధంలో ప్రజలు విలవిల్లాడిన వైనం ఓ గుణపాఠంగా తీసుకోవాల్సిందే.**



నీలం సంపత్

ఒక కోటికిపైగా జనాభాతో పదివేల కిలోమీటర్లరహదారుల విస్తీర్ణతతో తెలంగాణ రాష్ట్ర రాజధానిగా కొనసాగుతున్న హైదరాబాద్ మహానగరం ప్రపంచంలోనే అత్యంత క్రియాశీలక నగరాల జాబితాలో అగ్రభాగాన నిలవడం గర్వకారణం. సాఫ్ట్‌వేర్ బూమ్‌తో ప్రపంచ స్థాయి ఐటి దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, ఆపిల్, గూగుల్ లాంటి ఐటి, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్ కంపెనీలతోపాటు, ప్రపంచ ఔషధ నగరిగా వెలుగొందుతున్న ఈనగరంలో 800 పైచిలుకు ఔషధ తయారీ కంపెనీలు, లెక్కకు మించి ప్రపంచస్థాయి విద్య, వైద్య సంస్థలే కాక సినిమా,రియల్ ఎస్టేట్, టూరిజమ్, భవన నిర్మాణ రంగాలతో పాటు ఇతర అనేక వ్యాపార వాణిజ్య రంగాలు శరవేగంతో అభివృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రమే కాదు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి ప్రజలు జీవనోపాధి అన్వేషణ కోసం వలస కార్మికులుగానో,మరో రకమైన ఉద్యోగులుగానో పట్టణీకరణ మోజులో పల్లె జీవనానికి స్వస్తి చెప్పి హైదరాబాద్‌కి తరలివస్తుండడంతో నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి పెరుగుతోంది. కోటికి మించిన ఈ జనాభా తమ దైనందిన, వృత్తిపరమైన, ఉద్యోగపరమైన బాధ్యతలను నిర్వర్తించే క్రమంలో అనివార్యంగా తమ నివాసస్థలాల నుండి పని చేస్తున్న ప్రదేశాలకు రకరకాల రహదారులపై వివిధ రకాల వాహనాలను ఉపయోగిస్తూ ప్రయాణం చేయాల్సిందే. అయితే నగరంలో ఓ ప్రాంతం నుండి మరో ప్రాంతానికి కేవలం ఓ పది ఇరవై నిమిషాలలో చేరుకోవాల్సిన గమ్యాన్ని సైతం గంటలు గడిచినా చేరుకోలేక ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కి విలవిల్లాడుతుండడం బాధాకరం. మరోవైపు ట్రాఫిక్ ఇండెక్స్ ప్రకారం దేశంలోనేఅత్యంత నెమ్మదిగా కదిలే ట్రాఫిక్ నత్తను మరిపిస్తూ కర్బన ఉద్గారాల విడుదలతో హైదరాబాద్ ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ అత్యంత ప్రమాదకర స్థితికి చేరుకుని పర్యావరణ విధ్వంసానికి ఊపిరులూదుతూ మానవ మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తోంది. కోటికిపై జనాభా కలిగిన ఏ మహానగరంలోనైనా 70శాతం జనాభా ప్రయాణ అవసరాలను పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థ తీర్చగలిగినప్పుడే ట్రాఫిక్ సమస్యలుండవనే రుజువైనసత్యాన్ని పరిశీలించినప్పుడు రాజధాని నగరంలో టి.యస్.ఆర్.టి.సి కేవలం తన పదివేల మెట్రో సర్వీసులతో 863 రూట్లలో 3509 బస్‌స్టాపుల ద్వారా 30 శాతం జనాభా ప్రయాణ అవసరాలను మాత్రమే ప్రజారవాణా వ్యవస్థ తీరుస్తుంది. మిగతా 70శాతం జనాభాఅనివార్యంగా తమ సొంత రవాణాఏర్పాట్లు చేసుకోవాల్సి వస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో తిరుగాడే 1కోటి 50 లక్షల వాహనాల్లో సగం కన్నా ఎక్కువ. 77 లక్షలపై చిలుకు మోటారు వాహనాలు హైదరాబాద్ మహానగరంలో తిరుగుతుండడం గమనార్హం. అందులో 57 లక్షల టూవీలర్లు, 18లక్షల కార్లు, 5 లక్షల ఆటోరిక్షాలు, 60వేల ఆప్‌బేస్ట్ క్యాబ్‌లు, 30వేల ట్యాక్సీలు, 20వేల టూర్స్ అండ్ ట్రావెల్స్ వాహనాలు, 14వేల ప్రభుత్వ శాఖలదగ్గర నడుస్తున్న అద్దెవాహనాలకు అదనంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి రాజధాని నగరానికి వచ్చి వెళ్లే వేలాది వాహనాలతోపాటు ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు వచ్చి వెళ్లే వాహనాలతో ట్రాఫిక్ రద్దీ ఏస్థాయిలో ఉంటుందో సులభంగానే ఊహించవచ్చు. మొత్తం వాహనాల సంఖ్యలో 90శాతం వ్యక్తిగత వాహనాలే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో రోడ్లపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతోంది. 20 శాతం రోడ్ల లోపాల మూలంగా 80 శాతం రోడ్లపై సైతం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండడం గమనార్హం. ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడానికి ఫ్లైఓవర్లు, ఔటర్‌రింగ్ రోడ్లు, ఇన్నర్ రింగ్‌రోడ్లు, అడిషనల్ లింక్ రోడ్లనిర్మాణం పెరుగుతున్న డిమాండ్‌కు సరిపడాలేకపోవడం సమస్యను మరింత జటిలం చేస్తోంది. మరోవైపు సదరు రోడ్లపై ఎలా మెలగాలో రోడ్డు యూజర్లందరికి సరైన అవగాహన కలిగించకపోవడం దురదృష్టకరం. సదరురోడ్లపై రెగ్యులేటరీ సైన్స్, వార్నింగ్ సైన్స్, గైడ్‌సైన్స్ లేకపోవడంతోపాటు కొన్ని సందర్భాలలో ఉన్న ప్రదేశాలల్లో సైతం యూజర్లలో కొంత మంది ట్రాఫిక్



నియమాలను ఉల్లంఘిస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయని చెప్పకతప్పదు. ప్రతియేటా వరదల మూలంగా రోడ్లు పాడైపోవడం ఒకఎత్తైతే, నిర్మాణంలో నాణ్యతాలోపం మరో కారణం. పాడైన రోడ్లను వెంటవెంటనే రిపేర్ చేయించాల్సిందే. గత సంవత్సరం పాడైన రోడ్లను రిపేర్ చేసిన కాంట్రాక్టర్లు తమకు చెల్లించాల్సిన 1000 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రోడ్లెక్కి ధర్నాచేయడం గమనార్హం. నిజానికి రోడ్లు రిపేరు చేస్తున్న సందర్భంలో వాహనదారులకు రోడ్డు క్లోజ్, మళ్లింపు లాంటి సూచనల బోర్డులు కనపడకపోవడం బాధాకరం. ఇలాంటి సూచనల బోర్డులు పెట్టనప్పుడు ట్రాఫిక్ రద్దీతోపాటు రహదారి ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరుగుతుండడం గమనార్హం. ఉదయం ఎనిమిది గంటలకే అతి సామాన్యమైన ఉద్యోగాలు చేసే రోజు కూలీలతోపాటు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేసే ఉన్నతోద్యోగులు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్ఖానాలు, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పనికి వెళ్లే ఉద్యోగాలతోపాటు విద్యార్థుల ప్రయాణం కోసం ఉపయోగించి ప్రజారవాణా వ్యవస్థ వాహనాలతోపాటు ప్రైవేట్ వాహనాలు రోడ్లపై పోటీ పడి పరుగులెత్తే క్రమంలో విఐపిల సంస్కృతిని పెంచి పోషించడంతోపాటు ఇతరత్రా పనుల కోసం ట్రాఫిక్ మళ్లింపు షరా మామూలుగానే ప్రయాణీకులపాలిట నరకంగా మారుతుందని చెప్పకతప్పదు. మళ్లీ తిరిగి ఐదుగంటల తర్వాత పని ప్రదేశాలనుండి వారి వారి ఇళ్లకు తిరిగి వెళ్లే వాహనాల ప్రయాణం ఏ అర్ధరాత్రి వరకు వారిని ఇంటికి చేరుస్తుందో చెప్పడం చాలా కష్టం. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలకు పాల్పడుతున్నవారి నుండి రోజూ 15వేల చలాన్లు విధించడం ద్వారా కోట్ల రూపాయల ఆర్థిక వనరులను ప్రభుత్వ ఖజానాకు సమకూర్చగలుగుతున్నారే గాని రోడ్లపై వాహనదారుల ప్రవర్తనలో మార్పులు తీసుకురాలేకపోతున్నారు. ఎందుకంటే నియమాల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిలో 85శాతంమంది ట్రాఫిక్ పోలీసుల వలలో చిక్కకుండా తప్పించుకుంటున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ప్రధాన జంక్షన్‌ల్లో నియమాలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాల నిర్మాణంతోపాటు రోడ్లపైననే తోపుడు బండ్లతో హాకర్ల వ్యాపార సందడి కూడా ట్రాఫిక్ సమస్యలకు ఊతమిస్తోంది. రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికుల, వాహనాల డిమాండ్‌కి సరిపడే సురక్షితమైన స్మార్ట్‌రోడ్ల నిర్మాణం జరగాలి. ట్రాఫిక్‌ని శాస్త్రీయంగా నియంత్రించడానికి ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను నెలకొల్పాలి. రోడ్లపై వాహనాల రద్దీ భారాన్ని తగ్గించడానికి 80 శాతం ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి పబ్లిక్‌ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థను సంసిద్ధం చేయాలి. ఈ వ్యవస్థలో లాభాలను ఆశించకుండా ప్రభుత్వమే వనరుల కల్పనతో దాని అభివృద్ధికి కృషి చేయాలి. పీక్‌అవర్స్‌లో ఒత్తిడిని తగ్గించడానికి అదనపు బస్సులతోపాటు మెట్రోరైలు లాంటి ప్రత్యామ్నాయ ప్రయాణ సదుపాయాలను సమకూర్చాలి. హైదరాబాద్ నగరంలో అన్నిరకాల రోడ్డు యూజర్లకు ట్రాఫిక్ సెన్స్ తక్కువే అనే అపప్రథ నేపథ్యంలో క్రమశిక్షణతో ట్రాఫిక్ నియమాలను అమలుపరచడం కోసం ప్రత్యేక నైపుణ్యాలు గల ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థని ఏర్పాటు చేసి వారికితక్కువ పనిగంటలను మాత్రమే కేటాయించాలి. కృత్రిమ మేధస్సు ఆధారంగా హైదరాబాద్ మహానగరంలో ప్రపంచస్థాయి కమాండ్ కంట్రోల్ సదుపాయం ఆలంబనగా అన్ని రహదారులపై నడుస్తున్న వాహనాల కదలికలను సిసి కెమెరాల డేగకళ్లతో అనునిత్యం పరిశీలిస్తూ ట్రాఫిక్ అవరోధాలను సృష్టిస్తున్న వాహనాలనూ, వ్యక్తులను గుర్తిస్తూ వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను మరువరాదు. అవసరమైతే ట్రాఫిక్ నియమాలను ప్రజలకు తెలియ చేయడం ద్వారా వారికిసరైన అవగాహనకలిగించడం కోసం ఒప్రత్యేకటెలివిజన్ ఛానెల్‌ను సైతం ఏర్పాటు చేయవచ్చు. ట్రాఫిక్ చలానాల ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న వేలకోట్ల రూపాయలను ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై వెచ్చించాలి. ప్రధానమైన చౌరస్తాలు, జంక్షన్‌లలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్ క్రాసింగ్ సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తూ, ఫుట్ఓవర్ బ్రిడ్జిలతోపాటు అండర్ గ్రౌండ్ ప్యాసేజిలను నిర్మించాలి. నగరంలో మతపరమైన,జాతీయ, అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లూ, క్రీడాపోటీలు, ఆధ్యాత్మికపరమైన ఊరేగింపులు,సమావేశాలు జరుగుతున్నప్పుడు కానీ,అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ముందస్తు ప్రణాళికలతో ముందు కుసాగాలి. నగరంలో రద్దీకి పార్కింగ్ కూడా ప్రధానసమస్యగా మారుతున్న నేపథ్యంలో నగరంలో అన్ని రద్దీ ప్రాంతాల్లో పబ్లిక్ పార్కింగ్ వ్యవస్థను నెలకొల్పాలి. ముందస్తు ప్రణాళికలోపం ఫలితంగా నిన్నటికినిన్న సాగరతీరాన జరిగిన ప్రతిష్టాత్మక ప్రపంచ స్థాయి ఫార్ములా ఎలక్ట్రిక్ కార్ల రేసింగ్ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ దిగ్బంధంలో ప్రజలు విలవిల్లాడిన వైనం ఓ గుణపాఠంగా తీసుకోవాల్సిందే. ●

# బిసిలను విస్మరిస్తున్న పాలకులు

**వై.శివ**

తెలంగాణ రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. ఇక తెలంగాణలో అతి త్వరలోనే ముందస్తు ఎన్నికలు రాబోతున్నాయని రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు జోరుగా ప్రచారం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల లక్ష్యం ఒక్కటే. 2023లో ఎన్నికల్లో అధికారంలోకి రావడం. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన బిసిల ఓట్ల ద్వారా అధికారంలోకి రావాలని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఈ కార్యాచరణలో భాగంగానే రాజకీయపార్టీలు పావులు కదుపుతున్నాయి. ఉమ్మడి పాలనలో బిసిలకు రాజ్యాధికారంలో చోటు లభించలేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు, సామాజిక తెలంగాణ అనే నినాదాలు తెరపైకి రావడంతో బిసిలు ముందుఉండి ఎన్నో త్యాగాలు, ఆత్మబలిదానాలు, పోరాటాలు చేసి ప్రత్యేకరాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారు. కానీ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బిసిల జీవితంలో ఎలాంటి మార్పురాలేదు. నేడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని బిసిల పరిస్థితుల గురించి మాట్లాడుకోవాలి. అయితే ఆంధ్రప్రదేశ్‌లో బిసిల పరిస్థితి కన్నా తెలంగాణ బిసిల పరిస్థితి కొంచెం భిన్నం. బ్రిటిష్ పాలనలో ఉన్న సీమాంధ్ర, నిజాం పాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతానికి గల హక్కులు, స్వేచ్ఛ, వేర్వేరుగా ఉన్నాయి. నిజాం దోపిడీ పీడనలకు బలైంది బిసీలే. అంతెందుకు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నది బిసిలే. హత్యలు, అవమానాలు, అత్యాచారాలకు గురైంది బిసిలే. ఇప్పటివరకుదేశంలో ఇటు రాష్ట్రంలో బిసిలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలుగా చూసిన రాజకీయ పార్టీలకు నేడు బిసిల ఓట్లు తప్పనిసరి అయ్యాయి. ఎన్నోఏళ్ల నుండి దేశంలో అతిపెద్ద సామాజిక వర్గంగా ఉంటూ దేశ సంపదను సృష్టించడంలోను, దేశం ఐక్యతను కాపాడటంలో గాని ముందువరసలోఉండి దేశంలో ఉన్న రాజకీయ పార్టీలను 75 ఏళ్లుగా తమ భుజాలపై మోస్తున్న బిసిల గురించి, వీరి అభివృద్ధి, సంక్షేమం,రాజ్యాధికారం గురించి గాని ఏ ఒక్కరాజకీయ పార్టీలు ఆలోచించలేదు. ఇలాంటి తరుణంలో బహుజన్ సమాజ్ వాది పార్టీ మాత్రం మరో అడుగు ముందుకు వేసి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు పెంచడం వల్ల వెనుకబడిన తరగతులకు అన్యాయం జరుగుతుందని 52 శాతం ఉన్న బిసిలకు 27శాతం రిజర్వేషన్లు ఇవ్వడం బిసి కులాలను మోసం చేయడమే అవుతుందని, బిసిలకు కూడా 50 శాతం రిజర్వేషన్లు పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అంతేకాకుండా 1932 సంవత్సరం నుండి నేటివరకు బిసిల లెక్కలు ఎందుకు తీయలేదో సమాధానం చెప్పాలన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఇప్పటివరకు ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయలేని గొప్ప సాహసంతో మరో అడుగు ముందుకు వేసి రాబోయే ఎన్నికల్లో బిసిలకు 70శాతం అసెంబ్లీ సీట్లను ఇస్తామని బహిరంగ ప్రకటన చేయడం రాజకీయ వర్గాలలో, బిసి కులాల్లో గొప్ప చర్చలకు తెర లేపారు. ఇటీవలకాలంలో జరిగిన మునుగోడు ఉప ఎన్నికలో అత్యధిక జనాభా కలిగిన బిసిలకు ఏఒక్క రాజకీయ పార్టీ కూడా టిక్కెట్టు ఇవ్వకుండా, బిసిలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలుగానే చూశారు. కాని బహుజన్ సమాజ్ వాదిపార్టీమాత్రం బిసికులానికి పెద్దపీట వేసింది. కేంద్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి తెచ్చేవిధంగా చేయాలని, బిసిలకు క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలని పేర్కొనడం జరిగింది. అంతేకాకుండా బిసి గురుకుల పాఠశాలలో జరుగుతున్న నిర్లక్ష్యంపై విద్యార్థులకు కల్పించాల్సిన కనీస వసతులపై ఎప్పటికప్పుడు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. నేడు బిసిల ఆలోచనాధోరణిలో కూడా మార్పువచ్చింది. తమకు జరుగుతున్న అన్యాయాలను గుర్తిస్తున్నారు. తమ న్యాయపరమైన డిమాండ్లను ఏ రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారో అర్థం చేసుకోగలుగుతున్నారు. కాబట్టి తమ హక్కుల గురించి రాజ్యాధికారం గురించి అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడే పార్టీలనే గెలిపించేందుకు మొగ్గుచూపుతున్నారు. ●

# రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యం లభించేనా?

**సంపత్ గడ్డం**

దేశానికి నిజమైన సంపద బంగారు గనులో అద్దాల మేడలో, అందాలనగరాలో కాదు. దేశానికి నిజమైన సంపద యువత. అటువంటి యువశక్తిని ఎంత గొప్పగా వాడుకుంటే అంత గొప్పగా అన్ని రంగాల్లో ఈ భారతదేశం అభివృద్ధి చెందుతుందని స్వామి వివేకానంద మాటలు మనకు తెలిసినవే. ఈ దేశ భవిష్యత్తు అంతా ప్రధానంగా యువత చేతుల్లో ఆధారపడి ఉందన్న సంగతి పాలకులకు తెలిసినప్పటికీ యువ నాయకత్వాన్ని మాత్రం పాలకులు ఒప్పుకోలేకపోతున్నారు. యువ నాయకత్వం బలపడితే తమకు అవకాశాలు ఉండవనో, మరే విధమైన ఆలోచనో కానీ భారతదేశవ్యాప్తంగా యువకులకు చట్టసభల్లో నాయకునిగా అవకాశాలను ఇవ్వడంలో ఏ పార్టీలు మనస్ఫూర్తిగా సిద్ధంగా లేవు. ఆయా పార్టీల్లో ఎంతోమంది విద్యార్థి నాయకులుగా సమాజం పట్ల అవగాహన ఉన్నప్పటికీ వారికి రాజకీయ అవకాశాలు ఇవ్వాలంటే ఆధిపత్య భావజాలం కలిగిన రాజకీయ నాయకులకు మనసు రావడం లేదు. ఫలితంగా యువత జెండాలు మోసే కూలీలుగా మారిన దుస్థితి నెలకొని ఉంది. ప్రజాస్వామ్య భారతదేశంలో ఎన్నికల విధానాన్ని పాలకులు పూర్తిగా మార్చిపారేశారు. యువకులు అన్ని రంగాల్లో ముందుండాలంటూ ప్రోత్సహిస్తున్నప్పటికీ రాజకీయ అవకాశాలు ఇవ్వడంలో అన్ని పార్టీలు ఒకేలా వ్యవహరిస్తున్నాయనడంలో సందేహంలేదు. ధనస్వామ్య దేశంగా మార్చి ఎన్నికల ప్రక్రియలో యువత అనర్హులుగా అన్నట్లు చిత్రీకరిస్తున్నారు. విలువలు కలిగి ఉన్నతమైన చదువులు చదివి, సమాజం పట్ల అవగాహన కలిగిన యువతకు అవకాశాలు ఇవ్వకుండా అరవైఏళ్లు దాటిన వారికే ప్రాధాన్యతను ఇస్తున్నారు. భారతదేశంలో జరిగిన అనేక సామాజిక, అసమానతల రాజకీయ పోరాటాల్లో యువత భాగస్వామ్యం లేని ఏ ఉద్యమం లేదు. అది భారతదేశ విముక్తి అయినా తెలంగాణ రాష్ట్రం కోసమైనా అనేక మంది విద్యార్థుల, ఆత్మబలిదానాల ప్రాణాలకు తెగించిన వారి పోరాటం వల్లనే సమాజంలో గుణాత్మక విలువలు కాపాడేలా కృషి చేస్తున్నారు. బార్డర్‌లో బాహ్య శత్రువులు దేశంలోకి చొరబడకుండా రక్షణగా నిలుస్తున్నారు. 30ఏళ్లలోపు దేశరక్షణలో అమరులైన యువత కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. భారతదేశ రాజకీయాల్లో ముఖ్యంగా వారసత్వానికి పెద్దపీట వేయడంలో వేదికలా మారింది. దీంతో సమాజానికి మంచి చేయాలనే తపన సామాజిక స్పృహ కలిగిన యువతలో రాజకీయ నైపుణ్యం ఉన్నప్పటికి దానిని ఎప్పటికప్పుడు నాయకులు ఎదగకుండా తొక్కిపెడుతున్నారు. అయినా ఎంత అణచివేసినా అక్కడక్కడ యువచైతన్యం తమ సత్తాను చాటుతోంది. పరిశ్రమలలో, ఉద్యోగాల్లో, వివిధ



రంగాల్లో యువతను అడ్డుకునేవారు లేరు. ఎందుకంటే అవి వారి ప్రతిభ ఆధారంగా పొందినవి. కానీ ఓ విద్యావంతుడు యువకుడు నాయకునిగా ఎదిగితే మాత్రం పాలకవర్గం తట్టుకోలేకపోతుంది. అయినప్పటికీ ఆయారాష్ట్రాలలో యువకులు స్వతంత్ర అభ్యర్థులుగా నిలిచి గెలుస్తున్నారు. అనేకమంది యువత దేశం కోసం, ఆయా రాష్ట్రాల్లోనూ నిబద్ధతతో ఆధునికంగా ఆలోచించే నాయకత్వం చేయాలన్నా దానికి పాలకులు యువ నాయకత్వాన్ని అణచివేయడంలో విజయవంతమవుతున్నారు. ఫలితంగా రాజకీయ వారసులను తెరపైకి తెచ్చుకొని అందలాలు ఎక్కిస్తున్నారు. ఎక్కడో అమెరికా, లండన్‌లో చదివి, ఇక్కడి సమాజం, ఇక్కడి ప్రజల కష్ట,నష్టాలు, సామాజిక అంతరాలు ప్రత్యక్షంగా చూడలేని వారు రేపు సమాజంలో ఎటువంటి మార్పు తీసుకువస్తారు. కేవలం వారు అధికార హోదాను అనుభవించడం తప్పా. అసోం రాష్ట్రంలో యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఆనాడు అసోం ఘనపరిషత్ తరుపున దేశంలోనే అతిచిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన వ్యక్తి ప్రఫుల్లానాథ్. విద్యార్థి ఉద్యమ సామాజిక అసమానతల పోరాటం నుంచి రాజకీయ పార్టీగా మార్చి రాష్ట్రానికి దేశంలో అందరూ ఆశ్చర్యపోయేలా రాజకీయ పోరాటం ద్వారా ముఖ్యమంత్రి బాధ్యతలు గతంలో చేపట్టారు. ఈ దేశంలో మొదటి లోక్‌సభ ఏర్పడిన సమయంలో దాదాపు 27శాతం యువకులు ఆనాడు పార్లమెంటులో సభ్యులుగా ఉంటే నేడు ఇంతటి ఆధునికకాలంలో కేవలం ఏడు శాతం మాత్రమే యువకులు లోక్‌సభ సభ్యులుగా ఉన్నారంటే దేశ రాజకీయాలలో యువత అణచివేత ఏ మేరఉందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ దేశాల్లోనే అత్యధికంగా యువత కలిగిన దేశంగా టాప్ రెండోస్థానంలో ఉన్న భారత్‌లో యువనాయకత్వం మాత్రం జీరోగానే మారింది. అందుకు పాలకుల పరోక్ష కారణంతో పాటు ధనస్వామ్య రాజకీయాలని స్పష్టంగాచెప్పవచ్చు. అలాగే యువతలో రాజకీయ చైతన్యం లేకపోవడమూ మరో కారణంగా అర్థం చేసుకోవచ్చు. ఈ దేశ సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి ఓ కార్యక్రమానికి హాజరై విద్యార్థి నాయకత్వంవల్లే దేశానికి మేలు చేకూరుతుందని చెప్పడంలో మనం సుదీర్ఘంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఇంకా అసమానతలు, అభివృద్ధికి దూరంగా బతుకుతున్న ఎందరికో దారిచూపడానికి సామాజిక పోరాటం ఒక్కటే కాదు. చట్టాల ద్వారా వారికి అండగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ఆధునిక పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా భారత్ అన్నిరంగాల్లో రాణించాలంటే యువశక్తి నాయకత్వంలో ప్రధాన పాత్రను పోషించడంవల్లనే అది సాధ్యమవుతుంది. బార్డర్‌లో జవాన్లలా, ప్రజాస్వామ్య రక్షకులుగా,వారసత్వ రాజకీయాలను తిప్పి కొట్టడానికి యువత సంఘటితంగా చట్టసభల్లోకి వెళ్లేలా ధన, వారసత్వ రాజకీయాలపై తిరుగుబాటు చేసి నవ సమాజాన్ని, కుట్రలు లేని గుణాత్మకమైన రాజకీయాల కోసం పోరుబాట పట్టాల్సిన అవసరం ఉంది. ●

20-02Pg5:Layout 1 2/20/23 12:15 AM Page 1





# పెళ్లిలో 'కరెన్సీ' వర్షం

## 500నోట్లను వెదజల్లిన కుటుంబం

**మెహసానా(గుజరాత్), ఫిబ్రవరి 19:** ఇంటిపైకి ఎక్కి లేదంటే ఫ్లై ఓవర్‌పైనుంచి నోట్లను విసిరేయడం ఇటీవలికాలంలో ఒకనయా ట్రెండ్‌గా మారింది. బిల్డప్‌ల కోసం ఇలాచేస్తున్నవారే ఎక్కువ మంది ఉన్నారు. డబ్బులు దానంచేయాలంటే చేతికి ఇవ్వవచ్చు. ఇలాంటిఎక్స్‌ట్రాలతో మేం బిలియనీర్లమని చెప్పుకునేందుకు పఇలాంటి తుగ్లక్ వేషాలు వేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. దేశంలో ప్రతి పదిరోజులకు ఒకసారి అయినా ఎక్కడో ఒక చోట ఇలాంట ఇసంఘటనలు జరుగుతున్నాయి. ఇపుడు గుజరాత్ వంతు వచ్చింది. మెహసానాలోని ఓ ఇంటిపైనుంచి 500 నోట్ల వర్షం కురిసింది. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది మాజీ సర్పంచ్ మేనల్లుడిపెళ్లిలో ఈఘటన జరిగింది. కేక్రి తహసీల్దార్‌ఫరిధిలోని సెవాడా గ్రామంలో మాజీ సర్పంచ్ ఫ్యామిలీ ఇలాచేసింది. పెళ్లివేడుక సందర్భంగా కరెన్సీ నోట్లవర్షం కురిపించింది. రెండంతస్తులభవనంపైనుంచి రూ.500 కోట్లు విసిరారు. దీనితో అక్కడున్న వారంతా వీటిని తీసుకునేందుకు ఎగబడ్డారు. పెళ్లిసందర్భంగా ఆనందంలో ఇలా చేసామని చెపుతున్నారు. మొత్తం ఐదు లక్షలకు పైనే మేడపైనుంచి వెదజల్లినట్లు సమాచారం.నోట్లు పెద్ద ఎత్తున గాల్లోకి లేవడంతో అక్కడున్నవారంతా ఎగబడ్డారు. కిందపడిన, గాలిలో ఎగురుతున్న నోట్లను పట్టుకునేందుకు జనం పోటీపడటంతో తోపులాటకూడా జరిగింది. మాజీ సర్పంచ్ కరీంబాయి దాదుబాయ్ జాదవ్ మేనల్లుడు రజక్ వివాహం సందర్భంగా ఆ కుటుంబం ఇలా నోట్లను వెదజల్లింది. వారి కుటుంబంలో రజక్ ఒక్కడే మగ సంతానమని ఆతడిపెళ్లి సందర్భంగా ఆనందంతో వారిలా నోట్లను గాల్లోకి విసిరారని ప్రజలు చెపుతున్నారు. అయితే దీనికి సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఈ విడియోను చూసిన కొందరునెటిజన్లు షాక్ అవుతుండగా మరికొందరువ న్రాతం తిట్టుకుంటున్నారు. మరికొందరేమో గుజరాత్‌లో ఇది సర్వసాధారణమని చెపుతున్నారు. గతంలోను ఒక ఈవెంట్‌లో సింగర్‌పై రూ.50 లక్షల రూపాయలు కరెన్సీ నోట్లను వెదజల్లారు.

# విచారణ వాయిదా కోరిన సిసోడియా

## సానుకూలంగా స్పందించిన సిబిఐ

## మరో తేదీతో సమన్లు జారీ చేస్తామన్న దర్యాప్తు సంస్థ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:**మద్యం కుంభకోణం కేసులో ఆదివారం తమ ముందు హాజరుకావాలని ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు సిబిఐ నోటీస్ జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, తాను ఆదివారం హాజరు కాలేనని, తన విచారణను ఫిబ్రవరి చివరి వారం వరకు వాయిదా వేయాలని సిబిఐని సిసోడియా కోరారు. ఢిల్లీ రాష్ట్ర బడ్జెట్‌ను ఖరారు చేసే పనిలో తలము నకలై ఉన్నందున తనకు సమయం ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. అందుకు సిబిఐ సానుకూలంగా స్పందించిది. తదుపరి తేదీని ఖరారు చేసి మరోసారి సమన్లు జారీ చేస్తామని సిబిఐ పేర్కొంది. బడ్జెట్‌ను సకాలంలో సమర్పించడం ఆర్థిక మంత్రిగా నా కర్తవ్యం. ఇది చాలా కీలకమైన ప్రక్రియ. దీనికోసం 24 గంటలు పని చేస్తున్నా. బడ్జెట్‌ను ఖరారు చేస్తున్న నేపథ్యంలో సమయం కావాలని సిబిఐకి లేఖ రాశా. ఫిబ్రవరి చివరి వారం తర్వాత విచారణకు హాజరయ్యేందుకు అనుమతించాలని కోర్తా అని సిసోడియా మీడియాకు తెలిపారు. ఇప్పటివరకు కోర్టుకు సిబిఐ సమర్పించిన ఛార్జ్‌షీట్లలో సిసోడియా పేరు చేర్చనప్పటికీ..ఈ కుంభకోణంలో ఆయన పాత్రపై దర్యాప్తు జరుగుతోందని సిబిఐ వెల్లడించింది. విచారణకు హాజరు కావాలని సిబిఐ నుంచి మరోసారి తనకు పిలుపొచ్చిందని సిసోడియా శనివారం ట్వీట్ చేశారు. సిబిఐ, ఇడిలను తనపై ఉసిగొలుపు తున్నారంటూ కేంద్రాన్ని ఆయన విమర్శించారు. గతంలో తన ఇల్లు, బ్యాంక్ లాకర్ తనిఖీ చేసినా ఆ దర్యాప్తు సంస్థలకు ఏమీ దొరకలేదని ఆయన గుర్తు చేశారు. ఆదివారంఉదయం 11 గంటలకు హాజరు కావాలని సిబిఐ సూచించగా వాయిదా వేయాలని సిసోడియా కోరారు. సిసోడియా విజ్ఞప్తిపై సిబిఐ సానుకూలంగా స్పందించింది. త్వరలోనే మరోసారి సమన్లు జారీ చేస్తామని తెలిపింది.

# పదిమంది పిల్లలకు తల్లి

## కుటుంబనియంత్రణ పాటించిందని గెంటేసిన భర్త

## ఒడిశాలో కొనసాగుతున్న మూఢవిశ్వాసాలు



**భువనేశ్వర్,ఫిబ్రవరి 19:** పదిమంది పిల్లల్ని సాకుతున్న ఓ వివాహితను ఆశా కార్యకర్తలు ఒప్పించి అవగాహన కల్పించి కుటుంబనియంత్రణ శస్త్రచికిత్స చేస్తే శివాలెత్తిన భర్త ఆమెను ఇంటినుంచి గెంటివేసాడు. మూడురోజులుగా ఆమె తన పిల్లలతో రోడ్డుపైనే గడుపుతోంది. ఒడిశాలోని కేంఝర్‌జిల్లా టెల్కోయి సమితి దిమిరియా గ్రామంలో జరిగిన ఈసంఘటనతో అధికారులు ముందుకు కదిలారు. ఆధునిక కాలంలోను వింతపోకడలను అనుసరించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. దిమిరియా గ్రామానికి చెందిన రవి దెహురి, జానకి దంపతులకు పదకొడేళ్లకిందట వివాహం జరిగింది. పది మంది పిల్లలుంటే ఇటీవలే మరో బిడ్డను ప్రసవించింది. అయితే కాన్పు సమయంలో ఆబిడ్డ చనిపోయాడు. పదకొడేళ్లకు 11మంది పిల్లల్ని ప్రసవించింది. తరచూ గర్భం దాలుస్తుండటంతో ఆమె కూడా అనారోగ్యానికి గురయింది. దీనితో స్థానిక ఆశా కార్యకర్తలు చొరవతీసుకుని ఆమెకు పరిస్థితిని వివరించారు. కుటుంబనియంత్రణ శస్త్రచికిత్స చేయించుకుంటే మంచిదని చెప్పారు. అందుకు అంగీకరించి ఆమె ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని ఇంటికి వచ్చింది. తన ఇష్టానికి వ్యతిరేకంగా భార్య ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించుకుందని భర్త రవి ఆగ్రహం వ్యక్తంచేసి ఇంట్లోకి రానీయకుండా అడ్డుకుని పితృదేవతలకు పూజలు చేయడానికి అర్హురాలివి కాదని బయటికి గెంటేశాడు. లోనికి వస్తే చంపేస్తానంటూ ఇంటిముందు ఆయుధాలు పట్టుకుని తిరుగుతున్నాడు. దీనితో ఆమె రోడ్డుపాలయింది. ఆశా కార్యకర్తలే ఆహారం అందిస్తున్నారు. వైద్య అధికారులు రవికి నచ్చచెప్పినా ఫలితం లేకపోయింది. తల్లీపిల్లల్ని సంరక్షణ కేంద్రానికి తరలించి రవిపై పోలీసులకు పిర్యాదు చేస్తామని అధికారులు చెప్పారు. నాపిల్లలు పెద్దవాళ్లవుతున్నా ఏటా గర్భధారణ నాకు ఇబ్బందిగా ఉందని, మా ఊరిలోని చాలామంది మహిళలు కుటుంబ నియంత్రణ చికిత్సలుచేయించు కునేందుకువెళ్లారు. కానీ నాపరిస్థితి అర్థంచేసుకోకుండాభర్త ఇంటినుంచి గెంటేసాడని భార్య జానకి వాపోయింది. భర్త రవి మాత్రం మేం భూయాన్ కులానికి చెందినవారమని, సమాజంలో ఉన్న నమ్మకం ప్రకారం ఆడవాళ్లకు ఆపరేషన్‌చేస్తే నీల్లురావు. అలాంటి ఆపరేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపాడు.

## శివసేన పార్టీ పేరు, గుర్తు కోసం

# రూ.2000కోట్ల డీల్!

## ఉద్ధవ్ థాకరేవర్గం ఎంపి సంజయ్‌రౌత్



**ముంబయి, ఫిబ్రవరి 19:** ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీ ఎంపి సంజయ్‌రౌత్ సంచలన ఆరోపణలు చేశారు. శివసేన పార్టీ పేరు, విల్లు..బాణం గుర్తు విషయంలో రూ.2000 కోట్లు చేతులు మారాయని రౌత్ ఆరోపించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన చీలికవర్గంకు అధికారిక పార్టీ గుర్తు చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన నేపథ్యంలో రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ అంశంపై రౌత్ ఆదివారం హిందీ, మరాఠీలో ట్విట్టర్ పోస్టులు పెట్టారు. తన ట్వీట్‌ను ప్రధానమంత్రి కార్యాలయానికి(పిఎంఒకు), కేంద్ర ఎన్నికల కమిషన్‌కు(ఇసిఐకి) ట్యాగ్ చేశారు. మీడియా సమావేశంలోనూ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. నేను నిశ్చయంగా చెప్పగలను. పార్టీ పేరు, ఎన్నికల గుర్తు పొందేందుకు ఇంతవరకు రూ.2000 కోట్లు చేతులు మారాయి. ఇది తొలి లెక్క. ఇది వందశాతం నిజం. అతి త్వరలో మరిన్ని విషయాలు వెలుగుచూస్తాయి. దేశ చరిత్రలోనే ఇలాంటిది ఎప్పుడూ జరగలేద్ను అని సంజయ్‌రౌత్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇది ప్రాథమిక సమాచారం మాత్రమే అని మీడియా ముందు కూడా అన్నారు.

ఈ డీల్‌లో రూ.50 కోట్లు కార్పొరేటర్లకు, రూ.50 కోట్లు ఎమ్మెల్యేలకు, రూ.100 కోట్లు ఎంపీలకు చేతులు మారాయన్నారు. పార్టీ పేరు, గుర్తు కోసం రూ.2000 కోట్లు చేతులు మారాయంటే విషయం అర్థం చేసుకోవాలన్నారు. ఇదేమీ చిన్నమొత్తం కాదన్నారు. ఇసి నిర్ణయం ఒక డీల్ అన్నారు. తనకు అత్యంత సన్నిహితుడైన ఓ బిల్డర్ నుంచి ఈ సమాచారం వచ్చిందని సంజయ్ రౌత్ తెలిపారు. గతేడాది జూన్‌లో ఏక్‌నాథ్ షిండే వర్గం అప్పటి మహా వికాస్ అఘాడీ సంకీర్ణ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా శివసేనలోని 50మంది ఎమ్మెల్యేలలో 40మంది, 18 మంది ఎంపీల్లో 13మంది షిండేవైపు వెళ్లారు. దాంతో, ఉద్ధవ్ నేతృత్వంలోని ప్రభుత్వం కూలిపోయింది. షిండే ముఖ్యమంత్రిగా, బిజెపి నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఉపముఖ్యమంత్రిగా నూతన ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం శివసేనకు చెందిన రెండు వర్గాలు తమకే అధికారిక గుర్తింపు ఇవ్వాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం ముందు దరఖాస్తు చేసుకున్నాయి.

# 68 లక్షలకు చేరుతున్న ప్రపంచదేశాల కరోనా మరణాలు



67.86 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు

**జెనీవా, ఫిబ్రవరి 19:** ప్రపంచదేశాల్లో కరోనా కేసుల్లో మళ్లీ పెరుగుదల నమోదవుతోంది. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.86 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.90 లక్షలమంది చనిపోయారు. మరో 40,880 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.12 కోట్లవరకూ ఉన్నాయి. మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే చికిత్సలుపొందుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.58 కోట్లమంది వైరస్ బారినపడి 20.14 లక్షలమంది చనిపోయారు. మరో 6447 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.38 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.42 కోట్లమంది వైరస్‌బారినపడి వారిలో 16.07 లక్షలమందిచనిపోయారు. మరో 8032 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.93కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.28 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.39 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.34 లక్షలమంది చనిపోయారు. మరో 15,572 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.90 లక్షల మంది ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79కోట్లమంది వైరస్‌బాధితుల్లో ఇప్పటివరకూ 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,211 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.61కోట్లకుపైగానమోదుకాగా మరో 4,51,533 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,562 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4.61 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.39 కోట్లమందికి కరోనాసోకి వారిలో 25,943 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.19 లక్షలమంది వైరస్‌తో పోరాడుతూ ఆసుపత్రుల్లోనే ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నట్లు తేలింది.

# శివాలయంలో ప్రవేశంపై రెండు కులాలమధ్య ఘర్షణ

## ఇరువైపులా రాళ్లు రువ్వుకోవడంతో పోలీసుల రంగప్రవేశం



**భోపాల్, ఫిబ్రవరి 19:** మహాశివరాత్రి సందర్భంగా ఎవరు పూజలు ముందు చేయాలన్న వివాదం చిలికి చిలికి ఘర్షణగా మారి రెండు కులాలమధ్య పతాకస్థాయి పోరుకు దారితీసింది. నైరుతి మధ్యప్రదేశ్‌లో రెండుకులాలమధ్య జరిగిన ఈఘర్షణలో 14 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. దళిత కులానికి చెందిన కొందరిని అగ్రకు లస్తులు దేవాలయంలో ప్రార్థనలకు అడ్డుకోవడంతో ఈ వివాదంప్రారంభం అయింది. ఖర్గోన్ జిల్లాలో శివాలయంలోనికి ప్రవేశించేందుకు అగ్రకులాలు తీవ్రంగా వ్యతి రేకించాయి. సనావాద్‌ప్రాంతం, చాప్రా ప్రాంతంలో మూడు కులాలకు చెందిన వారు ఈ దేవాలయాన్ని నిర్మించారని, దళితులు వాదనకు దిగడంతో వివాదం మరింతగా ముదిరి భౌతిక దాడులవరకూ వెళ్లింది. రెండువైపులా రాళ్లురువుకున్నారు. భోపాల్‌కు 250 కిలోమీటర్లదూరంలో జరిగిన ఈ విద్వేషఘర్షణలు తీవ్రస్థాయికి చేరకుండా పోలీసులు నిరోధించగలిగారు. రెండువైపులా ఫిర్యాదులు స్వీకరించామని, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు సీనియర్ అధికారి వినోద్‌దీక్షిత్ తెలిపారు. దళిత వర్గానికి చెందిన ప్రేమ్‌లాల్ తన ఫిర్యాదులో భయ్యాలాల్‌పటేల్ తమ బాలికలను దేవాలయంలోకి ప్రవేశించనీయలేదని ఆతడు గుజ్జర్‌కులానికి చెందినవాడని పేర్కొన్నాడు. మొత్తం 17 మంది అనుమానితులు, 25 మంది గుర్తుతెలీని వ్యక్తులున్నారని పోలీ సులు కేసులునమోదుచేసారు. వారిపై ఎస్సీ ఎస్టీ నిరోధక చట్టంకూడా బనా యించారు. అలాగే ప్రత్యర్థి వర్గంనుంచి రవీంద్రరావు మరాఠానుంచి కూడా ఫిర్యాదు వచ్చింది. ప్రేమ్‌లాల్ మరో 33 మంది వారిపై ఆయుధాలతో దాడికి దిగారని ఫిర్యాదులో వెల్లడించారు. పోలీస్, రెవెన్యూ అధికారులు గ్రామాన్ని సందర్శించారు. ఇరువర్గాలను కూడా ముందు దేవాలయంలోప్రవేశించకూడదని ఆంక్షలు విధించారు. గడచిన కొన్నిరోజులుగా గ్రామంలో ఒక అరటిచెట్టును కొట్టిన సందర్భంగాను, దళితనేత బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషిచేయడంనుంచే వివాదాలు మొదలయ్యాయి. అరటిచెట్టును కూల్చివేసిన కేసులో గుజ్జర్ కులస్తులు ఆరుగురు దళితులపై ఫిర్యాదులుచేసారు.

# కొలిక్కి వస్తున్న భారత్-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## బ్రిటన్ పారిశ్రామిక సంఘాల చీఫ్ సైమా కుల్లసీ అల్‌డ్రిడ్జ్




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19:** భారత్‌బ్రిటన్‌లమధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సత్వరమే కొలికి వస్తుందని బ్రిటన్‌నుంచి వచ్చిన పారిశ్రామిక సంఘాల సమాఖ్య చీఫ్ వెల్ల డించారు. రెండువైపులా ఇప్పటివరకూ ఏడుపర్యాయాలు సంప్రదింపులు చర్చలు జరిగాయని, ఎనిమిదో విడత చర్చలు వచ్చేనెలలోనే ఢిల్లీలో నిర్వహించనున్నట్లు కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్రిటిష్ ఇండస్ట్రీ(సిబిఐ)ముఖ్య వ్యూహకర్త సైమా కుల్లసీ ఆల్‌డ్రిడ్జ్ ఢిల్లీ సంప్రదింపుల అనంతరం లండన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీ, ముంబయిలలో జరిగిన ప్రతినిధి బృందాల సంప్రదింపులు అత్యంత ఆశాజనకంగా జరిగినట్లు ఆయన తెలిపారు. భారత్‌బ్రిటన్‌లమధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం జరిగితే అపారమైన వాణిజ్య అవకాశాలున్నాయన్నారు. బ్రిటన్‌లో సుమారు 1.90 లక్షల వ్యాపార సంస్థలు వివిధ రంగాల్లో ఉన్నవాటికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారత పర్యటన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై మరింత చురుకుగా ముందుకువెళ్లే కార్యాచరణకు దోహదంచేసిందని అన్నారు. కీలకరంగాల్లో రెండుదేశాలమధ్య భాగస్వామ్య విధానానికి ఎంతో మేలుచేస్తుందన్నారు. గ్రీన్‌ఫైనాన్స్, సృజనాత్మకత, కొత్త టెక్నాలజీ రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఎన్నో అవకాశాలున్నాయన్నారు. అంతేకాకుండా నైపుణ్యం, విద్య పరంగా రెండువైపులా పరస్పర సహకారంతో కొనసాగేందుకు మంచి వాతావరణం ఏర్పడిందని కుల్లసీ ఆల్‌డ్రిడ్జ్ చెప్పారు. ఏడో విడత సంప్రదింపులు ఈనెల పదవ తేదీనే ముగిసాయి. బ్రిటన్‌కేబినెట్‌లో మార్పులుచేర్పులను కుల్లసీ అల్‌డ్రిడ్జ్ స్వాగతించారు. వాణిజ్యం, పారిశ్రామిక విభాగాలను కెమీ బడెనోచ్‌పరిధిలోనికి తెచ్చారు. బ్రెగ్జిట్ తర్వాత బ్రిటన్‌కు సొంత వాణిజ్య సంబంధాలు మెరుగుపడాల్సి ఉందని, భారత్ ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని, బ్రిటన్ ఆదేశంతో కలిసి వాణిజ్యపరంగా ముందుకువెళ్లడం ఉభయులకు మేలుచేస్తుందన్నారు. భారత్‌తో భాగస్వామ్యానికి బ్రిటన్‌కు ప్రయోజనకరమేనని అన్నారు. భారత్ బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంవల్ల భారత్‌తో వాణిజ్యం 2035నాటికి 28 బిలియన్ పౌండ్లు వరకూ ఉంటుందని, మూడు బిలియన్ పౌండ్లు వేతనాల్లో కూడా పెరుగుదల ఉంటుందన్నారు. 2022 దీపావళి నాటికే రెండుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తికావాల్సి ఉందని, అయితే బ్రిటన్‌లోనెలకొన్నరాజకీయ పరిణామా లనేపథ్యంలో అవి వాయిదా పడుతూ వచ్చిందని, సంప్రదింపులు నిలిచిపోయాయయన్నారు. భారత్‌బ్రిటన్‌లమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ఏడాదికి 29.6 బిలియన్ పౌండ్లుగా ఉంది. ఇపుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలుకువస్తే ఈ మొత్తం రెట్టింపు అవుతుందని, ఈ ఏడాదిచివరినాటికి ఒప్పందం పూర్తికాగలదని ఆల్‌డ్రిడ్జ్ ధీమా ప్రకటించారు.

# మా సార్వభౌమత్వానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడొద్దు

## బెలూన్ వ్యవహారంలో చైనాను మరోసారి హెచ్చరించిన అమెరికా

## ఇరు దేశాల ఉన్నతస్థాయి ప్రతినిధుల మధ్య గంటపాటు చర్చ



**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** తమ దేశ గగనతలంపై నిఘా బెలూన్ వ్యవహారంలో చైనాను మరోసారి అమెరికా హెచ్చరించింది. అలాంటి బాధ్యతారహిత చర్యలను పునరావృతం చేయొద్దని అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ తాజాగా చైనా అగ్ర దౌత్యవేత్త వాంగ్‌యీకి స్పష్టం చేశారు. తమ సార్వభౌమత్వానికి ముప్పు కలిగించే చర్యలను అమెరికా సహించదని హెచ్చరించారు. జర్మనీలో జరుగుతున్న మ్యూనిక్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ ఇద్దరు నేతలు సమావేశమయ్యారు. నిఘా బెలూన్ వ్యవహారంలో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరోసారి తలెత్తిన నేపథ్యంలో అగ్రనేతల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. వీరి భేటీపై అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి నెడ్ ప్రైస్‌వివరణ ఇచ్చారు. అమెరికా ప్రాదేశిక గగనతలంలో నిఘా బెలూన్ ద్వారా దేశ సార్వభౌమాధికారానికి వాటిల్లిన ముప్పు, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా చైనా వ్యవహరించిన తీరుపై బ్లింకెన్ నేరుగా మాట్లాడారు. ఈ బాధ్యతారాహిత్య చర్య మరోసారి జరగకూడదని వాంగ్‌యీకి స్పష్టం చేశార్ను అని నెడ్ ప్రైస్ తెలిపారు. దీంతోపాటు ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య నేపథ్యంలో మాస్కోకు సహకారం అందించినట్లయితే ఎదురయ్యే చిక్కులు, పరిణామాల గురించి వాంగ్‌యీని హెచ్చరించినట్లు నెడ్ ప్రైస్ పేర్కొన్నారు. ఇరువురు నేతల మధ్య దాదాపు గంటసేపు చర్చలు జరిగాయని తెలిపారు.

మరోవైపు చైనా దౌత్యవేత్త వాంగ్‌యీ కూడా అమెరికా తీరును తప్పుపట్టారు. బెలూన్ వ్యవహారంలో వాషింగ్టన్ స్పందించిన తీరుతో తమ దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. స్థానిక సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు అమెరికా ఇలాంటి పనులు చేయొద్దని వాంగ్‌యీ సూచించారు. వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అమెరికా గగనతలంపై ప్రయాణించిన చైనా బెలూన్‌ను కూల్చివేసిన నేపథ్యంలో ఇరుదేశాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న విషయం గమనార్హం. ఈ విషయంలో చైనాకు క్షమాపణలు చెప్పబోమని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ బెలూన్ ఘటన కారణంగా ఫిబ్రవరి ప్రారంభంలో జరగాల్సిన బ్లింకెన్ చైనా పర్యటన రద్దయింది.



## లడక్‌లో ప్రజల సర్వతోముఖాభివృద్ధికి

# కట్టుబడి ఉన్నాం

## ప్రధాని మోడీ ట్వీట్

**లేహ్(లడక్), ఫిబ్రవరి 19:** లడక్‌లోప్రజల సులభశైలి జీవన విదానాన్ని అన్ని అభివృద్ధి సంక్షేమ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. లడక్ ఎంపి జాంయాంగ్ త్సేరింగ్ నాంగ్యాల్ పోస్టును షేర్‌చేస్తూ మోడీ లడక్‌ప్రజల సంక్షేమంకోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 1681.51 కోట్లతో నిర్మిస్తున్న 4.1 కిలోమీటర్ల సింకున్ లా సొరంగం 2025 నాటిక ఇపూర్తి అవుతుందని, అన్నిరకాల వాతావరణాల్లోకూడా ఈ టన్నెల్లో సులువుగా ప్రయాణించవచ్చన్నారు. లుంగ్నక్ లోయలోని న్రపజలు ఎంతో వెనుకబడి ఉన్నారని, మోడీ నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలిపారని లోక్‌సభలో లడక్ ఎంపి వెల్లడించారు. ఈ ట్వీట్‌ను ట్యాగ్‌చేస్తూ ప్రధాని మరో ట్వీట్‌చేసారు. కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించిన లడక్‌ప్రజల సులభతర జీవనశైలికి అన్ని విధాల చర్యలు తీసుకుంటామని, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మోడీపేర్కొన్నారు. కేంద్రపాలితప్రాంతంగా ఏర్పడిన లడక్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని అక్కడి హక్కులనేతలు ఉద్యమిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రహోదా ఇస్తే అసెంబ్లీ వంటివి ఉంటాయి. అలాగే పాకిస్థాన్, చైనాలతో సరిహద్దులున్న గ్రామాల్లో సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, స్థానికులకు ప్రాధాన్యం ఉంటేనే అక్కడి అభివృద్ధికి సార్థకత చేకూరుతుందని వారు పేర్కొంటున్నారు. ఈనేపథ్యంలో లడక్ ఎంపి ప్రస్తావించిన 1681 కోట్ల సొరంగం నిర్మాణంపై ప్రధానిమోడీ కూడా ట్యాగ్‌చేసి రీట్వీట్‌చేసారు. కొత్తకేంద్ర పాలితప్రాంతం లడక్‌లో ప్రజల సులభశైలి జీవనవిధానానికి అన్ని చర్యలు చేపట్టామని రీట్వీట్ చేసారు.

## ప్రపంచాన్ని ఇంటర్‌నెట్ శాసిస్తుందని

## 25 యేళ్ల క్రితమే అంచనా వేసిన ఎలాన్ మస్క్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** ప్రపంచాన్ని సాంకేతికంగా ఇంటర్‌నెట్ ఒకటి చేస్తుందని ఎలాన్ మస్క్ 25యేళ్ల క్రితమే అంచనా వేసిన విషయం ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. భవిష్యత్‌లో ప్రపంచాన్ని ఇంటర్‌నెట్ ఎలా శాసిస్తుందో 1998లోనే టెస్లా సిఇఒ, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్‌మస్క్ అంచనా వేస్తూ ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పిన విషయాలు ఇప్పుడు నిజమయ్యాయి. దీనిని టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ సోషల్ నెట్‌వర్క్ విభాగం ఇటీవల పోస్టు చేసింది. అందులో ఇం టర్నెట్ ప్రభంజనం గురించి ముందుగానే అంచనా వేసిన మస్క్. ఇది అన్ని మీడియాలను మించిపోతుంది. అన్నిరకాల అంశాలను ఇంటర్నె ట్‌లో చూడొచ్చు. రెండు మార్గాల కమ్యూనికేషన్‌లో ఇది తొలి అడుగు. వినియోగదారులు తమ కు ఏదికావాలో అదే ఎంచుకోవచ్చు. సంప్రదాయ మీడియాలో ఇదో విప్లవం కాబోతోందని అనుకుంటున్నా అని ఎలాన్‌మస్క్ అందులో చెప్పారు. ఎలాన్ మస్క్ అప్పట్లో చెప్పిన వీడియో క్లిప్‌ను షేర్ చేయడంతో అది ఇప్పుడు వైరల్ అయింది. రెండున్నర దశాబ్దాల క్రితమే ఇంటర్నెట్ విప్లవంపై మస్క్ వేసిన అంచనాలు ఇప్పుడు వాస్తవ రూపంలో చూస్తున్నామంటూ ట్విట్టర్ యూజర్లు అభినందిస్తున్నారు.



# రోడ్డు ప్రమాదంలో ప్రియుడు మృతి

## ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడిన ప్రియురాలు

**తిరువళ్లూరు, ఫిబ్రవరి 19:** రోడ్డు ప్రమాదంలో ప్రియుడు మరణించడంతో ఆవేదన చెందిన ఓ యువతి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తమిళనాడులో జరిగింది. ఈ ఘటన తిరువళ్లూరు జిల్లా పూంపోజిల్ పట్టణంలో జరిగింది. పట్టణంలోని అవది ఆలయ ప్రాంతంలో నివాసముండే రాజేంద్రన్ కుమార్తె వినోదిని(22) అళగప్ప యూనివర్సిటీలో ఎంబిఎ చదువుతోంది. పూంపోజిల్ సమీపంలోని కరిమేడు గ్రామానికి చెందిన వసంత్(23)తో ఆమెకు మూడేళ్లుగా ప్రేమ బంధం కొనసాగుతోంది. ఈ నెల 10న వసంత్ గుమ్మిడిపుండి పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. వసంత్ మృతితో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన వినోదిని శనివారం(ఈ నెల 18న) ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాదుమేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.

# స్కూలుకు లోడ్‌చేసిన గన్‌తో ఆరేళ్ల విద్యార్థి

**వర్జీనియా, (యుఎస్), ఫిబ్రవరి 19:** అంగట్లో సరుకుల వలె అమెరికాలో తుపాకులను అమ్ముతున్నారు. రక్షణకోసం అనే సాకుతో అక్కడ తుపాకీ సంస్కృతిపెరిగిపోయింది. అది ఎంతవరకూ వెళ్లిందంటే పిల్లలు కూడా గన్నులు పట్టుకునే స్థాయికి వెళ్లింది. ఇలాంటి ఆశ్చర్యకర సంఘటన వర్జీనియాలో జరిగింది. వర్జీనియా నార్‌ఫోక్‌లోని లిటిల్‌క్రీక్ ఎలిమెంటరీ స్కూలులో చదువుతున్న ఆరేళ్ల విద్యార్థి ఏకంగా తరగతి గదికి హ్యాండ్‌గన్ తీసుకునివెళ్లాడు. ఈ అంచం గమనించిన స్కూలు సిబ్బంది చిన్నారినుంచి తుపాకీ తీసుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు గన్ స్వాధీనంచేసుకుని విద్యార్థి తల్లిపై కేసునమోదుచేసారు. లోడ్‌చేసిన తుపాకీ పిల్లాడు తీసుకునేంతగా నిర్లక్ష్యంగా ఉన్నందుకు లెట్టీ ఎంలోపెజ్ అనే మహిళను అదుపులోకి తీసుకున్నారు. తర్వాత విడుదలచేసారు.ఈ ఘటనతో క్లాసులను నిలిపేసామని పిల్లలకు సెలవు ఇచ్చి ఇళ్లకు పంపేసామని నార్‌ఫోక్‌ప్రభుత్వ స్కూళ్ల అధికారప్రతినిధి మిషెల్లే వాషింగ్టన్ చెపా్ౖరఉ. జనవరిలో వర్జీనియాలోని ప్రాథమిక పాఠశాల తరగతి గదిలో ఆరేళ్ల బాలుడు కాల్పులుజరపడం కలకలం రేపింది. ఈ ఘటనలో టీచర్ తీవ్రంగా గాయపడ్డారు. గత ఏడాది అమెరికాలో సుమారు గన్ సంబంధిత ఘటనల్లో 44 వేలమంది చనిపోయారని అధికారిక లెక్కలు చెపుతున్నాయి.

## శ్రీ మోదకొండమ్మ తల్లిని దర్శించుకున్న టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు



### ఘన స్వాగతం పలికిన సీనియర్లు

పాడేరు, ఫిబ్రవరి19,(ప్రభాతవార్త)

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బల పరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి దేవాలయాన్ని ఆదివారం సందర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డా. వేపాడ చిరంజీవిరావు పాడేరులో పర్యటించారు. ముందుగా శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకోగా ఎమ్మెల్సీ అభ్యర్థి డా.చిరంజీవిరావుకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, జిసిసి మాజీ చైర్మన్ ఎమ్‌వివి ప్రసాద్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, మాజీ జిల్లా చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, రాష్ట్ర తెలుగు మహిళా విభాగం కార్యదర్శి బొర్రా విజయరాణి పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి గర్భగుడిలోకి ఎమ్మెల్సీ అభ్యర్థి డా.చిరంజీవి రావును తీసుకుని వెళ్లి ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి సారిగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి డా.చిరంజీవిరావుకు తెలుగుదేశం పార్టీ సీనియర్లు పాడేరు శ్రీ మోద కొండమ్మ తల్లి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి మాట్లాడుతూ పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం టిడిపి శ్రేణులు కృషి చేయాలని డా.చిరంజీవిరావు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉల్లి రామారావు, బాకూరు బాలరాజు, బొడ్డేటి వరలక్ష్మి, దుంబేరి విశ్వనాథం, బైరాగి ప్రసాద్, బుర్జా వెంకట్, కూడా మల్లిరాజు, కూడా సాయి తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారిని దర్శించుకున్న చోడవరం మాజీ ఎమ్మెల్యే రాజు

పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి దేవాలయాన్ని చోడవరం మాజీ ఎమ్మెల్యే రాజు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టిడిపి సీనియర్లు బొర్రా నాగరాజు, సుబ్బారావు, ప్రసాద్, విజయరాణి, కాంతమ్మ తదితరులు మాజీ ఎమ్మెల్యే రాజు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

## తారకరత్నకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన నివాళి

పాడేరు, ఫిబ్రవరి19,(ప్రభాతవార్త)



సినీనటుడు కీ.శే.నందమూరి తారక రత్న ఆకస్మికంగా మృతి చెందిన విషయం విధితమే. దీంతో తారకరత్న చిత్ర పటానికి దేశం పార్టీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నివాళులు అర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, కొయ్యూరు మండలం మాజీ జెడ్పీటిసి గాడి శ్రీరామ్మూర్తి, తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి ఉండా నాగేశ్వరరావు, పాడేరు మండలం మాజీ అధ్యక్షులు ఉల్లి రామారావు, చింతపల్లి మండలం మాజీ అధ్యక్షులు బేరా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బాకూరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోవెల పుట్టకు పోటెత్తిన భక్తులు



పాడేరు, ఫిబ్రవరి19,(ప్రభాతవార్త)

మహాశివరాత్రి సందర్భంగా పాడేరు మండలం నక్కలపుట్టు పొలాల్లో కొలువై ఉన్న కోవెళపుట్టను దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోవెళపుట్ట ను దర్శించుమోవడానికి పాడేరు ఏజెన్సీ నలుమూలల నుంచి భక్తులు రావడంతో ఆలయం ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోయింది.

## భక్తులకు దాహం తీర్చిన వాటర్ ట్యాంకు



చోడవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా చోడవరం నియోజకవర్గం పరిధిలో గల రావికమతం మండలం కళ్యాణపులోవ పోతురాజు బాబు కళ్యాణోత్సవంలో ఏర్పాటు చేసిన మంచినీటి పథకం భక్తుల దాహార్తిని తీర్చింది. ప్రతి ఏడాది ఇక్కడ ఉత్సవానికి వచ్చే భక్తులు నీటి సమస్యతో ఇబ్బందులు పడేవారని ఈ ఏడాది అలాంటి పరిస్థితి ఎదురవగూడు దన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ విప్పు ధర్మశ్రీ సూచనల మేరకు స్థానిక జెడ్పిటిసి తలారి రమణమ్మ అధికారులతో చర్చించి తననిధులతో అత్యవసరంగా పోతురాజుబాబు ఆలయం వద్ద ప్రత్యేకంగా వాటర్ ట్యాంకు ఏర్పాటు చేయడంతో భక్తులు నీటి సమస్యను అధిగమించారు. అనేకమంది భక్తులు సంతృప్తి చేశారు. జెడ్పిటిసికి ధన్యవాదాలు తెలిపారు.

## జగనన్న కిట్లు పంపిణీ



చోడవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సూచనల మేరకు ఆదివారం బుచ్చయ్యపేట మండలంలో వివిధ గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా జగనన్న కిట్లును పంపిణీ చేశారు. ఎంపీపీ నాగ జగదీశ్వరి, మండల కన్వీనర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో చిట్టయ్య పాలెం, గోర్లెపాలెం, శివయ్య పేట, చింతపాక గ్రామంలో గ్రామ సర్పంచులకు, సచివాలయ కన్వీనర్లకు, గృహ సారధులకు జగనన్న కిట్లున పంపిణీ చేస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం మీ భుజస్కాందాలపై ఉందని పార్టీ కోసం నిరంతరం పని చేయాలని కోరారు.

## రోడ్డు పనులు పరిశీలించిన జడ్పిటిసి అనురాధ

మాడుగుల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల చీడికాడ మండలంలో రెండు కోట్ల 60 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రహదారి పనులను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కుమార్తె, కే కోటపాడు జడ్పిటిసి, జిల్లా పరిషత్తు మహిళా శిశు సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్ల అనురాధ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా తిరువూరు నుంచి చోడవరం వెళ్లే రహదారి, అలాగే చెట్టుపల్లి చెరుకు కాటా నుంచి వరహాపురం మీదుగా పెద గోగాడ వెళ్లే మరో రహదారిని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా గుత్తేదారులకు సూచనలు చేస్తూ సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో నీతి నిజాయితీతో కూడుకున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని, అలాగే జవాబుదారితనంతో నాణ్యతతో కూడిన మెరుగైన పనులు జరుగుతున్నాయని, అవినీతికి ఆస్కారం లేని పాలనందిస్తున్నారని కొనియాడారు. అలాగే తన తండ్రి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు బాసటగా నిలుస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రహదారి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు అంకితభావంతో పని చేస్తున్నారని అవసరమైన అన్ని ప్రాంతాల్లో రహదారులు కాలువలు నిర్మిస్తున్నారని, అంతేకాకుండా అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు దగ్గరగా ఉంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చీడికాడ ఎంపీపీ కురచా జయమ్మ, వైఎస్ఆర్సిపి యూత్ లీడర్ గొల్లవిల్లి స్వామి నాయుడు, దేవరాపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బూరే బాబురావు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్లిలో స్వయంభూ శివాలయంలో పైలా పూజలు

మాడుగుల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



కె.కోటపాడు మండలం ఆర్లి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వయంభూ శివాలయాన్ని తెలుగుదేశంపార్టీ మాడుగుల నియో జకవర్గంలో సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు ఆదివారం సందర్శించారు. స్వయంభూ శివలింగాన్ని దర్శించుకుని పూజలు చేశారు. శివాలయం అభివృద్ధికి సహకరించాలని కింతాడ మాజీ సర్పంచ్ బత్తి వెంకటరమణ ప్రసాదరావును కోరారు. ఆలయం అభివృద్ధికి తనవంతు సహకరిస్తానని ప్రసాద రావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రసాదరావుతో పాటు కింతాడ మాజీ సర్పంచ్ బత్తి వెంకటరమణ, సింగందొర పాలెం సర్పంచ్ వెలగల పైడం నాయుడు, బండారు దొరబాబు, పిల్లల రమణ, గట్రెడ్డి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలు



మాడుగుల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని సురవరం వద్ద చోటుచేసుకుంది. ఈ మేరకు స్థానిక ఎస్సై దామోదర నాయుడు అందించిన వివరాలు ప్రకారం లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న సిహెచ్ కొండలరావు ఆదివారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో విశాఖ నుంచి మోటార్ సైకిల్‌పై ఎం.కోడూరు వైపు వస్తుండగా మార్గమధ్యంలో డి.సురవరం మోదమాంబ ఆలయ సమీపంలో అదుపుతప్పి మోటార్ సైకిల్ బోల్తా పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని మాడుగుల ఆసుపత్రి తరలించి వైద్య సేవలు అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై చెప్పారు.

## పాత మిత్రుడు సాయికుమార్‌తో ధర్మశ్రీ

చోడవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ప్రముఖ సినీ నటుడు సాయికుమార్‌ను ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదివారం ఢిల్లీలో కలుసుకున్నారు. సాయికుమార్ సినీ నటుడుగా కాకుండా తనకు పాత మిత్రుడని చెప్పారు. మహాశివరాత్రి సందర్భంగా కాశీ విశ్వేశ్వరస్వామి వారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఢిల్లీ చేరుకుని తన మిత్రుడు సాయికుమార్‌ని కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన ఆదివారం సాయంత్రం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

## ఘనంగా తిరువీధి ఉత్సవం

చోడవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



చోడవరంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అర్ధరాత్రి లింగోద్భవ అభిషేకం అనంతరం చోడవరం పురవీధుల్లో నిర్వహించిన స్వామివారి తిరువీధి ఉత్సవం ఘనంగా జరిగింది. పట్టణ ప్రజలు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 16 నుంచి జరుగుతున్న ఈ మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మాజీ ఎంపీపీ, గుంటూరు వెంకట సత్యనారాయణ, సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లునాయుడు సహకారంతో స్వామివారి ఆలయంలో ఆస్థాన పూజ ఘనంగా జరిగింది. ఈనెల 20న నాగవిల్లి వసంతోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. ఈనెల 21 పుష్పాంజల సేవతో స్వామివారి కళ్యాణోత్సవాలు ముగుస్తాయని చెప్పారు.

## యోగ పోటీల్లో చోడవరం విద్యార్థులు పథకాల పంట

చోడవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



జాతీయ స్థాయ యోగ ఆన్‌లైన్ పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్ర విద్యార్థుల పథకాలు పంట పండించారు. జనవరి 27,28,29 తేదీల్లో కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో శివ జ్యోతి యోగ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి యోగ ఆన్‌లైన్ పోటీల్లో చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు 8 నుండి 12సం.ల బాలురు విభాగంలో పి.నిఖిల్ ప్రథమ స్థానం, వినయ్ కార్తీక్ ద్వితీయ స్థానం, ఎస్.ఆశిష్ తృతీయ స్థానం పొందారు. బాలికల విభాగంలో పి.లాస్యశ్రీ ప్రథమ స్థానం పొందగా, 12 నుండి 15సం.లు బాలుర విభాగంలో జి.హేమంత్ శ్రీను ప్రథమ స్థానం పొందాడు. పి.సాయిసుధీర్ ద్వితీయ స్థానం కైవసం ఇక బాలికల విభాగంలో పి.వెన్నెలశ్రీ ప్రథమ స్థానం పొందుగా, 15 నుండి 20సం.లు బాలురు విభాగంలో జి.లయవర్ధన్ ప్రథమ స్థానం, పి.పవన్ కుమార్ ద్వితీయ స్థానం, రామ్ చరణ్ తృతీయ స్థానం కైవాసం చేసుకున్నారు. 30 నుండి 40సం.ల విభాగంలో కే.సంతోష్ మొదటి స్థానం పొందుగా, 40 నుండి 50 సం.ల విభాగంలో టి మురళి కృష్ణ ప్రథమ స్థానం పొందారు. అలాగే 50 నుండి 60సం.ల విభాగంలో యోగ టీచర్ బి.గణేష్ ప్రథమ స్థానం, డా.బంగారు కృష్ణ ద్వితీయ స్థానం కైవసం మొత్తం 15 మంది విద్యార్థులు విజయం సాధించి చోడవరానికి మంచి పేరు తీసుకొచ్చినట్లు యోగ గురువు పుల్లేటి సతీష్ ఆదివారం తెలిపారు. ఈ విజేతలను యోగ కేంద్రం అధ్యక్షులు పసుమర్తి అశోక్, ఓరుగంటి రాంబాబు, పసుమర్తి గుప్తా, ఉప్పల నానాజీ, ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ, లాయర్ శ్రీనివాస్, యోగటీచర్ కొట్టాపు హరికిరణ్, యోగా కేంద్రం సభ్యులు చోడవరం ప్రముఖులు అభినందించారు.

## నందమూరి తారక రత్నకు ఘన నివాళి



ఎటపాక, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

సినీ నటుడు నందమూరి తారక రత్న గుండె పోటుతో అనారోగ్య సమస్యలు కారణంగా ఆసుపత్రిలో మృతి చెందారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ బాబు మాట్లాడుతూ తారక రత్న మరణం పార్టీకి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. అలాగే తెలుగు ప్రజలు ఒక మంచి వ్యక్తిని కోల్పోయారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ నెల్లిపాక గ్రామంలో ఎన్టీఆర్ సేవ సమితి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో సర్పంచ్ కోర్సా భద్రమ్మ, సీనియర్ నాయకులు వంగేటి సూర్యం, నలజల వేంకటేశ్వరరావు, దుద్దుకురి వెంకన్న, నాగు, ముప్పాళ్ళ వీర వెంకయ్య, బొల్ల రమేష్, గొడ్ల శ్రీను, చింత నరసింహారావు, గోర్రుముచ్చు రాము, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఉపాధి హామీ పథకం నిధులను దోచేస్తున్న జగన్ : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకం నిధులను దోచేస్తున్న సీఎం జగన్ దోచేస్తున్నారని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. ఆదివారం ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. రాష్ట్రంలో తుగ్లక్ ముఖ్యమంత్రి నాయకత్వంలో ఏ విధంగా దోపిడి జరుగుతుందో రోజూ చూస్తూనే ఉన్నామన్నారు. ప్రతీ దోపిడీలో ముఖ్యమంత్రికి వాటాలు ఉన్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పెట్టిన ఉపాధి హామీ పథకంలో కూడా దోపిడి చేస్తున్నారన్నారు. ఈ పథకానికి కొన్ని రూల్స్ ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి ఇష్టమొచ్చినట్లు ఈ పథకాన్ని వాడుకుంటున్నారన్నారు. పేదలకు ఇవ్వాల్సిన డబ్బులు అన్యాయంగా దోచుకుంటున్నారన్నారు. గ్రామ సచివాలయాల భవనాలకు ఉపాధి హామీ పథకంకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. దీని కోసం సుమారు రూ.2139 కోట్లను ఖర్చు పెట్టారన్నారు. దీనికి సహకరిస్తున్న ఉపాధి హామీ పథకం అధికారులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొన్ని లక్షల మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారని, వాళ్లందరూ, తిరుగుబాటు చేస్తే ఏమౌతుందో ఆలోచన చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రంలో ఎంత దోపిడీ జరుగుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో సుమారు 12918 పంచాయితీలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో 90 శాతం వైసిపి పంచాయితీలే గెలుపొందాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 14,15వ ఆర్థిక సంవత్సర నిధులతో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామానికి రోడ్లు, డ్రైనేజీ, వాటర్ ట్యాంక్, కరెంట్ బిల్లులు వంటివి చేయాలన్నారు. కానీ రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన సుమారు రూ.8660 కోట్ల నిధులను కూడా ముఖ్యమంత్రి లాగేసుకున్నారని ఆరోపించారు. పంచాయితీ సర్పంచ్‌లకు తెలియకుండా ఈ నిధులను మళ్లించారన్నారు. ఇంత మంది సర్పంచ్లు ప్రజల ఓట్లతో గెలిచి వారి చేతుల్లో పైసా లేకుండా ఉంటే ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. రోడ్లపై సర్పంచ్లు భిక్షమెత్తుకునే పరిస్థితి ఉందన్నారు. మీ హక్కులను మీరు కాపాడుకోవాల్సిన బాధ్యత సర్పంచ్‌లపై ఉందన్నారు.

## భక్తులకు రుద్రాక్షల పంపిణీ

నక్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాక శివాలయంలో ఆదివారం తెల్లవారు జామున ఉపమాక దుర్గా భవానీ పీఠం తరపున భక్తులకు రుద్రాక్షలను పంపిణీ చేశారు. ప్రతీఏటా మహాశివ రాత్రి వేడుకల్లో భాగంగా గురుభవానీ డి.రాంబాబు రుద్రాక్షలను శివ భక్తులకు కానుకగా ఇచ్చారు. దీనిలో భాగంగా శనివారం అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో అభిషేకం అనంతరం 200 మందికి, ఆదివారం ఉదయం సుమారు 100 మందికి గురు భవాని దవరసింగి రాంబాబు ఐదు ముఖాల రుద్రాక్షలు పంపిణీ చేశారు. ఇందులో ఆలయ చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, సింహాచలం దేవస్థానం ధర్మకర్త జనపరెడ్డి శేషారత్నం, ఉప సర్పంచ్ ప్రగడ వీరబాబు, నక్కపల్లి హైస్కూల్ కమిటీ చైర్మన్ కర్రి పద్మ, బాబాజీ, నున్న శ్రీను, జెట్టి చిన్నాలు, గోర్స శ్రీనివాసరావు, లోవ, తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీలో చిల్డ్రన్స్ క్లబ్ నిర్వహణ



నర్సీపట్నం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

నర్సీపట్నం లైబ్రరీలో ఆదివారం చిల్డ్రన్స్ క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పి.దమయంతి పిల్లలకు లైబ్రరీ తాలూకా ప్రాముఖ్యతను వివరించారు. జీవిత కాలం మెంబర్‌షిప్ తీసుకుంటే కలిగే ప్రయోజనాలను పిల్లలకు వివరించారు. కొత్తగా వచ్చిన పిల్లల పుస్తకాలను పిల్లలకిచ్చి వారి చేత చదివించారు. ప్రతీ ఆదివారం ఈ కార్యక్రమం ఉంటుందని ఆమె వెల్లడించారు.

## ఘనంగా శివాలయంలో శివరాత్రి పూజలు



నక్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక ప్రాచీన శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం అర్ధరాత్రి 12గం.కు లింగోద్భవకాలంలో పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలు గ్రామాల నుంచి అనేక మంది భక్తులు ఉపమాక శివాలయానికి వచ్చారు. శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. శివాలయంలోని ఆస్థానమండపం భక్తులతో నిండిపోయింది. ఆలయ అర్చకులు వెలవలపల్లి మహేశ్, సంతోష్ సహా పవన్, డీవీ రామారావు తదితరులు ముక్కంటికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అభిషేకం అనంతరం పరమేశ్వరుడికి మహానీరాజనం ఇచ్చారు. సప్తహారతులను వాటి వల్ల కలిగే ఫలితాలను దర్శించుకున్న భక్తులు ఎంతో తన్మయత్వానికి గురయ్యారు. సప్తహారతుల శ్లోకాలను, గురుభవానీ దవరసింగి రాంబాబు వివరించారు. సప్త హారతులిచ్చే సమయంలో భక్తుల శివ పంచాక్షరీ నామంతో ఆలయం మార్మోగిపోయింది.

## రాజయ్య పేట నూకతాత సంబరానికి ఘనంగా ఏర్పాటు

### విద్యుత్ కాంతులతో కళకళలాడిన రాజయ్యపేట.. తరలి వచ్చిన భక్తులు

నక్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట, శివారు బోయపాడు మత్స్యకార గ్రామాల్లో గంగపుత్రులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే నూకతాత పండుగకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఇందుకోసం పలు ప్రాంతాలు, ఇతర రాష్ట్రాల్లో ఉపాధి కోసం చలన వెళ్లిన మత్స్యకారులంతా రెండు రోజుల ముందుగానే ఇక్కడకు చేరుకున్నారు. ఈ పండుగను తిలకించేందుకు పలు గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు రాజయ్యపేట వస్తుంటారు. మత్స్యకారుల భక్తి శ్రద్ధలకు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలకు నూకతాత పండుగ నిదర్శనంగా చెబుతుంటారు. ప్రతీ ఏటా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి గ్రామంలో జాతర జరిగింది. ఇందుకోసం ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం నూకతాత పండుగ జరుగుతుంది. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలతో వున్న పూజారులతో సపం అనే కార్యక్రమం నిర్వహిస్తారు. అంటే దాదాపు కిలోమీటరు పొడవునా భక్తులు, మత్స్యకారులు. రోడ్డుపై పడుకుని వుండగా, వారిపై నుంచి పూజారులు నడిచివెళ్తుంటారు. దీనినే సఫం అంటారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. విద్యుత్ కాంతులతో రాజయ్యపేట గ్రామం కళకళాడుతుంది. ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సిఐ నారాయణరావు ఆధ్వర్యంలో ఎస్సై శిరీష బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉప్మాక ఆలయానికి రంగులు



నక్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

కొద్ది రోజుల్లో జరగబోయే ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలకు సంబంధించి ముందుగానే పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆలయానికి రంగులు వేసే పనిలో నిమగ్నయ్యారు. టిటిడి ఆధ్వర్యంలో ఈ ఏడాది కళ్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## సముద్ర తీరాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు


విశాఖ క్రైమ్-ప్రభాతవార్త

విశాఖ నగరంలో సముద్ర తీరాల వద్ద శివరాత్రి స్నానాల నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజాము నుండి పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు అన్నీ ప్రముఖ దేవాలయాలు, ఆర్.కే బీచ్‌తో పాటూ భక్తులు పుణ్య స్నానాల కొరకు విచ్చేసే భక్తుల కొరకు అన్ని సముద్ర తీర ప్రాంతాల వద్ద అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. జన సందోహం అధికంగా ఉండే ఆర్కే బీచ్, అప్పికొండ బీచ్ ప్రాంతాలలో మరింత జాగ్రత్తలతో ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలగకుండా చర్యలు చేపట్టారు. నూతనంగా ఏర్పాటు చేసిన బీచ్ పెట్రోలింగ్ వెహికల్స్‌ను ఈ బందొబస్తులో విరివిగా వినియోగించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పోలీసులు విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా పుణ్య స్నానాలకు వచ్చిన భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పోలీస్ ఔట్ పోస్ట్ సహాయంతో జనసంద్రంలో తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఆర్.కే బీచ్ వద్ద ముగ్గురిని, అత్యధికంగా అప్పికొండ ఔట్ పోస్ట్ వద్ద 19 మంది తప్పిపోయిన పిల్లలను భద్రంగా వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. దీంతో పోలీస్ అవుట్ పోస్ట్ పోలీసుల సేవలను తల్లిదండ్రులతో పాటుగా స్థానిక ప్రజలను కొనియాడారు.

## నమ్మకం... నీవే జగనన్న...

### జయప్రదంగా నడిపిద్దాం : ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మార్చి 18 నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టే మా నమ్మకం మా జగనన్న కార్యక్రమాన్ని ఎంపికైన గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు జయప్రదం చేసేటట్టు పార్టీ శ్రేణులను కలుపుకొని ముందుకు సాగాలని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు కోరారు. ఆదివారం సాయంత్రం ఉపమాక శివారు సారిపల్లి వానిపాలెం వద్ద ఉన్న పార్టీ సీనియర్ నాయకులు శీరం నర్సింహమూర్తి తోటవద్ద సమావేశమైన ఆయన పార్టీ శ్రేణులతో మాట్లాడారు. ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లాలి. వారికి ముఖ్యమంత్రి చేపట్టిన పథ కాలు వివరించాలి మా నమ్మకం మా జగనన్న అనే విధంగా చైతన్యవంతులను చేసి వారింటకీ వారి ఆమోదంతో స్టిక్కర్లను అతికించి వైకాపా కుటుంబ సభ్యుల జాబితాలో చేర్చుదామన్నారు.



ఆ సమయంలో 8296082960 నెంబర్‌కు మిస్డ్ కాల్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, వార్డు వాలంటీర్లు కష్టపడాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపికైన వారికి క్విట్స్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఎంపీటీసీలు బచ్చలరాజు, పకుర్తి వెంకటరమణ, మనబాల దేవుళ్లు, సర్పంచ్‌లు పోతంశెట్టి రాజేష్, పల్లా చిన్నబ్బాయి, గొర్లనాగ అప్పలరాజు, ఎరిపల్లి ముసలయ్య, ముకుందరాజుపేట శ్రీను, కర్రి శ్రీను, కిల్లాడ రామకృష్ణ, వైకాపా సీనియర్ నాయకులు గొర్లబాబూరావు, అల్లు రమణ, నల్లల రామకృష్ణ ఎరిపల్లి నగేష్, కరణం ఈశ్వర రావు, మేరుగు కొర్లయ్య, గుడివాడ పిఏసిఎస్ అధ్యక్షులు చేకూరి శ్రీరామచంద్ర రాజు, యలమంచిలి సత్తిబాబు, మామిడి సత్తిబాబు, బొప్పా శ్రీను, ఏడిద సూర్యనారాయణ, తదితరులు ఉన్నారు. సింహా చలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మండల కో-ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, పిఏసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, మాజీ ఎంపీపీ బొల్లంబాబ్జీ, వేంపాడు పిఏసిఎస్ అధ్యక్షురాలు భర్త సీనియర్ యువనాయకులు సూరకాసుల గోవిందు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నర్సింహమూర్తి పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం 20 ఫిబ్రవరి 2023




## వైఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో అన్నవరం ప్రసాదం వితరణ





**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

విశాఖ దక్షిణ నియోజకవర్గం పూర్ణామార్కెట్ దరి దుర్గాలమ్మ అమ్మవారి గుడి దగ్గరలో స్ప్రింగ్ రోడ్డు లో గల వైఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో భక్తకోటి జనాలకు ఆదివారం అన్నవరం ప్రసాదము వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి చిత్రపటాలను భక్తులకు పంచారు. ఈ కార్యక్రమం 39వ వార్డు కార్పొరేటర్ మహ్మద సాధిక్, ఎస్ హెచ్ మధన్, శంకర్‌రావు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఈ వితరణ కార్యక్రమం భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, దొడ్డి హేమా, ఏ శ్రీను, ఆదిరెడ్డి శేఖర్, షేక్ ఛోటా, పి రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ అభివృద్ధే ధ్యేయం

### స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్






**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

స్టీల్‌ప్లాంట్ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా వైభవంగా సెంట్రల్ డిస్పాచ్ యార్ లో మొక్కలు నాటే బృహ త్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్పొరేట్ సంస్థ రినిల్ యొక్క 18.02 2023 లో 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపు కుంది. సాయంత్రం ఆర్ఐఎన్ఎల్‌కు చెందిన ఉక్కు క్లబ్ (ఉక్కు నగరం టౌన్‌సిఫ్) మల్టీ పర్పస్ హాల్‌లో డైరెక్టర్లు, కమాండెంట్‌లతో కలిసి అతుల్ భట్ సంప్రదాయ జ్యోతిని వెలగించి కార్యక్రమాన్ని మిగతా11లో

## విశాఖలో ప్రశాంతంగా ఎస్సై ప్రిలిమినరీ రాత పరీక్ష

### - 87.7 శాతం అభ్యర్థుల హాజరు- పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ శ్రీకాంత్






11లో

## శివనామస్మరణతో మారుమోగిన సాగర తీరం

### పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు - శివరాత్రి జాగరణలో తరించిన భక్తకోటి





**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

విశాఖ సాగర తీరం భక్తజన సాగరంగా మారి శివనామస్మరణతో మారుమోగిపోయింది. శివరాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన భక్తులు ఆదివారం సముద్రతీరంలో పుణ్య స్నానాలును ఆచరించారు. తెల్లవారుజామున నుంచి నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో బీచ్‌కు చేరుకుని పుణ్యస్నానాలు ఆచారించారు. పిన్నలుపెద్దలు అంతా స్నానాలు ఆచారించి భక్తి శ్రద్ధలతో శివయ్యకు ఆజ్ఞా సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి శనివారం ఆర్కే బీచ్‌లో మహాకుంభాభిషేకం నిర్వహించిన శివలింగాలను భక్తులు ఆదివారం కూడా దర్శించుకున్నారు. ఆర్కే బీచ్‌లోని కాళిమాత ఆలయం, శివాలయాలు, నవగ్రహ ఆలయాలు భక్తులతో కిటికిటలాడాయి. మహిళలు స్నానమాచరించి దుస్తులు మార్చుకునేందుకు మిగతా11లో

## వైవీని కలిసిన పేట వైకాపా నేతలు వీసం, డివిఎస్





**నక్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

టీటీడీ చైర్మన్, ఉత్తరా ంధ్ర రీజియన్ వైకాపా కన్వీనర్ వైవి సుబ్బారెడ్డిని మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ (విశాఖ) ఎన్నికల మిగతా11లో

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి







**అనంతగిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

హుకుంపేట మండలం బూర్జ పంచాయితీ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు శనివారం రాత్రి అనంతగిరి మండలం బొర్రా గుహలు నందు కార్యక్రమాన్ని చూసుకుని తిరిగి తమ సొంత గ్రామానికి ద్విచక్రవాహనంపై ఆదివారం తెల్లవారు జామున బయలు దేరి వెళుతుండగా లుంగపర్తి పంచాయితీ రాయపాడు గ్రామం మలుపు వద్దకు వచ్చేసరికి ద్విచక్రవాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు లోయలో పడిపోయారు. దీంతో వారికి తీవ్రంగా గాయాలయ్యి సంఘటనా స్థలం వద్ద మృతి చెందారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

## బోటు షికారులో విషాదం

### - సముద్రంలో ఇద్దరు గల్లంతు

### - మహా శివరాత్రి వేళ జాలారి ఎండాడ తీరంలో ఘటన





**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని మత్స్యకార కుటుంబాలు సముద్రంలోకి బోటు షికారుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో ఊహించని విధంగా వారిలో ఇద్దరు సముద్రంలో గల్లంతయ్యారు. ఈ విషాదకర సంఘటన జాలారి ఎండాడ తీరంలో ఆదివారం ఉదయం జరిగింది. వివరాల్లో వెళ్తే శివరాత్రి సందర్భంగా మత్స్యకార కుటుంబాలు చేపల బోట్లపై ఆదివారం ఉదయం జాలారి ఎండాడ మీదుగా సముద్రంలోకి వెళ్లారు. ప్రతి ఏడాది శివరాత్రికి వీరంతా సముద్రంలోకి కుటుంబాలతో వెళ్తూ ఉంటారు. ఆ విధంగా తీరం నుంచి మిగతా11లో

## 21న నుంచి అంతర్జాతీయ తెలుగు భాషా ఉత్సవాలు




**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

ఆంధ్రవిశ్వకళా పరిషత్ (ఆంధ్రవిశ్వవిద్యాలయం) సమైక్యభారతి ఆధ ్వర్యంలో ఇంకా గురువుల విశ్వవిద్యాలయాల పర్యవేక్షణలో ఆంధ్రవిశ్వకళాపరిషత్ విశాఖపట్నం వేదకగా అంతర్జాతీయ తెలుగు భాషా ఉత్సవాలు-2023 ఈనెల 21, 22 తేదీల్లో ఏయూలో జరపాలని నిర్ణయించడం జరిగింది. తెలుగు విభాగం, సమైక్య భారతి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం తెలుగు ప్రాశస్త ్యం అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహింసు_న్నట్లు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తెలిపారు. ఏయూ తెలుగు విభాగం సమావేశ మిగతా11లో

**తాటిచెట్లపాలెంలోని రైల్వేక్రికెట్ స్టేడియంలో ఆదివారం డిఆర్ఎం వాల్తేరు, డిఆర్ఎం సంబల్‌పూర్ జట్ల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ జరిగింది. రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి వాల్తేరు జట్టుకు, సంబల్‌పూర్ జట్టుకు సంబల్‌పూర్ డిఆర్ఎం వినీత్ సింగ్ నాయకత్వం వహించారు. ఈ పోటీలో వాల్తేరు మ్యాచ్ విజయం సాధించింది. ఈ పోటీల్లో గెలిచిన వారికి బహుమతి ప్రదానం జరిగింది. (ప్రభాతవార్త, విశాఖపట్నం)**




## బంగారమ్మపాలెంలో కట్టుబాటు పేరిత వెలివేత



**ఎస్.రాయవరం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

ప్రపంచం మొత్తం ఆధునిక టెక్నాలజీకి దాసోహమంటున్న నేటి రోజుల్లో గ్రామ కట్టుబాటు పేరిట పెద్దలు వెలివేస్తూ దండోరా వేయడం పోలీసులకు ఫిర్యాదుకు దారి తీసింది. వివరాల్లోకి వెళ్తే గడిచిన 12సం.లుగా అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం వాకపాడు శివారు బంగారమ్మపాలెంలో కారే లక్ష్మణ్, వానపల్లి కోదండరావు, మైలపల్లి చంద్రరావులు చికెన్ షాపు, కిరాణా, కూరగాయలు షాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. గ్రామ పెద్దలు కొందరు మా వ్యాపారాన్ని చూసి ఓర్వలేక మమ్మల్ని గ్రామ సభలో మీరు రూ.2,16,000 వేలంపాట పెట్టి ఊరికి కట్టుబడి కట్టి వ్యాపారం చేసుకోండని లేకపోతే మీరు వ్యాపారం చేసుకోకుండా చేస్తామని కట్టుబడి చేశారన్నారు. మేము దానికి ఒప్పుకోకపోవడంతో మా షాపులకు వచ్చి ఎవరైనా కొంటే వారికి జరిమానా విధిస్తామంటూ గ్రామంలో దండోరా వేయించారని వాపోయారు. ఈ విషయమై మేము పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, స్టేషన్లో ఇకపై వారి జోలికి వెళ్లమని, వాళ్ల వ్యాపారాలకు అడ్డు వెళ్లమని చెప్పి మరలా దండోరా వేయించి, మా వ్యాపారాలను దెబ్బతీసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మమ్మల్ని కించపరిచే విధంగా దండోరా వేయించారు. దయచేసి మాకు నా ్యయం జరిగేలా చూడాలంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ గంగమ్మతల్లి పండుగకు ఏర్పాట్లు పూర్తి



**ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

మండలంలోని పాత,కొత్త సుజనకోట రెండు గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ.శ్రీ.శ్రీ గంగమ్మతల్లి ఉత్సవాన్నీ మంగ్లవారం నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయా కమిటీ వర్గాలు తెలిపాయి. స్దానిక విలేకరులతో మాట్లాడుతూ మండలవాసులతో పాటు ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల ఆరాధ్యా దైవమైన గంగమ్మతల్లి దర్సించుకుని మొక్కుబడులు చెల్లించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలి వస్తుంటారని, ఈ పండుగను ప్రతీ ఏడాది ఫిబ్రవరి నెలలో నిర్వహిస్తూ ఉంటామన్నారు. ఈ ఉత్సవాన్నీ సోమ, మంగళ వారాల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తామని ఈ సందర్బంగా కొంతమంది యువకులు బుడియా వేశాలు ధరించి పూజలు నిర్వహిస్తారు. అనంతరం సోమవారం రాత్రి భక్తులు అమ్మవారి ఘటాలు మోసి వివిధరకాలైన ఏనుగు,గుర్రం, టొంకోరి, కనుజు, పులులు, కుమ్మరి, నేదులు తదితర జంతువుల ఆక్రుతులన మిగతా11లో

## నందమూరి తారకరత్నకు గంటా శ్రీనివాసరావు ఘననివాళి





**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లో స్వర్గస్తులైన నందమూరి తారకరామారావు మనమడు నందమూరి తారకరత్న పార్ధివదేహానికి ఆయన నివాసంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదివారం ఉదయం తారకరత్నకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నందమూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సముద్ర తీరాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు

### - శివరాత్రి స్నానాల నేపధ్యంలో కట్టుదిట్టమైన జాగ్రత్తలు - తప్పిపోయిన 22 మంది పిల్లలను కనిపెట్టి తల్లిదండ్రులకు అప్పగింత - పోలీస్ అవుట్ పోస్ట్ సేవలు ప్రశంసనీయం







6లో

# ప్రజల గొంతు వినిపించడానికే ఎమ్మెల్సీగా పోటీ

## టీడీపీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి - వేపాడ చిరంజీవి రావు




అరకులోయ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ప్రజల గొంతు ప్రభుత్వానికి వినిపించడానికే తాను ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీచేస్తున్నట్లు వేపాడ చిరంజీవి రావు తెలిపారు. ఆదివారం అరకులోయలో టీడీపీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజల తరుపున ప్రభుత్వానికి ప్రజల గొంతు వినిపించడానికే టీడీపీ బలపరిచిన అభ్యర్థిగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతంలో గతంలో తాను ఉపాధ్యాయునిగా పనిచేసానని, గిరిజన ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై అవగాహన ఉందని చెప్పారు. గిరిజన ప్రాంతంలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేలా పట్టభద్రలందరూ తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. వచ్చే నెలలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు 2024 లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు సెమీఫైనల్ వంటివని అన్నారు. ప్రజలు టీడీపీ పాలనను కోరుకుంటున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇది రుజువవుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో శతశాతం ఓటింగు జరిగేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు సివేరి దొన్ను దొర మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణ తో చిరంజీవి రావు గెలుపుకు కృషి చేయాలని కోరారు. అంతకు ముందు నందమూరి తారకరత్న చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో చోడవరం మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు. పార్టీ సీనియర్ నాయకుడు, అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరావు, మాజీ వైస్ జెడ్పీచైర్‌పర్సన్ కె అప్పారావు, పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, తెలుగు యువత నాయకులు కిల్లో శ్యాం, కిల్లో సాయిరాం, పొద్దు అమ్మన్న, పెదలబుడు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నాయిక్ రమేస్, దారల సర్పంచ్ పాండురంగ స్వామి, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ, సాగర సుబ్బారావు, అప్పలరాజు, అచ్చిబాబు, సుబ్బారావు, చిన్ని, బిడ్డ లక్ష్మణ్, గాలి నరేంద్ర, జగన్, దొన్ను, మహిళా నాయకురాలు సూర్యకాంతం, సత్యవతి, కళావతి, బిబి లక్ష్మి, నిర్మల, నీరజ, ఇచ్ఛావతి, నూకరత్నం, ఆర్తి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు గెలుపునకు కృషి చేయండి

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా, టీడీపీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ అరకు ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. ఆదివారం అరకులోయ లోని ఓ ప్రయివేటు అతిది గృహంలో ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చిరంజీవి రావు గెలుపుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సెమీఫైనల్ గా బావిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిరంజీవి రావు ను పట్టభద్రులందరూ తమ ఓటు గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ప్రజలు వైసీపీ పాలనపై విసుగు చెంది ఉన్నారన్నారు. చిరంజీవి రావు ఏజెన్సీ ప్రాంతంలో గతంలో పనిచేసారని, ఇక్కడి సమస్యలు ఆయనకు తెలుసునని ఈ నేపధ్యంలో ఆయనను గెలిపించే భాధ్యతను పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలన్నారు. ఐకమత్యంతో పనిచేసి చిరంజీవి రావు గెలుపుకు కృషి చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ను మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర , ఇతర నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రవాణా(ఆర్టీసి) అధికారుల తీరుపై నిరసన

పరవాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

బస్సు సౌకర్యం కల్పించండి– ఆటోల ప్రమాదాల నుండి ప్రయాణికులను కాపాడండి అంటు అనేక రోజులుగా పలువురు అనేక విజ్ఞప్తులు చేస్తునే ఎంపి, ఎమ్మెల్యేల ద్వారా ప్రజా రవాణ అధికారులకు వినతి చేసిన వారి తీరు మారలేదు. వివరాల్లోకి వెళితే జిల్లా కేంద్రంకు అతి 10 కిలోమీటర్లు, దేశంలోనే అత్యంత ప్రఖ్యాతి గాంచిన ఎన్టీపిసి, ఫార్మా పరిశ్రమలకు కేంద్ర భిందువుగా ఉన్న పరవాడకు అనకాపల్లి నుండి బస్సు సౌకర్యం కల్పించాలంటు చాలా రోజులుగా ప్రయాణికుల గోడు ప్రజా రవాణా అధికారులకు పట్టలేదు. దింతో ఈ రైట్‌లో తిరిగే ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులకు ఎక్కించుకొవడంతో ప్రతి రోజు అనకాపల్లి– పరవాడ రూట్‌లో ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి., ఆటోల్లో ప్రయాణికులకు లెక్కకు మించి ఎక్కించుకోవడంతో ఆటోలు ప్రయాణ సమయంలో అదుపుతప్పి పలువురు క్షతగాత్రులు గా కూడా మారుతున్నారు. అనకాపల్లి – పరవాడ మధ్య రహదారి కూడా ఇటీవల పూర్తిగా బాగుచేసారు. ప్రతి రోజు పరవాడ నుండి మార్కెట్‌కైనా, రైతుల అవసరాలకైనా, పరిశ్రమల్లో పనిచేసే పలువురు కార్మికులు అనేక పనులపై అనకాపల్లి వెళ్లవల్సి ఉంది. దింతో రోజు వారు బస్సు సౌకర్యం లేకపోవడంతో తప్పని సరి పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయించవల్సి వస్తున్నది.ఎప్పటి నుండో ముత్యాలమ్మపాలెం, వాడచీపురుపల్లి నుండి పరవాడ మీదుగా అనకాపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలంటు అనేక మంది ప్రయాణికుల నుండి డిమాండ్ ఉన్నది. గతంలో మాధిరిగా పరవాడ నుండి వేపాడ, దేవరాపల్లి,చోడవరం,మాడుగుల, పరవాడ నుండి జిల్లాకలెక్టర్ కార్యాలయం మీదుగా సబ్బవరం వరకు కాని బస్సు సౌకర్యం కల్పిస్తె అనేక మందికి ఉపయోగంగా ఉంటు ందని పలువురు అంటున్నారు. ఇకనైనా అర్టీసి అధికారులు వెంటనే పరవాడ అనకాపల్లి మధ్య బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# శ్రీ ఉమా మార్కండేయ పద్మశాలి దేవాలయంలో ప్రత్యేక పూజలు

గాజువాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త.



మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని 87వ వార్డు వడ్లపూడి పరిధిలో గల శ్రీశ్రీఎ ఉమా మార్కండేయ పద్మశాలి దేవాలయంలో ఆదివారం వేకువ జాము వరుకు స్వామి వారికి పంచామృతాభిషేకాలు అనంతరం లక్ష్మీపాసుపత సహిత ఏకాదశి విల్వరస మహామావాస్య పూర్వక రుద్రాభిషేకం, లింగోద్భవ సమయానికి బోలాశంకర అవతారం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. విశేష అలంకరణ పూజలు అర్చకులు అరవెల్లి వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సర్నోంపూడి సత్యం, సెక్రటరీ కోనూరు వెంకటరావు, ట్రెజరర్ కాకి ఈశ్వరరావుఎ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అక్కిరెడ్డిపాలెంలో జనసేన క్రీయాశీలక సభ్యత్వ నమోదు



గాజువాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆదివారం గాజువాక నియోజకవర్గం అక్కిరెడ్డిపాలెంలో జనసేన పార్టీ క్రీయాశీలక సభ్యత్వ నమోదు 3వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా జనసైనికులు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం 5వందల రుపాయలతో చేసుకున్నట్లయితే 5లక్షల రుపాయల ప్రమాద భీమా సౌకర్యం లభిస్తుందని అది మన కుటుంబానికి భరోసా ఏర్పర్చినట్లు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో గుంటూరు నరసింహమూర్తి, సంద్రాన న్నింనాయుడు, కాదా నూకరాజు, పి.రవి, ఎంపీ రాజు, బి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, శాలిని, అశోక్, జనసౌనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

**ఎస్.కోట సన్యాసేశ్వరస్వామి వారిని దర్శించుకుంటున్న 87వ వార్డు వైసీపీ అధ్యక్షులు బొడ్డ గోవింద్, నాయకులు చిత్రాడ రాజు, ఆడారి శ్రీను తదితరులు (గాజువాక, ప్రభాతవార్త)**



# 58ఏళ్ల మహిళకు అత్యాధునిక శస్త్రచికిత్స

## విశాఖ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి వైద్యుల ఘనత

గాజువాక, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త





పెరియాంపుల్లరీ కలిసి క్యాన్సర్ వచ్చిన రోగికి కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి వైద్యులు అత్యంత సంక్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి ఊరట కల్పించారు. ఆమె సమస్యను చేసిన చికిత్స వివరాలను ఆస్పత్రికి చెందిన గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ప్రసాద్ ఎర్రా తెలిపారు. విశాఖకు చెందిన 58ఏళ్ల సరస్వతి అనే మహిళకు బరువు తగ్గడం, కామెర్లు, ఒంటి మీద దురదల్లాంటి సమస్యలతో కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి వచ్చారు. ఆమెకు వివిధ వైద్య పరిక్షలు చేయగా, పెరియాంప్యులరీ కార్సినోమా అని తేలింది. పాంక్రియాస్(క్లోమంతో) పాటు పిత్తనాళం'బైల్డ్‌డక్ట్), ఆంత్రమూలం తదితర ప్రాంతాలకు కేన్సర్ వ్యాపిస్తే దాన్ని పెరియాంప్యులరీ కార్సినోమా అంటారు. సాధారణంగా పాంక్రియస్‌కు కేన్సర్ సోకితే శస్త్రచికిత్స చేయడమే చాలఅఅ సంక్లిష్టం. అయినా దీన్ని కూడా కేవలం ఉదరభాగంలో చిన్ని రంధ్రాలు మాత్రమే చేసి లాప్రోస్కోపిక్ పద్ధతిలో శస్త్రచికిత్స చేశాం. దీన్ని విపుల్స్ పాంక్రియాటికో డియోడెనెక్టమీ అంటారు. ఇది చాలా అత్యాధునికమైన పద్ధతి. మొత్తం ఏడు గంటల పాటు ఈ శస్త్రచికిత్స చేసి కేన్సర్ సోకిన భాగాలన్నింటినీ పూర్తిగా తొలగించారు. సర్జరీ తరువాత 8రోజుల్లో పూర్తిగా కోలుకున్న తరువాత డిశ్చార్జ్ చేశాం. బయటకు తీసిన భాగాలను బయాప్సీకి పంపగా, ఎలాంటి మార్జిన్లు లేకుండా మొత్తం తీసేసినట్లు తెలిసింది. మేం పరిక్షల్లో నిర్ధారించినట్లుగానే ఇది పెరియాంప్యులరీ కార్సినోమా అని తేలింది. ఇప్పుడు ఆమె కేన్సర్ మళ్లీ రాకుండా ఉండేందుకు కీమోథెరపీ తీసుకుంటున్నారు.ఇలాంటి సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను ఏపీలోనే చాలా అరుదుగా చేస్తారు. దీనికి ఈ రంగంలో నైపుణ్యంతో పాటు అత్యాధునిక శస్త్రచికిత్స పరికరాలు అవసరం అవుతాయి. కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో ఇలాంటి సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు చేసేందుకు వైద్యులతో పాటు సదుపాయాలు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకు ఐదు లాపరోస్కోపిక్ విప్పల్ ప్యాంక్రియాటికోడోడెనెక్టమీ సర్జరీస్ చేశారు.



**నాతయ్యపాలెంలో కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లింగోద్భవ పూజా కార్యక్రమం జరిగిన దృశ్యం (గాజువాక, ప్రభాతవార్త)**

# మన్యంలో విరబూసిన మామిడి పూత

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మన్యంలో ఈ ఏడాది మామిడి పూత విరగ బూయడంతో గిరిరైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లుగా వాతావరనం అనుకూలించకపోవడంతో మామిడిపూత దెబ్బతింది. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో రైతులు మామిడిపై ఆశలు పెంచుకున్నారు. పంట దిగుబది, తేనెమంచు పురుగు నుంచి నివారన చర్యలుపై వ్యవసాయ శాఖ అధికారి వద్ద పలు సూచనలు, సలహాలు పొందుతున్నారు.

# రోడ్డును ఆక్రమించుకుని కారుషెడ్లు

## పట్టించుకోని అధికారులు

పాయకరావుపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త




వీధి రోడ్లను ఆక్రమించుకుని కార్లు పెట్టేందుకు కారుషెడ్లును వేసుకుంటున్నా వాటి నిర్మాణాల నుఆపాల్సిన అధికారులకు చీమకుట్టినట్లు ఉండటంలేదు. స్థానిక ఎల్‌టి కోలనీలో రోడ్డు ఆక్రమించుకు ఎక్కువమంది కార్‌షెడ్‌లు నిర్మించుకుంటున్నారు. సుమారు 25 ఏళ్ళ కిందట బలహీన వర్గాలకు పభుత్వం ఎల్‌టికాలనీలో ఒక్కొక్కరికీ సెంటున్నర చొప్పున స్థలం కేటాయించింది. ఈ స్థలానిబలహీనవర్గాలు 99 సంవత్సరాలకు లీజ్‌పేరుతో ధనికులకు అమ్మివేశారు. ఈ ధనికులు రెండు నుంనాలుగుస్థలాలు పక్కపక్కనే కొనుగోలుచేసి భారీఎత్తున బిల్డింగ్‌లు నిర్మించారు. పాయకరావుపేటల అత్యంత అధికంగా పెద్దఎత్తున భవంతులు నిర్మించిన కాలనీలో ఎల్‌టికాలనీ ప్రధమంగా నిలుస్తోందిఈ కాలనీలో సుమారు 30 అడుగుల రోడ్డు వేశారు. ఈ ధనవంతులు రోడ్లమీద పెద్దపెదషడ్లు వేసుకుని కార్లు పార్కింగ్ చేసుకుంటున్నారు. వాస్తవానికి షెడ్లు లేకుండా రోడుపక్కన పార్కింగ్ చేసుకోవచ్చు. కానీ పర్మినెంటుగా షెడ్లువేసుకుని కార్లు పెట్టుకుంటున్నారుదీనివల్ల విశాలంగా ఉండే ఎల్‌టికోలనీలో రోడ్లు ఇరుగ్గాఉన్నాయి. రోడ్లమీద అక్రమంగా ఆక్రమింవేసిన షెడ్లు తీయించాల్సిన పంచాయితీ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహారిస్తున్నారు.ఈ కాలనీతో పాటు పట్టణంలో పలుకాలనీలలో అక్కడక్కడ షెడ్లు నిర్మించారు. ఈ కారు షెడ్లవలరోడ్లు ఇరుగ్గామారుతున్నాయి. తక్షణమే రోడ్లను ఆక్రమించుకుని వేసిన షెడ్లను తొలగించిరోడ్డువిశాలంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# తారకరత్న మృతి పట్ల సంతాపం




పాయకరావుపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

టిడిపి యువనాయకులు సినీనటులు నందమూరి తారకరత్న మృతికి టిడిపి శ్రేణులు ఆదివార ఉదయం సంతాపం వ్యక్తం చేశారు. పేటటిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆదేశామేరకు పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను ఆధ్వర్యంలో తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసిటిడిపి నాయకులు కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి ఎంతోసేవలు అందించవలసిన యువనాయకులు తారకరత్న మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ నాయకులు చింతకాయల రాంబాబు అన్నారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు.తారకరత్న అమర్‌రహే అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులుఎదిరెడ్డిశ్రీను, చిరుకూరి పేర్రాజు, పల్లావిలియంకేరి, బొంది కాశీవిశ్వనాధం, జూరెడ్డి ప్రసాద్, గుల్లానాగరాజువేములపూడిఅప్పారావు, ఎంవెంకటరత్నం, గంపలచినరాజు, గోవిందు, కొండబాబు, గిరిధర్, కాసులు,మంజులూరిదుర్గాప్రసాద్, బంగారిలక్ష్మణ్, బంగార్రాజుతదితరులు పాల్గొన్నారు.

# పిల్లల హాజరు పెంచాలి


## ఉపవిద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నతపాఠశాలను ఆదివారం యలమంచిలి ఉపవిద్యాశాఖాధికారిఎన్‌ప్రేమ్‌కుమార్ సందర్శించారు. ఉదయం జరిగిన కృషిప్రోగ్రాంలో భాగంగా 9గంటల నుండప్రారంభమైన పరీక్షల నిర్వహణపట్ల పర్యవేక్షించారు. ఇందుకు సంభందించి పిల్లలకు తగిసూచనలు అందచేసారు. పిల్లల హాజరును పెంచాలని తెలిపారు. ఇంగ్లీషుపరీక్షలు,నన్ను పరీక్షలను పరిశీలించారు. స్థానిక బాలికలపాఠశాల, కెహెచ్‌వాడ ఉన్నతపాఠశాలలనుసందర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నరేష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు చదువులోనే కాకుండా ఇతర రంగాల్లో అవకాశం కల్పించాలి



పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

విద్యార్థులకు చదువులోనే కాకుండా ఇతరరంగాలలో కూడా అవకాశాలు కల్పించాలని స్కూల్‌స్థాయి నుండ విద్యార్థులకు విజయకాంక్ష ఉంటుందని శ్రీప్రకాష్ విద్యాసంస్థ సంయుక్తకార్యదర్శి విజయప్రకాషఅన్నారు. ఆదివారం శ్రీప్రకాష్ సంస్థ వద్ద అభినందన కార్యక్రమం జరిగింది. విద్య, సాంస్కృతిక, క్విజ్ ఆటపాటలు పోటీపరీక్షలు హాజరు సైన్సుకాంగ్రెస్ వంటి అనేక పోటీలనందు జాతీయస్థాయి, రాష్ట్రస్థాంజిల్లాస్థాయి, పట్టణ స్థాయిలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులను విజయప్రకాష్ అభినందించి బహుమతిపధానంచేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్సు మూర్తి, భానుమూర్తి, డాక్టర్‌కెవీర్రాజు, సంసప్రధానోపాధ్యాయులు, విద్యార్థులతో పాటుగా వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గ్రావెల్ వాహనాలకు రూ.70 వేలు ఫైన్

## గ్రావెల్ తవ్వకాలకు భూమి ఇచ్చినవారికి నోటీసులు

## మైనింగ్ అసిస్టెంట్ జియాలజిస్టు వర్మ

పాయకరావుపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



అక్రమమైనింగ్ త్రవ్వకం వాహనాలకు రూ70 వేలు ఫైన్ విధించారు. మండలంలోని కందిపూడి రెవెనూపరిధిలో డిఫారం పట్టాభూముల్లో అక్రమంగా గ్రావెల్ త్రవ్వుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకఈనెల14వతేదీన మైనింగ్ అసిస్టెంటు జియాలజిస్టు వర్మ సిబ్బందితో కలిసి దాడులనిర్వహించిన విషయం తెలిసిందే. ఈదాడుల్లో ఒక ప్రోక్లైన్ రెండు ట్రిప్పర్లు స్వాధీనంచేసుకుమైనింగ్ ఏజీ వర్మ కేసునమోదుచేసిన విషయం కూడా తెలిసిందే. గతరెండేళ్ళనుండి జరుగుతున్నఈగ్రావెల్ అక్రమత్రవ్వకాలపై ఫైన్ విధిస్థారని అందరూ భావించారు. అయితే ఈగ్రావెల్ అమ్మకందారుభారీఎత్తున ఉన్నతస్థాయిలో లాబీయింగ్ చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్న విషయంప్రభాతవార్త ఒక కధనం ప్రచురించిన విషయం తెలిసిందే. భారీఎత్తున జరిమానా విధిస్తాం అందరూ భావించారు. అయితే రెండు ట్రిప్పర్లలో ఉన్న గ్రావెల్‌కు సంభందించి ఒక్కొక్క ట్రిప్పర్‌క రూ10వేలు చొప్పున జరిమానా విధించగా గ్రావెల్ త్రవ్వకానికి ఉపయోగించిన ప్రోక్లైన్‌కు రూ 50వేలతో కలిపి మొత్తం మూడువాహనాలకు రూ70వేలు జరిమానా విధించినట్లు మైనింగ్‌ఏజి వర్మ ప్రభాతవార్తకు తెలిపారు. ఇంతవరకూ ఆభూముల్లో ఎంతగ్రావెల్ త్రవ్వుతున్నారోకొలతలు వేసి జరిమానా విధించనున్నట్లు దాడులకు వచ్చిన మైనింగ్ అధికారులు తెలిపారుఅయితే ఇప్పటివరకూ త్రవ్విన అక్రమ గ్రావెల్‌కు ఎలాంటి ఫైన్‌విధించకుండా కేవలం స్పాటోదొరికిన వాహనాలకు మాత్రమే మైనింగ్ అధికారులు జరిమానా విధించారు. పెద్దఎత్తునలాబీయింగ్ జరగడం వల్లే అక్కడ త్రవ్విన అక్రమ గ్రావెల్‌కు ఫైన్ విధించలేనట్లు ప్రచారజరుగుతుంది. ఈగ్రావెల్ త్రవ్వకాలకు కందిపూడి రెవెన్యూ పరిది. లో భూమి ఇచ్చిన వ్యక్తులకనోటీసులు జారీచేసినట్లు మైనింగ్ అసిస్టెంటు జియాలజిస్టు వర్మ తెలియచేసారు.

# శిక్ష అనుభవించడం తప్ప దొంగకు సర్టిఫికెట్ ఇవ్వరు

## జెడ్పీటిసి నూకరాజుకు ఆస్తులెలా వచ్చాయో? - ఆదివాసీ జెఎసి

కొయ్యూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



శిక్ష అనుభవించడంతప్ప దొంగకు ప్రత్యేకంగా సర్టిఫికెట్ ఇవ్వరని ఆదివాసీజెఎసి జిల్లామహిళాప్రతినిధి శ్యామలవరలక్ష్మి ఎద్దేవాచేసారు. అవినీతి నిరూపిస్తే పదవికి రాజీనామాచేస్తానంటూ, లేదంటే జెఎసి పదవికి కన్వీనర్ రామారావుదొర రాజీనామా చేస్తారా?అంటూ జెడ్పీటిసి వారానూకరాజు సవాల్ విసరడంపై ఆదివాసీజెఎసి ఇలా ప్రతిస్పందించింది. రెండేసిదఫాలు చింతపల్లి ఎమ్మెల్యేలుగా పదవులు చేపట్టిన దివంతగత ఎమ్మెల్యేలు మొట్టడంసత్యనారాయణ, గొడ్డేటిదేముడులకు ఉన్న ఆస్థులకంటే జెడ్పీటిసి నూకరాజు ఆస్థులెక్కువనీ, అలాగే జెడ్పీచైర్మన్‌గా పనిచేసిన వంజంగికాం తమ్మకంటే వైస్‌చైర్మన్‌గా పదవి ఒరగబెట్టిన జెడ్పీటిసి నూకరాజు ఆస్థులెక్కువని అందరికీ తెలిసిందే నన్నారు. వారసత్వంగా సంక్రమించిన ఆస్థులేమిటో చెప్పాలని ఆమె డిమాండ్ చేసారు. జికెవీధి మండలం, జెర్రెలలో ఒకాదివాసీని బొలెరోవాహనంతో గుద్దిచంపిన నిందితుడ్ని కాపాడటానికి ప్రయత్నించిన జెడ్పీటిసి నూకరాజుకు జెఎసినేత రామారావుదొరపై ఛాలెంజ్‌చేసే అర్హతలేదని ఆమె దుయ్యబట్టారు. మండలంలో జరుగుతున్న భూదందాలు, భోగస్‌కులధృవీకరణపత్రాలపై ఏనాడూ మాట్లాడకుండా, వారికి వత్తాసుపలికే జెడ్పీటిసి నూకరాజు ఆదివాసీజెఎసి పోరాటంతో వచ్చిన రిజర్వేషన్‌తో పదవిఅనుభవిస్తూ అదే ఆదివాసీజెఎసిపై సవాల్ విసరడం విడ్డూరంగా ఉందన్నారు. జెడ్పీటిసి పదవిని అడ్డుపెట్టుకుని చేస్తున్న భూదందాలు అందరికీ తెలుసునన్నారు. అసలు జెడ్పీటిసినూకరాజు కూడా ఆదివాసీకాదనే ఆరోపణ ఉందని, త్వరలో ఆ వంశవృక్షం కూడా బయటపెడతామని జెఎసినేత శ్యామలవరలక్ష్మి హెచ్చరించారు.

# జెడ్పీటిసి బెదిరింపుల వెనక ఆంతర్యమేమిటో

## ఆదివాసీ జెఎసి ఆరోపణను సమర్ధించిన భూబాధితులు



కొయ్యూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

తాను భూమి కొనుగోలుచేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాను తప్పా, కబ్జాకు పాల్పడటంలేదని చెప్తోన్న జెడ్పీటిసి వారానూకరాజు ఈనెల6న పాడేరు సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదురుగా తమపై ఎందుకు బెదిరింపులకు పాల్పడ్డారంటూ రాజేంద్రపాలెం భూబాధితులు కాకరసత్యనారాయణ, కాకరచిన్నారావు ప్రశ్నించారు. ఆదివారం వారుస్థానిక విలేకరులతో మాట్లాడుతూ– గతంలో భూపోరాటాలు చేసానంటూ చెప్తున్న జెడ్పీటిసి ఎక్కడ, ఎవరికి, ఎంతెంత భూములు ఇప్పించారని దుయ్యబట్టారు. గతంలో దివంగత సెగ్గెకన్నారావుతో కలిసి భోగస్‌కులధృవీకరణపత్రాలపై పోరాటంచేసానని జెడ్పీటిసి నూకరాజు పలుమార్లు ప్రకటించుకున్నారని, అటువంటప్పుడు ఇప్పుడు నిజమైన ఆదివాసీలమైన తమకు వ్యతిరేకంగా ఎందుకు వ్యవహారిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. తమ భూమిని ఎలాగైనా సొంతం చేసుకోవాలన్న అత్యాశ జెడ్పీటిసినూకరాజులో కనిపిస్తోందని విమర్శించారు. జెడ్పీటిసి వారా నూకరాజుపై ఆదివాసీజెఎసి నేత రామారావుదొర చేసిన ఆరోపణలతో తాము ముమ్మాటికి ఏకీభవిస్తున్నామన్నారు. జెడ్పీటిసి నూకరాజును వ్యక్తిగతంగా విమర్శించడం తమ ఉద్దేశ్యంకాదని, తమకు వాస్తవం,న్యాయం కావాలన్నదే ప్రధానధ్యేయన్నారు. కార్యక్రమంలో ఆదివాసీలు పిట్టల రాజుబాబు, దిబ్బాసత్తిబాబు పాల్గొన్నారు.

# గరిమండ గతుకులమయం.. చినుకుపడితే చిత్తడిమయం

## రోడ్డునిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడంపై గిరిజనుల ఆవేదన

కొయ్యూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



రేపో,మాపో పూర్తికావస్తుందన్న రోడ్డునిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడంపై మండలంలోని బూదరాళ్లపంచాయితీ, గరిమండ గిరిజనులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గరిమండ నుండి బాలరేవుల వరకు వంతమర్రి మీదుగా రోడ్డునిర్మాణానికి పనులు ప్రారంభమయ్యాయి. దాదాపు మట్టిపని పూర్తయింది. దీనితో ఈ రోడ్డుపై ఆధారపడిన సుమారు 30గ్రామాల గిరిజనులు సంతోషం వ్యక్తంచేసారు. ఇక రేపోమాపో రోడ్డునిర్మాణం పూర్తవుతుందని బావిస్తున్న సమయంలో నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేసారు. దీనితో గతంలో ఉన్న మట్టిరోడ్డును తవ్వడంతో ఇప్పుడు మరింత గతుకులమయంగా మరింది. గరిమండ గ్రామనడిరోడ్డుకూడా గతుకులతో నడవలేని స్తితికి చేరుకుంది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక వర్షాకాలం ఈ గ్రామాలన్ని చిత్తడిగామారి మరింత ఇబ్బంది ఎదురౌతుందని గరిమండ గిరిజనుడు పంద్ర పరమేశ్వర్రావు, తదితరులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయించాలని కోరుతున్నారు.

# మహాశివరాత్రి పర్వదినం.. శంభోశంకర

## భక్త జనసంద్రంగా ధారమఠం.. చీడిగుమ్మల.. ఎఎల్‌పురం

గొలుగొండ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



దారమఠం శ్రీఉమాధారమల్లేశ్వరస్వామి అలయం భక్త జనసంద్రంగా శివనామ శ్మరణతో మారుమ్రెగింది. రెండవ రోజు మహశివరాత్రి కావడంతో భక్తులతో అలయం ప్రాగంణం,జలపాతాలు,మొట్ల మార్గం క్యూలైన్లు జనంతో నిడిపోయాయి. జాగారం అనతరం తెల్లవారు జామునుండే భారీ జనం తరలిపావడంతో కిటకిటలాడింది. జిల్లాలో అన్ని ప్రాంతాల నుండి భక్తులు పుణ్యస్నానాలకు తరలివచ్చారు. శనివారం రాత్రి రుద్రాభిషేకం ఏర్పాటు చేయడంలో దంపతులు పాల్గోని ప్రత్యే పూజలు నిర్వహించారు. అలాగే అదివారం రెండవ రోజుకావడంతో కుటుంబ సమేతంగా తరలివచ్చి వచ్చి ధారమల్లేశ్వరస్వామిని దర్శించుకోన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన తీర్ధంలో పిల్లలు పెద్దలు సంతోషంగా గడిపారు. అలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాదంలో సుమారు మూడువేలకు పైగా భక్తులు ప్రసాదాలు స్వీకరించారు. చీడిగుమ్మల కాశీఅన్నపూర్ణేశ వ్వరస్వామి అయలంలో రెండవ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నసమారాధనలో హక్తులు పాల్గోని ప్రసాదాలు స్వీకరించారు. ఎఎల్‌పురం నీలకంతేశ్వరస్వామి అలయంలో భక్తులు ప్రత్యేక పూజలలు చేసి స్వామివారిని సందర్సించు కోన్నారు.గొలుగొండ వీరభ ద్రరస్వామి అలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. అన్నసమారాదన ఏర్పాటు చేసారు. ధారమఠంలో సిఐ రమణయ్య పృవేక్షణలో ఎస్ఐ నారాయణరావు తమ సిబ్బందిలో గట్టి బందోభస్తులో కృష్ణాదేవిపేట ఎస్ఐ సూర్యనారాయణ,మాకవపాలెం ఎస్ఐ రామకృష్ణ,రూరల్ ఎస్ఐ రామారావు సిబ్బందితో ఏర్పాటు చేసారు. చిడిగుమ్మలలో జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు అధ్వర్యంలో హహిశివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. మండల వైసిపిపార్ధీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,చైర్మెన్ అల్లు సత్యనారాయణ,కుత్సం వీరబాబు కుమారుడు సత్యనారాయణ, అలయ అధికారులు వెంకటాద్రి,సిబ్బంది,కమిటీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు. అర్‌టీసి ప్రత్యేక సర్వీసులు రెండు రోజులుగా కోనసాగించారు. అయితే శివజాగరానికి ప్రత్యేక సర్వీసులు అంబాటులో ఉందచలేకపోవంతో భక్తులు అసహనం వ్యక్తం చేసారు.

## ఎక్సల్లా ఎడ్యుకేషన్ గ్రూప్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫెయిర్




విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఎక్సల్లా ఎడ్యుకేషన్ గ్రూప్ ఆధ్వర్యంలో ఇంటర్నేషల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నగరంలో గల ప్రముఖ హోటల్ నందు నిర్వహించారు. దీనిలో 30కి పైగా అంతర్జాతీయ యూనివర్సిటీ ప్రతినిధులు హాజరు కాగా ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి జేడి లక్ష్మీనారాయణ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫెయిర్‌ను నిర్వహిస్తున్న ఎక్సల్ ఎడ్యుకేషన్ గ్రూప్ వారికి అభినందనలు తెలిపారు. ఈ మధ్యకాలంలో విదేశీ విద్య కోసం చాలామంది విద్యార్థులు ప్రయత్నిస్తూ విదేశాలలో అడ్మిషన్ ఎలా పొందాలో తెలియక ఇబ్బంది పడతున్నారని చుట్టుప్రక్కల ప్రాంతాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి కార్యక్రమంలో తాము ఒక భాగం కావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలియజేస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిద్దిడంలో ఎక్సల్లా సంస్థ కృషిని కొనియాడారు. అనంతరం సంస్థ చైర్మన్ అరసవిల్లి అరవింద్ మాట్లాడుతూ ఉన్నతమైన విశ్వ విద్యాలయాలలో అండర్ గ్రాడ్యుయేషన్ మరియు గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తుకు మంచి పునాదిని వేసుకోగలరని, విదేశాలలో చదవు మాత్రమే కాకుండా విభిన్న సంస్కృతులు తెలుసుకొని మంచి నడవడిక అలవడుతుందని దేశంలోని ఇంకా వృద్ధిలోకి రాని ప్రొఫెసనల్ కోర్సులను అండర్ గ్రాడ్యుయేషన్, గ్రాడ్యుయేషన్ దశలోనే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు మంచి భవిష్యత్తును సొంతం చేసుకోగలరని వివరిస్తూ ఫెయిర్ కి విచ్చేసినందుకు లక్ష్మీనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ ఫెయిర్‌లో 500లకు పైగా విద్యార్థులు పాల్గొని తమకున్న సందేహాలను తీర్చుకోగా ఫెయిర్ నిర్వహించినందుకు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు నాగులకొండ ఆశ్లేషాచార్య సిద్ధాంతి రచించిన మూడు జ్యోతిష్య గ్రంధాల ఆవిష్కరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్రసరస్వతి స్వాముల దివ్య హస్తములతో అత్యంత ప్రాచీన జ్యోతిష్య గ్రంధాల ఆవిష్కరణకు వేదిక సిద్ధమైంది. లలితా నగర్ శంకరమఠంలో ఈ వేడుక సోమవారం సాయంత్రం జరుగనుందని నిర్వాహకులు గ్రంధకర్త, జ్యోతిష్య పండితులు నాగులకొండ ఆశ్లేషచార్యులు మీడియాకు తెలిపారు. పాతగాజువాక జ్యోతిష సరస్వతీ పీఠం నాగులకొండ ఆశ్లేషాచార్యసిద్ధాంతి చేసిన ఈ రచనలు చాలా విశిష్టమైనవి, మహాపండితుల పద్మప్రభుసూరి ప్రణీత భువన దీపిక 13వ శతాబ్ధికి చెందిన ప్రముఖ గ్రంధము మహాపండిత మహారాజు శంభుసింహ ప్రణీత ప్రశ్న జ్ఞాన ప్రదీప్ మహాపండిత సుఖదేవ చతుర్వేది ప్రణీత మూక ప్రశ్న విచార రచనలకు ఎంతో వివరణతో అందరికీ సులభంగా అర్థమయ్యేలా ఆశ్లేషాచార్యులు తెలుగులో అనువాదం చేశారు. ఈకార్యక్రమంలో జ్యోతిష్య పండితులు మధురపాల శంకర శర్మ, పుచ్చా శ్రీనివాసరావు, ప్రముఖ పాత్రికేయులు, కొప్పరపు కవులు మనుమడు మాశర్మ, మోహన్ పబ్లికేషన్స్ అధినేత రామచంద్రరావు గౌరవ అతిధులుగా పాల్గొంటారని అన్నారు.

## శ్రీస్వామి వివేకానంద వృద్ధాశ్రమం 10వ వార్షికోత్సవ వేడుకలు



జగదాంబ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వృద్ధాశ్రమం పదో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగవాన్ శ్రీరామ కృష్ణ పరమహంస జయంతి సందర్భంగా 2014లో వివేకానంద వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయగా, నేడు 15 మంది వృద్ధులతో ఈ వృద్ధాశ్రమం నడుస్తుందని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. ఈ సందర్భంను పురస్కరించుకుని వృద్ధాశ్రమంలో గల వృద్ధులందరినీ ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు కంచర్ల రాంప్రసాద్, కంచర్ల అన్నపూర్ణం ఆశ్రమంలో వృద్ధులకు, చుట్టుక్కల పేదలకు దుప్పట్లు, తువాళ్ళు, పాదరక్షలు, పండ్లు పంపిణి చేసారు. వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థుల చేత వృద్ధుల కోసం ఒక చక్కటి స్కిట్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా పేదవారికి అన్నదానం, వస్త్రదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మఠం స్వామీజీ గీతసార నందా స్వామీజీ, వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షుడు, ఎన్.టి.బీ ఆసుపత్రి ఎండీ డాక్టర్ సిఎం జహీర్ అహ్మద్, లీడర్ పత్రికా సంపాదకుడు వి.వి.రమణమూర్తి, ప్రముఖ సంఘసేవకుడు శ్రీవత్సవ, సీనియర్ పాత్రికేయులు యుగంధర్‌రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ వృద్ధాశ్రమం నిర్వహించడం, చాలా భాధ్యతతో కూడుకున్న పని అని, దీని నిర్వహణ ఎంతో భాధ్యతగా, కార్యదీక్షతో నిర్వహిస్తున్న వివేకానంద సంస్థను, సంస్థ సభ్యులను అభినందించారు.

## ఎంబీ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం



ఆరిలోవ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగణంలో ఉన్న ఎంబీ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆసుపత్రి అధినేత డాక్టర్ కె.విష్ణుప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోగి వైద్యానికి ఎంత దూరంలో ఉన్న భయపడాల్సిన అవసరం లేదని, వివిధ పరిస్థితుల్లో డివైజెస్ శరీరానికి అమర్చడం ద్వారా ఈసీజీ, బీపీ, టెంపరేచర్ వంటివి సెంట్రల్ రిమోట్ మోనిటరింగ్ సిస్టం ఆధారంగా వైద్యులు పర్యవేక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. కరోనా సమయంలో ఇటువంటి డివైస్ రూపొందించడం దురదృష్టకరమన్నారు. చిన్నపాటి డివైస్ రోగి చేతికి అమర్చడం ద్వారా రోగి గుండె, ఊపిరి తిత్తులు, బ్రెయిన్ తదితర శరీర భాగాల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకొని వైద్యం అందించవచ్చున్నారు. ఐసీయూలో ఉన్న రోగిని కూడా బయట నుంచి పర్యవేక్షించవచ్చన్నారు. భారతదేశంలోనే తొలిసారిగా ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ఎంబీ ఆసుపత్రికి దక్కిందన్నారు. ఈ సమావేశంలో న్యూరో సర్జన్ డా॥ కృష్ణ రాజీవ్, ఆర్థో రోబోటిక్ సర్జన్ డా॥ .జ్ఞానేశ్వర్‌రాజ్, ఎన్కో నిపుణులు డా॥ ఈశ్వర్ పాల్గొన్నారు.

## విజయదుర్గాదేవి అమ్మవారి ఉత్సవాలు

ఆరిలోవ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డు హనుమంతవాక గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి ఆలయ వార్షికోత్సవాలు పురస్కరించుకొని సోమవారం నుండి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభంకానున్నట్లు ఆలయ అధ్యక్షుడు ఎస్.ఎస్.ఎస్. రాజు తెలిపారు. మూడు రోజులు పాటు జరగనున్న ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు నిర్వహించినట్లు తెలిపారు. 20వ తేదీన నాదస్వర వాయిద్యాలతో, వేదమంత్రాలతో సుప్రభాత సేవ, విఘ్నేశ్వర పూజ, గణపతి హోమం, 108 కలశములతో అమ్మవారికి క్షీరాభిషేకం, అమ్మవారి పుట్టినరోజు ఊరేగింపు నిర్వహించడమని. 21న ఆలయ ప్రధాన అర్చకులు మార్కండుల సంపత్ కుమార్ శర్మ పర్యవేక్షణలో వేదపండితులచే సామూహిక లక్ష కుంకుమార్చనలు జరుగును. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో మహా అన్నసమారాధన, సాయంత్రం దుర్గా హోమం, సహస్ర దీపారాధన జరుగును. 22వ తేదిన అమ్మవారి అష్టోత్తర పుష్పార్చన, విశేష పూజలు, అమ్మవారి జాతర, వరుసతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## శివభక్తులకు ప్రసాదం అందజేత



ఆరిలోవ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని రాత్రంతా జాగరణ చేసి తీరంలో పుణ్యస్నానాలు వదించేందుకు తరలివెళ్లిన భక్తులకు స్థానిక 9వ వార్డు జోడుగుళ్లపాలెం వద్ద టీడీపీ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో సుమారు 3వేల మంది భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్దిల రాజశేఖర్, ఒమ్మి పోలారావు, అక్కరమాని రాంబాబు, గాడి సత్యం, నల్ల ఈశ్వరరావు, రవి రామావత్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# కనిపించని సుందర చిత్రాలు

### పట్టించుకోని జివిఎంసి అధికారులు

ఆరిలోవ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త





సుందర విశాఖను మరింత సుందరంగా తీర్చిదిద్దే దిశగా జీవీయంసీ అధిక ప్రాధాన్యత ఇస్తూ కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టి జాతీయ రహదారులతో పాటు పలు ప్రధాన రహదారులను శుభ్రం చేయిస్తూ, భారీ గోడలపై అందమైన పెయింటింగ్‌లతో చిత్రాలు వేస్తూ తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రమంలో కొంతమంది చిరు వ్యాపారులు మాత్రం వీటికి విరుద్ధంగా భారీ గోడలపై వేసి సుందర చిత్రాలు కనిపించకుండా బడ్డీలు ఏర్పాటు చేసి దర్జాగా వ్యాపారులు సాగిస్తున్నారు. స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోడపై వేసిన చిత్రాలు, విమ్స్ గోడపై వేసిన చిత్రాలే ఇందుకు నిదర్శనం. విద్యార్థులకు దేశ ఖ్యాతిని వివరిస్తూ పాఠశాల గోడపై గతంలో పలువురు జాతి నాయకుల ఫోటోలను, సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా చిత్రాలతో సుందరంగా తీర్చిదిద్దారు. చిత్రకారులు వేసిన చిత్రాలకు నేడు అడ్డంగా బడ్డీలు దర్శినమిస్తున్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు అండదండలతో రోజు రోజుకు కొత్త కొత్త బడ్డీలు పుట్టుకొస్తున్నాయని, జీవీయంసీ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే అక్రమంగా బడ్డీలు ఏర్పాటు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సుందర చిత్రాలకు అడ్డంగా ఉన్న బడ్డీలు తొలగించాలని వాహనదారులు, స్థానిక సంఘా నాయకులు కోరుతున్నారు.

## సహజయోగం ఆచరించి జీవితాన్ని సుఖమయం చేసుకోండి

### ముగిసిన మాతాజీ నిర్మలాదేవి శతజయంతి ఉత్సవాలు

జగదాంబ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ సహజయోగాన్ని క్రమం తప్పకుండా ఆచరించి ఆనదకరమైన ఆరోగ్యప్రదమైన జీవితాన్ని అనుభవించాలని సహజయోగులు తెలిపారు. ఎయు కాన్వొకేషన్ హాల్లో మూడు రోజులపాటు జరిగిన మాతాజీ నిర్మలాదేవి శతజయంతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాల్లో ఏడు రాష్ట్రాలకు చెందిన సహజ యోగులు పాల్గొన్నారు. సహజయోగ ఆంధ్రప్రదేశ్ శాఖ ట్రస్టు ఆద్వర్యంలో నిర్వహించిన సహజ యోగం మహాయోగం కార్యక్రమం ముగిసింది. మూడు రోజుల పాటు ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సదస్సులు, ప్రత్యేక శిక్షణ తరగతులు, అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. ముగింపురోజులన జరిగిన కార్యమంలో సహజయోగం ప్రతినిధులు రమేష్, సోంబాబు, ధర్మసాయి, కె.వెంకటరెడ్డి, కెప్టెన్ బాబూరావు, పద్మావతి, పలువరుయోగులు మాట్లాడారు. నేటి యాత్రిక జీవ సహజ యోగం మనిషి జీవన ప్రమాణాన్ని పెంపొందించేందుకు, ఒత్తిడులు జయించేందుకు ఉపయోగపడు తుందన్నారు. ప్రతి ఒక్కరూ నేటి ఆధునిక యుగంలో ఏదో ఒకరకమైన ఒత్తిళ్ళకు లోనవుతున్నారన్నారు. ఈ ఒత్తిళ్ళను జయించేందుకు సహజయోగ ఉపయోగపడుతుందన్నారు. ఎయు ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి, నగరమేయర్ గొలగాని హరివవెంకటకుమారి, డిప్యూటీ మేయర్ జియ్యానిశ్రీధర్ అందించిన సమాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఏడు రాష్ట్రాల నుండి పెద్దసంఖ్యలో సహజయోగులు రావడమే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు కూడా తాము నిర్వహించిన కార్యమాల్లో పాలుపంచుకోవడం ప్ల హర్షం వ్యక్తం చేసారు. తమ కార్యక్రమాలను భాహ్యాప్రపంచానికి తెలియచేసిన ప్రింంట్, లండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండో రోజు అదే ఉత్సాహంగా సభ్యత్వ నమోదు



అగనంపూడి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

జనసైనికులకు అండగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కార్యకర్తలకు భరోసా ఇచ్చే విధంగా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీకొణిదెల పవన్‌కళ్యాణ్ ప్రవేశపెట్టిన మూడవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం నాడు జివిఎంసి 85వ వార్డులో చేరిన కొండయ్య వలన మినీ జగదాంబ సెంటర ట్ల గాజువాక నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్‌నాయకులు, జివిఎంసి 85వ వార్డు ఇన్‌చార్జి శ్రీగవర సోమశేఖరరావు ఆధ్వర్యంలో రెండో రోజు కూడా ఉతాసమంగా జరిగింది. ఈ రోజు ఆదివారం కావడం వలన ఎక్కువమంది తమ క్రియాశీలక సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పి.వంసత్‌కుమార్, కళ్ళుబంటి సుధాకర్, శ్రీలక్కరాజు అప్పలరాజు, లక్కరాజు రమణ, జాజుల శ్రీను, దుల్లఈశ్వరరావు, జాజుల్ వంశీ, జాజుల కృష్ణ, విందుల జానీ అలియాస్ అప్పలరాజు, శ్రీదేవ, సాయి, చంటి, శ్రీకృష్ణ, అజయ్, బబి, రాజు, ఆనంద్, ఇతర జనసైనికులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## తుమ్మపాల షుగర్స్ ఫ్యాక్టరీని దివాలా సంస్థగా ప్రకటించడం రైతులను మోసం చేయడమే

### ప్రజా సంఘాల మండిపాటు

అనకాపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త




లక్షలాది మంది రైతుల భాగస్వామ్యంతో సహాకార రంగంలో నడిచే తుమ్మపాల షుగర్‌ఫ్యాక్టరీని రైతులు ఎవరితో సంప్రదించకుండా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు దివాళా సంస్థగా ఎలా ప్రకటిస్తారని అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకులు వైఎస్ భద్రం, ఆమ్ ఆద్మీపార్టీ నేత కొణతాల హరినాధ్‌బాబు, ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు ముక్కామల చిన్ని తదితరులు మాట్లాడుతూ రైతులు తమ భార్యల పుస్తెల తాడులను అమ్మి సహకార రంగంలో ఏర్పాటు చేసుకోవాలని తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీకి పెట్టుబడి పెడితే వారి ప్రమేయం లేకుండా జనరల్‌బాడీ సమావేశం నిర్వహించకుండా, ఆ సంస్థను దివాళా సంస్థగా ప్రకటించడం దుర్మార్గమని వారుమండిపడ్డారు. ఈ ఫ్యాక్టరీపై ఆధారపడి వందలాదిమంది కార్మికులుతోపాటు, లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులు ఈ ప్రాంత చిన్న చిన్న వ్యాపారస్తులు జీవిస్తున్నారని, అంతేకాకుండా రవాణాకు సంబంధించిన లారీలు, మోటార్‌కార్మికులు, జీవిస్తున్నారని దీన్ని దివాళా సంస్థగా పరిగణించి, ఈ భూమిని కబ్జా చేయడానికి కొంతమంది పెద్దలు ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. రైతులు, కార్మికులు తరుపున అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలతో కలిసి ఈ స్తలం అమ్మకాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ స్థలాన్ని అమ్మాలనే ఆలోచన విరమించుకోవాలని లేకుంటే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

## ఎన్నికల అధికారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

జగదాంబ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఐఎన్‌సిఇ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల నిర్వహణలో ప్రస్తుతపాలక వర్గానికి వత్తాసు పలుకుతున్న ఎన్నికల అధికారిపై చర్యలు తీఉసుకోవాలని కోరుతూ జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు ఐఎన్‌సిఇ, బిఎంఎస్ యూనియన్ల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న జరగనున్న సహకార ఎని న్నికల్లో ప్రస్తుత పాలక వర్గమైన సిఐటియు అనుబంధ యూనియన్‌కు మేలు చేసేలా ఎన్నికల అధికారి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల అధికారిని తక్షణమే మార్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేలా కలెక్టర్, సహకార శాఖ జిల్లా రిజిస్ట్రార్ జోక్యం చేసుకోవాలని ప్రోగ్రసివ్ ఫ్రంట్ నాయకులు ఎస్.రాజేష్ కోరారు.

## ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే బిఎస్పీని ఆదరించాలి

జగదాంబ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త




రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనడానికి భారత్ సమాజ్‌పార్టీ త్వరలో ప్రజల్లోకి వెళ్తుందని భారత్ సమాజ్ డెవలప్‌పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు చింతాడ సూర్యం తెలిపారు. ఆదివారం ఆయన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలో ఖఛ్చితంగా భారత్ సమాజ్ పార్టీ అన్ని సీట్లలో పోటీచేస్తుందన్నారు. ఈ పార్టీ ప్రజల మధ్య ప్రజా బాటలో నడుస్తుందన్నారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించేస్థితిలో నూతనపార్టీ బిఎస్పీ పార్టీ ఇయిన పార్టీ అందరి ఆదరాభిమానాలు సంపాదించుకుంటు ముందుకు నడుస్తూ సమ సమాజంకోసం వెళ్ళాలనే ఆశయంతో నిరంతరం కృషిచేస్తుందన్నారు. ముఖ్యంగా ప్రతి నియోజకవర్గం, ప్రతి పంచాయతీ, ప్రతి మేజర్ పంచాయతీ, ప్రతి గ్రామం, ప్రతి జిల్లాలో అంచెలంచెలుగా ప్రచారం చేయనున్నామన్నారు. ప్రజల కోసం పనిచేసే భారత్ సమాజ్‌డెవలప్ పార్టీని ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ముఖ్య నాయకులు సింగిల్‌చిన్నారావు, బాతల తేజేశ్వరరావు, గండి రాజేశ్వరి, రాజశేఖరాజు, ప్రతి కనకమ్మ, వీరరాజు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్పందన కార్యక్రమం నిర్వహణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్‌చే ఈనెల 20వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 1.00 గంట వరకు స్పందన కార్యక్రమం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు.

## ఉచితంగా ఐఐటీ, అడ్వాన్స్డ్ మేథమెటిక్స్, సైన్స్ టెక్ట్‌బుక్స్ పంపిణీ



విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా ఐఐటి, అడ్వాన్స్డ్ మేథమెటిక్స్ అండ్ సైన్స్ టెక్స్ట్ బుక్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. స్వయంకృషి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆనందపురం కస్తూరిబా బాలిక వికాస కేంద్రంలో చదువుతున్న 70పేద విద్యార్థినులకు ఉచితంగా అడ్వాన్స్డ్ మేథమెటిక్స్ సైన్స్ టెక్స్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో



ఎ.గోవిందరావు సెక్రటరీ పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ముఖ్య అతిధిగా పాల్గొని ప్రతి ఒక్క విద్యార్థినీ కూడా ఉన్నతమైన ఆశయాలుతో కష్టపడి అనుకున్నది సాధించే వరకు పట్టు వదలకూడదని అప్పుడే వారు నేటి సమాజంలో ఒక ఆదర్శవంతమైన వ్యక్తిగా ఎదుగుతారని తెలిపారు. స్వయం కృషి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినిలు కష్టపడి మంచి ఆలోచనతో చేసే ప్రతి పనికి స్వయం కృషి అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం పిల్లలకు ఎంతో ఉపయోగపడే సుమారు 50 పుస్తకాలను స్కూల్ యాజమాన్యానికి అందజేయడం జరిగింది.

## 48 మంది గీతం నర్సింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు




రుషికొండ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ద్వారా బిఎస్సీ నర్సింగ్ కోర్సు అభ్యసిస్తున్న 48 మంది విద్యార్థులకు ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులలో ఉద్యోగాలు లభించినట్టు గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ వంశీ కిరణ్ సోమయాజుల తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులు కాంటినెంటల్, మెడికవర్, ఇండస్ హాస్పిటల్స్ ఈ ప్రాంగణ నియామకాలను నిర్వహించాయని ఆయన వెల్లడించారు. న్యూఢిల్లీలోని రాజీవ్‌గాంధీ కేన్సర్ ఆసుపత్రి ప్రముఖ పట్టణాలలో విస్తరించిన ఆపోలో ఆసుపత్రి త్వరలో గీతం నర్సింగ్ విద్యార్థులకు ప్రాంగణ నియామకాలను నిర్వహించడానికి ఆసక్తి కనబరిచాయని తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులకు యుకె సింగపూర్, న్యూజిలాండ్, ఐర్లాండ్, దుబాయ్, ఆస్ట్రేలియా దేశాలలో సహితం విసృ ్త ఉపాధి అవకాశాలను లభించేలా ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమయాలను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరెక ్టర్ ప్రవీణ్‌సైవాల్ ఆధ్వర్యంలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులతో అవగాహన ఒప్పందాలు చేసుకుంటున్నామని తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నిర్వహిస్తున్న అండర్ గ్రాడ్యుయేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ నర్సింగ్ కోర్సులు అభ్యసిస్తున్న వారికి దేశ విదేశాలలో మంచి ఉద్యోగావకాశాలు కల్పించడం లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం అభినందించారు.

## విశాఖ నార్త్ ఈస్ట్ డైమండ్స్ లయన్స్ క్లబ్ నూతన సేవాసంస్థ ప్రారంభం

### సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించిన ఎయు మాజీ రిజిస్ట్రార్

జగదాంబ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త




విశాఖపట్నం నార్త్ ఈస్ట్ డైమండ్స్ లయన్స్‌క్లబ్ నూతన సేవాసంస్థ ప్రారంభోత్సవం ఆదివారం రామ్‌నగర్‌లో గల రాక్‌డేల్‌హోటల్లో ఘనంగా జరిగింది. సేవా సంస్థకు అధ్యక్షునిగా కంకటాల సతీష్, కార్యదర్శిగా మామిడి ప్రాకష్, కోశాధికారిగా కె.శ్రీలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో ఆంధ్ర విశ్వకళాపరిషత్ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన లయన్స్ గవర్నర్ ఎం.ఉషారాజు ఎన్నికైన సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నూతనంగా ఎన్నికైన సభ్యులందరూ సేవాసంస్థ నియమ నిబంధనలను పాటిస్తూ మంచిసేవా కార్యక్రమాలను నిర్వహించి సేవాసంస్థ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. సభ్యులందరూ సమిష్టి కృషితోనే సేవాసంస్థ ప్రగతి సాధ్యపడుతుందన్నారు. గౌరవ అతిధులుగా డాక్టర్ ఏ.గోపాలరావు ప్రత్యేక ఆహ్వానితులుగా సిహెచ్ కృష్ణమూర్తి. వి.సాయినిర్మల తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌నార్త్ ఈస్ట్ అధ్యక్షురాలు సిహెచ్ చందన కార్యదర్శి బి.పద్మజ కోశాధికారి టి.ఉషశ్రీ సేవాసంస్థ ప్రతినిధులు ఎస్.సోమరాజు, సిహెచ్ కాశీ విశ్వనాధ్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు కంకటాల సతీష్ మామిడి ప్రకాష్‌లు మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో మంచి సేవా కార్యక్రమాలు చేపట్టి సంస్థను అత్యున్నతమైన సేవాసంస్థగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

## రెండు మండలాలను కలిపే బిటి రహదారి గోతులమయం : పట్టించుకోని పాలకులు

### గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు




రాజవొమ్మంగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామం నుండి అడ్డతీగల మండలం డి.బీమవరం గ్రామాలను కలుపుతూ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆద్వర్యంలో పదేళ్ళ క్రితం నిర్మించిన బిటి రహదారి అద్వాన్నంగా మారిందని గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. పంచాయతీరాజ్ అధికారులు కనీసం రోడ్డు మరమ్మత్తులు కూడా చేయించడంపై పట్టించుకోవడం లేదని ఆరోపించారు. లబ్బర్తి నుండి అనంతగిరి మద్యలో రాళ్ళు లేచి అద్వాన్నంగా ఉందన్నారు. లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రికి, రాజవొమ్మంగి మండల కేంద్రానికి రావాలన్నా ఇదే రహదారి అని రామారావు అన్నారు. ఇప్పటికైనా మరమ్మత్తులు చేయకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని రామారావు ఆదివారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

## బందోబస్తు మధ్య పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్ష

### సిఐ విజయకుమార్

జ్ఞానాపురం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షలను కంచరపాలెం పోలీసులు పటిష్ట బందోబస్తు మద్య నిర్వహించారు. కంచరపాలెం పరిధిలో నిర్వహించిన పోలీస్ పరీక్షలకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.విజయకుమార్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జ్ఞానాపురం సెయింట్ జోషఫ్ కళాశాలలో 700 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అవకాశాలు ఏర్పాటు చేశారు. దీనికోసం సిఐ ఆదివారం ఉదయాన్నే విద్యార్థుల హాల్ టికెట్లు బోర్డును ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థుల వాహనాలు పార్కింగ్ చేసేందుకు వీలుగా సెయింట్ జోషఫ్ కళాశాల బయట పార్కింగ్ చేసిన బారీ వాహనాలు తొలగించి ద్విచక్రవాహనాల పార్కింగ్‌కు అవకాశాలు ఏర్పాట్లు చేశారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షలకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా వసతులు కల్పించారు. ఆదివారం బిజీగా ఉండే జ్ఞానాపురం ప్రాంతంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడంతో ఇబ్బందులు లేకుండా సజావుగా పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షను ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలు నిర్వహించారు.

## పూత పూసిన చందంగా మామిడి పూత

### చెట్టంత పూతతో కనువిందు చేస్తున్న మామిడి



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

వేసవి ఫలాల్లో ఒకటైన మామిడి చెట్లు పూత దశలో ఉన్నాయి. ఈ ఏడాది ఎక్కడ చూసిన మామిడి చెట్లు పూత పూసిన చందంగా, పూత వేశాయి. చాలా చోట్ల మామిడి చెట్లు ఆకు కనిపించని విధం గా పూతతో నిండిపోయి చూడ ముచ్చటగా కనువిందు చేస్తు న్నాయి. శనివారం సున్నంవారిగూడెం గ్రామం వద్ద ఒ మామిడి చెట్టు విరగబూసి తారస పడటంతో ప్రభాతవార్త తన కెమెరాలో బంధించటం జరిగింది. గత ఏడాది మామిడి పూత, కాత రెండు చాలా తక్కువనే చెప్పాలి. అనేక చోట్ల మామిడి చెట్లు కనీసం పూత సైతం పూయకుండానే పోయాయి. ఫలితంగా మామిడి ప్రియులకు మామిడికాయ ధర అందనంత ఎత్తుకు వెళ్ళింది. ఈ ఏడాది మామిడి చెట్లు కందువిందు చేసే విధంగా పూత పూయటంతో, మామిడి కాత దిగుబడి ఈ ఏడాది ఆశించినమేర ఉందవచ్చని రైతులు చెప్తున్నారు. మామిడి చెట్లు పూతపూసినట్లుగానే కాపుకాస్తే, మామిడి పండు అందరికి అందుబాటులో ఉండే వీలుంటుంది. ఏది ఏమైన ఈ ఏడాది మామిడి దిగుబడి ఆశించిన మేరా ఉండాలని ఆశిద్దాం.

## స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఈర్లే

యలమంచిలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు విజయనగరం మన్యం పార్వతీపురం శ్రీకాకుళం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనకు అపారమైన అనుభవం ఉన్నందున ఉత్తరాంధ్ర పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి ఈర్లే శ్రీరామ్ మూర్తి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా యలమంచిలి పట్టణంలో ఓ ప్రైవేటు భవనంలో ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి శ్రీరామ్మూర్తి పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అపారమైన అనుభవంతో ఉద్యోగులు నిరుద్యోగులు సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అత్యధిక సంఘాలు తనకు మద్దతు ఉన్న తాను ఈ ఎన్నికల్లో పోటీ చేస్తు న్నానన్నారు. నందమూరి తారకరామారావు స్ఫూర్తితో 1982లో తెలుగుదేశం పార్టీలో చేరి బుచ్చయ్య పేట టీడీపీ సెక్రెటరీగా ఎన్నికయ్యానని ఉద్యోగిగా ఉంటూ ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ సభ్యత్వం తీసు కున్న ఏకైక ఉద్యోగిగా ఉన్న వ్యక్తిని తన నొక్కవేనని ఈర్లే శ్రీరామమూర్తి గుర్తు చేశారు. ఎమ్మెల్సీ అభ్య ర్థిగా టీడీపీ తనను ప్రకటిస్తారని అనుకున్నానని అయితే సీనియర్లను కట్టడి చేయడంతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విఫలమయ్యారని సీనియర్లకు, తనకు టికెట్ కేటాయించలేదని ఆయన వాపోయారు. తాను ఈసారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధికి పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపైన పెన్షనర్ల సమస్యల పైన నిరుద్యోగ సమస్యల పైన కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ తాత్కాలిక ఉద్యోగుల పద్ధతి కొరకు రైతు సమస్యల కోసం ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క పట్టభద్రుడికి అన్ని విధాలా శాసనమండలిలో ప్రజల తరఫున సమస్యలపై అవిశ్రాంతిగా గొంతు ఎత్తి గట్టిగా పోరాడుతానని ఈర్లే శ్రీరామమూర్తి స్పష్టం చేశారు. సుమారు 40సం.గా వివిధ ఉద్యోగ సంఘాలకు ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రజాస్వామ్య వ్యవస్థలో అనేక పదవులు కేజీ నిరంతర శ్రమించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని ఆయన తెలిపారు. అపార అనుభవంతో స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్ని సంఘాల మద్దతు తనకు ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా తనకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల వద్దకు వెళ్లి అన్ని జిల్లాలకు ఇప్పటికే ప్రచారం చేస్తూ యలమంచిలి పట్టణంలో ప్రతికా సమావేశం ఏర్పాటు చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సత్యనారాయణ, పట్టభద్రులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా ప్లాస్టిక్ కవర్ల నిషేధం



యలమంచిలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో, పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల నిషేధం తూతూ మంత్రంగా సాగుతుంది. మున్సిపాలిటీ అధికారులకు గుర్తొచ్చిన పుడే వీటిపై చర్యలు చేపడుతున్నారు తప్ప దీనిపై ఒక సమగ్ర ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మునిసిపాలిటీ పరిధిలో, పట్టణంలో కూరగాయల దుకాణాలు, పండ్ల దుకాణాలు స్వీట్లు దుకాణాలపై మున్సిపాలిటీ అధికారులకు కనీసం నియంత్రణ లేకుండా పోయింది. పట్టణంలో యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్లు వినియోగం ఎక్కువవడితే అక్కడ జరుగుతుంది. రోడ్డు పక్కన చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారాల మీదే ప్రధానంగా మున్సిపాలిటీ అధికారులు దృష్టి ఉంటుంది తప్ప పెద్ద పెద్ద షాపులు, కూరగాయలతో పండ్ల అమ్మే వారిపై దృష్టి ఉండటం లేదు. ప్రభుత్వం ఒకప్పు ప్లాస్టిక్ కవర్లు నిషేధానికి సంబంధించి జీవోలు విడుదల చేస్తున్న యలమంచిలి పట్టణంలో మాత్రం మున్సిపాలిటీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరి స్తున్నారు. ప్లాస్టిక్ కవర్లపై ప్రధానంగా మున్సిపల్ చైర్పర్సన్ రామకుమారి చైర్పర్సన్గా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి ప్లాస్టిక్ కవర్లపై పోరాటం చేస్తు న్నారు. చైర్పర్సన్ రమాకుమారికి మున్సి పాలిటీ అధికారులు ఏమాత్రం సహకరించటం లేదన్నదానికి ఇదే ఉదాహరణ. పట్టణంలో ఎక్కడ చూసి నా కవర్ల దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా కాలువల కవర్లు ప్లాస్టిక్ గ్లాసులతో నిండి ఉంటున్నాయి. మరి మున్సిపాలిటీ అధికారులు దాడులు చేసి పెనాల్టీలు విధి స్తున్నామని చెప్తున్నారు కానీ వాటిని అరికట్టడంలో మాత్రం విఫలమవుతున్నారు. మున్సిపాలిటీ అధికా రులతో పాటు సచివాలయ సిబ్బంది వాలంటీర్ల వ్యవస్థ ఉండగా మున్సిపాలిటీ అధికారులు సచివాల యం సిబ్బంది వాలంటీర్లతో ఎందుకు పకడ్బందీగా ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై చర్యలు తీసుకోవటం లేదని వీటిని సప్లై చేసే వారిపై నిఘా ఏర్పాటు చేస్తే పట్టణంలో కవర్లు నిషేధం పూర్తిస్థాయిలో చేపట్ట డానికి వీలవుతుందని పలువురు అంటున్నారు.

## ద్విచక్ర వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పని సరి

### లేకపోతే కేసులు తప్పవు : సిఐ రమేష్

చింతపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ద్విచక్ర వాహనానికి సంబంధించిన ధృవ పత్రా లు వెంట లేకపోతే కేసులు నమోదు చేస్తామని స్థానిక సిఐ రమేష్ అన్నారు. ఆదివారం ప్రధాన రహదారిలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ద్వి చక్ర వాహన చోదకులకు ఆయన వాహన ప్రమా దాల గురించి అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన ప్రమాదంలో వాహనానికి, వ్యక్తికి ప్రమాదం జరిగి నష్టపరిహారం పొందాలంటే తప్పనిసరిగా వాహనానికి బీమా చేయించాలన్నారు. వాహనానికి సంబంధించిన రికార్డులతో పాటు వాహన చోదకులు లైసెన్సు తప్పని సరిగా వెంట ఉంచుకోవాలన్నారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి వారు ప్రమాదాలకు గురైతే వారి తల్లిదం డ్రులకు ఎంత మనోవేదనో చెప్పలేమన్నారు. ఇంటి పెద్ద ప్రమాదానికి గురైతే ఆ కుటుంబం వీధిన పడు తుందన్నారు. నిర్లక్ష్యంగా ఇద్దరకు మించి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం




భీమునిపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కరపత్రాల ద్వారా భీమిలి బీచ్ వద్ద, బుహికొండ వద్ద, వివిధ స్థలాల లో పంచకర్ల సందీప్ ఆధ్వర్యంలో నిరాప శంకర్రెడ్డి ద్వారా ఈ కర పత్రాల పంపిణీ జరిగింది. ప్రజలకు మేలు జరిగే విధంగా పనిచేయ డమే మా పార్టీ నాయకుల విధానమని అదే ఈ కరపత్రం ముఖ్య ఉద్దే శ్యమని ప్రమాదవశాత్తు మరణించిన వారికి ప్రమాద బీమా వర్తిం చేలా చేయడం, ప్రమాదవశాత్తు గాయపడితే 169 మంది జన సైని కుల ద్వారా వారికి సహాయక చర్యలు తీసుకోని అటువంటి వారికి సహాయ సహకారాలు అందించటమే ధ్యేయమని జనసేన పార్టీ నాయకులు ఎన్.శంకర్ రెడ్డి తెలిపారు.

## భీమిలి సాగర నది సంగంలో పోటెత్తిన జనం

భీమునిపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

శివరాత్రి సందర్భంగా పుణ్య స్నానాలకు భీమిలి సాగర సంగమ స్థలంలో భక్తులు పోటెత్తారు. బీచ్ రోడ్డు జనంతో కిటకిటలాడింది. విచ్చేసిన భక్తులకు సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ గొప్ప సేవలు అందించారు. ఆదివారం తెల్లవారుజాము నుండి సముద్రస్నానాలకు భక్తులు తాకిడి మొదలైంది. విచ్చే సిన భక్తులకు సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ అల్లం టీ బిస్కెట్ ప్యాకెట్స్ అందించారు. వాకర్స్ అధ్యక్షులు కోట మల్లికార్జున రావు, సెక్రటరీ అవనాపు అప్పలనాయుడు, కోశాధికారి బొండా బాలాజీ, సభ్యులు హాజరై అల్లం టీ సరఫరా చేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు సేవలు అందించారు. అధికా రులు సముద్ర స్నానాలకు వచ్చిన వారికి సౌకర్యాలు సమకూర్చారు. జీవీఎంసీ పరంగా మంచినీరు సర ఫరా, వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పోలీసు వారు సముద్ర తీరంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి భక్తులకు సేవలు అందించారు. బ్రహ్మకుమారి ఈశ్వర విశ్వ విద్యాలయం శివలింగ ప్రతిష్టించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు విచ్చేసి సముద్ర స్నానాలు ఆచరిం చారు. జివీఎంసి వారు మహిళకు బట్టలు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులు ఏర్పాటు చేశారు.



## మత్స్యలింగేశ్వరుని దర్శించుకున్న భక్తులు



హుకుంపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా మత్స్యగుండంలో మత్స్యలింగేశ్వరుని దర్శించుకోవడానికి రెండో రోజు కూడా భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి రెండో రోజు కావడం వలన భక్తులు శనివారం రాత్రి జాగారం నిర్వహించి ఉదయాన్నే మత్స్యలింగేశ్వరుని దర్శిం చుకుని మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మత్స్య గుండంలో మత్స్యాలను (చేపలు) దర్శించుకుని తలనీలాలు సమర్పించుకొని ఎంతో భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. ఈ జాతర పట్ల అధికారులు తీసుకున్న జాగ్రత్తల వలన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కరగలేదు. పోలీస్ శాఖ వారు ఎప్పటికప్పుడు నిఘా పెడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి శివరాత్రి జాతర విజయవంతానికి ఎంతగానో సహకరించారు. అదే కాకుండా భక్తుల సౌకర్యార్థం ఎటువంటి రవాణా సౌకర్యాలకు అసౌకర్యం కలగకుండా ఆర్టీసి బస్సులు నడిపి భక్తులను తగిన సమయాల్లో చేర్చారు. ఆదివారం పాడేరు తాపీ మేస్త్రిల సంఘం వారు అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో భక్తులు ఎంతగానో సం తోషించారు. ప్రతి సంవత్సరం జరిగే మహాశివరాత్రి సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా మైదాన ప్రాంతం మన గిరిజన ప్రాంతం నుంచి వస్తూ మొక్కులు తీర్చుకుంటున్న మత్స్యగుండం అభి వృద్ధి ఏమాత్రం జరగకుండా శివరాత్రి వస్తున్నప్పుడు మాత్రమే అధికారులు ఏదో హడావుడిగా చర్యలు చేపడుతూ జాతర నిర్వహించడం ఆనవాయితీగా తయారైందని, మత్స్యగుండం అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తయారు చేసినట్లయితే మరింతగా అభివృద్ధి చెందుతాయని భక్తులు వాపోతున్నారు.

## అనంతవరం గ్రామపంచాయితీలో భారీ అన్నదాన కార్యక్రమం

పద్మనాభం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం అనం తవరం గ్రామపంచాయితీలో శివరాత్రి పురస్క రించుకొని అనంతరం గ్రామ సర్పంచ్ గొర్రు పోటు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం 5000 మందికి భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ భారీ అన్నదాన కార్యక్రమానికి పద్మనాభంలో ఉన్న అన్ని గ్రామ పంచాయితీల నుండి ప్రజలు విచ్చేశారు. పద్మనాభం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిద్దనాతి వెంకటరావు, వైఎస్ఆర్సిపి నాయకులు గొర్రుపోటు పెద్ద ఎర్నాయుడు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో శివాలయంలో ప్రసాదం పంపిణీ

ఆనందపురం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ఆనందపురం మండలం గుడిలోవ శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ఆనందపురం మండలం జనసేన పార్టీ నాయకుల మజ్జి శ్రీనివాసరావు (ఎక్స్ ఆర్మీ) ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అలాగే పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన జనసేన సభ్యత్వం ప్రమాద బీమా పాలసీ గురించి భక్తులకు వివరించడం తద్వారా వారి కుటుంబానికి భరోసాగా ప్రమాద బీమా పాలసీ వర్తిస్తుందని తెలిపి కొంతమంది భక్తులకు సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చందల అప్పలరాజు, భీమిలి ఇన్చార్జ్ సందీప్ పంచకర్ల, మజ్జి శ్రీనివాసరావు (ఎక్స్ ఆర్మీ) దుక్క వెంకటరావు, తమ్మిన అప్పలరాజు, బొద్దాపు గోవింద్, కోరాడ కృష్ణారావు, తైలం రఘు, తోమురోతు అప్పలరాజు, తాత్రాజు అప్పలరాజు, మజ్జి నాగరాజు, ఆల్తిరాజు, సురేష్, లెంక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అక్షయపాత్ర ఫౌండేషన్కు ఐఎస్ఓ గుర్తింపు

ఆనందపురం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ఆనందపురం మండలం గంభీరంలో ఉన్న అక్షయపాత్ర కేంద్రీకృత వంటశాలకు ఐఎస్ఓ 22000: 2018 గుర్తింపు లభించింది. జగనన్న గోరుముద్ద ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకాన్ని భారత ప్రభు త్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో ఆనందపురం భీమిలి మండలాల్లో 174 పాఠశాలలో 20 560 మంది పిల్లలకు ప్రతిరోజు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశుభ్రంగా సురక్షితంగా తయారు చేయ డం ద్వారా ధృవీకరణ మూల్యాంకన ప్రక్రియలు నాణ్యత నిర్వహణ వ్యవస్థ అభివృద్ధి డాక్యుమెంటేషన్ సమీక్ష ఆడిట్ ప్రాథమిక అంచనాలు ఉన్నాయని అక్షయపాత్ర గంభీరం కిచెన్ ప్రెసిడెంట్ అంబరీస్ దాస్ తెలిపారు. అలాగే ఈ సర్టిఫికెట్ వంటశాలకు రావడం గొప్ప విజయం అని వంటశాల ఏర్పాటుకు స్థలం అందించిన డా.ఎస్వి ఆదినారాయణరావుకు కృతజ్ఞతలు తెలిపారు. వంటగది నిర్మాణానికి నిధులు సమకూర్చిన దివిస్ లేబరేటరీకి ఆయన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## నందమూరి తారకరత్న మృతికి పద్మనాభం తెలుగుదేశం పార్టీ సంతాపం

పద్మనాభం ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో నందమూరి తారకరత్న మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ మాట్లాడుతూ అతి చిన్న వయసులో 22 రోజులు మృత్యువుతో పోరాడి చనిపోవుట బాధాకరంగా ఉందని తెలుగుదేశం పార్టీకి తీరని లోటని దైవ సన్నిధికి చేరిన ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తున్నామని తెలిపారు.

### కృష్ణాపురం గ్రామ యువతకు వాలీబాల్ కిట్లు అందజేసిన

## పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మి



పద్మనాభం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణా పురం గ్రామపంచాయితీలో ఉన్న ఎస్సీ కాలనీ యువతకు క్రీడలను ప్రోత్సహించేందుకు వాలీ బాల్ కిట్లను పద్మనాభ ఎంపీటీసీ కంటూ బోతు లక్ష్మి తనసొంత నిధులతో కొనుగోలు చేసి ఆది వారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో రాణించి భవిష్యత్తును పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమి లి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముకుందపురంలో భారీ అన్న సమారాధన

ఆనందపురం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆనం దపురం మండలం ముకుందపురంలోని శివాలయం లో భారీ అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. శివరాత్రి పర్వదిన సందర్భంగా మండలంలోని ముకుందపురంలో ఉన్న శివాలయ ప్రాంగణంలో సుమారు ఐదువేల మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆల య ధర్మకర్త జానకిరామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ అన్న సమారాధన కార్యక్రమానికి మాజీ ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణ్రావు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని వేములవలస వైస్ సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ చేతుల మీదగా నిర్వాహకులకు అందజేశారు. టి.గంగరాజు, కోరాడ ముసలి నాయుడు, ఎర్ర సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బాలింతకు బేబీ వస్తువుల వితరణ



అరకులోయ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

అరకులోయ తేజ మెడికల్ షాప్ అధినేత గద్దం నర్సింగ రావు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మండలంలోని మంజ గుడ గ్రామ గిరిజన బాలింతైన గరం శైలజకు వెయ్యి రూపా యలు ఖరీదు చేసే చిన్నపిల్లలకు వాడే దోమ తెర, సబ్బులు, సాంపోలు, బేబీ పౌడర్ తదితర వస్తువులను గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలో సురేంద్ర, మండల నాయకుడు కే రామారావు చేతుల మీదగా అందజేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంజగూడ గ్రామస్తులు పుట్టినరోజు సందర్భంగా గిరిజన బాలింతకు దోమ తెర తదితర వస్తువులు పంపిణి చేసిన తేజ మెడికల్ షాపు యజమాని గెద్దం నర్సింగరావుకు తమ ధన్యవాదములు తెలిపారు.

## భక్తులకు పులిహోర పంపిణీ

పాడేరు/మాడుగుల ఫిబ్రవరి19, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన పురస్క రించుకొని పాడేరు సుమారు 15 కిలోమీటర్ల శ్రీశ్రీశ్రీ మత్స్యలింగే శ్వర స్వామి ఆలయానికి సుమా రు 45 గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులకు స్వామివారి దర్శించు కున్న తర్వాత పులిహోర ప్రసాద్ పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వాసవి క్లబ్ పాడేరు హిల్స్, వనిత మోదమాంబ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పి సంతోష్. ట్రెజరర్ ఎస్ అప్పారావు సెక్రెటరీ బి గౌతమి. ట్రెజరర్ ఎస్ శ్రావణి జోన్ చైర్పర్సన్ ఎస్ మని ఫాస్ట్ ప్రెసిడెంట్, క్లబ్ నెంబర్ ఆధ్వర్యంలో జరిగింది.

### మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ చుక్కా వరలక్ష్మి కుమారుడు

## వివాహ రిసెప్షన్కు సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్





విశాఖపట్నం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

కోరమండల్ గ్రౌండ్ నందు విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ చుక్కా వరలక్ష్మి కుమారుడు వెంకటేష్, కోడలు ప్రిన్సి రిసెప్షన్ వేడుకలకు హాజరై, నూతన వధూవరులను పూల బొకేతో సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆశీర్వదించారు. ఈ వేడుకలలో ఆనంద్తో పాటు విశాఖ పశ్చిమ నియోజకవర్గం వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ



పాడేరు, ఫిబ్రవరి19,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం, డి.గొందూరు పంచాయితీలో బొద్దుమామిడి, వాక పల్లి, మత్రిపాలెంలో వున్న సుమారు 100 మంది బాగా వెనకబడిన ఆదిమ గిరిజన తెగవారికి స్పందన చేయూత ఫౌండేషన్, విశాఖపట్నం జేసీఐ, లయన్స్ క్లబ్ గాజువాక, లయన్స్ క్లబ్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, రొటరీ క్లబ్, దాతల సహకారంతో 100 మందికి వ్యవసాయం పనిముట్లు గునపం, పార, గమేలతో పాటు దుప్పట్లు, చీరలు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పందన చైర్మన్ లయ న్ ఈపూరి బుచ్చిరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిది లయన్స్ క్లబ్ పూర్వపు జిల్లా గవర్నర్ లయ న్స్ ఆలపాటి సుబ్బారావు గిరిజనులు ఆరోగ్యం వంతంగా జీవించి పిల్లలను బాగా చదివించాలని కోరా రు. దుర అలవాట్లుకు దూరంగా వుండాలని కోరారు. గ్రామ సర్పంచ్ రాంబాబు అన్ని సంస్థలను చే యూత ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. 150 మందికి బిపి, రక్త పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు ఇచ్చారు. ప్రమోద్ సాహు సీతారామరాజు, వైకె గార్గ, జయలక్ష్మి, లయన్ శ్రీధర్, లయన్ సుధ, ఎంఎస్ఎన్ మూర్తి, సరోజని, లక్ష్మణ్ మాస్టారు, లత, రేఖ, జెఎం నాథ్, గజేంద్రరావు పాల్గొన్నారు.

## మీకోసం జగనన్న కష్టపడ్డారు... ప్రతి ఇంటికి చెప్పాలి...

### అడుగులు వేయండి - అందరినీ వైకాపా జెండాకి దగ్గర చేయండి -గృహసారధులు, సచివాలయ కన్వీనర్లకు ఎమ్మెల్యే బాబూరావు పిలుపు





నక్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మన రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలనే ప్రధాన ధ్యేయంతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఆయన కష్టపడుతున్న తీరు, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకలు ప్రతీ ఇంటికి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకోసం అందరం కలిసి కట్టుగా అడుగులు వేద్దాం వైకాపా జెండా నీడలో ఉండేటట్టు చేద్దామని పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు పిలుపు నిచ్చారు. ఆదివారం సాయంత్రం మండలంలోని సారిపల్లి వానిపాలెం సమీపంలో ఉన్న వైకాపా సీనియర్ నాయకులు శీరం నర్సింహమూర్తి తోట వద్ద జరిగిన వైకాపా గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాబూరావు మాట్లాడుతూ వైకాపా బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, అలా చేసినప్పుడే 2024 లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్నను రెండో దఫా చూడగలుగుతామని, ప్రతీ ఒక్కరూ జగనన్న ముఖ్యమంత్రి కావాలనే ఆలోచనతో ప్రతీ ఇంటికి వెళ్లాలి, అమలు చేసిన పథకాలు వివరించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆలోచన పేద, బడుగు, బలహీన వర్గాలు పైకి రావాలి, ఆర్థికంగా ఎదగాలి, భవిష్యత్తులో ప్రతీ ఒక్కరూ ఆనందంగా సంతోషంగా ఉండాలంటే జగనన్న రావాలని అదే ఏకైక నినాదంతో సైనికుల్లా ప్రతీ ఒక్క గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు పార్టీ శ్రేణులు, వార్డు వాలంటీర్లు పని చేయాలన్నారు. ప్రతీ ఇంటికి గృహసారధులు వెళ్లి వారి అభిప్రాయాలు ప్రకారం వారితో మాట్లాడి వారికి ఏమైనా సమస్యలుంటే ఆ సమస్యలు తెలుసుకునే విధంగా స్నేహపూర్వకంగా మాట్లాడా లన్నారు. నక్కపల్లి మండలమే కాదు పాయకరావుపేట నియోజకవర్గంలోని 90 శాతం స్థానిక సంస్థల్లో పై చేయిగా ఉన్నాము అటువంటి తరుణంలో సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఎంపికైనా గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు ఆయా గ్రామాల్లో ఉన్న సర్పంచ్, ఎంపీటీసీ, పార్టీ నాయకులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఎంపికై వారందరికి ఇన్స్యూరెన్స్ సౌకర్యాన్ని కల్పించారని, వారికి గుర్తింపు కార్డులే కాకుండా పార్టీలో క్రియాశీలక కార్యకర్తలుగా ఉండబోతున్నారని తెలిపారు. గడప గడప ద్వారా ఎటువంటి పురోగతి ఉందో ముఖ్యమంత్రి పేట నియోజకవర్గపు వివరాలు ఫిబ్రవరి 13న జరిగిన సమీక్షా సమావేశంలో వివరించారని, వారికి ధన్యవాదాలన్నారు. అభివృద్ధి చేశారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి చెప్పగలను. త్రాగునీరు, 50 పడకల ఆసు పత్రి, బీసీ బాలిక హాస్టల్, డిగ్రీ కళాశాల ఇలా ఊహించని అభివృద్ధి చేశానన్నారు. నా కోరిక నక్కపల్లి, లేదా అడ్డురోడ్డులో కష్టపడి ముఖ్యమంత్రిని ఒప్పించి పాలిటెక్నికల్ కళాశాల తీసుకోస్తాను ఇది జరుగు తుందన్నారు. 2024లో ముఖ్యమంత్రిగా జగనన్నను కూర్చోబెట్టినంతవరకు నిద్రపోయే పరిస్థితి లేదన్నా రు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మం డల కో-ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, వేంపాడు పిఎసిఎస్ అధ్యక్షురాలు భర్త, సీనియర్ యువనాయకుడు సూరకాసుల గోవిందు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నర్సింహమూర్తి ఎంపీటీసీలు బచ్చల రాజు, పకుర్తి వెంకటరమణ, మన బాల దేవుళ్లు, సర్పంచ్లు పోతంశెట్టి రాజేష్, పల్లా చిన్నబ్బాయి, గొర్ల నాగ అప్పల రాజు, ఎరిపల్లి ముసలయ్య, ముకుందరాజుపేట శ్రీను, కర్రి శ్రీను, కిల్లాడ రామకృష్ణ, వైకాపా సీనియర్ నాయకులు గొర్ల బాబూరావు, అల్లు రమణ, నల్లల రామకృష్ణ, ఎరిపల్లి నగేష్, కరణం ఈశ్వరరావు, మేరుగు కొర్లయ్య, గుడివాడ పిఎసిఎస్ అధ్యక్షులు చేకూరి శ్రీరామచంద్రరాజు, యలమంచిలి సత్తిబాబు, మామిడి సత్తిబాబు, బొప్పా శ్రీను, ఏడిద సూర్యానారాయణ, తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్యే పదవి అంటే కొంటే రాదు... బాబూరావు

ఎమ్మెల్యే పదవి అంటే కొంటే రాదని, ప్రజలు గుర్తిస్తే ఆ గుర్తింపు పై వాళ్లు అర్థం చేసుకుంటే వస్తాదే తప్ప, మరొకటి కాదని, బాబూరావు కఠంలో ప్రాణం ఉన్నంతవరకు ఇక్కడే ఉంటాడని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. ఆదివారం జరిగిన గృహ సారధుల సమావేశంలో ఆవేశంతో మాట్లాడారు. అబద్ధాలు, అక్రమాలు చేయాల్సిన అవసరం లేదని, బాబూరావు ఇక్కడ ఉండడు వెళ్లిపో తాడు అని పిచ్చి మాటలు మాట్లాడుతున్న వారికి కాలం నిర్ణయిస్తాదన్నారు. 2009లో దివంగత నేత వైఎస్సార్ గుర్తిస్తే 2023 వరకు జగనన్న దరిచేర్చుకున్నారని, ఆ రోజు నుంచి అందరికి అందుబాటులో ఉన్నానే తప్ప ఎక్కడకి వెళ్లలేదని, అడ్డురోడ్డులోనే ఉంటాను ఎక్కడకు వెళ్లే ప్రసక్తే లేదని ఘాటుగా చెప్పారు. పాయకరావుపేట ప్రజల రుణాన్ని నేను కాదు నా కొడుకులు, నా కుటుంబం అంతా ఎన్ని తరాలైనా తీర్చుకోలేనిదన్నారు.

## ఘనంగా చందనాడ దుర్గమ్మ వార్షికోత్సవం

నక్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలంలోని చంద నాడ దుర్గాదేవి 14వ వార్షికోత్సవం ఆది వారం వందలాద మంది భక్తుల నడుమ ఘనంగా జరిగింది. చుట్టు ప్రక్కల గ్రామా లనుంచి భక్తులు తరలివచ్చి మ్రొక్కు బడులు చెల్లించుకు న్నారు. ఆలయ ప్రాంగణ మంతా కోలాటాలు, నృత్యాల తో కళకళలాడాయి. ఈ వార్షికోత్సవాలు సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు.



## శివనామస్మరణతో మారుమోగిన సాగరతీరం

7వ పేజీ తరువాయి

వీలుగా ప్రత్యేక టెంట్లు ఏర్పాట్లు చేశారు పోలీసులు పహారకాశారు. వైద్య సేవలు అందుబాటులో ఉంచారు. త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. బీచ్‌లో ఏ భక్తులు ప్రమాదాలుకి గురుకాకుండా ఉండేలా గజ ఈతగాళ్ళను సిద్ధంగా ఉంచారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పున్యస్నానాలు కార్యక్రమం ముగియడంతో అధికారయంత్రాంగం ఊపరి పీల్చుకుంది.

## స్టీల్‌ప్లాంట్ అభివృద్ధే ధ్యేయం

7వ పేజీ తరువాయి

ప్రారంభించారు. ఉక్కునగరం పాఠశాలల మనోహరమైన విద్యార్థులు స్వాగత నృత్యంతో ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా మల్టీ-పర్పస్, ఉక్కునగరం క్లబ్‌లో రినిల్ సిబ్బందిని ఉద్దేశించి సీఎండి అతుల్ భట్ అవార్డు విజేతలందరికీ అభినందనలు తెలిపారు. సంస్థ అంతటా వినూత్న సంస్కృతిని ప్రోత్సహించడం కోసం వారు ఇతర సిబ్బందికి ప్రేరణగా నిలుస్తారని తాను ప్రగఢంగా విశ్వసిస్తున్నాను అని అన్నారు. ఈ అద్భుతమైన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రినిల్ నిర్మాణంలో త్యాగజీవులను ఉక్కు కర్మాగార స్థాపనలో పాల్గొన్న వారందరినీ కృతజ్ఞతతో స్మరించుకుందాం అని అన్నారు. ఆర్ఐఎన్ఎల్‌ను అత్యంత ప్రాధాన్య ఉక్కు కంపెనీగా మార్చే సంప్రదాయాన్ని కొనసాగించే గొప్ప బాధ్యత మనందరి భూజాలపై ఉంది. రినిల్ సిబ్బంది అభిరుచి అంకితభావం, స్ఫూర్తితో జెండాను మరింత ఎత్తుకు ఎగిరేలా చేయగలమన్న ధీమా నాలో ఖచ్చితంగా ఉంది. ఈ సందర్భంగా 2023 సంవత్సరం ఆర్ఐఎన్ఎల్‌కు మరపురాని సంవత్సరంగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేద్దాం అని అతుల్ భట్ అన్నారు. ఏదైనా 2 బ్లాస్ట్ ఫర్నేస్‌ల నుంచి 16,250 టి రోజువారీ ఉత్తమ ఉత్పత్తి బిఎఫ్-1అండ్ 2 నుంచి ఉత్తమ నెలవారీ హాట్ మెటల్ ఉత్పత్తి వంటి వివిధ రంగాల్లో రికార్డు ఉత్పత్తిని సాధించడానికి దారితీసిన కొత్త కార్యక్రమాలను చేపట్టినందుకు రినిల్ సిబ్బందిని అతుల్ భట్ ప్రశంసించారు. జనవరి 23లో 108 శాతం సామర్థ్యం వినియోగదంతో ఎక్స్‌పాన్షన్ మిల్స్ నుంచి ఉత్తమ నెలవారీ ఉత్పత్తి అయిన ఫినిష్డ్‌స్టీల్ జనవరి 23లో మొదటి సారిగా రేటింగ్ రేట్ కెపాసిటీని దాటింది. ఏప్రిల్-జనవరిలో ఎక్స్‌పాన్షన్ మిల్స్ నుంచి ఫినిష్డ్ స్టీల్ ఉత్పత్తి లో 19శాతం వృద్ధి ఏప్రిల్-జనవరి 23లో హైఎండ్ వాల్యూయాడెడ్ స్టీల్ ఉత్పత్తిలో 10 శాతం వృద్ధి సిపిఎల్‌వైలో 22శాతం నుంచి ఏప్రిల్-జనవరి 23లో దేశీయ విక్రయాలలో 27 శాతం ఉక్కు విలువ ఆధారితం జనవరి 23 నాటికి 84శాతం చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రాయబరేలీలోని ఫోర్జ్డ్ వీల్ ప్లాంట్ నుంచి భారతీయ రైల్వేల వారికి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా లోకో, ఎల్‌హెచ్‌బి చక్రాలను కఠినమైన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తి చేస్తున్నందున రినిల్ సిబ్బందిని ప్రశంసించారు. ఆర్ఐఎన్ఎల్ సమిష్టి ఆంకితభావంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక గుర్తింపులు అర్ఐఎన్ఎల్ కు వరుసగా నాలుగోసారి నేషనల్ ఎనర్జీ లీడర్ అవార్డు 2027 నుంచి వరుసగా ఆరోసారి ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫిషియెంట్ యూనిట్ అవార్డును వరించింది అని అతుల్‌భట్ చెప్పారు. అలాగే గోద్రేజ్ గ్రీన్ బిజినెస్ సెంటర్ గ్రీన్‌టెక్ కార్పొరేట్ గవర్నెన్స్ అవార్డు 2022 కార్పొరేట్ గవర్నెన్స్ రంగాలలో అద్భుతమై పనితీరుకు పరిశ్రమ రంగాలలో అసాధారణమైన వృత్తి పరమైన విజయాలు సాధించినందుకు 16వ ఐసిఎల్ అవార్డులలో రినిల్ డైరెక్టర్ (ఫైనాన్స్) వివి వేణుగోపాల్‌రావుకు ప్రతిష్టాత్మక ఐసిఏఐ అవార్డు ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కంట్రోల్ సర్కిల్స్ ఇండోనేషియాలోని జుకార్తాలో లీన్ క్వాలిటీ సర్కిల్ టీమ్‌ల ద్వారా 3ప్రతిష్టాత్మక గోల్డ్ అవార్డులు, క్యూసిఎఫ్ఐ ద్వారా క్వాలిటీ కాన్సెప్ట్‌లపై చాప్టర్ కన్వెన్షన్ 2022లో గోల్డ్ అవార్డు, అనేక అవార్డుల జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సాధించినందుకు అతుల్ భట్ సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అంతకుముందు వేడుకలు ప్లాంట్‌లోపల మార్కెటింగ్ విభాగానికి చెందిన సెంట్రల్ డిస్పాచ్ యార్డ్ (సిడివై) వద్ద చెట్ల పెంపకం డ్రైవ్‌తో ప్రారంభమయ్యాయి. దీనిలో అతుల్ భట్, డైరెక్టర్లు, సిఐఎస్ఎఫ్ కమాండెంట్ ట్రేడ్ యూనియన్లు, స్టీల్ సభ్యులు ఎగ్జిక్యూటివ్ యూనియన్ విప్స్ (ఫోరమ్ ఫర్ ఉమెన్ ఇన్ పబ్లిక్ సెక్టార్) వినియోగదారులు ఇతర ప్రముఖులు మొక్కలు నాటారు. ఈ నేపథ్యంలో ఎంపిక చేసిన 96 ఉద్యోగులకు (ఎగ్జిక్యూటివ్‌లు నాన్ ఎగ్జిక్యూటివ్‌లు) జవహార్ నెహ్రూ అవార్డులను సిఎండి అతుల్ భట్ అత్యుత్తమ పనితీరును గుర్తింపుగా అందించారు. అనంతరం టౌన్ షిప్‌లో దొంగను పట్టుకోవడంలో విశిష్ట సాహసం ప్రదర్శించిన బ్లాస్ ఫర్నేష్ డీజీఎం జివిఆర్ మనోహార్‌రెడ్డి కుటుంబ సభ్యులు జీవిఆర్ మనోహార్ రెడ్డి శౌర్య పురస్కారాన్ని సభికుల హర్షధ్వానా మధ్య అందుకున్నారు. అనంతరం కఠోర శ్రమ విధినిర్వహణలో కర్తవ్య దీక్ష ప్రదర్శించినందుకు 21మంది సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ప్రశంసా పురస్కారాలను అందించారు. 41వ ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమంలో సిఎండితో పాటు ఇతర డైరెక్టర్లు కమాండెంట్ సిఐఎస్ఎఫ్, సిజిఎంలు విభాగాల అధిపతులు సీనియర్ అధికారులు, అవార్డు విజేతలు వారి కుటుంబ సభ్యులు ఎస్ఈఏ విప్స్ ప్రతినిధులు కార్మిక సంఘాల ప్రతినిధులు ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్, ఓబిసి అసోసియేషన్ సభ్యులు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విశాఖలో ప్రశాంతంగా ఎస్సై ప్రిలిమినరీ రాత పరీక్ష

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగర వ్యాప్తంగా నిర్వహించిన ఎస్సై ప్రిలిమినరీ రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్ర పోలీస్ నియామక మండలి ద్వారా పోలీస్ ఉద్యోగాల నియామకాలకు విశాఖలో 35 పరీక్షా కేంద్రాలలో పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎటువంటి అవకతవకలు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండవ పేపర్ నిర్వహించారు. 7 రూట్లుగా విభజించి ఒక్కో రూటుకు మొబైల్ పార్టీతో పాటు ఎస్కార్ట్ వాహనాల్లో పోలీసు సిబ్బంది ప్రశ్నాపత్రాలను ఆంధ్ర యూనివర్సిటీలోని స్ట్రాంగు రూం నుండి ఆయా పరీక్షా కేంద్రాలకు పటిష్ట భద్రతా చర్యలతో తరలించారు. ముగ్గురు డి.సి.పిలు, ముగ్గురు ఎ.డి.సి.పిలు, ఐదుగురు ఎ.సి.పి.లు 22 మంది ఇన్స్పెక్టర్‌లు 31 మంది సబ్ ఇన్స్పెక్టర్, 258 మంది లా అండ్ ఆర్డర్ సిబ్బంది, 68 మంది ట్రాఫిక్ సిబ్బందితో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ముగిసేవరకు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. నగర కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాలతో ఈస్ట్, హార్బర్ సబ్ డివిజన్లకు డి.సి.పి 1 (ఎల్ అండ్ ఓ) సునీల్ సుమిత్ గరుడ్, ద్వారకా, నార్త్ సబ్ డివిజన్లకు డి.సి.పి (క్రైమ్) జి.నాగన్న వెస్ట్ సబ్ డివిజన్‌కు డి.సి.పి 2(ఎల్ అండ్ ఓ) కె.ఆనంద రెడ్డి పర్యవేక్షక అధికారులుగా ఉంటూ పర్యవేక్షణ చేపట్టారు. రీజనల్ కో ఆర్డినేటర్‌గా (ఏసిపి డా.ప్రేమ్ కాజల్, ఎ.డి.సి.పి (అడ్మిన్) ఎంఆర్.కే రాజు పర్యవేక్షక అధికారులుగా, నోడల్ ఆఫీసర్‌గా ఉండి, నిరంతరం పరీక్షా కేంద్రాల వద్ద పరిసర ప్రాంతాలలో పర్యవేక్షణ చేపట్టారు.

## వైవిని కలిసిన పేట వైకాపా నేతలు వీసం, డివిఎస్

7వ పేజీ తరువాయి


పరిశీలకులు వీసం రామకృష్ణలు విశాఖలోని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ సమయంలో పేట రాజకీయ పరిస్థితులు, కష్టపడి పార్టీ కోసం నడిచిన వారికి జరుగుతున్న ఇబ్బందులు, అన్ని ఆయనకి వివరించారు. దీనికి ఇబ్బందులొద్దని అందరితో సంప్రదించకుండా ఎవ్వరూ నిర్ణయాలు తీసుకోరని వైవి అన్నట్లు తెలిసింది.

## బోటు షికారులో విషాదం

7వ పేజీ తరువాయి

సుమారు మూడు కిలో మీటర్ల వరకు బోటులో వెళ్లగా సముద్రంలో ఈత రాని వాసుపల్లి ప్రవీణ్ (20), బోటులో ఉన్న వారు కాపాడుతారనే ఉద్దేశంతో సరదాగా సముద్రంలోకి దూకేశాడు. వెంటనే బోట్లో ఉన్న ఉమ్మిడి అనిల్ గుర్తించి యువకుడిని రక్షించడానికి సముంద్రంలోకి దూకాడు. అయితే భయంతో ప్రవీణ్, అనిల్ మెడను పట్టుకోవడంతో ప్రవీణ్ ఈదలేక పోయాడు. దీంతో ఇద్దరు సముద్రంలో గల్లంతయ్యారు. బోటులో ఉన్న వారి కుటుంబీకులు గమనించి కేకలు వేయడంతో బోట్లో ఉన్న మిగిలిన మత్స్యకారులు సముద్రంలోకి దూకి కాపాడడానికి ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో స్థానిక పోలీసులు కోస్టల్ గార్డ్ సిబ్బంది, గజ ఈతగాళ్లతో వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. గల్లంతయిన ప్రవీణ్, అనిల్ ఇద్దరు ఎంవిపి కాలనీలోని సెక్టార్ 9 మూలపాలెం ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాకలపాడు గురుదేవులు ఆశ్రమాన్ని సందర్శించిన డిఎస్‌పి



గొలగొండ పిబ్రవరి 19, ప్రభాతవార్త

పాకలపాడు గురుదేవులు పంతులుబాబు అశ్రమాన్ని సంద్సించిన డిఎస్‌పి కె ప్రవీన్‌కుమార్. సిఐ అర్ రమణయ్యలో కలసి శ్రీదామరాజు వెంకటరామరాజు అశ్రమంలో గురుదేవులను దర్సించుకోన్నారు. ప్రత్యేకంగా అశ్రమ నిర్వహకులు అవ్వానం పలికి కందువాలో అశ్విర్ధించారు. అలాగే ఇక్కడ ప్రాముఖ్యతను వివరించారు. సర్పంచ్ పత్తి రమణ వీరికి అలయంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసారు. అనతరం ఇక్కడే ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది,పెద్దలు పాల్గోన్నారు.

## మదిని దోచిన సూపర్‌స్టార్ కృష్ణ చిత్రగీతికలు



జగదాంబ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

సినీ నటుడు సూపర్‌స్టార్ కృష్ణ స్మారకార్థంగా గీత్ సంగీత్ సంగీత సేవా సంస్థ ఆద్వర్యంలో ఆదివారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో చుక్కలతో చెప్పాలని ఉంది...శీర్షిక పేరిట కృష్ణ చిత్రగీతాలతో సినీ సంగీత విభావరిని నిర్వహించారు. మహమ్మద్‌ఖాన్, భాగ్యలక్ష్మి పాడిన అలకలు తీరని కనులు, భయ్యాశ్రీనివాస్, మనుపల్లా పాడిన ఆకాశంలో ఒక తార, శ్రీవత్సవ్, శ్రీదేవి పాడిన -నవ్వవే ఓ చెలీ...బాబ్జి, మీనాక్షి పాడిన నీలో విరిసిన అందాలన్ని, ఆంజనేయరెడ్డి సత్యవతి పాడిన ఎవరూ లేని చోటా,. ఇదిగో చిన్న మాట.. అమ్మాజీరావు, భాగ్యలక్ష్మి పాడిన కోరినది నెరవేరినది, వెంకట్ మీనాక్షి పాడిన ఈనాడు కట్టుకున్నా బొమ్మరిల్లు తదితర చిత్రగీతాలు శ్రావ్యంగా ఆలపించి శ్రోతలను అలరించారు. చిన్నారి లిఖిత వ్యాఖ్యానం చేస్తూ వస్తాడు నా రాజు ఈ రోజు పాటను పాడి ప్రేక్షకుల ప్రశంసలు పొందింది.ముందుగా మాజీ డిప్యూటీ మేయర్ దాడిసత్యనారాయణ, సంస్థ అధ్యక్షుడు,గాయకుడు మహమ్మద్‌ఖాన్ కళాసంఘాల కార్యదర్శి చెన్నాతిరుమలరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంగీత కళాకారుల సంఘం గౌవరావాధ్యక్షులు కొణతాలరాజు, సన్‌మూర్తి, ఫణిస్వామి, గంటి మురళీ, మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 21 నుంచి అంతర్జాతీయ తెలుగు భాషా ఉత్సవాలు

7వ పేజీ తరువాయి

మందిరంలో మీడియా సమావేశంలో ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు భాషా వైభవం నలుదిక్కుల విస్తరించి నేడు భారతదేశంలో భాషా ప్రయుక్తంగా 16 కోట్ల మంది వ్యవహార్తలతో ప్రధమ స్థానంలో నిలిచిందని, మాతృభాషా ప్రాశస్త్యాన్ని భావితరాలు వారసత్వ సంపదగా అందించాలనే లక్ష్యంతో ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులకు దేశ విదేశాల నుంచి ప్రముఖ వక్తలు హాజరవుతారని ముఖ్యంగా ప్యారిస్‌నుంచి ఆచార్య డేనియల్ నేజర్స్, శ్రీ కృష్ణదేవరాయులు విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు ఆచార్య శలాక రఘునాధశర్మ, ఆచార్య నాగార్జున విశ్వవిద్లాయయం రెక్టార్ ఆచార్య పి వరప్రసాదమూర్తి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య కప్పగంతల శ్రీనివాస్, వంటివారు. ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఏయూ వీసీ ఆచార్య పివిజిడిప్రసాదరెడ్డి పాల్గొంటారనితెలిపారు. గౌరవ అతిధిగా ఏయూ ఆర్ట్స్ కామర్స్ కాలేజి ప్రిన్సిపల్ ఆచార్య ఎ నరసింహారావు ముగింపు సమావేశానికి ఏయూ రెక్టార్ ఆచార్య కె సమత,రిజిస్ట్రార్ ఇన్‌ఛార్జి ఆచార్య యన్ కిషోర్‌బాబు, ముఖ్య గౌరవ అతిధులుగా హాజరవుతారని తెలిపారు. రెండు సభా మందిరాలలో 12 సమావేశాలు నిర్వహిస్తున్నామని 68మంది ప్రతినిధులు వివిధ సమావేశాలలో వక్తలుగా హాజరవుతారని తెలుగుభాషా పరిశోధన తెలుగు భాష అంతర్జాల వినియోగం తెలుగు ప్రసార మాధ్యమాలు భాషా విశేషాలు ప్రాచీన సాహిత్య భాషా విశేషాలు పొడుపుకథలు, సామెతలు, పుస్తకప్రచురణ వంటి అంశాలపై విస్తృత చర్చ సమావేశాలు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మెరుగుమిల్లి వేంకటేశ్వర్లు, సినీనటులు తనికెళ్ళ భరణి, డా.అద్దంకి శ్రీనివాస్ ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య జి యోహాన్‌బాబు, సదస్సు సమన్వయకర్తలు డా. బూసి వెంకటస్వామి, డా.బి. మూర్తిరేమెళ్ళ సమైఖ్య భారతి జాతీయ సమన్వయకర్త పి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు. మొట్టమొదటి సారి అంతర్జాతీయ స్థాయిలో పరిశోధ్నా మూలకంగా జరుగుతున్న ఈ తెలుగు భాషా సమావేశాల్లో మీ విశేష అనుభవం దృష్టా, ప్రచార మాధ్యమాల్లో తెలుగు భాషా విశేషాలు అనే సందస్సులో ప్రసంగించవలసిందిగా కోరారు. ఒకరిద్దరు వక్తలు ఖాయం చేయడం మినహా కార్యక్రమం ఇంచుమించు ఖరారు అయ్యిందని తెలిపారు. దాని ప్రతిని జత చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత ఆర్ధిక వనరుల దృష్ట్యా, మీకు ఇక్కడ స్థానిక వసతి, భోజన సౌకర్యాలు నిర్వహకులు తరపున ఏర్పాటు చేస్తాము అని, ఈ ఆహ్వానాన్ని మన్నించి ఈ ఉత్సవాలకు తప్పకుండా వస్తారని, రవాణా ఏర్పాట్ల కోసం మీ ప్రయాణ (రాక-పోకలు) విరాలు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఐతెలుగు.ఇన్‌లో అందించ వలసిందిగా కోరారు. మిగిలిన వివరాలు కాంటాక్ట్ అట్‌దిరేట్‌ఆఫ్‌ఐ తెలుగు.ఇన్ కి తెలయజేయాలని ఆంధ్రయూనివర్సీటీ తెలుగు డిపార్ట్‌మెంట్ విభాగం ఆచార్య జర్రా అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ గంగమ్మతల్లి పండుగకు ఏర్పాట్లు పూర్తి

7వ పేజీ తరువాయి



తయారు చేసి బుడియాలు నృత్యాలు చేస్తారు. అనంతరం పూజారులు తొలి ఘటాలను సమర్పించిన తరువాత జాతర ప్రారంబిస్తారు. ఈ జాతరలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వీటిని తిలకించేందుకు భక్తులు అక్కడకు చేరుకుంటారు. అనంతరం మంగళవారం ఉదయం అమ్మవారికి భక్తులు మొక్కుబడులు చెల్లించుకుంటారు.

## 24న ఐఎన్‌సిఇ కోపరేటివ్ ఎన్నికలు

**- ఒకసారి అవకాశాలు కల్పించాలంటున్న - ఐఎన్‌సిఇయు మిత్రపక్షాలు**

**- మళ్ళీ మాకే అవకాశం కల్పించాలంటున్న ఎన్‌సిఇ యూనియన్ మిత్రపక్షాలు**

**- ఎవరు గెలిచినా కార్మికుల సొమ్ము భద్రమే... తినేయడానికి అవకాశాలు ఉండవంటున్న అధికారులు**

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఐఎన్‌సిఇ కోపరేటివ్ సొసైటీ ఎన్నికలు ఈనెల 24వ తేదీన నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనిపై సిఐటియు దాని మిత్రపక్షాలు, ఐఎన్‌సిఇయు, బిఎంఎస్ తదితర మిత్రపక్షాలు వేర్వేరుగా పోటీ బరిలో ఉన్నట్టు ఐఎన్‌సిఇయు నేతలు చెబుతున్నారు. గత 33 ఏళ్ళుగా సిఐటియు ఆధ్వర్యంలోనే ఉన్న కోపరేటివ్ సొసైటీ అనేక అవకతవకలు జరుగుతున్నట్టు ఐఎన్‌సిఇయు ఆరోపిస్తోంది. గతంలో పాలక పక్షంలో ఉన్న నేతలు కూడా కోపరేటివ్‌లో ఏం జరుగుతుందో బయటకు చెప్పలేని పరిస్తితి నెలకొన్నట్టు నేతలు చెబుతున్నారు. నేవల్ డాక్‌యార్డుతో సహా నేవీ ఇతర అనుబంధ సంస్థల్లో అనేకమంది ఆర్థిక నిపుణులు, విశేష చదువరులు ఉండగా పదవీ విరమణ చేసిన వ్యక్తిని మాత్రమే కోపరేటివ్ సూపర్‌వైజరీ కౌన్సిల్ సభ్యునిగా ఎందుకు ప్రతి ఎన్నికల్లో నియమిస్తున్నారని ఐఎన్‌సిఇయు నాయకులు ప్రశ్నిస్తున్నారు. కోపరేటివ్ రంగంలో ఎలా మేనేజ్ చేయాలన్న నైపుణ్యం ఉన్న నాయకునిగా పదవీ విరమణ చేసిన వ్యక్తి ఉండటంతో అధికారికంగా ఏమీ చేయలేని పరిస్థితితో పాటు తప్పులు జరిగితే ఉద్యోగి కాకపోవడంతో చర్యలు తీసుకునే అవకాశాలు ఉండక పోవడాన్ని ఐఎన్‌సిఇయు నాయకులు ప్రశ్నిస్తున్నారు. గత 33 సంవత్సరాలుగా కోపరేటివ్ ఎన్నికల్లో విజయదుందుబి మ్రోగిస్తున్న ఎన్‌సిఇ యూనియన్‌పై కార్మికులు కొంతవరకు వ్యతిరేకంగా ఉన్నట్టు నాయకులు చెబుతున్నారు. ఒక్కసారి ఐఎన్‌టియుసి మిత్ర పక్షాలకు అదికారం ఇస్తే సిఐటియు చేస్తున్న మోసాలను వెలుగులోకి తీసుకొచ్చి కార్మికులు సొమ్ముకు భరోసాగా నిలుస్తామని ఐఎన్‌సిఇయు నాయకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఎన్‌సిఇ నాయకులు చెబుతున్న దాని ప్రకారం ఐఎన్‌టియుసి నాయకులు 33 ఏళ్ళ క్రితం లక్షల్లో కార్మికుల డబ్బులు తినేశారని, అందుకే సిఐటియుకే ఓటు వేయాలని కోరుతుండగా... దీనిపై ఐఎన్‌టియుసి కూడా గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. ఐఎన్‌టియుసి నాయకులు తినేసిన సొమ్మును ఎందుకు రాబట్టలేకపోయారు. న్యాయ సమీక్ష ఎందుకు జరపలేదు అనే కార్మికుల ప్రశ్నకు సిఐటియు నాయకులు స్పందించడం లేదని కార్మికులు చెబుతున్నారు. ఒకవేళ నిజంగా కోపరేటివ్ సొమ్ములు కాజేస్తే వాటిని తిన్న వారితోనే కట్టించాల్సిన బాద్యత ఎన్నికైన నాయకత్వానికి ఉంటుందని ఐఎన్‌టియుసి నాయకులు బలంగా వాదిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ కోపరేటివ్ అధికారి ద్వారా పిర్యాదులు నిర్వహిస్తే దర్యాప్తు చేపట్టి అలాంటివారిపై కఠినంగా వ్యవహారించాల్సి ఉంటుదని ఐఎన్‌టియుసి వాదిస్తోంది. అలాంటివి చేయకుండా ఐఎన్‌టియుసిపై బురద జల్లి... ఎన్నికల్లో లబ్ది పొందుతున్నట్టు నాయకులు చెబుతున్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో సుమారు 7వేలకు పైగా కార్మికులు ఐఎన్‌టియుసి, బిఎంఎస్, టిఎన్‌టియుసి ఇతర అనుబంధ సంస్థలు కూటమిగా ఏర్పడిన ఫ్రంట్‌ను గెలిపిస్తే ఇప్పటికే కోపరేటివ్‌లో జరుగుతున్న అవకతవకలను బయటపెడతామని ఐఎన్‌టియుసి నాయకులు చెబుతున్నారు. కోపరేటివ్ సొసైటీలో అదికారులు కూడా పెట్టుబడులు పెట్టారు, దీందో సిఐటియు మిత్రపక్షాలు చేస్తున్న ఆరోపణలు వాస్తవాలా కాదా అనే దానికంటే ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందన్న భయం అదికారులు, కార్మికుల్లో నెలకొన్నట్టు కార్మికులు చెబుతున్నారు. వాస్తవానికి ఒకసారి డిపాజిట్ చేసిన మొత్తాన్ని కాజేయడం జరిగేది కాదు. కోపరేటివ్ సొసైటీ భద్రతపై అమితమైన నియంత్రణ ఉంటుంది. ఈ నియంత్రణను దాటి మోసం చేయడం సాధ్యమయ్యేది కాదని రాష్ట్ర కోపరేటివ్ అదికారి ఒకరు తెలిపారు. కార్మికులు సొమ్మును పూర్తి భద్రత, సాంకేతిక నైపుణ్యముతో రికార్డులు ఏర్పాటు చేస్తారని, ఎన్నికల్లో ఎవరు గెలిచినా కార్మికుల సొమ్ముకు భద్రత ఉంటుందన్నారు. కార్మికులు నిర్భయంగా ఓటు వేసే అవాకాశాలు ఉన్నట్టు ఆయన తెలిపారు.



నక్కపల్లి శివారు సారిపల్లివానిపాలెం వద్ద జరిగిన గృహసారధులు, కన్వీనర్లు సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావును ఘనంగా సత్కరించిన దృశ్యం. జనపరెడ్డి శేషారత్నం, లొడగల చంద్రరావు, యలమంచిలి తాతబాబు, గొర్ల బాబూరావు, సూరకాసుల గోవిందు, బొల్లం బాబ్జీలు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)



## కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు

ప్రభాతవార , విశాఖపట్నం



చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...

సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.




### అరుకు, లంబసింగికి తోడుగా....

ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత్యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...

ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి-అరకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.


### 3,400 మీటర్ల ఎత్తులో....



సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్ల్లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్‌గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...

అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు అర కిలోమీటర్లు దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్‌గా రూపొందించడానికి ఏపీ పర్యాటక మంత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరకు నుంచి 50 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తోంది.



## ఆదమరిస్తే అంతేసంగతులు

**- పట్టుతప్పితే పరలోకానికే - ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం**

**- ప్రైవేటు వాహానాలను నియంత్రించలేకపోతున్న అధికారులు**

ముంచగిపుట్టు, ప్రభాతవార్త



వేలకురాని బస్సులు వచ్చిన బస్సు కూడా ఏదోచోట మరమ్మతులకు గురై నిలిచిపోవటంతో పాటు తారురోడ్డు ఉన్న గ్రామాలకు రవాణా సదుపాయం లేకపోవడంతో విసిగిపోయిన ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలో బరడా, లక్ష్మీపురం, వనుగుమ్మ, పెదగూడా, కిలగాడ, సుజనకోట, సుజనపేట, దోడిపుట్టు పంచాయతీలకు పక్కాతారురోడ్లు ఉన్నాయి. ఐతే ఈ పంచాయతీలకు ఆనుకుని పదుల సంఖ్యలో గ్రామాలు ఉన్నాయి. తారురోడ్డు సదుపాయం ఉన్నా రవాణా సదుపాయం లేకపోవటంతో ఆయా గ్రామాలప్రజలు వారపుసంతనాడైనా, ఇతరసమయాల్లో మండకేంద్రానికి చేరాలంటే ప్రైవేటు వాహానాలను ఆశ్రయించకతప్పడంలేదు. ఇదేఅదునుగా చేసుకుని ప్రైవేటు వాహన దారులు అధికమొత్తంలో డబ్బులు గుంజటవమే కాకుండా పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కించి ప్రమాదాలను తెచ్చిపెడుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలో రూడకోట, కుమడ, బూసిపుట్టు ఒడిశా ప్రాంతంమైన బెజ్జింగి తదితర ప్రాంతాలకు గిరిజనులు ఎక్కువగా ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు. ఆయా ప్రాంతాలకు సరైన రోడ్డు సదుపాయం లేకపోవటంతో అర్‌టిసి బస్సులు నడపకపోవటంతో ఆది, సోమ, మంగ్ల వారాల్లో బెజ్జింగి, రూడకోట, బూసిపుట్టు వారపు సంతకు అధిక సంఖ్యలో గిరిజనులు వస్తూ ఉంటారు. వారిని గమ్యస్థానాలు చేర్చాలంటే ప్రైవేటు వాహానాలే సరన్యం ఇదే అదునుగా చేసుకునే ప్రైవేటు వాహనదారులు గతుకుల రోడ్లలో కండీషన్‌లో లేని జీపులు, వ్యాన్లు, నడపడమే కాకుండా లైసెన్సు, అనుభవం లేని మైనర్ డ్రైవర్లను ఎక్కిస్తూ ప్రమాదాలకు కారణమౌతున్నారు. ఇదిలా ఉండగా ప్రధాన రహదారుల్లో మలుపుల వద్ద ఆర్‌అండ్‌బీ అధికారులు హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతోపాటు రహదారి వెంబడి తుప్పలు తొలగించకపోవడంతో ఎదురుగా వచ్చేవాహానాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో గత్యంతరంలేని ప్రయాణికులు ప్రమాదని తెలిసినా తప్పనిపరిస్థుతుల్లో ప్రైవేటు వాహానాలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుసదుపాయం ఉన్న గ్రామాలకు బస్సు, రవాణా సదుపాయం కల్పించాలని అలాగే రహదారులను మెరుగుపరిచి ప్రమాదాల నుంచి తమను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# ఘనంగా మహదేవుని మహాశివరాత్రి జాతర



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన ఎస్ కోట శివారు కొండప్రాంతంలో ఉన్న పుణ్యగిరి, అలాగే ధర్మవరం శ్రీ సన్యాసేశ్వరస్వామి ఆలయాలు వద్ద మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆదివారం జరిగిన జాతర మహోత్సవం కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ముందుగా శనివారం రాత్రి ఆయా ఆలయాలు వద్ద జాగరణ నిమిత్తం భక్తులు బసలు ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం ఆదివారం అర్ధరాత్రి 12గంటల ప్రాంతం నుంచి పుణ్యగిరి పుట్టుదార, దారగంగమ్మ లయవద్ద భక్తులు స్నానాలు ఆచరించి తరువాత శ్రీ ఉమాకోటి లింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే ధర్మవరం శ్రీ సన్యాసేశ్వర ఆలయం వద్ద ఉన్న కోనేరులో కూడా భక్తులు స్నానమాచరించి అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈజాతర మహోత్సవం కార్యక్రమాల్లో ఆయా శివాలయాలకు విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు (అరకు) ప్రాంతాల్లో నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గత రెండేళ్ల కరోనా కారణంగా శివరాత్రి జాతర మహోత్సవాలు సక్రమంగా జరగక పోవడంతో ఈ ఏడాది జరిగిన మహాశివరాత్రి జాతర మహోత్సవ కార్యక్రమాలకు సుమారు 60 వేలకు పైగా ఆయా ఆలయాలకు భక్తులు తరలివచ్చినట్లు సమాచారం. ఇక ఆయా ఆలయాలు వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ఈఓ నాగేంద్ర, శ్రీనివాస్‌లు పక్కగా ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ వద్ద భారీ బారికేడ్లును ఏర్పాటు చేశారు. దీంతో ఎటువంటి తోపులాటలు లేకుండా భక్తులకు ప్రశాంతమైన స్వామివారి దర్శన భాగ్యం కలిగింది. అలాగే ఆలయాలు వద్ద పంచాయతీ అధికారులు ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం మంచినీరు, తాత్కాలిక మరుగు దొడ్లు ఏర్పాటు చేశారు. పారిశుధ్య పనుల్లో ఎటువంటి లోపాలు లేకుండా సిబ్బందితో పక్కాగా ఏర్పాట్లు చేశారు. ఆలయాలు వద్ద విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఎస్ కోట ఏపిడీసిఎల్ ఏఈ రవి పర్యవేక్షణలో సిబ్బందితో తగు ఏర్పాట్లు చేశారు. ఇక భక్తుల సౌకర్యార్థం ఆయా ఆలయ ప్రాంతాలకు చేరుకునేందుకు ఎస్.కోట ఆర్టీసీ డిపో నుంచి డిపో మేనేజర్ రమేష్ పర్యవేక్షణలో ప్రతీ అయిదు నిమషాలుకు బస్సులను ఏర్పాటు చేశారు.

**భారీ పోలీసు బందోబస్తు:**

మహాశివరాత్రి జాతరను దృష్టిలో పెట్టుకుని పుణ్యగిరి, ధర్మవరం సన్యాసేశ్వరస్వామి ఆలయాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే వాహనాల ట్రాఫిక్ నియంత్రణకు ఎస్ కోట దేవిబొమ్మ జంక్షన్ వద్ద డీఎస్పీ శ్రీనువాసరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్, దిశ డీఎస్పీల పర్యవేక్షణలో ఎస్ కోట సర్కిల్ సీఐ సింహాద్రినాయుడు, ఎస్ఐలు తారకేశ్వరరావు, లోవరాజులుతో పాటు సుమారు 200పైగా భారీ పోలీసు బందొబస్తును ఏర్పాటు చేశారు. దీంతో ఎటువంటి అవాంతరాలు లేకుండా జాతర మహోత్సవం కార్యక్రమాలు ప్రశాంతంగా సాగింది. అలాగే ఆలయాలు వద్ద అక్రమ మద్యం అమ్మకాలుపై ఎస్ కోట ఎస్ఈబి సీఐ ధర్మారావు ఆధ్వర్యంలో గట్టి నిఘాతో పాటు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. దీంతో ఎలాంటి మద్యం అమ్మకాలు జరగలేదు. ఇక ఎస్ కోట అగ్నిమాపక కేంద్రం(ఫైర్ సర్వీస్)ఆధ్వర్యంలో అధికారులు ఆలయాలు వద్ద ఎలాంటి అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా ఫైర్ వాహనాలును ఏర్పాటు చేశారు. ఇక ఆలయాలు వద్దకు చేరుకున్న భక్తులకు వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

**స్వామివారిని దర్శించుకున్న ప్రజా ప్రతినిధులు :**

పుణ్యగిరి శ్రీ ఉమాకోటిలింగేశ్వరస్వామిని ఆదివారం ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు దర్శించుకున్నారు. ఈసందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అయితే ఆలయంకు చేరుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పుణ్యగిరి దేవాస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, ఎస్ కోట ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ఎంపీపీలు ఇందుకూరి సుధారాజు, పినిశెట్టి వెంకటరమణ, ఎస్.కోట సర్పంచ్ సంతోషి కుమారి, అధికారులు తహాశీల్దార్ శ్రీనువాసరావు తదితరులు కూడా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ కూడా ఉమాకోటిలింగేశ్వర స్వామిని దర్శించుకుని అనంతరం యువనేత గొంపక్రిష్ణ ఆధ్వర్యంలో పుణ్యగిరి ఆలయం ప్రాంతంలో భక్తులకు పులిహోర, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఇంకా ఆలయాలు వద్ద పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మంచినీరు, పులిహోర, మజ్జిగ, భోజనాల ఏర్పాట్లను కూడా చేశారు. మొత్తం మీద మహాశివరాత్రి సందర్భంగా జాతర మహోత్సవం కార్యక్రమాలు పుణ్యగిరి, సన్యాసేశ్వరస్వామి ఆలయాలు వద్ద అత్యంత ఘనంగా జరిగాయి.



పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
సోమవారం, 20 ఫిబ్రవరి 2023

## తారకరత్న మరణం జీర్ణించుకోలేకపోతున్నాం




**విజయనగరం, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త) :**

తారకరత్న మరణం నందమూరి అభిమానులు, పార్టీ శ్రేణుల హృదయాల్లో విషాదాన్ని నింపిందని కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, నియోజకవర్గ నాయకులు, నందమూరి అభిమానులు విచారణ వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం పార్టీ కార్యాలయంలో తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సినీ రాజకీయాల్లో బంగారు భవిష్యత్తు ఉన్న తారకరత్న అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. అనతికాల జీవితంలో అందరి హృదయాలలో స్థానం సంపాదించుకున్న తారకరత్న మరణం నమ్మశక్యంగా లేదన్నారు. 23 రోజులపాటు తారకరత్న మృత్యువుతో పోరాడినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## అగ్రికల్చరల్ ఎంబిఎలో సిరి చందనకు బంగారు పతకం

**– కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**



**గరివిడి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

గరివిడికి చెందిన ఉప్పు సిరి చందన అగ్రికల్చర్ ఎంబిఎలో కళా శాల టాపర్‌గా నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. విద్యలో మొదటిగా నిలిచి సిరి చందన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని స్వీకరించింది. చౌదరి చరణ్‌సింగ్ అగ్రికల్చర్ యూనివర్శిటీలో అగ్రికల్చర్ ఎంబిఎ చదివిన సిరిచందన కళాశాలలో అత్యధిక మార్కులతో ప్రధము రాలుగా నిలిచింది. ఆదివారం జైపూర్ యూనివర్శిటీలో జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి తోమర్, రాజస్థాన్ వ్యవసాయశాఖ మంత్రి లాల్ చంద్ కటారియా, జైపూర్ ఎంపీ, ఒలింపియన్ రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ తదితరుల సమక్షంలో సిరిచందన బంగారు పతకాన్ని స్వీక రించి గరివిడి ఖ్యాతిని, కన్న వారి కలలను సాకారం చేసింది. ఆచార్య ఎన్‌జి రంగా యూని వర్శిటీలో అగ్రికల్చర్ బిఎస్‌సి పూర్తిచేసిన సిరిచందన ఎన్ఐఎం జైపూర్‌లో ఎంబిఎ అత్యధిక మార్కులతో ఉత్తీర్ణురాలై కళాశాల టాపర్‌గా నిలిచింది. చదువుతో పాటు మాట, పాట, వ్యాఖ్యా నంలోనూ తన ప్రతిభ చాటుకునే సిరిచందన కేంద్ర మంత్రి ద్వారా అవార్డు పొందడం అభినంద నీయం. గరివిడి కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన విద్యా కుసుమం సిరిచందన ప్రతిభకకు మేధావులు, విద్యాధికులు ప్రశంసలు అందిస్తున్నారు. సిరిచందన తండ్రి ఉప్పు శ్రీనివాసరావు వ్యాఖ్యాతగా సహాయ్ సంస్థ అధ్యక్షులుగా, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తల్లి పార్వతి ఉపాధ్యాయినిగా పనిచేస్తూ ఇటీవల కన్నుమూశారు. సిరిచందన బంగారు పతకం సాధించడం పట్ల జెడ్‌పిటిసి వాకాడ శ్రీను, ఎస్ఎంఎస్ అధినేత వాకాడ గోపి, సహాయ్ ప్రతినిధులు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి




**విజయనగరం, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త) :**

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విజయ నగరంలో ఆదివారం శోభాయాత్ర నిర్వ హించతారు. హిందూ ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి జరిగింది. ఛత్ర పతి శివాజీ చూపించిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని పలువురు వక్తలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## పెద్దవలసలో అన్న సమారాధన



**పాచిపెంట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

మండలంలో మారుమూల గిరిజన గ్రామమైనప్పటికీ పెద్దవలసలో వెలసిన మల్లికార్జున ఆలయానికి భక్తులు మహా శివరాత్రి సందర్భంగా శనివారం రాత్రి జాగరణ చేసి స్వామివారిని దర్శించు కుని తీర్థ ప్రసాదం కోసం భక్తులు బారులు తీశారు. గ్రామస్తులు ఆలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం గ్రామస్తులు ఏర్పాటు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు మహిళలు హాజరయ్యారు.

## భారీ వాహనం ఆగిపోవటంతో ట్రాఫిక్‌కు అంతరాయం



**కురుపాం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

తోటపల్లి కురుపాం రోడ్డు అభివృద్ధిలో భాగంగా కల్వర్టు వేసే నిమిత్తం డైవర్స్ రోడ్ లో భారీ వాహనం ఆదివారం దిగి పోవటం తో ట్రాఫిక్ కు అంతరరాయం ఏర్పడింది. ఆదివారం ఉదయం కురుపాం సమీపంలో పుతికవలస వద్ద కల్వర్ట్ వేసే నిమిత్తం ప్రధాన రహదారి సమీపంలో డైవర్స్ రోడ్డు మట్టితో వేశారు. దీనిపై పార్వతీపురం నుంచి గుమ్మలక్ష్మీపురం కురుపాం వైపు వెళ్లే వాహనాలు తిరుగుతాయి. అయితే 14 చక్రాల భారీ వాహనం ఇనుప చువ్వలతో కురుపాం వైపు రావటంతో డైవర్స్ రోడ్డు మధ్యలో కూరుకుపోయి ఆగిపోయింది. దీంతో వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో కురుపాం వైపు వచ్చే వాహనాలను కురుపాం నుంచి పార్వతీపురం వెళ్లే వాహనాలను కురుపాం నుంచి చిన్నమేరంగి మీదుగా తరలించారు. ఆదివారం సాయంత్రం వరకు తీయకపోవటం తో కురుపాం వచ్చే వాహనాలు పెద్ద మేరంగి, చిన్నమేరంగి మీదుగా కురుపాం వస్తున్నాయి.

## ఎమ్మెల్సీగా మాధవన్‌ను గెలిపించండి




**గజపతినగరం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

ప్రస్తుత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మాధవన్‌ను మరోసారి గెలిపించాలని నియోజకవర్గ బిజెపి కన్వీనర్ దేవర ఈశ్వరరావు కోరారు. ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, తమ పార్టీ బలపరిచిన ప్రస్తుత ఎమ్మెల్సీ విద్యావంతులైన గ్రాడ్యుయేట్స్ గతంలో వలె విజ్ఞతతో ఓటు వేయాలని అన్నారు. విద్యావంతులు, సౌమ్యుడు అయిన మాధవన్ గెలిపించి శాసనమండలికి పంపించాలన్నారు. మాధవన్‌కు మరో అవకాశం కల్పించాలని కోరారు. నియోజకవర్గ పట్టభద్ర ఓటర్లు మొదటి ప్రాధాన్యత ఓటు మాధవన్ కు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యువత సభ్యులు ఎస్సీ ఎస్టీ మోర్చా కార్యదర్శి గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించిన శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్



**విజయనగరం, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త) :**

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం క్లబ్ ఎలక్ట్ ప్రెసిడెంట్ చెల్లూరు శ్రీనివాసరావు (సి.హెచ్. రమణ) శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా క్లబ్ సభ్యులంతా అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ నడక మైదానంలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని అంతా పోగుచేసి మంటపెట్టి తగలిపెట్టారు. ఈ సందర్భంగా క్లబ్ ఎలెక్ట్ అధ్యక్షుడు సి.హెచ్.రమణ మాట్లాడుతూ మనమంతా ఆరోగ్యంగా ఉండాలంటే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందుకే శ్రమదాన కార్యక్రమం నిర్వహించామని, అలాగే అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే నడవాలని, ముందుముందు మరెన్నో సేవా కార్యక్రమాలతో ముందకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు, క్లబ్ సీనియర్ సభ్యులు జి.గోవిందరావు, వల్లూరి శ్రీనివాసరావు, తాడ్డి ఆదినారాయణ, యాగాటి నలమరాజు, ఆర్.సి.హెచ్. అప్పలనాయుడు, పెనుమత్స అప్పలరాజు, జె.వి.ఎస్.ప్రసాద్, బి.ఎస్.ఎన్.ఎల్.ప్రసాద్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## అండర్-14 బాలికలు ఖోఖో రాష్ట్ర విజేత విజయనగరం



**విజయనగరం, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త) :**

విశాఖపట్నం జిల్లా భీమిలిలో సెయింట్ ఆన్స్ స్కూల్లో 17, 18, 19 తేదీల్లో జరిగిన అండర్-14 రాష్ట్ర ఖోఖోతె విజయనగరం జిల్లా బాలికలు జట్టు రాష్ట్ర విజేతగా నిలిచింది. చిత్తూరు జట్టుపై ఫైనల్ మ్యాచ్ ఆడిన బాలికలు జట్టు 119 స్కోర్‌తో విజయం సాధించింది. అదేవిధంగా ఫైనల్లోకి వెళ్లిన బాలురు జట్టు విశాఖపట్నం జట్టు చేతిలో 6.5 తేడాతో ఒక్క పాయింట్ తేడాతో ఓటమి చెంది రెండో స్థానం సాధించింది. రాష్ట్ర విజేత, రన్నర్ జట్లుగా జిల్లా బాల, బాలికలు జట్లు నిలిచేందుకు కృషి చేసిన క్రీడాకారులకు, కోచ్, మేనేజర్‌లు కె.గోపాల్, బి.మల్లికార్జున్, బి.శ్రీనివాసరావు, ఎం.సీతమ్మలకు జిల్లా విద్యాశాఖ అధికారి బి.లింగేశ్వరరెడ్డి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎల్.వి.రమణ, ఖోఖో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చింత సత్యన్నారాయణలు అభినందించారు.

## తారకరత్న ఇక లేరు అంటే నమ్మలేకపోతున్నాం

**– టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సంధ్యారాణి**



**సాలూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

నందమూరి.తారకరత్న ఆరోగ్యంతో తిరిగోస్తారని ఇన్నాళ్ళూ ఎదురు చూశామని, కాని దేవుడు తన వద్దకు తీసుకుని వెళ్ళిపోయాడన్న నిజాన్ని నమ్మలేకపోతున్నమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పొలిట్ బ్యూరో సభ్యులు జి.సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం ఆమె తారకరత్నకు సంతాపం తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. అందులోని వివరాలు ఆమె మాటల్లో తారకరత్న మృతి చెందడం తెలుగుదేశంపార్టీకి అలాగే తెలుగు సినీ రంగానికి తీరని లోటని స్పష్టం చేశారు. అతనికి స్వర్గప్రాప్తికలగా లని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నివాళులు అర్పిస్తున్నారన్నారు. 2013 సాలూరు మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో తారకరత్న సాలూరు ఎన్నికల ప్రచారంలో పాల్గొని యువతతో మమేకమై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలలో ఉత్తేజం, నూతన ఉత్సాహాన్ని నింపారని గత స్మృతులు గుర్తు చేసుకున్నారు.

## శివరాత్రి పోస్టర్లపై బీజేపీది అనవసర రాద్ధాంతం : మంత్రి బొత్స



**విజయనగరం, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త) :**

శివరాత్రి శుభాకాంక్షలు చెబుతూ ఏపీ సీఎం వై.ఎస్.జగన్ చేసిన ట్వీట్‌పై దుమారం రేగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కౌంటరిచ్చారు. జగన్ చేసిన ట్వీట్‌లో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. తాము కూడా హిందువులమేనని.. అన్నార్తుల ఆకలి తీర్చడం అన్న మాటలో తప్పేముందని బొత్స నిలదీశారు. బీజేపీ వక్రభాష్యం ఆపాలని.. ఏరకంగా హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయో చెప్పాలని మంత్రి చురకలంటించారు. బీజేపీ వాళ్లే ఆలయాలు కూల్చుకుని, బీజేపీ వాళ్లే నిరసనలు చేస్తారని హాట్ కామెంట్స్ చేశారు. అలాంటి ఆలోచనలు తమకు లేవంటూనే.. తమ పార్టీ ఆదేశాల ప్రకారమే తాము నడుచుకుంటామని బొత్స చెప్పడం చర్చనీయాంశమైంది. సీఎం జగన్ చేసిన ట్వీట్‌పై బీజేపీ నేతలు వక్రభాష్యం ఆపాలని.. బీజేపీ వాళ్లలా దొంగ జపాలు, డబుల్ గేమ్‌లు తమకు తెలియదని మంత్రి బొత్స అన్నారు. బీజేపీకి రాష్ట్రంలో అవకాశాలు లేవని, బీజేపీ నేతలే పరస్పర విమర్శలు చేసుకుంటున్నారన్నారు. ఏదో రాజకీయ లబ్ధి పొందాలనే వారి ఆలోచన అంటూ మంత్రి బొత్స దుయ్యబట్టారు.

## వైభవంగా సహస్ర జ్యోతిర్లింగార్చన



**గరివిడి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో మహాశివరాత్రి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. మహాశివునికి అభిషేకాలు భక్తి ప్రప త్తులతో నిర్వహించిన భక్తులు భోళా శంకరుని ఆశీస్సులు పొందారు. కాగా రాత్రి సహస్ర జ్యోతిర్లింగార్చన చేసి దేవ దేవునిపై తమ భక్తి ప్రపత్తులను ప్రదర్శించుకున్నారు. ఆలయ అర్చకులు జాడ కన్నబాబు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షులు వి.వి.ఎస్.ఎస్.ఎన్.గుప్తా, గరివిడి ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు ఎస్. వెంకటరాజు జె.సత్యరావు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శివ పూజలు నిర్వహించారు. శివనామ స్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు, భక్తితత్వంతో పునీతులయ్యారు.

## ఎన్.ఎస్.యు.ఆధ్వర్యంలో పదో తరగతి మోడల్ టెస్ట్



**కొత్తవలస, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

భారత జాతీయ విద్యార్థి సంఘం (ఎస్.ఎస్.యు.ఐ) ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఆదివారం ఎస్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి సన్యాసి పాత్రుడు ఆధ్వర్యంలో వాగ్దేవి విద్యా సంస్థల్లో నిర్వహించారు. ఈ పరీక్షకు 452 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు ముఖ్య అతిథిగా కొత్తవలస వాగ్దేవి విద్యా సంస్థల అధినేత కోటిన మహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గ్రహించాలని పదో తరగతిలో మంచి మార్కులు పొందాలని పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులు సగం ఫీజు తీసుకుని చదివిస్తానని హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఈ కుమార్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఉత్సాహంగా ఉంటే అంత ఎక్కువగా చదువగలుతారని ఏ రోజు చెప్పింది ఆ రోజే పూర్తి చేయాలని రేపు అనే మాట ఈ రోజు ఉండకూడదని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాత్రుడు మాట్లాడుతూ పదోతరగతి చదువుతున్న విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతూ చదువుకున్న స్కూల్ కాకుండా మొట్టమొదటిసారిగా వేరే స్కూల్‌కు వెళిళ పరీక్ష రాయాలనే ఆలోచనతో ఎక్కువగా ఆందోళనతో సతమతమవుతూ ఉంటారని వారిలో ఉండే భయాందోళన పొగొట్టడం కోసమే పరీక్ష నిర్వహించినట్లు తెలియజేశారు. అధ్యాపకులు శ్రీధర్ బాబ్జి, కనకారావు, కనకనాయుడు, సంతోష్, వరహాలు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి నాయిబ్రాహ్మణులు పాలాభిషేకం



**వీరఘట్టం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

నాయిబ్రాహ్మణుల జిల్లా కార్యదర్శి తొత్తరపుడి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రం వీరఘట్టం లో సిఎం వైఎస్‌జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ఎపిలోని దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో ఉన్న 610 దేవస్థానాల్లోని పాలక మండలి కమిటీలలో నాయిబ్రాహ్మణులను కమిటీ సభ్యునిగా నియమించాలని సిఎం నిర్ణయించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. నాయిబ్రాహ్మణలకు ఇంతటి గుర్తింపు నిచ్చిన సిఎంకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటరమణ, బెనర్జీ, దుర్గాప్రసాద్, గిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన రామతీర్థం శివరాత్రి జాతర



## – ఇంటిముఖం పట్టిన భక్తులు
## – పోలీసుల సేవలపై సంతృప్తి

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానం వద్ద గత రెండు రోజుల పాటు జరిగిన మహా శివరాత్రి జాతర వైభవంగా జరిగి ఆదివారం ముగిసింది. శనివారం రాత్రంతా జాగరణచేసిన భక్తులు ఆదివారం ఉదయం నుంచి పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం సీతారాములను,ఉమా సదాశివస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. జాతరలో రెండో ఆదివారం కూడా భక్తులు వేలాదిగా తరలి రావడంతో రామతీర్థం దేవస్థానం ఆవరణతో పాటు గ్రామ పరిసరాలు, బోడికొండ తదితర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. వచ్చే, పోయే భక్తులతో రామతీర్థం నుంచి సీతారామునిపేట, గొర్లెపేట వరకు భక్తుల తాకిడి కనిపించింది. అలాగే అటు దేవుని నెలివాడ వరకు భక్తులతో నిండిపోయింది. గత మూడు సంవత్సరాలు పాటు కరోనా ప్రభావంతో అంతంత మాత్రంగానే జరిగింది . కరోనా తీవ్రత తగ్గుముఖం పట్టడంతో గత పదేళ్ల కాలంలో రాని భక్తులు ఈ ఏడాది వచ్చారని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతర ప్రశాంతంగా ముగియడంతో అటు దేవాదాయ శాఖ అధికారులతో పాటు ఇటు పోలీసు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

**పోలీసుల సేవలు భేష్ :**
జాతర విజయవంతం కావడంలో పోలీసుల పాత్ర కీలక మని చెప్పవచ్చు. డిఎస్‌పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో భోగా పురం సిఐ కెకెవి విజయానాద్ , నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణ రావు ఆధ్వర్యంలో మరో ఐదుగురు సిఐలు ఎస్ఐలు, సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘ టనలు జరుగుకుండా జాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రధా నంగా గత జాతర అనుభవాలను దృష్టిలో పెట్టుకుని జాతరను పగడ్బందీగా నిర్వహించారని చెప్పవచ్చు. జాతరను దేవాదాయ ప్రత్యేక అధికారి బిహెచ్ఎస్ఎన్ కిషోర్‌కుమార్ పర్యవేక్షణలో దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు దగ్గరుండి ఏర్పాట్లును సమీక్షించారు. పోలీసుల సేవలకు తోడు రెవెన్యూ, పంచాయితీ రాజ్, ఫైర్ సర్వీస్ శాఖల సిబ్బంది, సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా సంరక్షణా కార్యదర్శులు, పలు కళాశాలల ఎన్ఎస్ఎస్ , ఎన్‌సిసి విద్యార్ధులు సేవలు అందించారు.





**స్వచ్ఛంద సంస్థల సేవలు :**
జాతరలో భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సేవలు అందించారు. నెల్లిమర్ల అండర్ వే వంతెన సమీపంలో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన కేంద్రంలో భక్తులకు పులిహోర పొట్లాలను పంపిణీ చేశారు.ఈ కేంద్రం వద్ద టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ పంపిణీ ప్రారంభిం చగా, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ బయిరెడ్డి నాగేశ్వరరావు, రెడ్డి వేణు పాల్గొన్నారు. అలాగే దేవస్థానం వెనుక ఉన్న ఖాళీ స్థలంలో గుర్ల మండల ఆర్యవైశ్య ప్రతినిధులు భక్తులకు ఉచిత అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కొత్తపేట పాఠశాల వద్ద కూడా ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జరజాపుపేటలోని అన్నపూర్ణ సమేత జ్ఞాన లింగేశ్వర ఆలయ కమిటి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆదివారం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

**కిక్కిరిసిన క్యూలైన్‌లు :**
జాతర రెండో రోజు సీతారాములను, ఉమాసదాశివ స్వామిని దర్శించుకున్న వచ్చినభక్తులతో క్యూలైన్‌లు కిక్కిరి సాయి. సర్వదర్శనంతో పాటు ప్రత్యేక క్యూలైన్‌లు కూడా ఏర్పాటు చేశారు. ఆదివారం ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాముల నాయుడు ఆలయానికి వచ్చి దైవ దర్శనం చేసుకున్నారు. అర్చకులనుంచి ఆశీర్వచనం అందుకున్నారు. అలాగే డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసి




నాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్‌డైరెక్టర్ రేగాన శ్రీనివాస రావు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, ఆర్అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు తదితరులు దైవదర్శనం చేసుకున్నారు.

# ఘనంగా పైడితల్లమ్మ వారి సంబరాలు

**వంగర, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**
మద్దువలస గ్రామంలో వెలిసిన పైడితల్లి అమ్మవారి పేరంటాల సంబ రాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్నటువంటి యాదవ కులస్తులు అందరూ అంగరంగ వైభ వంగా జరిపారు. యాదవుల కులదైవ మైన పైడితల్లి అమ్మవారి సంబరాలు మద్దువలస గ్రామస్తులు శని, ఆదివారం రెండు రోజులు వైభవంగా జరిపించారు. పైడితల్లి అమ్మవారిని భక్తులు కొలిస్తే కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఈ అమ్మవారిని కొలిచే వారికి ఎటువంటి కష్టనష్టాల్లోనైనా అమ్మవారి తోడ్పడుతారని భక్తుల విశ్వాసం. ఈ సంబరాల అనంతరం అమ్మవారి గుడి ప్రాంగణంలో బారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సంగమేశ్వరుని వద్ద తగ్గని భక్తుల తాకిడి



**వంగర, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**
పవిత్ర పుణ్యక్షేత్రం సంగమేశ్వర ఆలయానికి ఆదివారం నాడు భక్తులు తాకిడి తగ్గలేదు. వేకువజామున 2 గంటల నుండి సంగమేశ్వరుని భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. ఇటు గుడి వద్దను, అటు త్రివేణి సంగమం వద్దను ఎక్కడ చూసినా భక్తుల సందడి విపరీతంగా పెరిగింది. భక్తుల తాకిడితో సంగమేశ్వ ఆలయం లోపల బయట,చుట్టుపక్కల ఎటువైపు,ఎక్కడ చూసినా భక్తుల తాకిడి రెట్టింపు అయింది. భక్తులు ఆలయం లోపలకు వెళ్లే క్యూలో గంటలకొలదీ నిలబడి, వేచిచూడకతప్పటం లేదు.నాగావళి, సువర్ణముఖీ,వేఘావతి, నదులు సంగమేశ్వరునికి సమీపాన ఈ మూడు నదులు కలిసే ముద్దుసంగన్న (త్రివేణి) సంగమం వద్దను భక్తులు స్నానాలు ఆచరించి, అనంతరం భక్తులందరూ ఆ పరమాత్మడు మహాశివుని శ్రద్ధలతో దర్శించుకోవడం కనిపించింది. అనంతరం దేవాలయం వద్ద ఉన్నటువంటి పెద్ద మర్రిచెట్టు కింద అన్నసమారాధన కార్యక్రమంలో అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.

# మార్కండేయ ఆలయం వద్ద పోటెత్తిన భక్తులు



**సంతకవిటి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**
మండలంలో వాల్తేరు గ్రామ సమీపంలో గల నాగావళి నది చెంతన వెలసివున్న అతి పురాతన ఆలయం మార్కండేయ స్వామి ఆలయం వద్ద భక్తులు ఆదివారం పోటెత్తారు. మహా శివరాత్రి పర్వదినమైన మరుసటి రోజున ఈ ఆలయాన్ని సందర్శించి పూజలు జరుపుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. నిన్న మహాశివరాత్రి కావడంతో ఆదివారం సంతకవిటి పొందూరు, ఆముదాలవలస, బుజ్జి శిఖరం, రేగిడి తదితర మండలాల నుంచి వేలాదిమంది భక్తులు ఈ ఆలయానికి తరలివచ్చారు. మార్కండేయస్వామి దర్శనానంతరం అక్కడే వంటలు జరుపుకుని భోజనాలు స్వీకరించి మొక్కులు చెల్లించారు.

# విశాఖ ఉక్కుకు బలమైన నాయకత్వం కావాలి – కోరెడ్ల




**బొబ్బిలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**
విశాఖ ఉక్కుఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలంటే ఉత్తరాంధ్రలో బలమైన నాయకత్వం కావాలని పిడిఎస్ ఎమ్మెల్సీ అభ్యర్ధి కోరెడ్ల రమాప్రభ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లా డుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీ చేస్తున్నానన్నారు. 250 సంఘాలు మద్దత్తుగా ఉన్నాయన్నారు. మాకు గెలవగా వచ్చే, జీతం కూడా ఈ సంఘాలకు ఖర్చులు అంద జేస్తామన్నారు. డబ్బుకోసం మేము పోటీ చేయలేదన్నారు. ఇంతవరకు ఎమ్మెల్సీగా ఒక్క మహిళా పోటీచేయలేదన్నారు. అందుకే చట్టసభలలో బలమై వ్యక్తి, వెనుక బాటు తనంను తెలియజేసి మన హక్కులు సాధనకు మీ అందరి సహాకారంతో చేయగలనన్న పూర్తిగా నమ్మకం ఉందన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ ఓట్లు నమోదులో అనేక మ్యాజిక్‌లు చేస్తోందని దానికి తక్షణమే ఎదుర్కోనడంతో ఒక ఉద్యోగిని మాతృ సంస్థకు అప్పజెప్పారని గుర్తు చేశారు. 50వేల ఉపాధ్యాయ పోస్టులు ఉన్నా భర్తీ చేయలేదని అన్నారు. ఉత్తరాంధ్రలో ఆనేక చారిత్రక కట్టడాలను ప్రభుత్వం తొలగించి వాటి అక్రమార్కులకు అప్పజెబుతోందన్నారు. వీటిపై మన గళం వినిపిస్తానన్నారు. విభజన చట్టంలో 8వేల కోట్లు అందజేయవలసి ఉన్నా ఇప్పటికే 4కోట్లు అందజేయడంతో అభివృద్ధి ఎలాసాధ్యపడుతుందని అన్నారు. దీనిపై మా అజెండా పొందుపరిచామన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, బ్యాంకింగు రంగాలతోపాటు కార్మికులు, ఉపాధ్యాయులు గెలుపునకు మద్దతు ఇస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కె.విజయ గౌరీ, పి.సత్యనారాయణ వై.స్వామినాయుడు, జి.శ్రీరాములు, శశిభూషణరావు, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారకరత్న మరణం తీరని లోటు

## – టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**
ప్రముఖ సినీనటుడు, నందమూరి వంశస్థుడు నందమూరి తారకరత్న అకాల మరణం కుటుంబానికి, సినీ రంగానికి, అభిమానులకు తీరని లోటు అని టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. తారకరత్న మరణ నేపథ్యంలో ఆదివారం నెల్లిమర్లలో పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ తారక రత్న చిత్రపటానికి బంగార్రాజుతో పాటు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన ఆత్మకు శాంతికలగాలని రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం బంగార్రాజు మాట్లాడుతూ తక్కువ వయసులోనే తారకరత్న ఈ ప్రపంచాన్ని వీడడం బాధాకరమని అన్నారు. నందమూరి కుటుంబానికి తీవ్ర మనస్థాపాన్ని ఆవేదనను మిగిల్చిందని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబీకులకు భగవంతుడు మనో ధైర్యం కలుగజేయాలని బంగార్రాజు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ కార్యదర్శి లెంక అప్పలనాయుడు , భోగాపురంక్లస్టర ఇన్‌చార్జ్ పిడుగు తోటరావు, కనిమెల్ల మాజీ ఎంపిటిసి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర ఆలయం వద్ద అన్నదానం

**వంగర,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**
మండలంలోని సంగాంలో గల సంగమేశ్వర ఆలయం వద్ద పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం నీలానగరం గ్రామానికి చెందిన వావిలపల్లి బాబు పురుషోత్తమరావు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏటా మహాశివరాత్రిని పురస్కరించుకుని ఈ ఆలయం వద్ద వారం రోజులు పాటు జాతర జరుగుతుంది. ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు ఆకలితో వెల్ల కూడదనే ఉద్దేశంతో ఈనెల 18 నుంచి జరుగుతున్న జాతరలో పురుషోత్తమరావు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది యాత్రికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 24 వరకు కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.

# మనోభావాలను దెబ్బతీసేలా సీఎం శుభాకాంక్షలు



**విజయనగరం, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త) :**
ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలిపిన శివరాత్రి శుభాకాంక్షలు సనాతన ధర్మాన్ని, హిందువుల మనో భావాలను కించపరుస్తున్నట్లు ఉందని భాజపా ఏపీ స్వచ్ఛ భారత్ కోకన్వీనర్ కుసుమంచి సుబ్బా రావు ఖండించారు. మహా శివరాత్రి నాడు వైసీపీ విడుదల చేసిన పోస్టర్ హిందువుల ఆరాధ్య దేవత లను కించపరిచేదిగా ఉందన్నారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి కార్యాలయంలో నిరసన చేపట్టారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎస్ఐ ఉద్యోగ నియామకాల ప్రాథమిక వ్రాత పరీక్ష






**విజయనగరం క్రైం, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త) :**
ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎ.పి.ఎస్.ఎల్.పి.ఆర్.బి.) ఆధ్వర్యంలో ఎస్ఐ ఉద్యోగ నియామకాలకు 10 పరీక్షా కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన ప్రాథమిక వ్రాత పరీక్ష పట్టిష్టమైన భద్రతతో ప్రశాంతంగా ముగిసాయి. జిల్లా ఎస్పీ ఎం.దీపిక పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించారు. అభ్యర్ధుల సౌకర్యార్ధం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు.జంక్షన్ వద్ద రెండు బస్సులను ఏర్పాటు చేసి, సుదూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్ధులను ఉచితంగా జె.ఎన్.టి.యు.పరీక్షా కేంద్రానికి పంపించారు. ఈ ఉచిత బస్సు సర్వీసును జిల్లా ఎస్పీ ఎం.దీపిక జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం, జె.ఎన్.టి.యు. పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఎం.దీపిక సందర్శించి, అభ్యర్ధుల హాల్ టిక్కెట్స్, గుర్తింపు కార్డులను పరిశీలించిన పిమ్మట పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. అభ్యర్ధులు తీసుకొని వచ్చిన మొబైల్ ఫోన్లు, మనీ పర్సులు, ఎలక్ట్రానిక్ వాచీలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమించలేదు. ఇందుకు ప్రత్యేకంగా పరీక్షా కేంద్రాల వద్ద కౌంటర్లును ఏర్పాటు చేసి, సెక్యూరిటీ సిబ్బంది సహకారంతో భద్రతపర్చే విధంగా చర్యలు చేపట్టారు. వ్రాత పరీక్ష పేపరు-1 ఉదయం 10 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 1 గంటకు ముగియగా, పేపరు-2 మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 5.30 గంటలకు ముగిసింది. జె.ఎన్.టి.యు., సీతం, ఎ.జి.ఎల్., మహారాజా అటానమస్, భాష్యం, శ్రీ చైతన్య, ఎం.వి.జి.ఆర్., లెండీ కళాశాలలను జిల్లా ఎస్పీ ఎం.దీపిక సందర్శించి, భద్రత ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించి, సంబంధిత పోలీసు అధికారులకు ఎప్పటికప్పుడు భద్రతాపరమైన పలు సూచనలు చేసారు. జిల్లాలో 10 పరీక్షా కేంద్రాల్లో 8,458 మంది అభ్యర్ధులు ప్రాథమిక వ్రాత పరీక్షకు హాజరు కావల్సి ఉండగా పేపరు-1కు 7,744 మంది, పేపరు-2కు 7,741 మంది అభ్యర్ధులు హాజరయ్యారని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. పట్టణంలోని బస్టాండులు, రైల్వే స్టేషనుల వద్ద ప్రత్యేకంగా పోలీసు సిబ్బందితో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసి, అభ్యర్ధులు పరీక్షా కేంద్రాలకు వెళ్ళేందుకు మార్గ నిర్దేశం చేసారు. వ్రాత పరీక్షలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షా కేంద్రాలను రూట్లుగా విభజించి, ఒక్కొక్క రూటును పర్యవేక్షించేందుకు డిఎస్పీ, సిఐ స్థాయి అధికారులను జిల్లా ఎస్పీ బాధ్యులుగా ప్రత్యేకంగా నియ మించారు. అంతేకాకుండా, పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించేందుకు మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను నియమించామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఈ వ్రాత పరీక్ష నిర్వహణలో విజయనగరం డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, దిశ మహిళా పిఎస్ డిఎస్పీ ఎం.వెంకటేశ్వర్లు, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఎస్బీ సిఐలు జి.రాంబాబు, బి.వెంకటరావు, సిఐ సి.హెచ్.లక్ష్మణరావు, ఎస్.కాంతారావు, విజయనాధ్, టి.వి.తిరుపతిరావు, ఎం.వి.గణేష్, పి.పైడపు నాయుడు, బి.వి.జి.ప్రసాదరావు, బి.వి.జె.రాజు, ఎం.బుచ్చిరాజు, బి.వి.వెంకటేశ్వర రావు, ఎం.కృష్ణమూర్తి, డి.నవీన్ కుమార్, సి.హెచ్.స్వామినాయుడు, బి.భాస్కరరావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొని, పరీక్షా కేంద్రాల వద్ద భద్రతను పర్యవేక్షించారు. లెండీ, జె.ఎన్.టి.యు. పరీక్షా కేంద్రాలను పరిశీలించిన విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎ.పి.ఎస్.ఎల్.పి.ఆర్.బి.) ఆధ్వర్యంలో ఎస్ఐ ఉద్యోగనియామకాలకు నిర్వహించిన ప్రాథమిక వ్రాత పరీక్ష కేంద్రాలైన జె.ఎన్.టి.యు., లెండీ ఇంజనీరింగు కళాశాలలను విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ సందర్శించి, పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లును పరిశీలించారు. జిల్లాలో ప్రాథమిక పరీక్ష నిర్వహించే 10 పరీక్షా కేంద్రాల వద్ద జిల్లా పోలీసుశాఖ ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లును జిల్లా ఎస్పీ ఎం.దీపిక విశాఖపట్నం రేంజ్ డిఐజి హరికృష్ణకు వివరించారు. భద్రతా ఏర్పాట్లును పరిశీలించిన డిఐజి హరికృష్ణ సంబంధిత పోలీసు అధికారులకు పలు భద్రతాపరమైన సూచనలు చేసారు. విశాఖపట్నం రేంజ్ డిఐజి వెంట జిల్లా ఎస్పీ ఎం.దీపిక, డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, పలువురు సిఐలు, ఇతర పోలీసు అధికారులు వున్నారు.

# అతివైభవంగా పార్వతీపరమేశ్వరుల కళ్యాణం



**వంగర, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త) :**
సంగమేశ్వర ఆలయం వద్ద ఆదివారం పార్వతీపరమేశ్వర కళ్యాణం వైభోగంగా జరిగింది. సంగాం ఆలయ చైర్మెన్ బి.ఆనందరావు, ఆలయ ప్రధాన అర్చకులు ఎస్.గణపతి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణో త్సవానికి చుట్టు పక్కల ఉన్నటు వంటి అనేక మండలాల నుంచి భక్తులు, వందలాది జంటలు తరలివచ్చి కూర్చొన్నారు. ఈ సందర్భంగా గణపతి ఆధ్వర్యంలో పూజారులు శివపార్వతులకు సాయంకాలం నుంచి రాత్రి అర్ధ రాత్రివరకూ ఈ కార్యక్రమాన్ని నిర్వహజంచారు. పార్వతీ, శివుని కళ్యాణం ఘనంగా దంపతులుచే చేయించారు. నుంచి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య..!

**డెంకాడ, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త) :**
మండలంలోని డికొల్లం పంచాయతీ రెడ్డి పేట గ్రామంలో బుట్ట ఉష (22) ఆదివారం ఉరేసుకుని అనుమానాస్పదంగా మృతి చెందింది. ఆమె భర్త కొట్టి చంపేశాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతురాలి తల్లిదండ్రుల వివరాలు ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం లక్ష్మీపురం పంచాయతీ నేదురుపేట గ్రామానికి చెందిన బట్టు ఉషాను డెంకాడ మండలం డికొల్లాం పంచాయతీ రెడ్డికి పేట గ్రామానికి చెందిన బుట్ట ఆదినారాయణకు ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి దీక్షిత్ (3), యశ్వత (1) ఉన్నారు. భార్య భర్తలు ఇద్దరూ నిత్యం గొడవ పడుతుండే వారని తమ కుమార్తెను మద్యం సేవించి నిత్యం కొడుతూ చిత్ర హింసలు పెట్టేవాడని వాపోయారు. పెద్దల సమక్షంలో చాలాసార్లు మందలించినా అతను తీరు మార్చు కోలేదన్నారు. ఆదివారం కూడా మద్యం సేవించి విచక్షణ రహితంగా తమ కుమార్తెను భర్త ఆదినారాయణ కొట్టిచంపేసి ఉరివేసాడని ఆరోపించారు. కుమార్తె తలపై మెడపై గాయాలు ఉన్నాయన్నారు. కుమార్తె చనిపోవడంతో వారి పిల్లలు అనాధలయ్యారని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు ఎస్ఐ యు.మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి భర్త ఆదినారాయణను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృత దేహాన్ని జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



**పార్వతీపురం, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త) :**
శిశు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, శిశు ఆరోగ్య కార్యక్రమాలన్నీ పక్కగా జరిగేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శిశు ఆరోగ్యంపై వైద్యారోగ్యశాఖ సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వారికి సంబందించిన అన్ని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు జరిగేలా, చిన్నారులకు వైద్య సేవలు, వైద్య సదుపాయాలు వినియోగపడేలా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

బిడ్డ పుట్టినప్పటి నుంచి షెడ్యూల్ ప్రకారం వ్యాధినిరోధక టీకాల నిర్వహణ అటు క్షేత్రస్థాయిలో ఇటు ఆరోగ్య కేంద్రాల్లో నూ, ముందస్తుగానే ఆ పరిధిలో ఆ తేదీన ఉండే టీకా అర్హుల జాబితాను సిద్ధం చేసుకుని వారికి తెలియజేయడం, వాటి ఆవశ్యకతపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా నవజాత శిశువుల ఆరోగ్య దృష్ట్యా ఎప్పటికప్పుడు గృహ సందర్శన ద్వారా ఆరోగ్య పర్యవేక్షణ, అందుకోసం ఆశా కార్య కర్తలకు ఇవ్వాల్సిన హెచ్.బి.ఎన్.సి కిట్లను ఉపయోగించి ఏవైనా అనారోగ్య లక్షణాలు గుర్తించిన వెంటనే వైద్యుల దృష్టికి తీసుకురావడం జరుగుతుందన్నారు. చిన్నారుల్లో నిమోనియా, ఇతర శ్వాసకోశ సంబంధమైన అనారోగ్య లక్షణాలు గుర్తించి, నివారించే దృష్ట్యా వైద్య ఆరోగ్య శాఖ ప్రవేశ పెట్టిన శాన్స్ సర్వే ద్వారా వైద్య సిబ్బంది ఇప్పటికే ఐదు సంవత్సరాల లోపు పిల్లల ఆరోగ్య సర్వే దాదాపుగా పూర్తి చేస్తున్నారని, అనారోగ్య లక్షణాలు గుర్తించిన వారికి అవసరమైన మందులు, చికిత్స ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. చిన్నారుల్లో రక్తహీనత నివారణకు వారానికి రెండుసార్లు ఐరన్ సిరప్‌లు ఇస్తున్నారని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు సందర్శించి పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేస్తూ పౌష్టికాహార లోప,ఎదుగుదల లోప పిల్లలను గుర్తిస్తే వెంటనే సంబంధిత ఎన్.ఆర్.సి కేంద్రాలకు రిఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. హైరిస్క్ గర్భిణీలను ప్రసవ తేదీకి ముందుగానే నిర్దేశించిన ఆసుపత్రిలో చేరడం వల్ల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంటూ మాతృ, శిశు మరణాలు సంభవించకుండా జాగ్రత వహించడం జరుగుతుందని, శిశువుకు అవసరమయ్యే అత్యవసర వైద్యసేవల కేంద్రాలైన ఎన్.ఐన్.సి. యు, ఎస్.ఎన్.సి.యు అందుబాటులో ఉన్నాయన్నారు. చిన్నా రుల ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ పై వైద్యశాఖ, ఐసిడిఎస్ సమన్వయంతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రగతి నివేదికలను పరిశీలించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, వైద్యులు, సిబ్బంది సూచన లను పాటించాలని కోరారు.

# ‘పుష్ప 2’ నుంచి మళ్లీ స్పెషల్ ట్రీట్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా జోడీగా నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ పుష్ప.. క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కించారు. కాగా పుష్ప 2 కోసం అభిమానుల సహా యావత్ పాన్ఇండియా మార్కెట్ అదిరిపోయే రేంజ్‌లో వెయిట్ చేస్తోంది.. కాగా తాజాగా షూటింగ్‌ను స్టార్ చేసిన సంగతి తెలిసిందే. ఈసినిమా నుంచి ఓ అప్‌డేట్ కోసం వారు ఎదురు



చూస్తున్నారు. ఈ అప్‌డేట్‌ను పార్ట్1కి ఎలా అయితే ఇచ్చారో ఈ సినిమాకు కూడ అలాగే ప్లాన్‌చేస్తున్నారని తెలిసింది.. కాగా గతంలో పుష్ప ఫస్ట్‌లుక్‌ను ఏప్రిల్‌లో బన్నీ బర్త్‌డేకానుకగా రిలీజ్ చేశారు. ఇపుడు పుష్ప2 కు కూడ మేకర్స్ ఇలాగే ప్లాన్ చేస్తున్నారని తెలిసింది.. మళ్లీ అల్లు అర్జున్ బర్త్‌డేకు ఆ స్పెషల్ ట్రీట్ ఉండనుందని సమాచారం.. దీపిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది

# ‘సార్’కు కొనసాగుతున్న విశేష స్పందన

వెర్సటైల్ హీరో ధనుష్ హీరోగా సంయుక్తామీనన్ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం సార్.. శ్రీకర స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంస్థలపై తెరకెక్కిన ఈ యాక్షన్ మూవీ సార్.. ఈ మూవీలో ధనుష్ పవర్‌ఫుల్ రోల్ చేశారు. ఇతర పాత్రల్లో సాయికుమార్, సముద్రఖని, హైపర్ ఆది, తనికెళ్ల బరణి నటించారు. .ఈచిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందించారు.. ద్విభాషా చిత్రంగా తెరకెక్కి తమిళ, తెలుగు భాషల్లో సార్ చిత్రం శుక్రవారం భారీగా విడుదలై బ్లాక్‌బస్టర్



హిట్ అందుకుంది.. తమిళనాడు, తెలుగు రాష్ట్రాలోన మంచి స్పందనతో కొనసాగుతోంది. ముఖ్యం గా యువతతోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్ నుంచి సార్ చిత్రానికి మంచి స్పందన వస్తోందని మేకర్స్ తెలిపారు. వీకెండ్ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఈ మూవీకి థియేటర్స్‌ను పెంచినట్టు తెలిసింది.. మొత్తంగా తమ సినిమాకు అందరి నుంచి ఇంత భారీ స్పందన లభిస్తుండటంతో యూనిట్ సంతోషం వ్యక్తంచేస్తోంది.

# రూ.1000 కోట్ల దిశగా ‘పఠాన్’ !

బాలీవుడ్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ మూవీ ‘పఠాన్’.. ఇపుడు హిందీతోపాటు ప్రపంచ వ్యాప్తంగా కూడ బాలీవుడ్ సత్తా చాటుకుంటోంది.. బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖానన హీరోగా, దీపికా పడుకొనే హీరోయిన్‌గా ఈచిత్రం తెరకెక్కింది.. ఈచిత్రానికి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించారు. ఈ యాక్షన్‌ఎమోషనల్ ఎంటర్‌టైనర్ షారూఖ్ జీవితంలో ఓ రికార్డు బ్రేకింగ్ కంబ్యాక్‌గా నిలవటమే కాకుండా నార్త్ బెల్ట్‌లో ఆల్‌టైం రికార్డు హైయ్యస్ట్ గ్రాసర్‌గా దూసుకుపోతోందని మేకర్స్ తెలిపారు. అంతేకాకుండా ప్రధానంగా హిందీలో వసూళ్లతోనే ఏకంగా 1000 కోట్ల గ్రాస్



దిశగా ఈచిత్రం ఇపుడు దూసుకెళుతోందని బాలీవుడ్ మరో సెన్సేషన్ విజయాన్ని నమోదు చేసుకుంది.. కాగా వీకెండ్స్‌లో అదరగొడుతున్న ఈ మూవీ ఈవారాంతానికి ఆల్‌మోస్ట్‌గా 1000 కోట్ల దగ్గరకు వచ్చేసిందని అంటున్నారు . దీంతో ఈచిత్రం నెక్ట్స్ వీక్ నాటికి ష్యూర్‌షాట్‌గా ఈ మార్క్‌ను అందుకుంటుందని అంటున్నారు. ఇండియన్ సిఇమా వద్ద మరో1000 కోట్ల సినిమాగా ఇది నిలవబోతోందని తెలిసింది. ఇదిలా ఉండగా ఈచిత్రం టాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ కూడ ఓ సాలిడ్ క్యామియోలో కన్పించారు.

# నందమూరి ఫ్యామిలీలో మరో బెస్ట్‌యాక్టర్

## ఒకేసారి 9సినిమాలు మొదలుపెట్టి వరల్డ్‌రికార్డు

టాలీవుడ్ యువ నటుడు నందమూరి తారకరత్న(39) మృతితో ఇండస్ట్రీలో తీవ్ర విషాదం నెలకొంది.. తన తొలిచిత్రాన్ని ఏకంగా దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో చేసే అవకాశాన్ని ఆయన అందిపుచుకున్నారు. అంతేకాదు ఏకంగా 9 చిత్రాలను ఒకే సారి షూటింగ్ ప్రారంభించి చలనచిత్ర చరిత్రలో రికార్డు సృష్టించారు..ఆయన తొలి చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఈ చిత్రానికి మ్యూజిక్ ఆల్బమ్ ఇప్పటికి ఎవర్‌గ్రీన్‌గా వస్తోంది. అంతేకాదు ఆయన తన కెరీర్‌లో ఏకధాటిగా హీరోగా పలు చిత్రాలు చేశారు. అయితే కమర్షియల్‌గా సక్సెస్‌కాలేకపోయినా ఆయన్ని నటుడుగా తీర్చిదిద్దాయి.. నటుడిగా ఆయన తనలోని డిఫరెంట్ యాంగిల్స్‌ను తారకరత్న పరిచయం చేశారు.. రవిబాబు తెరకెక్కించిన ‘అమరావతి’ సినిమాలో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో అద్యంతం తారకరత్న మెప్పించారు. ఆయన పెర్ఫామెన్స్‌కువిమర్శకుల ప్రశంసలు కూడ లభించాయి. అంతేకాదు మంచి ఇంటెన్సివ్ యాక్టర్ తారకర్నతలో ఉన్నాడని కితాబు అందు



### టాలీవుడ్‌లో తారకరత్న జ్ఞాపకాలు



కున్నారు.. ఈసినిమాతో ఆయన ఏకంగా ఉత్తమ నటుడిగా నంది అవార్డును కూడ అందుకున్నారు. ఇక రాజా చెయ్యివేస్తే అనే సినిమాలో పూర్తిస్థాయి విలన్‌గా నటించారు. అంతేకాదు క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోగా, విలన్‌గా అన్నిరకాల పాత్రలు చేశారు. అంతేకాదు గత ఏడాది డిజిటల్ ఎంట్రీ గా 9 అవర్స్ అనే వెబ్‌సిరీస్‌లో నటించారు. ఎస్5 నోఎగ్జిట్ అనే మూవీ చేశారు. ఈసినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది..నందమూరి ఫ్యామిలీ నుంచి మరో బెస్ట్ యాక్టర్ అనే గుర్తింపును తారకరత్న తన






సినిమాల ద్వారా సంపాదించుకున్నారు. సుదీర్ఘకాలం నటుడిగా ఆయన తన ప్రయాణం చూడకుండానే కన్నుమూయటం ఇండస్ట్రీలో, అభిమానుల్లో దిగ్భ్రాంతి నెలకొంది. 2001లో ఒకేసారి 9సినిమాలు మొదలుపెట్టి వరల్డ్‌రికార్డు క్రియేట్‌చేసిన నందమూరి తారకరత్న 1983 ఫిబ్రవరి 22న చెన్నైలో జన్మించారు. విశ్వవిఖ్యాత సార్వభౌమ నందమూరి తారకరామా రావు కుమారుడు మోహనకృష్ణ సీత దంపతులకు తారక రత్న ఒక్కగానొక్క కుమారుడు.. ఏడవ తరగతి వరకు చెన్నై లోనే విద్యను సాగిం చారు.. ఆ తర్వాత హైదరాబాద్ జుబ్లి హిల్స్‌లోని భారతీయ విద్యాభవన్‌లో హైస్కూల్ విద్యను అభ్యసించారు. గుంటూరు విజ్ఞాన్ కళాశాలలో ఇంటర్, హైద రాబాద్ విజ్ఞాన్ ఇంజనీ రింగ్ కళాశాలో బిటెక్ పూర్తిచేశారు. అలేఖ్యతో వివాహం తర్వాత ఇద్దరు కుమార్తెలు ఒక కమారుడు ఉన్నారు. ఆయన నటించిన చిత్రాలు ‘ఒకటో నెంబరు కుర్రాడు’, యువరత్న, తారక్, భద్రాద్రి రాముడు, అమరావతి, వెంకటాద్రి, ముక్కంటి, నందీశ్వరుడు, విజేత, ఎదురులేని అలగ్జాం డర్, చూడాలని చెప్పాలని. మహాభర్త సిరియాల, కాకతీయుడు, ఎవరు, మనమంతా, రాజా చెయ్యి వేస్తే, కయ్యూంభాయ్, దేవినేని, సారధి, ఎస్5 నో ఎగ్జిట్, వీటితోపాటు 9 అవర్స్ అనే వెబ్‌సిరీస్‌కూడ చేశారు. 2009లో అమరావతి చిత్రంతో ఉత్తమ ప్రతినాయకుడిగా నంది పురస్కారాన్ని అందుకున్నారు.

# ప్రభాస్-మారుతి మూవీ ...





పాన్ఇండియా స్టార్‌హీరో ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రంల్లో ఆల్‌రెడీ సెట్స్ మీద ఉన్న చిత్రాల్లో దర్శకుడు మారుతితో చేస్తున్న ఆసక్తికర చిత్రం కూడ ఉంది. ఓ హారర్, కామెడీ థ్రిల్లర్‌గా ప్రభాస్‌ను కంప్లీట్ డిఫరెంట్‌గా ప్రెజెంట్ చేస్తూ వస్తున్న ఈసినిమా షూటింగ్ దాదాపు పూర్తి అయ్యింది.. అయితే రీసెంట్‌గా ప్రభాస్ హెల్త్‌సమస్యతోకొద్దిగా షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చారు. కాగా ఈచిత్రాన్ని వచ్చేవారం ప్రభాస్ మళ్లీ రీస్టార్ట్‌చేయనున్నట్టు టాక్ విన్పిస్తోంది. ఈ షూటింగ్ లో ప్రభాస్‌తోపాటు హీరోయిన్ మాళవిక మోహనన్ కూడ జాయిన్ కానున్నట్టు తెలిసింది. ఈ జంటను ఆన్‌స్క్రీన్‌పై చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




న్యూ ఫొటోలుక్: కృతిసనోన్

టాలీవుడ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఎన్నికలు

# నూతన అధ్యక్షుడిగా దామోదరప్రసాద్



నిర్మాతల మండలి అధ్యక్షునిగా దామోదర ప్రసాద్ విజయం సాధించారు. 339 ఓట్ల ఆధిక్యంతో ప్రత్యర్థి ప్యానల్ అభ్యర్థి జెమిని కిరణ్‌పై దామోదర ప్రసాద్ విజయం సాధిం చారు. 315 ఓట్లతో జెమినీ కిరణ్ తన ప్రత్యర్థికి పోటాపోటీగా నిలిచారు.. ఈ హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో కిప్రోగ్రెస్సివ్ నిర్మాతల గిల్డ్‌కు చెందిన దిల్‌రాజు బృందం అండడగా నిలవగా, కేవలం 24 ఓట్ల తేడాతో దామోదర ప్రసాద్ గెలుపొందారు. జెమిని కిరణ్‌కు మాజీ అధ్యక్షుడు సి.కల్యాణ్ బృందం అండగా నిలిచింది. ఉపధ్యక్షత పదవికి సుప్రియ,అశోక్‌లు ఏకగ్రీవం అయ్యారు. ట్రెజరర్‌గా రామసత్యనారాయణ విజయం సాధించారు. గౌరవసెక్రటరీగా ప్రసన్న కుమార్ గెలుపొందారు. 362 ఓట్లతో వైవిఎస్‌చౌదరి విజయం సాధించారు. జాయింట్ సెక్రటరీలుగా భారత్ చౌదరి, చిన్న నిర్మాతల సంఘం అధ్యక్షుడిగా కొనసాగిన నట్టికుమార్ 247 ఓట్లతో విజయం సాధించారు. ఈసి మెంబర్స్‌గా దిల్‌రాజు , దానయ్య, రవి కిశోర్, యలమంచిలి రవి, పద్మిని, బెక్కం వేణుగోపాల్, సురేందర్‌రెడ్డి, గోపీనాథ్ ఆచంట, మధుసూధన్‌రెడ్డి, కేశవరావు, శ్రీనివాస్ వజ్జ, అభిషేక్ అగర్వాల్ , కృష్ణతోట, రామకృష్ణ గౌడ్, కిశోర్ పూసల విజయం సాధించారు..

# సిసిఎల్‌లో అఖిల్ మాస్ ఇన్నింగ్స్



సినిమా క్రికెట్ మ్యాచ్‌లో సిసిఎల్ కు ప్రత్యేకత ఉంది.. తాజాగా ఈ లీగ్ మ్యాచ్‌లో రీసెంట్‌గా మన ఇండియన్ సినిమా వద్ద ఉన్న అన్ని సినిమా ఇండస్ట్రీల నుంచి టీంలు మ్యాచ్‌లు స్టార్ట్ అయ్యింది. కాగా ఆదివారం టాలీవుడ్ నుంచి తెలుగు వారియర్స్, కేరళ స్ట్రైకర్స్ మధ్య మ్యాచ్ ప్రారంభమైంది.. ఈ మ్యాచ్‌లో మన టాలీవుడన జట్టు సారధి అఖిల్ మాసివ్ ఇన్నంగ్స్‌తో ఒక్కొక్కరికి మైండ్ బ్లాక్ చేశారు. ఓపెనర్‌గా దిగిన ఆయన ప్రిన్స్‌తో కలిసి భారీ పార్టనర్ షిప్ అందించారు. ఆయన కేవలం 30 బాల్స్‌లో 91 పరుగులతో సెన్సేషనల్ రికార్డు చేశారు.. దీంతోబాలీవుడ్ మూవీ లవర్స్, అక్కినేని అభిమానుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ‘మిరపకాయ్’ సరికొత్త రీరిలీజ్ డేట్

మాస్ మహారాజా రవితేజ నటించిన సూపర్‌హిట్ చిత్రం ‘మిరపకాయ్’ ఈనెల 26న రీరిలీజ్ కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. హరీశ్‌శంకర్ దర్శకత్వం వహించిన ఈచిత్రం ఫిబ్రవరి 24న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ఆదివారం మేకర్స్ తెలిపారు. ఈచిత్రంలో రిచా గంగోపాధ్యాయ, దీక్షా సేథ్ హీరోయిన్లుగా నటించారు. థమన్ సంగీతం అందించిన సంగతి తెలిసిందే.



## అడ్డంగి సర్పంచ్‌ని పరామర్శించిన పాతపట్నం నియోజకవర్గనేత 'సిరిపురం'



కొత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం అడ్డంగి గిరిజన గ్రామపంచాయతీ సర్పంచ్ సవర కృష్ణ గడచిన రెండు నెలల కాలంగా కేన్సర్ వ్యాధి బారిన పడి బాధ పడుతూ విశాఖపట్నంలో చికిత్స పొంది ఇటీవల తిరిగి ఇంటికి చేరుకున్నారు. అయితే విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త, పాతపట్నం నియోజకరవ్గం నేత సిరిపురం తేజేశ్వరరావు ఆదివారం తన అనుచర వర్గ నేతలతో కలిసి అడ్డంగి సర్పంచ్ కృష్ణను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అడ్డంగి సర్పంచ్ సవర కృష్ణను కలిసిన వారిలో సిరిపురం తేజేశ్వరరావు వెంట సరాళీ సర్పంచ్ పడాల షన్ముఖరావు, దారపు గోవిందరావుతో పాటు సిరిపురం మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడు వాలంటీర్ కుటుంబాన్ని పరామర్శించిన విద్యావేత్త 'సిరిపురం'



కొత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ ధర్మాన రాంబాబు ఇటీవల అనారోగ్యం బారిన పడి అకాల మరణం పొందిన విషయం అందరికీ తెల్సిందే. గ్రామ వాలంటీర్ ధర్మాన రాంబాబు మరణవార్త తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త, పాతపట్నం నియోజకరవర్గ నేత సిరిపురం తేజేశ్వరరావు ఆదివారం మృతుడు వాలంటీర్ ధర్మాన రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. జరిగిన విషయం తెలుసుకున్న సిరిపురం తేజేశ్వరరావు మృతుడు ధర్మాన రాంబాబు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో సిరిపురం తేజేశ్వరరావు వెంట సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, దారపు గోవిందరావుతో పాటు సిరిపురం మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా 70వ సన్యాసమ్మ పేరంటాల తల్లి వార్షికోత్సవం



నరసన్నపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం ముసడిగట్టులో వెలిసి యున్న శ్రీ సన్యాసమ్మ పేరంటాల తల్లి 70వ వార్షికోత్సవ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సన్యాసమ్మ పేరంటాల కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అలంకరణ, పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు అరటి గెలలతో మొక్కుల కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లి గ్రామాన్ని చల్లగా చూసేందుకు పలు పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించారు.

## పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక



నరసన్నపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

నరసన్నపేట మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో అధ్యక్షులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.మధుసూదనరావు ఆధ్వర్యంలో నిర్వహింపబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పంచాయతీ విస్తరణాధికారి, మండల పరిషత్ పర్యవేక్షకులు హాజరయ్యారు. ఈ ఎన్నికలు అధ్యక్షులుగా పైల ముకుందరావు, ఉపాధ్యక్షులుగా డోకి సాయిరాం, జాయింట్ సెక్రటరీగా జావేద్, సెక్రటరీగా అల్లు రవి, కోశాధికారిగా గీతాంజలిని మండల పంచాయతీ కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## శివాలయాన్ని దర్శించుకున్న గొండు



గార, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మహాశివరాత్రి పురస్కరించుకుని రూరల్, మండల టీడీపీ నాయకుడు గొండు శంకరరావు గార శివాలయంలో పూజలు చేశారు. అనంతరం గారలో జరిగిన రామయ్యతండ్రి సంబరాలలో పాల్గొన్నారు. అందరు కలసికట్టుగా నిర్వహించే రామయ్య తండ్రి సంబరాలు చాలా సంతోషం అన్నారు. ఈయనతో పాటు ఎఎంసీ మాజీ చైర్మన్ పి.వి.రమణమూర్తి, కొంక్యాన ఆదినారాయణ, బడగల వెంకటప్పారావు, కొంక్యాన రమణమూర్తి పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఇదేం ఖర్మ కార్యక్రమం



మందస, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మందస మండలం సిద్దిగాం పంచాయతీ పింపిడియా, ఉప్పరపేట గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస ఇన్‌చార్జ్ గౌతు శిరీష పాల్గొన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి మంత్రి అప్పలరాజును ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు బావన దుర్యోధన, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు తమ్మినేని ధనుంజయ, బమ్మిడి క్రయ్య, వెంకటరావు, షన్ముఖరావు, రాజాన మహేష్, చంద్రశేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యోగి కొండ ఆవల అమ్మతల్లి పట్నం




ప్రభాతవార్త-పాతపట్నం

పాతపట్నం మండల కేంద్రంలో తూర్పు దిక్కున ఎత్తయిన పెద్దపర్వతము యోగి కొండ కాగా అది వ్యవహార భాషలో జోగి కొండగా పిలుస్తారు. ఆల్ ఆంధ్ర ఘాట్ రోడ్డు పక్కనే ఓంకార శక్తి స్వరూపిణి అయిన త్రినేత్రదారిణి, ముక్కంటి దేవత, ముల్లోక శక్తి, ఆదిపరాశక్తి అయిన పాతపట్నం అమ్మతల్లి శ్రీనీలమణి దుర్గమ్మ తల్లి 13వ వార్షికోత్సవం, అలాగే స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ చండీశ్వరుని దేవాలయ వార్షికోత్సవం, శివరాత్రి పర్వదినం నాడు శ్రీజగన్నాధస్వామి ప్రధాన పూజారి పండితులతో ఆలయ అర్చకుడు పాడిబాబు, శాస్త్రోకత్తంగా మేళతాళాలతో అమ్మవారి పల్లకిలో ఊరేగింపు, అనంతరం శ్రీనీలమణి దుర్గమ్మ యాగం, అమ్మతల్లి సృష్టికర్త అయిన శ్రీనీలమణి మునీశ్వరుని గృహ మందిరం ప్రతిష్ట కార్యక్రమాలు, రాత్రి వేళ శ్రీ చండీశ్వరుని లింగాభరణం, పూజలు, ఇందిరమ్మ నగర్ వాసులతో శ్రీనీలమణి దుర్గమ్మ అమ్మతల్లి మండల దీక్ష మాలాధారణ మాతలతో ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం అమ్మతల్లి ప్రశాంత మందిరం నందు అనాదిగా ఆనవాయితీగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

## పేదింటి ఆడపడుచుకు పెళ్లికానుక అందించిన ఎంజీఆర్



పాతపట్నం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పాతపట్నం మండల కేంద్రంలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన కొనపల అప్పారావు బాల దంపతుల కుమార్తె జ్ఞానేశ్వరి వివాహానికి 5వేల రూపాయలు పెళ్లికానుక అందజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు. ఆ కుటుంబానికి భవిష్యత్తులో ఏ అవసరం వచ్చిన నేనున్నానని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు ధనుపురం మాజీ సర్పంచ్ మామిడి గంగాధర్, దారపు యతేశ్వరరావు, మామిడి రవికుమార్, ఎంజీఆర్ యువసేన అధ్యక్షులు పోతురాజు శ్రీధర్, తామర మాజీ సర్పంచ్ సిరిపురం బాబూరావు, గొట్ట మాజీ సర్పంచ్ చాపల రామారావు, బోను వెంకటరమణ, వంబవిల్లి ప్రతాప్, కుంచాల బాలకృష్ణ, పంగ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల వైకుంఠరావు మృతికి పలువురు సంతాపం



పాతపట్నం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మాజీ సైనికోద్యోగి, ప్రముఖ దంత వైద్య నిపుణులు, వైఎస్సార్‌సీపీ నాయకులు లింగాల వైకుంఠరావు శివరాత్రి రోజు కైలాసానికి చేరుకున్నారు. మాజీ ఎఎంసి చైర్మన్, పాతపట్నం మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ నేత లింగాల జనార్ధన్ సోదరుడు, జెడ్పీటిసి లింగాల ఉషారాణి చిన్న మామ, ఉన్నత వ్యవసాయాధికారి లింగాల మధుబాబు చిన్నాన్న అయిన లింగాల వైకుంఠరావు ఆకస్మిక మరణం పట్ల పాతపట్నం శోకసముద్రంలో మునిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు, స్థానికులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. పాతపట్నానికి చెందిన సిరిపురం తేజేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ ఎం.శ్యామసుందరరావు, మెళియాపుట్టి మండలం సీనియర్ నేత సలానా మోహనరావు, కొత్తూరు మండల ఉపాధ్యక్షులు వైసీపీ నాయకులు లోతుగడ్డ తులసి వరప్రసాద్ పలువురు ఆదిరవారం ఆ కుటుంబ సభ్యులకు పరామర్శించి సంతాపం తెలిపారు.

## పటిష్ట భద్రతా ఏర్పాట్లుతో చక్రతీర్ధస్నానాలు



జలుమూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ప్రసిద్ధి శైవ క్షేత్రం, దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగేశ్వరస్వామి వారి చక్రతీర్ధస్నానాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లుతో డిఎస్‌పి శివరామిరెడ్డి ఆధ్వర్యంలో నరసన్నపేట సిఐ డి.రాము, ఎస్సై పారినాయుడు పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. చక్రతీర్ధ స్నానాలకు స్వామిని తీసుకు వెళ్లే మార్గమును వంశధార నది తీరం వద్ద కల్పించిన భద్రతా ఏర్పాట్లుభారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున డిఎస్‌పి ఒకు, సిఐలు నలుగురు, ఎస్సైలు ఎనిమిది మంది, కానిస్టేబుళ్లు, హోంగార్డులు మొత్తం 500 మందికి పైగా బందోబస్తును ఏర్పాట్లుచేశామని సిఐ డి.రాము తెలిపారు. ఇఓ ప్రభాకరరావు మాట్లాడుతూ ఉత్సవమూర్తులను మధ్యాహ్నం 1.45 నిమిషాలకు తీస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిటి శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఆర్ఐ సతీష్, ఎఇ యోగి, విఆర్వో రామారావు, విజయబాబు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్ తమ్మన్నగారి సతీష్ పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక వికాసానికి దోహదం



శ్రీకాకుళం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో ఆదివారం 12వ జిల్లాస్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో మెలిగి విజయాలు సాధించి ఉన్నతస్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. తైక్వాండో ఆత్మరక్షణగా కూడా ఉపయోగపడుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధారుద్యానికి దోహదపడుతుందని చెప్పారు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హారికా ప్రసాద్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు అవసరమని, క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పతకాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. చిన్నారులు తాము ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు. తైక్వాండో ఆఫ్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ కొమర భాస్కరరావు అన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన వారికి మార్చి 10, 11, 12 తేదీల్లో విశాఖపట్నంలోని యలమంచిలిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు. సబ్ జూనియర్ బాలురు విభాగంలో 12, బాలికల విభాగంలో 12, కెడిట్ విభాగంలో బాలురు విభాగంలో 10, బాలికల విభాగంలో 10 విభాగాల్లో సుమారు 180 మంది క్రీడాకారులు పోటీ పడుతున్నట్టు వివరించారు. ఈ పోటీలకు డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి క్రీడాకారులకు వైద్యసేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ సంఘ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి.సుందరరావు, పీఈటీ సంఘ జిల్లా అధ్యక్షులు పి.వి.రమణ, డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, ప్రొఫెసర్ విష్ణుమూర్తి, జగన్నాధం నాయుడు, పొన్నాడ రవికుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు శాసనపు జోగినాయుడు, ఉషూ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రెడ్డి శివకుమార్, అసోసియేషన్ ప్రతినిధులు ఉరిటి తారక రాము, రెడ్డి సాయిరాం, మనోజ్‌కుమార్ మండల్, సుబ్రహ్మణ్యం, శివాజీ, రెడ్డి కుమార్, మదీన్, చరణ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పట్టు పెంచుకుంటున్న టీడీపీ



పాతపట్నం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లో రాష్ట్ర టీడీపీ పిలుపు మేరకు పాతపట్నం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ పిలుపు మేరకు పాతపట్నం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణ ఇదేమీ ఖర్మ కార్యక్రమం ద్వారా టీడీపీ శ్రేణులతో ప్రతి పల్లెకు కలియ తిరుగుతుండడంతో గిరిజన గ్రామాల్లో ప్రజల నుంచి టీడీపీకి పూర్వ వైభవం ఆదరణ అభిమానాలు లభిస్తున్నాయి. రానున్న ఎన్నికలకై కలమట తనయుడు కలమట సాగర్‌బాబు కసరత్తు ప్రారంభించారు. కలమట కుటుంబీకులు ఈ నియోజకవర్గంలో గత నాలుగున్నర దశాబ్దాలుగా అధికార ప్రతిపక్షాల్లో ప్రజలతో ఉండడం రాజకీయాల్లో రాటు దేరి ఉండడం, ప్రజలతో మమేకం కావడం వారికి వెన్నతో పెట్టిన విద్య. గ్రామాల్లో వాళ్ల తిరుగుతున్నప్పుడు అనుహ్యస్పందన లభిస్తుండడం, మరింత ఉత్సాహంతో ఇదేమి ఖర్మ కార్యక్రమం నియోజకవర్గంలో ప్రతి రోజు ఏదో ఒక చోట నిర్వహిస్తున్నారు. టీడీపీకి చెందిన పూర్వపు కుటుంబాలు చెక్కు చెదరకుండా కలమట కుటుంబీకులతోనే స్నేహ హస్తమందిస్తూ అడుగులో అడుగు వేస్తూ టీడీపీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. తెలుగు యువత సైలాడ సతీష్, పైల బాబ్జి మిత్రులతో ఐక్యతతో ఇదేమీ ఖర్మ కార్యక్రమంతో పాటు అన్నా క్యాంటీన్ నిర్వహించడం, టీడీపీ పట్ల పలువురు ఆకర్షితులవుతున్నారు.

## నవధాన్యాలు సాగు-నేల తల్లి బాగు అంటున్న రైతులు



ఆమదాలవలస, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

శ్రీకాకుళం మండలం మునసబుపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో నవధాన్యాలు సాగుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. భూమిలో 30 రకాల విత్తనాలను (అపరాలు, పచ్చిరొట్ట, కూరగాయలు, సుగంధద్రవ్యాలు, నూనెగింజలు జాతులు) వేయడం వలన నేలలో జీవన ద్రవ్యం పెరిగి భూమి సారవంతంగా మారుతుంది. అలాగేపంటలో జీవ వైవిద్యం పెరుగుతుంది. ఈ విధంగా ముఖ్య పంట వేసుకోవడానికి ముందు నేలలో పలు రకాల విత్తనాలు వేసుకోవాలి. తర్వాత 40-45 రోజుల కాలపరిమితిలో వచ్చిన ఆకుకూరలు, కాయగూరల్లో ఆదాయం వస్తుంది. ఇంకా పంటలపై భాగాన్ని పశువుల మేతకు ఉపయోగించుకోవచ్చు. మిగిలిన పంటల వేరు భాగాలను నేలలో కలిపి దున్నుకోవాలి. ఈ విధానంలో రైతులు చేస్తే రైతులకి పూర్తిగా పంటలకు అయ్యే ఖర్చు ఏమి ఉండదు. అందువలన అందరూ కూడా నవధాన్య సాగు పద్ధతులను పాటించాలని కోరుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రొజెక్ట్ మేనేజర్ ధనుంజయ్, సిబ్బంది కల్పన, ఢిల్లేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాయివినీత్ విద్యాసంస్థలో ఫేర్‌వెల్‌డే







సంతబొమ్మాళి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

వజ్రపుకొత్తూరు మండలం పూండిలో సాయి వినీత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ ఇంటర్మీడియెట్, డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్ధులకు ఫేర్‌వెల్ డే (వీడ్కోలు సభ)కు సాయి వినీత్ విద్యాసంస్థల యాజమాన్యం అధ్యక్షత వహించారు. ఈ వీడ్కోలు సభకు ముఖ్యఅతిథులుగా డాక్టర్ సిహెచ్ కోదండరావు, కె.లీల పాల్గొని మాట్లాడారు. చదివి నేర్చుకున్న విషయాలు జీవితంలో అన్వయించుకున్నప్పుడే విద్యకు మంచి అర్థం ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో విజయాలు సాధించాలంటే కష్టపడడం మాత్రమే కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు వారు సలహా ఇచ్చారు. విద్యార్థుల ఏ రంగంలో ఎలా అభివృద్ధి చెంది స్థిరపడాలి అన్న విషయాన్ని ఇంటర్మీడియెట్, డిగ్రీ నిర్ణయిస్తుందని అందుకు తగ్గట్టుగా ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివి మంచి స్థానంలో స్థిరపడాలని తెలిపారు. అలాగే తమ అధ్యాపకులు నిరంతర కృషితో పాఠాలు బోధిస్తున్నారని అందుకు విద్యార్థులందరూ శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆ ఫలితం మీకు, మీ తల్లిదండ్రులకు, మీ గ్రామానికి, మీ కళాశాలకు, మీ అధ్యాపకులకు ఒక మంచి పేరు తెస్తుందని అన్నారు. క్రమశిక్షణ తో కూడిన విద్య చాలా అవసరమని అన్నారు. బస్సులో ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యంగా మొబైల్స్ వాడకానికి దూరంగా ఉండాలని సూచించారు. చివరగా విద్యార్థులకు అభినందిస్తూ సీనియర్స్ జూనియర్స్ అనే తేడా లేకుండా అన్నదమ్ములు అక్కచెల్లెలుగా కలిసి మెలిసి కళాశాలలో ఉన్నప్పుడే విద్యతో పాటు సంస్కారం కూడా వస్తుందని విద్యార్థులకు సూచించారు. ఇప్పటికే ఈ విద్య సంస్థల నుంచి అనేక మంది విద్యార్థులు ప్రతిభావంతులుగా పేరు పొందారని మంచి స్థానాల్లో ఉన్నారని వారిని దృష్టిలో పెట్టుకుని మీరు కష్టపడి ఇష్టపడి చదివి మంచి పౌరులుగా మారాలన్నారు. ఫేర్‌వెల్‌డే ఫంక్షన్‌లో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, డా న్సులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సాయి వినీత్ విద్యాసంస్థ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హరిశ్చంద్రపురం సర్పంచ్‌కు మాతృవియోగం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండలంలోని హరిశ్చంద్రపురం సర్పంచ్ గురువెల్లి కేశవరావు మాతృమూర్తి నరసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తన స్వగృహంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయనతో పాటు వైసిపి మండల కన్వీనర్ నూక సత్యరాజు, ఎంపిటిసిలు పూజారి సత్యం, సింగూరు వాసు, బగాది దివాకర్, బమ్మిడి శ్రీనివాస్‌తో పాటు జెఎస్‌సి కోఆర్డినేటర్ గడ్డవలస నాగభూషణరావు, ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజా రామకృష్ణారెడ్డి తదితరులు హాజరై ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండలం గట్లపాడు గ్రామం సమీపంలో జాతీయ రహదారిపైన యతేంత్ర కోల్డ్ స్టోరేజ్ ఎదురుగా ఆదివారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్ర షోలాపూర్ జిల్లా కొల్హూర్ గ్రామానికి చెందిన షేక్ అజాయుద్దీన్ (35) డ్రైవర్ మృతి చెందగా క్లీనర్ జూబర్‌కు ఎడమకాలికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కటక్ నుంచి అధోనికి సేమియా లోడుతో వెళ్తున్న లారీ గట్లపాడు సమీపంలోకి వచ్చేసారికి ఎదురుగా వెళ్తున్న కంటైనర్‌ను ఓవర్ టేక్ చేసే సమయంలో అదుపు తప్పి కంటైనర్‌కు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడేమృతి చెందగా క్లీనర్ జూబర్ ఎడమకాలికి గాయాలవ్వగా 108 సహాయంతో నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్‌కె మహమ్మద్ ఆలీ తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## ఎంఎల్‌సి కిరీటం నర్తు రామారావుకే?



కవిటి,పిబ్రవరి19ప్రభాతవార్త:

స్థానిక సంస్థల కోటాలో ఎంఎల్‌సిగా ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటిమండలం కొత్త పుట్టుగ గ్రామానికి చెందిన నర్తు రామారావుకు ఎంపిక చేసినట్టు విశ్వనీయ సమాచారం.కవిటిమండలానికి చెందిన నర్తు రామారావు మెదటనుంచి వైసిపిపార్టీకి కంకణబద్ధుడై ఉండడంతోపాటు పార్టీ అబివృద్ధికి విశేష సేవలు అందించిన విషయం అలానే మెదటిలో పార్టీ వ్యవహారాల్లో జిల్లాలోనే ప్రధమ స్థానం కైవసం చేసుకున్న పరిస్థితులు కోకొల్లలు.అదిస్టానం చేసిన ప్రతి పనిని తూచా తప్పక ప్రజల మధ్యలోనే ఉంటూ నిత్యం ప్రజాసేవచేస్తూ కాంగ్రెస్ పార్టీకి,రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వానికి అనంతరం కుమారుడు జగన్మోహన్‌రెడ్డి జపంచేస్తూ నేటి వరకు వచ్చిన నర్తు రామారావుకు పార్టీ గుర్తించి నేడు ఎంఎల్‌సిగా ఎంపిక చేసినట్లు విశ్వనీయ సమాచారం.అటు పార్టీ వర్గాలతోపాటు ఇటు యాదవ కులాలవారు ఆనందం వ్యక్తం చేస్తున్న సంఘటన.మరో వైపు ఇచ్చాపురం నియోజకవర్గంలో వైసిపి పార్టీకి మరింత బలం చేకూరిందని పలువురు అంటున్నారు.

## కేరాసింగిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



మెళియాపుట్టి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండల కేరాసింగి గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్ధతను ప్రజలకు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని వివరించారు. ఈ కార్యక్రమంలో పైల లచ్చుమయ్య, భాస్కర్ గౌడ్, వసంతరావు, రామ్మోహన్, సతీష్, నాయుడు, జగన్నాధ్, లక్ష్మినారాయణ, ఢిల్లీరావు, అప్పారావు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కుంటిభద్రలో తెదేపా ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



కొత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కుంటిభద్ర గ్రామ పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఆదివారం తెదేపా ఇన్‌చార్జ్ కలమట సాగర్ పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్ధతను ప్రజలకు తెలియజేసి తదుపరి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు అగతముడి బైరాగినాయుడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అగతముడి అరుణ్‌కుమార్, తీమర జగదీష్, అగతముడి మాధవరావు, మోహన్, గాంధీ, వీరద్రస్వామితో పాటు గ్రామస్తులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బెనుగానిపేటలో భవన నిర్మాణ కార్మికులకు సేఫ్టీ హెల్మెట్లు, సేఫ్టీ షూలు 30 మందికి అందజేశారు. తిప్పన చందు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో 60 మంది కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి 20మంది రక్తదానం చేశారు. కేశుపురం పంచాయతీ నీలపుపుట్టుగ గ్రామంలో కిడ్నీ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బైపల్లి ఈశ్వర్, హరిబెహరా, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన నృత్యాలు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

బుడ్డెపుపేట చంద్రశేఖర ఆలయం శివరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన నృత్యాలు అలరించాయి. స్వేచ్ఛా నృత్యతరంగిణి కూచిపూడి, భరతనాట్యం, జానపద నాట్య శిక్షణాలయం కళాకారులు శివతాండవం, దశావతారం వంటి ప్రదర్శనలు ఇచ్చారు. మంగి దివ్య, కుమార్, సూర్య, భవానీ, సంగీత, వర్షిత, భార్గవి, మధురిమ, ఉషారాణి, స్నేహిత, సత్యశ్రీ, కృతజ్ఞ, తేజేషా, జ్యోషితలు ప్రదర్శన ఇచ్చారు. అధ్యక్ష, కోశాధికారులు కె.గోవిందరావు, మంగి దాలమ్మలను సన్మానించారు.

## హిందూ సామ్రాజ్య స్థాపనకు శివాజీ కృషి



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

హిందూ సామ్రాజ్య స్థాపనకు చత్రపతి శివాజీ మహరాజ్ కృషి చేశారని స్వర్ణభారతి విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి అన్నారు. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి విద్యార్థులు నివాళులు అర్పించారు. మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి పట్టాభిషేకుడైన శివాజీ దినోత్సవాన్ని హిందు సామ్రాజ్య దివాస్‌గా పిలుస్తారని అన్నారు.

## పుజారాకోసం హిట్‌మ్యాన్ వికెట్ త్యాగం!

**న్యూఢిల్లీ:** అరుణ్‌జైట్లీ స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టెస్టులో పుజారాకోసం హిట్‌మ్యాన్ రోహిత్‌తన వికెట్ త్యాగంచేసాడు. ఇద్దరు సీనియర్లమధ్య సమన్వయ లోపం కారణంగా ఆస్ట్రేలియాకు అనుకోకుండానే కీలక వికెట్ రాబట్టింది. ఖునేమాన్‌వేసిన తర్వాతి ఓవర్‌లో సిక్స్ కొట్టిన రోహిత్ మరుసటి బంతికి రనౌట్ అయ్యాడు. ఆన్‌సైడ్ దిశగా షాట్ ఆడిన రోహిత్ ఒక పరుగు పూర్తిచేసాక రెండోపరుగు మొదలుపెట్టాడు. దీనితో



పుజారాకూడా పరిగెత్తుకుంటూరాగా కాసేపయ్యాక వద్దంటూ హిట్‌మ్యాన్ వారించాడు. ఈలోపే పుజారా దాదాపుగా పరుగును పూర్తిచేసాడు. వందో టెస్టు ఆడుతున్న పుజారాకోసం రోహిత్ తన వికెట్ త్యాగంచేసాడు. రనౌట్‌పరంగా తప్పు ఎవరిదన్న అంశం పక్కనపెడితే పుజారాకోసం రోహిత్ తన వికెట్‌నుత్యాగంచేసిన తీరు అభిమానులను ఎంతో ఆకట్టుకుంది. నిస్వార్ధానికి మారుపేరు హిట్‌మ్యాన్ అని ఆతడి అభిమానులు అభినందనలతో ముంచెత్తారు. అందరూ రోహిత్‌లా త్యాగంచేయలేరని నెటిజన్లు ట్వీట్లు జోరందుకున్నాయి. వందో టెస్టు మ్యాచ్ ఏ క్రికెటర్‌కైనా స్పెషల్. ఇప్పటి వరకూ భారత్‌కు ఎన్నో విజయాలుఅందించిన పుజారా వందో టెస్టుమాత్రం తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయి నిరాశపరిచాడు. రెండో ఇన్నింగ్స్‌లోపు పుజారా అసౌకర్యం ఫీలయ్యాడు. ఇది గుర్తించిన రోహిత్‌కుదురుకోడానికి టైమ్‌తీసుకో అంటూ సీనియర్‌కు సలహా ఇచ్చాడు. మరో ఎండ్‌తో తన దూకుడుగా ఆడుతూ ఆసీస్ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు. అదరపు పరుగుకోసం రోహిత్‌తో సమన్వయ లోపం తలెత్తేసమయానికి పుజారాకేవలం ఏడుపరుగులేచేసాడు. వందో టెస్టు పుజారాకు ఇబ్బందికరంగా ఉండవద్దన్న లక్ష్యంతో తనే పెవిలియన్‌చేరాడు. తిరిగి రెడు టెస్టుల్లో పుజారా ఫామ్‌లోకి రావడం ఎంతోముఖ్యం.

## సచిన్ రికార్డు బ్రేక్ చేసిన కింగ్‌కోహ్లీ!



**న్యూఢిల్లీ:** భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డుసాధించాడు. ఆసీస్‌తో ఢిల్లీ వేదికగా ముగిసిన రెండో టెస్టులో భారత్ జట్టు 115 పరుగుల ఛేదనకు దిగితే కోహ్లీ 31 బంతుల్లో 3ఫోర్లసాయంతో 20 పరుగులుచేసాడు. ఈక్రమంలో అంతర్జాతీయ క్రికెట్‌లో 25వేలపరు గుల మైలురాయిని కూడా కోహ్లీ చేరాడు. క్రికెట్‌లో ఇప్పటివరకూ 25 వేల పరుగుల మార్కును కేవలం ఐదుగురు మాత్రమే అందుకోగా విరాట్ కోహ్లీ ఆరోప్లేయర్‌గా ఘనత సాధించాడు. సచిన్ టెండూల్కర్ అందరికంటే వేగంగా ఈ25వేల పరుగుల మార్క్‌ని అందుకున్న క్రికెటర్‌గా ఈరోజువరకూ రికార్డుల్లోఉండగాకోహ్లీ తాజాగా సచిన్‌ని వెనక్కినెట్టి టాప్‌లోకి వెళ్లాడు. కోహ్లీకేవలం 549ఇన్నింగ్స్‌లోనే 53.64 సగటుతో ఈ 25వేల పరుగులుసాధించాడు. సచిన్ తన సుదీర్ఘ కెరీర్‌లో 664 మ్యాచ్‌లుఆడి 48.52 సగటుతో 34,357పరుగులుచేసాడు. 25వేల పరుగుల మార్క్‌నివేగంగా అందుకున్న క్రికెటర్ల జాబితాలో కోహ్లీ, సచిన్ తర్వాత రిక్కీపాంటింగ్ 27483, జాక్వెస్ కలిస్ 25,534, కుమార సంగక్కర 28,016, మహేల జయవర్ధనే 25,957 టాప్ ఆరుగురిలో ఉన్నారు.




# రెండోటెస్టులోనూ భారత్ విక్టరీ

### ఆరువికెట్ల తేడాతో ఆసీస్‌జట్టు ఓటమి

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రవీంద్రజడేజా

**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య జరుగుతున్న రెండో టెస్టులోను భారత్ జట్టు ఘనవిజయం అందుకుంది. స్థానిక అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా ఆదివారం ముగిసిన టెస్టు మ్యాచ్‌లో ఆల్‌రౌండర్‌ప్రదర్శన చూపించిన టీమిండియా ఆరువికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై సులువుగా గెలిచింది. దాంతో నాలుగు టెస్టుల సిరీస్‌లో భారత్ 2:0 ఆధిక్యంతో నిలవగా ఇక మూడో టెస్టుమ్యాచ్ ఇండోర్ వేదికగా మార్చి 1నుంచి ప్రారంభం కానుంది. గతవారం నాగ్‌పూర్ వేదికగా ముగిసిన తొలిటెస్టుమ్యాచ్‌కూడా మూడురోజుల్లోనే ముగిసింది.

భారత్ ఇన్నింగ్స్ 132 పరుగులతేడాతో మొదటి టెస్ట్ గెలిచింది. మూడుజులక్రితం ఆరంభించిన రెండో టెస్ట్‌మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆసీస్ టీమ్ మొదటి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ కాగా తర్వాత భారత్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 262 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో ఒక్కపరుగు ఆధిక్యం అందుకున్న ఆస్ట్రేలియా టీమ్ ఈరోజు రెండో ఇన్నింగ్స్‌లో 113 పరుగులకే ఆలౌట్ అయింది. ఓవరాల్‌గా 115 పరుగుల టార్గెట్ భారత్‌ముందు నిలిచింది. ఒకసెషన్‌లోనే భారత్ జట్టు లక్ష్యాన్ని ఛేదించేసింది. 115 పరుగుల ఛేదనలో కెప్టెన్ రోహిత్‌శర్మ 20 బంతుల్లోనే మూడు ఫోర్లు రెండు సిక్స్‌ల సాయంతో 31 పరుగులుచేసి ఔట్ కాగా మరో ఓపెనర్ కెఎల్‌రాహుల్ ఒకే ఒక్కపరుగుతో విఫలం అయ్యాడు. అలాగే విరాట్‌కోహ్లీ 20 పరుగులుచేసాడు.

31 బంతుల్లో మూడు ఫోర్లు సాధించాడు. శ్రేయస్ అయ్యర్ 12 పరుగులుచేసాడు. పది బంతుల్లో ఒకఫోర్, ఒకసిక్స్ సాధించాడు. గేర్ మార్చే పనిలో ఔట్ అయ్యారు. కానీ ఛతేశ్వర్‌పుజారా 31 పరుగులచేసి నాటౌట్‌గా నిలిచాడు. 74 బంతుల్లో నాలుగుఫోర్లు రాబట్టాడు. తెలుగు క్రికెటర్ కెఎస్‌భరత్ 23 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 22 బంతుల్లో మూడుఫోర్లు, ఒకసిక్స్ ఆతని ఖాతాలో వేసుకున్నాడు. మరో వికెట్ ఇవ్వకుండా భారత్ 118/2తో పూర్తిచేసింది. పుజారాకి ఇది 100వ టెస్ట్‌మ్యాచ్‌కాగా బౌండరీతో మ్యాచ్‌ని ఆతడు ముగించాడు.

మొత్తంగామ్యాచ్‌లో ఆటగాళ్లప్రదర్శన పరంగాచూస్తే ఆసీస్ టీమ్‌లో ఉస్మాన్‌ఖవాజా 81 పరుగులు హ్యాండ్స్‌కబ్ 72 పరుగులుచేసారు. మొదటి ఇన్నింగ్స్‌లో అర్థసెంచరీలునమోదుచేయగా మొదటి ఇన్నింగ్స్‌లో భారత్‌నుంచి అక్షర్‌పటేల్ 74 అర్ధశతకంతో మెరిశాడు. బౌలింగ్‌పరంగాచూసుకుంటే రవీంద్రజడేజా రెండు ఇన్నింగ్స్‌లోకలిపి పది వికెట్లు తీస్తే అశ్విన్ ఆరు, షమీ నాలుగు వికెట్లుతీసారు.

## రంజీ ఛాంపియన్ 'సౌరాష్ట్ర'

### రెండోసారి ట్రోఫీముద్దాడిన ఉనద్కత్ టీమ్

**కోల్‌కత్తా:** దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నీరంజీట్రోఫీ టైటిల్‌ను జయదేవ్ ఉనద్కత్ సారథ్యంలోని సౌరాష్ట్ర సొంతంచేసుకుంది. బెంగాల్ టీమ్‌తో కోల్‌కత్తా వేదికగాజరిగిన ఫైనల్‌లో సమిష్టిగా రాణించిన సౌరాష్ట్ర తొమ్మిది వికెట్లు తేడాతో గెలిచి వరుసగా రెండో టైటిల్‌ఋ ముద్దాడింది. గత సీజన్‌రంజీ ట్రోఫీని కూడా సౌరాష్ట్రకే దక్కింది. చివరిరోజు చేతన్ సకారియా జయదేవ్‌ఉనద్కత్‌మూడేసి వికెట్లు తీయడంతో బెంగాల్ స్వల్పస్కోరుకే పరిమితం అయింది. అనంతరం సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 404 పరుగుల భారీస్కోరుచేసింది. అర్పిత్ వసవాడ 81, షెల్డన్ జాక్సన్ 59, హార్విక్‌దేశాయి 50, చిరాగ్‌జెనీ 60 అర్ధసెంచరీలతోరాణించారు. 230 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన బెంగాల్ జయదేవ్ ధాటికి 241




ఆదివారం బెంగాల్‌కెప్టెన్‌క్రీడా మంత్రిమనోజ్ తివారి 154 బంతుల్లో పదిఫోర్లతో 68 పరుగులుచేసి ఒంటరిపోరాటంచేసాడు. జయదేవ్ ఉనద్కత్ 6/85తో ఆరువికెట్లతో చెలరేగడంతో బెంగాల్ ఓటమి ఖాయమైంది. తొలి ఇన్నింగ్స్‌లో 3/44 మూడు వికెట్లు తీసిన జయదేవ్ ఉనద్కత్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా వచ్చాడు. ఈ టోర్నీలో 907 పరుగులుచేసిన సౌరాష్ట్ర ప్లేయర్ అర్పిత్ వసవాడా ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ అవార్డు సాధించాడు. ముందు బ్యాటింగ్‌చేసిన బెంగాల్‌జట్టు 174 పరుగులకు కుప్పకూలింది. పరుగులకే కుప్పకూలింది. మనోజ్ తివారి 68, అనుస్టప్ మజుందార్ 61, అర్ధసెంచరీలుచేసిన ఫలితం లేకపోయింది. 12పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన సౌరాష్ట్ర 2.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 14పరుగులుచేసి ఛాంపియన్‌గా నిలిచింది. వాస్తవానికి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఎంపికయిన జయదేవ్ ఉనద్కత్ ఫైనల్‌మ్యాచ్‌కోసం బిసిసిఐకి విజ్ఞప్తిచేసిమరీ ఈ మ్యాచ్ ఆడాడు. బెంచ్‌పై కూర్చోవడం కంటే తన జట్టును ఛాంపియన్‌గా నిలపడం ముఖ్యమని ఉనద్కత్ భావించాడు.

## ఆసీస్‌తో వన్డేసిరీస్‌కు భారత్ జట్టుసిద్ధం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగే వన్డేసిరీస్‌కోసం భారత్‌జట్టును బిసిసిఐప్రకటించింది. మార్చినెల 17 నుంచి22వరకూ భారత్‌ఆస్ట్రేలియాలమధ్య మూడు వన్డేల సిరీస్‌జరగనుంది. ఈ సిరీస్‌కోసం 18 మంది తోకూడిన జట్టుని సెలక్టర్లుఎంపికచేసారు. ఈ వన్డే జట్టుకి కెప్టెన్ రోహిత్‌శర్మ ఎంపికకాగా వైస్ కెప్టెన్సీని హార్ధిక్ పాండ్యాకి భారత సెలక్టర్లు అప్పగించారు. వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కిషన్ ఎంపికయ్యాడు. సౌరాష్ట్ర పేసర్ జయదేవ్‌ఉనద్కత్ తొమ్మిదేళ్ల విరామం తర్వాత మళ్లీ వన్డే జట్టులో భారత్ సెలెక్టర్లు ఎంపికచేసారు. 2013 నవంబరులో వెస్టిండీస్‌పై చివరిగా జయదేవ్ ఉనద్కత్ భారత్ తరపున వన్డే మ్యాచ్ ఆడాడు. జట్టులో కెప్టెన్‌గా రోహిత్‌వర్మ, వైస్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా, కీపర్‌గా ఇషాన్‌కిషన్‌లతోపాటు శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్‌సుందర్, యుజ్వేందర్‌చాహల్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్, ఉమ్రాన్‌మాలిక్, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు. భారత్ ఆస్ట్రేలియా మధ్య మార్చి13వరకూ నాలుగు టెస్టుల సిరీస్ జరుగుతుంది. తర్వాత 17న ముంబయి వేదికగా మొదటి వన్డే జరుగుతుంది. 19న రెండో వన్డేకి విశాఖపట్టణం సిద్ధంచేస్తున్నారు. చివరి వన్డేమ్యాచ్ చెన్నైలో మార్చి 22న జరుగుతుంది.




**మూడు,నాలుగుటెస్టులకు మార్పులు:** ఆస్ట్రేలియాతోజరిగే మూడు,నాలుగో టెస్టులకు భారత్‌జట్టులో స్వల్పమార్పులు చేసారు. రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్ కోహ్లీ, కెఎస్‌భరత్, ఇషాన్‌కిషన్, ఆర్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, రవీంద్ర జడేజా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లను ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది.

## ఎఫ్‌అండ్‌ఒలో బ్రోకరేజీలదే హవా

**ముంబై, ఫిబ్రవరి 19:** డిస్కౌంట్ బ్రోకరేజీలను మించి పూర్తిస్థాయి బ్రోకింగ్‌సంస్థలు ఇటీవల రిటైల్ డెరివేటివ్ విభాగంలో జోరు చూపుతున్నాయి. ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్‌అండ్‌ఒ) లావాదేవీలలో ఏంజెల్‌వన్, మోతీలాల్ ఓస్వాల్ డిస్కౌంట్ బ్రోకరేజీలను మించుతూ ఆదాయాన్ని




పెంచుకుంటున్నాయి. రిటైల్ విభాగంలో ఏంజెల్ వన్ 82 శాతం, మోతీలాల్ ఓస్వాల్ 54శాతం ఆదాయ వాటాను పొందినట్లు ఒక నివేదిక పేర్కొంది. కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి ఇటీవల చేపట్టిన ఒక పరిశీలన ప్రకారం డిస్కౌంట్ బ్రోకర్స్ ఎన్‌ఎస్‌ఇలో అత్యధికంగా జరిగే ఎఫ్‌అండ్‌ఒ లావాదేవీల జోరుకు కారణమవుతున్నాయి. ఎఫ్‌అండ్‌ఒ పరిమాణంలో 2022లోనూ ఎన్‌ఎస్‌ఇ వరుసగా నాలుగో యేడాది ప్రపంచంలోనే అతిపెద్ద డెరివేటివ్ ఎక్ఛేంజీగా నిలిచిన సంగతి విదితమే. గత కేలండర్ ఇయర్‌లో రిటైల్ ట్రేడర్లు నిర్వహించిన 10 ఎఫ్‌అండ్‌ఒ ట్రేడ్‌లలో 9 నష్టాలతోనే ముగిసినట్లు గత నెలలో సెబి పేర్కొంది. సుమారు రూ.1.1 లక్షల కోట్ల నష్టాలునమోదైనట్లు తెలియచేసింది. అంతేకాకుండా 2019తో పోలిస్తే డెరివేటివ్ విభాగంలో రిటైల్ ట్రేడర్ల సంఖ్య 500 శాతం పెరిగినట్లు వెల్లడించింది. వెరసి ఇన్వెస్టర్ల కోసం బ్రోకర్లు, స్టాక్ ఎక్ఛేంజీలు రూపొందించే అదనపు రిస్క్ మార్గదర్శకాలను త్వలోనే జారీచేయనున్నట్లు తెలియచేసింది. టెక్నాలజీపై దృష్టిపెట్టిన ఏంజెల్‌వన్ అతితక్కువ కాలంలోనే 12.89 మిలియన్ కస్టమర్లను పొందడం ద్వారా 2023 జనవరి కల్లా అతిపెద్ద బ్రోకరేజీగా ఆవిర్భవిం చింది. 2022 అక్టోబరు- డిసెంబర్ మూడవ త్రైమా సికంలో సాధించిన రూ.800 కోట్ల ఆదా యం 82శాతం వాటాను ఈక్విటీ డెరివేటివ్ ట్రేడింగ్ ద్వారానే పొందింది. ఈ కంపెనీ వెబ్‌సైట్ ప్రకారం వరుసగా గత రెండు సంవత్సరాలలో ఎఫ్‌అండ్‌ఒ వాటా 72శాతం, 52శాతంగా నమోదైంది. ఇక ఈ మూడవ త్రైమాసికంలో మోతీలాల్ ఆర్జించిన రూ.688 కోట్ల ఆదాయంలో 54శాతం వాటా ఎఫ్‌అండ్‌ఒ విభాగం నుంచే లభించింది. 2019లో 39శాతంగా నమోదైన ఈ వాటా తదుపరి ఇదే స్థాయిలో కొనసాగుతూ తాజాగా 54శాతానికి పెరిగింది. మరోవైపు బ్రోకింగ్ రంగంలో రెండో ర్యాంకులో ఉన్న జిరోధా డెరివేటివ్ విభాగం నుంచి 20 శాతమే పొందింది. ఈ సంస్థ 7 మిలియన్ యాక్టివ్ కస్టమర్లతో డిస్కౌంట్ బ్రోకింగ్‌లో టాప్ ర్యాంకులో నిలుస్తోంది. ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్స్ నుంచి 75 శాతం పరిమాణాన్ని సాధిస్తోంది. అప్‌స్టాక్స్ 5పైసా, హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ తదితరాలు కూడా డిస్కౌంట్ బ్రోకింగ్ సేవలు అందిస్తున్న విషయం విదితమే. కాగా పూర్తిస్థాయి బ్రోకింగ్ సేవలందించే జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎఫ్‌అండ్‌ఒ నుంచి 20 శాతం ఆదాయాన్ని అందుకుంది. ఈ బాటలో 8.7మిలియన్ కస్టమర్లను కలిగిన ఐసిఐసిఐ సెక్యూరిటీస్ డెరివేటివ్స్ నుంచి 20శాతం ఆదాయాన్నే పొందింది.

## రెపో రేట్లతో గృహ రుణ భారం నుంచి బయటపడే మార్గం ఇదే..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ఇటీవలి కాలంలో వడ్డీరేట్లు పెరిగిపోతున్నాయి. ఫలితంగా గృహ రుణాలు అందరికీ భారంగా మారాయి. రెపో రేటు మరోసారి త్రైమాసికంలో పెరిగింది. ఈ నేపథ్యంలో రుణ గ్రహీతలకు రుణ కాలపరిమితి లేదా నెలవారీ గృహ రుణం. మేము ఈ రేటును లెక్కించినప్పుడు 20 సంవత్సరాల పాటు తీసుకున్న హోమ్ లోన్ కాలపరిమితి ఇప్పుడు 30 సంవత్సరాల వరకు ఉండవచ్చు. దీంతో పాటు ఇఎంఐ కూడా పెరుగుతుంది. అందువల్ల అటువంటి రుణ భారాలను నివారించడానికి ముందస్తు చెల్లింపు చేయవచ్చు. మీ వార్షిక ఆదాయం పెరిగేకొద్దీ, మీ హోమ్‌లోన్ వాయిదాలను ప్రతి సంవత్సరం 5-10 శాతం పెంచాలి. ఇది రుణ కాల వ్యవధిని కొన్ని సంవత్సరాలు తగ్గిస్తుంది. ఇఎంఐ పెంచడం వల్ల పెరుగుతున్న వడ్డీరేటును తగ్గించవచ్చు. సాధారణంగా రుణం ప్రధాన భాగం నుంచి ఇఎంఐ తీసివేయబడుతుంది. కొంతమంది రుణదాతలు ఇఎంఐ మొత్తాన్ని రెట్టింపు అడగవచ్చు. అంటే దాని పాక్షిక చెల్లింపు లక్ష అవుతుంది. ఈ చెల్లింపు ఎల్లప్పుడూ సాధ్యం కాదు. కాబట్టి ఇఎంఐ పెంచండి. ప్రతి నెలా ముందస్తుగా చెల్లిండచం మొదలు పెట్టాలి. ఉదాహరణకు మీ ఇఎంఐ రూ.25వేలు అయితే, మీరు రూ.30వేలు చెల్లించడం ద్వారా రుణాన్ని ముందుగానే చెల్లంచవచ్చు. ఫలితంగా వడ్డీరేటు కూడా గణనీయంగా తగ్గుతుంది. వాయిదాలు చెల్లించడం కష్టంగా వాయిదాలు చెల్లించడం కష్టతరం చేస్తుంది. ఇంత కష్టకాలంలో ఈ అప్పు త్వరగా తీర్చే మార్గం ఏంటీ? ఈ రుణాలు భాగంగా మారకుండా ఎలా ఉంచుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం. ఇటీవల రెపో రేటును మళ్లీ 6.50శాతానికి పెంచారు. గత మేలో ఇదే రెపో రేటు 4.0గా ఉంది. ఇప్పుడు 2.5 శాతం పెరిగింది. కాబట్టి గత యేడాది రెపో రేటు ఆధారంగా 6.5 శాతం ఉన్న



భావించే వారు ప్రతి సంవత్సరం అసలు మొత్తాన్ని చెల్లించవచ్చు. ఇలా చేయడం ద్వారా మీరు మీ 20 సంవత్సరాల రుణాన్ని 12 సంవత్సరాలలో చెల్లించవచ్చు. మీరు మీ ఆర్థిక పరిస్థితిని బట్టి ఈ అసలు మొత్తాన్ని చెల్లించవచ్చు. ఈ విధంగా 66శాతం లోన్ మొత్తం ఇఎంఐ ద్వారి చెల్లిస్తే, మిగిలిన మొత్తాన్ని ముందుగానే చెల్లించవచ్చు.

## వాణిజ్యం

## నిఫ్టీ నెక్ట్స్50లోకి అదానీ విల్మార్

**ముంబై, ఫిబ్రవరి 19:** నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎస్‌ఇ) తన అర్ధవార్షిక సమీక్షలో నిఫ్టీ50, నిఫ్టీ500, నిఫ్టీ నెక్ట్స్50 సహా మొత్తం 42 ఇండెక్స్ స్టాక్‌లలో మార్పులు చేసింది. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేసింది. అదానీ విల్మార్ నిఫ్టీ నెక్ట్స్50, నిఫ్టీ100 సూచికలలో చేర్చారు. అదానీ పవర్ కూడా నిఫ్టీ 500లో భాగం కానుంది. ఇదికాకుండా, అదానీ పవర్ నిఫ్టీ200, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స, నిఫ్టీ మిడ్‌క్యాప్ 150, నిఫ్టీ లార్జ్ మిడ్‌క్యాప్ 250, నిఫ్టీ మిడ్‌స్మాల్‌క్యాప్ 400 ఇండెక్స్‌లలో చేర్చారు. ఈ మార్పులన్నీ మార్చి 31, 2023 నుంచి అమల్లోకి వస్తాయని ఎన్‌ఎస్‌ఇ ప్రకటనలో తెలిపింది. నిఫ్టీ 500 ఇండెక్స్‌లో అదానీ విల్మార్‌తో పాటు ఎబిబి ఇండియా, కెనరా బ్యాంకు, పేజ్ ఇండస్ట్రీస్, వరుణ్ బెవరేజెస్ ఉండగా, నిఫ్టీ 50 ఇండెక్స్ నుంచి బంధన్ బ్యాంకు, బయోకాన్, గ్లాండ్ ఫార్మా, పేటిఎంతో పాటు ఎంఫసిస్ తీసేశారు. అయితే నిఫ్టీ తన టైమ్ వారీ రివ్యూలో నిఫ్టీ 50 ఇండెక్స్‌లో ఎలాంటి మార్పు చేయలేదు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్ వచ్చినప్పనటి నుంచి నిఫ్టీ50 నుంచి అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ మినహాయించాలని డిమాండ్ వచ్చింది. కానీ ఎన్‌ఎస్‌ఇ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. హిండెన్‌బెర్గ్ రీసెర్చ్




నివేదిక వచ్చిన తర్వాత, అదానీ గ్రూప్ షేర్లలో భారీ క్షీణత వచ్చింది. అంతేకాకుండా అదానీలో పెట్టుబడి పెట్టిన ఎల్‌ఐసి, అప్పులిచ్చిన ఎస్‌బిఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా స్టాకలు ఒత్తిడి ఎదుర్కొన్నాయి.

## బంగారంపై ప్రభుత్వ తిరకాసు..


**ముంబై, ఫిబ్రవరి 19:** బంగారంపై దిగుమతి సుంకాన్ని తగ్గించాలన్న పరిశ్రమల డిమాండ్‌ను ఆమోదించినట్లు ఆర్థిక మంత్రి ఈ యేడాది బడ్జెట్‌లో ప్రకటించిన విషయం విదితమే. దీంతో అందరూ సంతోషించారు. కానీ అది ఎక్కువ సేపు నిలబడలేదు. ఎందుకంటే నిర్మలమ్మ ఒకవైపు దిగుమతి సుంకాన్ని తగ్గించారు. మరోవైపు, వ్యవసాయ సెస్ రెట్టింపు చేశారు. ఈ కారణంగా బంగారం దిగుమతులపై మొత్తం పన్ను 15 శాతం వద్ద నుంచి ఏ మాత్రం మార్పు తీసుకోలేదు. గతంలో బంగారం దిగుమతిపై 12.5 శాతం దిగుమతి సుంకం విధించారు. 2.5 శాతం వ్యవసాయ అభివృద్ధి సెస్ విడిగా విధించేవారు. అంటే దిగుమతులపై మొత్తం 15శాతం పన్ను చెల్లించాల్సి ఉండేది. అయితే ఈ సారి ప్రభుత్వం 2023 బడ్జెట్‌లో ప్రాథమిక దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించింది. మరోవైపు వ్యవసాయ అభివృద్ధి సెస్ 5 శాతానికి పెరిగింది. మొత్తం దిగుమతి సుంకం ఇంతకుముందులానే 15శాతం వద్ద నిలిచింది.



అయితే ఈ సారి వెండి దిగుమతులపై ప్రభుత్వం పన్నును నేరుగానే పెంచింది. గతంలో వెండి దిగుమతులపై 7.5శాతం ప్రాథమిక దిగుమతి సుంకం ఉండేది. అలాగే 2.5శాతం వ్యవసాయ అభివృద్ధి సెస్ కూడా విధించేవారు. గతంలో వెండి దిగుమతులపై 7.5శాతం ప్రాథమిక దిగుమతి సుంకం ఉండేది. అలాగే 2.5శాతం వ్యవసాయ అభివృద్ధి సెస్ కూడా విధించేవారు. దాని పైన 0.75శాతం సాంఘిక సంక్షేమ సర్‌చార్జి కూడా ఉంది. అంటే మొత్తం వెండి దిగుమతులపై 10.75శాతం పన్ను విధించేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం వెండిపాఐ ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని 10శాతానికి పెంచింది. దీనితోపాటు వ్యవసాయ అభివృద్ధి సెస్‌ను కూడా 5శాతానికి పెంచారు. అయితే సాంఘిక సంక్షేమ సర్‌చార్జ్‌ను రద్దు చేశారు. ఇప్పుడు వెండి దిగుమతులపై కూడా బంగారం మాదిరిగానే 15శాతం పను విధిస్తున్నారు.

## బులియన్ కంటే గోల్డ్ ఇటిఎఫ్‌లు బెస్ట్

**ముంబై, ఫిబ్రవరి 19:** పండుగలతో పాటు ప్రత్యేక సందర్భాల్లో బంగారం కొనడం మంచిదని భావిస్తుంటాం. బంగారం కొనుగోలు చేయడం ద్వారా మనం పొదుపు చేసిన డబ్బును ఇలా పెట్టుబడి పెడుతుంటాం. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణ హెచ్చుతగ్గుల మధ్య బంగారం సురక్షితమైన పెట్టుబడి అని నమ్ముతారు. ఇటీవల బంగారం ధర పెరగడంతో ఎక్కువ మంది దీనిపై పెట్టుబడులు పెడుతున్నారు. గోల్డ్ ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో బంగారం ఎలా పనిచేస్తుంది. ప్రయోజనాలు ఏంటో తెలుసుకోవడం ముఖ్యం. తెలివైన పెట్టుబడి విషయానికి వస్తే బంగారం ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రత్యేక సందర్భంలో బంగారం అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని కొందరు నేరుగా కొనుగోలు చేస్తారు. కొన్ని అంచనాల ప్రకారం, దేశంలో 27వేల టన్నుల బంగారం ఉంది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ దృష్ట్యా ఇన్వెస్టర్ల ఆలోచనా విధా నంలో మార్పు రావచ్చు. మీరు బంగారంపై కేవలం ఆభరణాలు లేదా నాణేలు కాకుండా గోల్డ్ ఇటిఎఫ్‌గా కూడా పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకాలను మ్యూచువల్ ఫండ్ కంపెనీలు అందిస్తున్నాయి. ఇక్కడ గోల్డ్ ఇటిఎఫ్ యూనిట్ ధర ఒక గ్రాము బంగారం లేదా నిర్ణీత మొత్తానికి సరిపోయేలా సెట్ చేయబడింది. వీటిని ఎలక్ట్రానిక్ రూపంలో కొనుగోలు చేయడం, విక్రయించడం సులభ నిర్వహణ సౌలభ్యాన్ని అందిస్తుంది. బంగారాన్ని నేరుగా కొనుగోలు చేస్తున్నప్పుడు, దాని స్వచ్ఛతపై కొన్ని సార్లు సందేహాలు రావచ్చు. గోల్డ్ ఇటిఎఫ్ బంగారం ధరను 99శాతం స్వచ్ఛతతో ట్రాక్ చేస్తుంది. కాబట్టి ఇందులో స్వచ్ఛత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బంగారం కొన్న తర్వాత దాన్ని భద్రంగా ఉంచుకోవడం కూడా పెద్ద సమస్యే. లాకర్ వంటి వ్యవస్థ అదనపు ఖర్చులను భరిస్తుంది. అలాగే దీనికి ఫీజులతో సహా ఇతర ఖర్చులు ఉంటాయి. ఇటిఎఫ్‌లలో ఈ సమస్య తక్కువ. గోల్డ్ ఇటిఎఫ్ డీమ్యాట్ ఫారమ్ ఉంది. కాబట్టి దాని భద్రత గురించి చింతించకండి. గోల్డ్ ఇటిఎఫ్‌లను కొనుగోలు చేయడం సులభం. స్టాక్ మార్కెట్ సమయంలో యూనిట్లను ఎప్పుడైనా కొనుగోలు చేయవచ్చు. విక్రయించవచ్చు. ఒకేసారి చెల్లించే బదులు, మీరు ప్రతి నెలా దశల వారీగా పెట్టుబడి పెట్టవచ్చు. డీమ్యాట్ ఖాతా లేని వారు కూడా ఈ గోల్డ్ ఫండ్‌ని ఎంచుకోవచ్చు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.